ఈనాడు చిత్తూరు

గురువారం 4 జనవరి 2018 16 పేజీలు





తిరుమల నాద నీరాజనంపై కళాకారిణి నృత్యార్చన

తిరుమల శ్రీనివాసుడిని ఉభయ నాంచారులు పరిహాసమాడారు. మాటలతో ఎత్తిపొడిచారు. పూబంతులు విసిరారు. వారి నుంచి తప్పించుకునేందుకు స్వామివారు వేసిన ఎత్తుగడలు భక్తులకు రసానుభూతి కలిగించాయి. తిరుమలలో బుధవారం నిర్వహించిన ప్రణయ కలహోత్సవం వివరాలు.. 11లో

మహా సంకల్పం..

ఆదిలోనే విఘాతం

- 11 గంటలకే వాట్సాప్‌లో చక్కర్లు
- తొలిరోజే ప్రశ్నపత్రాల్లో తప్పిదాలు

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధన కోసం జిల్లా విద్యాశాఖ ప్రవేశపెట్టిన 'మహా సంకల్పం' పరీక్షలు ప్రారంభ దశలోనే తప్పిదాలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది మాదిరిగా ఈ విద్యా సంవత్సరంలో కూడా పదో తరగతి విద్యార్థుల కోసం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పరీక్షల పేరుతో 28 రోజులు మహా సంకల్పాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించి విషయాల వారీగా పాఠ్యాంశాల్లోని సిలబస్‌ను విభజన చేశారు. నాలుగు భాగాలుగా విభజించి ప్రతి విభాగంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించి 25మార్కులకు ప్రతిరోజు సాయంత్రం 4గంటలకు పరీక్ష నిర్వహించేలా కాలమాన పట్టిక రూపొందించారు. ప్రశ్నపత్రాల రూపకల్పనలో నిష్ణాతులైన ... మిగతా 7లో



మహాసంకల్పంలో పరీక్ష రాస్తున్న పదోతరగతి విద్యార్థులు

భూగర్భ డ్రైనేజీ పైలట్ ప్రాజెక్టులో..

జిల్లాకు చోటు

రామకుప్పం, వి.కోట మండలాలు ఎంపిక

చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ పంచాయతీల్లో భూగర్భ మురుగు నీటి కాలువల (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద మూడు జిల్లాలు ఎంపిక కాగా.. వాటిలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాలు ఉన్నాయి. జిల్లాలోని రామకుప్పం, వి.కోట మండల కేంద్రాలను తొలి దఫాలోనే ఎంపిక చేశారు. ఈ గ్రామ పంచాయతీల్లో భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణానికి రూ.6.53 కోట్లు విడుదలయ్యాయి. రామకుప్పం మండలంలో 12కి.మీ మేర కాల్వల నిర్మాణానికి రూ.2.78 కోట్లు, వి.కోట పరిధిలో 15కి.మీలకు 3.75 కోట్లు వెచ్చించనున్నారు. ఇక్కడ ప్రాజెక్టు ఫలితాన్ని బట్టి.. మున్ముందు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. త్వరలోనే ఆయా మండల కేంద్రాల్లో పనులు ప్రారంభం కానున్నాయి.



స్వచ్ఛందంగా కదలితేనే.. అందం

ఈ నెలాఖరులో స్వచ్ఛ సర్వేక్షణ్ మలి సర్వే

పౌర స్పృహ లోపిస్తే.. ర్యాంకు గల్లంతే!

"పారిశుద్ధ్య కార్మికులు నిత్యం 700 కి.మీ మురుగునీటి కాలువలను, 320 కి.మీ మేర రోడ్లను శుభ్రం చేస్తుంటారు. 220 కి.మీ భూగర్భ మురుగు నీటి వ్యవస్థను పర్యవేక్షిస్తుంటారు. మన వంతు కర్తవ్యంగా మన ఇంటిని, ప్రాంగణాన్ని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోలేమా?"

- న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)



మన నగరం మన చేతుల్లో..

మీరు నివసిస్తున్న తిరుపతి నగరంపై మీకు మమకారం ఉందా?

తిరునగరి దేశంలోనే పరిశుభ్రమైన నగరంగా గుర్తింపు పొందాలన్న ఆకాంక్ష మీలో ఉందా?

స్వచ్ఛ తిరుపతిలో నేను నివసిస్తున్నాను అని గర్వపడే రోజు కోసం ఎదురు చూస్తున్నారా?

అయితే స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీకి మీ వంతు సహకారం తప్పనిసరి. ఈ నెలాఖరున ప్రారంభమయ్యే కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలన నాటికి అందమైన నగరాన్ని ఆవిష్కరించడం మన చేతుల్లోనే ఉంది.

తిరుపతి నగర జనాభా నాలుగు లక్షలు. కుటుంబాల సంఖ్య లక్ష. నగరంలో గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, పాఠశాలల నుంచి నిత్యం ఉత్పత్తి అయ్యే చెత్త 200 మెట్రిక్ టన్నులు. చెత్త సేకరణ నిమిత్తం కార్పొరేషన్‌లోని 50 వార్డులను 10 డివిజన్లుగా విభజించారు. 160 మంది ... మిగతా 7లో

తిరుపతిలోని రాజన్న పార్కు సమీపంలో మంచాల వీధి పేరుతో ఓ కాలనీ ఉంది. ఇక్కడి అపరిశుభ్రతపై తరచూ కార్పొరేషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి. చెత్త కుప్పలు తీయడం లేదని, రోడ్డుపై చెత్త వేస్తున్నారన్నది ఆరోపణ. నగరపాలక సంస్థ సిబ్బంది వారం రోజుల పాటు ఈ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించారు. ఫొటోలు తీశారు. వీడియోలు చిత్రించారు. తేలిందేమిటంటే.. పారిశుద్ధ్య కార్మికులు నిత్యం వీధులను, కాలువలను శుభ్రం చేస్తున్నారు. ఆ వీధిలోని 60 శాతం కుటుంబాలు ఇంటి వద్దకు వచ్చే కార్మికునికి చెత్త ఇవ్వడం లేదు. తర్వాత కాలువల్లో, రోడ్లపై, చెత్తకుండీ వెలుపల పడేస్తున్నారు. పరిశుభ్రతపై నిత్యం ఫిర్యాదులు చేసే స్థానికులే. చెత్తను రోడ్డుపై పడేస్తున్న వైనం వీడియోల్లో నిక్షిప్తమైంది. 'ప్రభుత్వం ఎంత చేసినా.. పౌర స్పృహ లోపిస్తే స్వచ్ఛభారత్ సాకారం కాద'న్న సంగతి అర్థమైంది. 'స్వచ్ఛ సర్వేక్షణ్-2018' పోటీలకు సిద్ధమవుతున్న తిరుపతి నగరపాలిక.. ఇలాంటి జాడ్యాన్ని వదిలించుకోవాల్సిన అవసరం కన్పిస్తోంది.

గతేడాది సర్వేలో జాతీయ స్థాయిలో విశాఖపట్నం మూడో స్థానంలో నిలవగా, తిరుపతి 9వ స్థానం సాధించింది. విభాగాల వారీగా ఈ రెండు నగరాలు సాధించిన మార్కులను పోలిస్తే..

2017లో స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో పాల్గొన్న నగరాలు	434
పరీక్షకు మార్కులు	2000
తిరుపతి సాధించిన స్కోరు	1704
ర్యాంకు	9
2018 పోటీ బరిలో ఉన్న నగరాల సంఖ్య	4041
పరీక్ష మార్కులు	4000

విభాగం	మార్కులు	తిరుపతి	వైజాగ్
డాక్యుమెంటేషన్:	900	809	869
డైరెక్ట్ అబ్జర్వేషన్:	500	466	458
సిటిజన్ ఫీడ్ బ్యాక్:	600	429	470
మొత్తం	2000	1704	1797

రాయితీ పశుగ్రాసం విత్తనాలెక్కడ?

అవసరానికి అందక రైతుల అవస్థలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : పశుగ్రాసం కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం 75శాతం రాయితీతో పశుగ్రాసం (మొక్కజొన్న, జొన్న) విత్తనాలు సరఫరా చేసింది. రాయితీ విత్తనాల సరఫరాలో తీవ్ర జాప్యం కారణంగా పాడి రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. సరఫరా ఎప్పుడవుతాయో.. ఎప్పుడు పంపిణీ చేస్తారో తెలియని పరిస్థితి. జిల్లా అధికారులేమో విత్తనాలకు కొరత లేదని.. అవసరమైనంత కోటా ఇచ్చామని చెబుతున్నారే తప్ప.. క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదు.

చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు ప్రసిద్ధి. అధిక శాతం కుటుంబాలకు పశుపోషణే ఆధారం. జిల్లాలో సుమారు 10.20 లక్షలు పశువులున్నాయి. రోజుకు 32-34 లక్షల లీటర్ల పాల దిగుబడులు వస్తున్నాయి. ఇటీవల పాల ఉత్పత్తి వ్యయం పెరిగింది. అందుకు అనుగుణంగా పాల ధరలు పెరగకపోవడంతో.. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రతి పాడి రైతు తన పొలంలో కొంత భాగాన్ని గ్రాసం సాగు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీపై గ్రాసం విత్తనాలను సరఫరా చేస్తోంది. వీటికి బాగా డిమాండ్ ఉంది. వేలాదిగా రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి గ్రాసం విత్తనాలు తీసుకెళ్లిన సందర్భాలున్నాయి. అలాంటిది ఈ ఏడాది విత్తనాల సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ ఏడాది 1220 టన్నుల విత్తనాలను పంపిణీ చేశామని పశు సంవర్ధక శాఖ లెక్కలు చెబుతున్నా.. అవి క్షేత్రస్థాయిలో ఎవరికి అందాయో తెలియని పరిస్థితి. ప్రస్తుతం జొన్నరకం విత్తనాలు మాత్రమే కొన్ని



మండలాల్లో తక్కువ మొత్తంలో పంపిణీకి సిద్ధంగా ఉండగా.. మొక్కజొన్న విత్తనాలు మాత్రం ఎక్కడా లేవు. గ్రామీణ పశువైద్యశాలలకు విత్తన సరఫరా సక్రమంగా లేదనేవిమర్శలున్నాయి. గ్రాసంవిత్తనాలు ఎప్పుడు వస్తాయో అధికారులు చెప్పడం లేదు.

అవసరమైనంత సరఫరా చేస్తాం



గ్రాసం విత్తనాలకు కొరత లేదు. అవసరమైనంతగా రాయితీపై మొక్కజొన్న, జొన్న విత్తనాలు పంపిణీ చేస్తాం. మండలాల వారీగా గ్రాసం విత్తనాలకు ప్రతిపాదనలు పంపితే..సత్వరమే సరఫరా చేస్తాం. నిరంతరం పశువైద్యశాలల్లో గ్రాసం విత్తనాలు అందుబాటులో ఉంచుతాం.

- వెంకట్రావు, జేడీ, పశుసంవర్ధక శాఖ





జ్యోతి వెలిగిస్తున్న నాబార్డు ఏజీఎం డి.పి.దాస్.. మట్టి నమూనా సేకరణపై స్వచ్ఛంద సంస్థలకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

భూసారంతోనే సాగు బాగు

స్వచ్ఛంద సంస్థలకు నాబార్డ్ అవగాహన సదస్సు

తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: నేల ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యత అని, నేల ఆరోగ్యంగా ఉంటేనే రైతుకు ఆదాయం చేకూరుతుందని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ టి.సి.ఎం.నాయుడు అన్నారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాబార్డు సంయుక్తంగా 'నేల ఆరోగ్యం- ఉత్పాదకత పెంపు' అనే అంశంపై ఐదు జిల్లాల్లోని స్వచ్ఛంద సంస్థలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభోత్సవ సమావేశంలో నాయుడు మాట్లాడుతూ విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగం వలన నేల నిస్సారంగా మారి పోతుందని చెప్పారు. భూమిపై మీటరు మందం మట్టి పొర ఏర్పడడానికి 500 సంవత్సరాలు పడుతోందని, అలాంటి మట్టి పొరలను మన అవసరాల కోసం, పట్టణీకరణలో భాగంగా విచ్చలవిడిగా వాడుకుంటున్నామని వివరించారు. నాబార్డు ఏజీఎం డి.పి.దాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పరిశోధనలు, రైతు అవగాహన కార్యక్రమాల కోసం నాబార్డు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. నేల ఆరోగ్య యాజమాన్య పద్ధతులు, ఆవశ్యకత కోసం స్వచ్ఛంద సంస్థలు కీలకంగా పనిచేయాల్సిన తరుణం ఇదే అని ఆయన పిలుపునిచ్చారు. నాబార్డు సహాయ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక శిక్షణ, అవగాహన కార్యాక్రమాలను నిర్వహించి రైతులకు భూసార పరిరక్షణ చర్యలను తెలపడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, క్షేత్రస్థాయిలో నేరుగా ప్రవేశించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. ఎస్వీ వ్యవసాయ కళాశాల భూసార విభాగపు అధిపతి డాక్టర్ గిరిధర్ కృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూమి ఆరోగ్య సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సేద్య విభాగపు ప్రధాన శాస్త్రవేత్త జి.కృష్ణారెడ్డి సుస్థిర వ్యవసాయం, నూతన, సంప్రదాయ సేద్య విధానాలు, సాధ్యాసాధ్యాలను తెలిపారు. కడప జిల్లా ఊటూకూరు కృషి విజ్ఞాన కేంద్రం అధికారిణి డాక్టర్ స్వర్ణలత పోషకాహారం, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల నుంచి పోషకాహార ఉత్పత్తి, కుటుంబ ఆరోగ్యంలో వ్యవసాయం పాత్ర తదితర కీలక అంశాలపై చర్చించి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.వి.నాగమాధురి, వెంకటరామ్ మునిరెడ్డి, మదన్‌మోహన్ క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశంలో శాస్త్రవేత్తలు కె.వి.నాగమాధురి, వెంకటరామ్‌మునిరెడ్డి పాల్గొన్నారు.

నూతన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన ఎన్‌ఆర్‌హెచ్‌ఎం జేడీ

మాజీ ఎంపీ చింతా మోహన్ ఫిర్యాదుపై విచారణ

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: నగరంలోని నూతన కాన్పుల ఆసుపత్రి భవనం(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రెగ్నెంట్ ఉమెన్)ను స్విమ్స్‌కు కేటాయించడంతో పాటు, ఇతర ఇబ్బందులపై మాజీ ఎంపీ చింతామోహన్ చేసిన ఫిర్యాదుపై కేంద్ర వైద్యశాఖ ఎన్‌ఆర్‌హెచ్‌ఎం సీనియర్ సంయుక్త సంచాలకులు డాక్టర్ అనూరాధ విచారణ చేపట్టారు. బుధవారం తిరుపతిలోని కాన్పుల ఆసుపత్రి భవనంకు చేరుకున్న ఆమెకు ఎస్వీ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.రమణయ్య, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, సీనియర్ వైద్యులు సీతారామరాజు స్వాగతం పలికారు. అనంతరం అక్కడకు చేరుకున్న మాజీ ఎంపీ ఆసుపత్రి భవనాన్ని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సరైన వైద్యపరికరాలు, సిబ్బంది, ఫర్నీచర్ అందుబాటులో లేకపోవడంతో గర్భిణులకు కలుగుతున్న ఇబ్బందులను ఆమెకు వివరించారు.



జేడీ అనూరాధతో మాజీ ఎంపీ చింతా మోహన్

అంతర్ వర్సిటీ హాకీ పోటీలకు ఎస్వీయూ జట్టు



పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో హమీరా ఖాన్, కృష్ణమూర్తి, శివశంకర్‌రెడ్డి తదితరులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయంలో జనవరి 6వ తేదీ నుంచి జరగనున్న దక్షిణ ప్రాంత అంతర విశ్వవిద్యాలయాల మహిళా హాకీ పోటీలకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు ఎస్వీయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.కృష్ణమూర్తి పేర్కొన్నారు. పోటీలకు మొత్తం 16 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి వర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ నోడల్ ఆఫీసర్, నేషనల్ అకాడమిక్ డిపాజిటరీ హెడ్ డాక్టర్ హమీరా ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం క్రీడా దుస్తులను అందజేశారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఎస్వీయూ వ్యాయామ విద్యా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి వివరించారు. జట్టులో.. సి.శ్రావణి, సి.దివ్య, బి.లిలత, జి.మీనా, ఎస్.నాగేశ్వరి, ఎ.ద్రాక్షాయని, ఆర్.మహేశ్వరి, ఎస్.నర్మషా, ఆర్.మౌనిక, జె.శ్వేత, ఎస్.అర్తన, కె.మౌనిక, ఎ.సరళ, కె.కల్పన, ఎం.రమ్య శిల్ప, పి.హేమావతి ఉన్నారు. జట్టుకు టీమ్ మేనేజర్‌గా శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం అధ్యాపకురాలు ఎం.ఉషారాణి, కోచ్‌గా మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం అధ్యాపకుడు డాక్టర్ జి.పి.రాజు వ్యవహరిస్తారని తెలిపారు.

సమన్వయకర్తలుగా ఉపాధ్యాయులు సరికాదు

ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి నిరసన

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: జన్మభూమి నోడల్ అధికారులుగా, గ్రామ సమన్వయకర్తలుగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉపాధ్యాయుల నియామకాల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం మంచిదే అయినా.. విద్యార్థుల చదువుల గురించి కూడా ఆలోచించాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో జన్మభూమి పేరుతో ఉపాధ్యాయులను విద్యార్థుల నుంచి దూరం చేయడం సమంజసం కాదన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులు ఉపాధ్యాయులకు ఇవ్వడం సరికాదని, వీధుల్లోకి విద్యార్థులను పంపడం సబబు కాదని చెప్పారు. విద్యార్థుల చదువుల దృష్ట్యా ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ సంఘం నాయకులు బాలాజీ, గురురాజారావు, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి

సాంబారులో పడి బాలికకు తీవ్రగాయాలు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : సాంబారులో పడి బాలిక తీవ్రంగా గాయపడిన సంఘటన గుర్రంకొండ మండలంలో బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు..మండలంలోని కోటవీధికి చెందిన సుధాకర్, లక్ష్మి పానీపూరి వ్యాపారం చేస్తారు. వీరికి హర్షిత (5) కుమార్తె ఉంది. ప్రతిరోజులాగే సుధాకర్ పానీపూరి తయారు చేసి సాంబారు తయారు చేస్తుండగా ఆడుకుంటూ వెళ్లిన హర్షిత సాంబారులో పడిపోయింది. తీవ్రంగా గాయపడిన బాలికను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో.. తిరుపతికి రెఫర్ చేశారు. మదనపల్లె రెండో పట్టణ పోలీసులు సమాచారాన్ని గుర్రంకొండ పోలీసులకు తెలిపారు.

మూడు చౌకదుకాణాలపై కేసులు

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలోని మూడు చౌకదుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు..తమకు అందిన ఫిర్యాదు మేరకు పట్టణంలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఇందులో సుభాష్‌రోడ్డులోని చౌక దుకాణం 32లో 15 కేజీల బియ్యానికి 400 గ్రాములు, రామగోవిందు వీధిలోని చౌకదుకాణం నంబరు 27లో 20 కేజీల బియ్యానికి 900 గ్రాములు, బసినికొండలోని 35వ చౌక దుకాణంలో 400 గ్రాముల కొలత వ్యత్యాసం ఉందన్నారు. దీంతో ఈ దుకాణాలపై కేసు నమోదు చేశామన్నారు. నిత్యావసర వస్తువుల పంపిణీలోని కొలతల్లో తేడాలుంటే సంబంధిత దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఈ చిత్రంలో ఉన్న వ్యక్తి పేరు అన్నామలై. కుప్పం మండలం కొటాలూరు పంచాయతీ గొరివిచేను గ్రామం. ఇతని భార్య శారదకు మరుగుదొడ్డి మంజూరైంది. ఆరు నెలల క్రితం ఒక స్వచ్ఛంద సంస్థ తరఫున ఈ మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపట్టారు. మరుగుదొడ్డిని నిర్మించినా.. తలుపు లేదు. ఓవైపు ప్లాస్టరింగ్ కూడా నిలవలేదు. రెండు గుంతలు తవ్వినట్లు అంతర్జాలంలో నమోదు చేసినా.. అక్కడ ఒకే గుంత ఉంది. దానికి కూడా మరుగుదొడ్డి నుంచి గొట్టాన్ని అనుసంధానం చేయలేదు. ఈ మరుగుదొడ్డికి సంబంధించి ఐడీనెం.32896178లో మొదటి బిల్లు మాత్రమే మంజూరు చేయాల్సి ఉన్నా.. పనులు పూర్తికాక ముందే రెండు విడతలుగా రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని స్వచ్ఛంద సంస్థ ఖాతాకు మళ్లించారు.

సీఎం ఇలాకాలోనూ అక్రమాలు !

- మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు
- అంతర్జాలంలో తప్పుడు చిత్రాల నమోదు
- కుప్పం మండలం కొటాలూరులో మోసం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 846 మరుగుదొడ్లు ఆ పంచాయతీకి మంజూరైతే.. 844 నిర్మాణాలు పూర్తయినట్లు అధికారులు అంతర్జాలంలో నమోదు చేశారు. తప్పుడు చిత్రాలను పెట్టి బిల్లులను కాజేశారు. ఆ పంచాయతీని ఓడీఎఫ్‌గా ప్రకటించేందుకు సైతం నివేదికలు పంపేశారు. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిశీలిస్తే ఆ పంచాయతీలో మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు స్వాహా చేసినట్లు తేటతెల్లమవుతోంది. ఇదంతా ఎక్కడా... అని ఆలోచిస్తున్నారా..? సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మండలం కొటాలూరు పంచాయతీలో స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణాల తీరు. ఆంధ్రా- తమిళనాడు సరిహద్దులో ఈ పంచాయతీ ఉండటంతో ఉన్నతాధికారులెవరూ క్షేత్రస్థాయిలో పరిశీలించరని భావించి ఈ అక్రమానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

తప్పుడు చిత్రాలతో ....

స్వచ్ఛభారత్ పథకం కింద ఒక మరుగుదొడ్డికి బిల్లు మంజూరుచేయాలంటే మూడు దశల్లో చిత్రాలు తీయాల్సి ఉంది. ఈ చిత్రాలను దశలవారీగా అంతర్జాలంలో అప్‌లోడ్ చేసి రెండు విడతలుగా బిల్లులను మంజూరుచేయాలి. కానీ.. అవేమీ లేకుండానే కుప్పం మండలంలో ఇష్టారాజ్యంగా మరుగుదొడ్లకు బిల్లులను మంజూరు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మరుగుదొడ్లు నిర్మించకపోయినా.. మరుగుదొడ్లు నిర్మించినట్లు తప్పుడు చిత్రాలను అంతర్జాలంలో పొందుపరిచి బిల్లులను స్వాహా చేస్తున్నారంటే ఈ పథకం ఏమాత్రం పటిష్ఠంగా అమలవుతుందో అర్థమైపోతుంది.

ఒక గుంత తవ్వి... రెండింటికి బిల్లులు

కొటాలూరు పంచాయతీలో చాలా వరకు మరుగుదొడ్లకు ఒకే గుంతను తవ్వించారు. అందులో.. రెండు లేక మూడు రింగులను వేశారు. అయినా.. రెండు గుంతలు ఉన్నట్లు అంతర్జాలంలో నమోదు చేసి బిల్లులను మంజూరు చేశారు.

రాళ్లచేనులో ప్రారంభం కాని మరుగుదొడ్ల నిర్మాణాలు

కొటాలూరు పంచాయతీలో 846 మరుగుదొడ్లు మంజూరు కాగా.. 844 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయినట్లు అంతర్జాలంలో అధికారులు బిల్లులను మంజూరు చేసేశారు. ఇదే పంచాయతీలో ఉన్న రాళ్లచేను గ్రామంలో మాత్రం మరుగుదొడ్ల నిర్మాణాలను నేటికీ ప్రారంభించలేదు. ఇప్పుడిప్పుడే సిమెంట్ రాళ్లను గ్రామంలో అక్కడక్కడ దించారు. అయినా.. ఎందుకో అధికారులు మాత్రం మరుగుదొడ్లకు సంబంధించిన బిల్లులను స్వచ్ఛంద సంస్థ ఖాతాకు మళ్లించేశారు. కుప్పం మండలంలోని మరికొన్ని పంచాయతీల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించకుండానే బిల్లులు మంజూరుచేసినట్లు చెబుతున్నారు.

మొదటి బిల్లే ఇచ్చాం

పంచాయతీలను ఓడీఎఫ్ చేసేందుకు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి విపరీతంగా ఉంది. ఈ క్రమంలో మరుగుదొడ్లు నిర్మించకపోయినా మొదటి బిల్లును మంజూరు చేశామే తప్ప రెండో బిల్లును మంజూరు చేయలేదు. ఒకవేళ అలా చేసి ఉంటే బయటి నుంచి కూలీలను తెప్పించుకొని త్వరితగతిన పనులను పూర్తి చేయిస్తాం.

- రామచంద్ర, ఎంపీడీవో, కుప్పం



ఈ చిత్రంలో బియ్యంకార్డును చూపెడుతున్న మహిళ పేరు ఇంద్రాణి. ఈమె ఇంటి వద్ద మరుగుదొడ్డి నిర్మించేందుకు స్వచ్ఛంద సంస్థ తరఫున మేస్త్రీలు కొన్ని రాళ్లను పడేసి వెళ్లిపోయారు. నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు ఎవరూ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. కానీ.. అంతర్జాలంలో మాత్రం తప్పుడు చిత్రాలను అప్‌లోడ్ చేసి ఐడీనెం.32891032లో మరుగుదొడ్డి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టినట్లు రూ.15 వేలు బిల్లును స్వచ్ఛంద సంస్థ ఖాతాలోకి జమ చేసేశారు. వాస్తవానికి ఇంద్రాణి అనే మహిళ ఇంటి వద్ద మరుగుదొడ్డికి పునాది కూడా వేయలేదు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్డిని నిర్మించినట్లు ఎలా బిల్లులు మంజూరు చేశారో అంతుపట్టని పరిస్థితి.



ఈ చిత్రంలో పగిలిపోయిన గుంత మూతను చూపెడుతున్న వ్యక్తి తిమ్మరాయప్ప. ఇతని బియ్యం కార్డు నెంబరు:డబ్ల్యూఏపీ106602200088. వీరికి ఇంటి పక్కనే ఒక మరుగుదొడ్డిని స్వచ్ఛంద సంస్థ కట్టించింది. ఒకే ఒక గుంత తవ్వి రింగులు వేశారు. ఈ గుంత పైభాగంలో మూతపెట్టేందుకు తీసుకొచ్చిన సిమెంట్ పలక సైతం పగిలిపోయింది. మరుగుదొడ్డికి ఏర్పాటు చేసిన తలుపు ఊడిపోయింది. దీనితో నిర్మాణం నాణ్యత తేటతెల్లమవుతుంది.

ఓర్వలేకే.. జన్మభూమిపై వైకాపా విమర్శలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమం విజయవంతంగా సాగుతున్నా, ఓర్వలేక వైకాపా విమర్శలు చేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, ఎమ్మెల్సీలు బి.ఎన్.రాజసింహులు, గౌనివారి శ్రీనివాసులు, ఆ పార్టీ జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్ ఓ ప్రకటనలో ఆరోపించారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వారి సమస్యలను అధికారులకు తెలియజేసి తగిన సమాధానం పొందుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా 13 వేల రేషన్ కార్డులు, 37 వేల పింఛన్లు, 23 వేల మందికి వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు, చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా, రైతు రుణ ఉపశమన పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే రోజా జన్మభూమిని విమర్శించడాన్ని వారు ఖండించారు. ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని వివరించారు. బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నందుకు వైకాపా సిగ్గుపడాలన్నారు.

మరో 3 వేల రేషన్ కార్డులు మంజూరు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే : జిల్లాకు రెండో విడతగా మరో 3 వేల రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చాముండేశ్వరి తెలిపారు. బుధవారం ఆమె ఇక్కడ మాట్లాడుతూ తొలి దఫాలో 13,672 రేషన్ కార్డులు మంజూరు చేయగా.. ఆ కార్డులను ముద్రించి మండలాలకు సరఫరా చేశామన్నారు. జన్మభూమి గ్రామ సభల్లో నూతన కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రెండో దఫాగా 3 వేల కార్డులు మంజూరయ్యాయని, వీటిని సత్వరమే ముద్రించి మండలాలకు పంపనున్నట్లు ఆమె చెప్పారు. అర్హులు జన్మభూమి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుంటే అక్కడే కార్డుల జారీకి ఆయా మండల నోడల్ అధికారులకు 100 చొప్పున విచక్షణ కోటా కేటాయించామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని, అర్హులందరికి కొత్త కార్డులు అందచేస్తామని ఆమె స్పష్టం చేశారు.

1.60 కోట్ల మొక్కల పెంపకం లక్ష్యం

- ఉద్యమంలా కార్యక్రమం
- సామాజిక వన విభాగం డీఎఫ్‌వో శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో శ్రీనివాసులు

చిత్తూరు (జిల్లాపంచాయతీ), న్యూస్‌టుడే : మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఓ ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళికల్ని అమలుచేయనున్నట్లు సామాజిక వన విభాగం డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. చిత్తూరులోని అటవీశాఖ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జిల్లాలో 80 వేల హెక్టార్లలో 1.60 కోట్ల మొక్కల పెంపకమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ''నక్షత్ర వనం, రాశివనం పేరుతో వినూత్న కార్యాచరణను అమలు చేస్తున్నాం. మొక్కల పెంపకంలో సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ.. పుట్టిన తేదీ, జన్మ నక్షత్రాల ఆధారంగా ప్రజలు కోరుకున్న విధంగా మొక్కలను అందిస్తున్నాం. ప్రజలు తమ పుట్టిన తేదీ, ఇతర వివరాల్ని తెలియజేసి.. ఆయా మొక్కలు పొందవచ్చ'ని ఆయన వివరించారు. 'పశుగ్రాసం కొరత నివారణకు సాగుకు యోగ్యమైన మొక్కల పెంపకాన్ని చేపటాం. ప్రతి రైతుకూ ఈ ఏడాది మార్చిలోగా పశుగ్రాస మొక్కల్ని అందిస్తాం. అలాగే రూ.50 వేల నిధులతో ప్రతి గ్రామాన్ని పల్లెవనంలా తీర్చిదిద్దుతున్నాం. ఇందులో విద్యార్థులనూ భాగస్వాములను చేస్తాం. సోమల మండలంలో ఏర్పాటుచేసిన పల్లెవనంను ఈనెల 7న ప్రారంభించనున్నామ'ని శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలల్లో నాటే ప్రతి మొక్క శాస్త్రీయ నామం, వాటి ఉపయోగాలు తెలిపే బోర్డులు ఏర్పాటుచేసి విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తామన్నారు. 'పండ్ల వనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ప్రతి ఇంటికీ ఒక కొబ్బరిచెట్టును పంపిణీ చేస్తాం. పండ్ల వనాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. జామ, ఉసిరి, తులసి, అల్లనేరేడు, జీడిపప్పు మొక్కలను కూడా పంపిణీ చేయనున్నామ'ని ఆయన వివరించారు. మొక్కల పంపిణీలో ఈ ఏడాది అగ్రస్థానంలో నిలిచేలా వనం-మనం, వృక్షప్రసాదం, కొండ ప్రాంతాల్లో ఆకర్షణీయ మొక్కల పెంపకంతో పాటు ఉద్యాన, డీఆర్‌డీఏ, దేవాదాయ తదితర శాఖల సమన్వయంతో పని చేస్తామని ఆయన పేర్కొన్నారు.

జన్మభూమిలో రుణమాఫీ వినతుల స్వీకరణ

- రైతులందరికీ పంట రుణాల పంపిణీ
- ఇన్‌ఛార్జి వ్యవసాయ శాఖ జేడీ యుగంధర్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : అర్హులుగా ఉండి. రుణమాఫీ పథకం వర్తించక వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతుల నుంచి జన్మభూమి గ్రామసభల్లో అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ వ్యవసాయాధికారులు జన్మభూమి సభల్లో ముందస్తుగానే ఎంత మంది రైతులున్నారు? ఏ పంటలు సాగవుతున్నాయి? రుణమాఫీ పథకం, వేరుసెనగ పంట నష్టపరిహారం ద్వారా లబ్ధిపొందిన రైతులు, మంజూరైన నిధుల వివరాలు చదివి వినిపించాలన్నారు. ఇంకా రుణమాఫీ, పంట నష్టపరిహారం అందని రైతుల నుంచి అర్జీలు స్వీకరించాలని సూచించారు. రబీలో వరి, కూరగాయల సాగుకు అనుగుణంగా బ్యాంకర్లతో సంప్రదించి అర్హులైన రైతులందరికి పంట రుణాలను ఇప్పించాలన్నారు.

ప్రత్యేక అధికారి నియామకం

జిల్లాలో రుణమాఫీ సమస్యల పరిష్కారం, అర్జీల స్వీకరణ, పరిశీలన నిమిత్తం ప్రభుత్వం రుణమాఫీ జిల్లా ప్రత్యేక అధికారిగా దేవేంద్రకుమార్‌ను నియమించింది. బుధవారం ఆయన జేడీని కలిసి.. ఆయా సమస్యలపై చర్చించారు. అనంతరం దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ రుణమాఫీతో ముడిపడిన సమస్యలపై రైతులు ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఓటరు కార్డు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం జిరాక్స్ కాపీలను జన్మభూమి గ్రామసభల్లో అందచేయాలన్నారు. సమగ్రంగా పరిశీలించి నిబంధనల అనుగుణంగా అర్హులైన రైతులందరికి రుణమాఫీ పథకాన్ని వర్తింపజేస్తామని ఆయన స్పష్టం చేశారు.





సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

తిరుపతి

మంచి మాట
☛ సమస్త శక్తి మీలోనే ఉంది. అసమర్థులమని భావించకండి. మీరు ఏమైనా చేయగలరు, అన్నింటినీ సాధించగలరు. - స్వామి వివేకానంద



మహిళా సమానత్వానికి పోరాటం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: మహిళా సమానత్వానికి పోరాడిన ధీరవనిత సావిత్రిభాయి పూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.మాధవకృష్ణ పేర్కొన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమాలు బుధవారం ఎస్వీయూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్త్రీ విద్యకు నాంది పలకడమే కాకుండా, స్త్రీ విద్యను దేశవ్యాప్తంగా బలోపేతం చేసేందుకు ఎన్నో చైతన్య కార్యక్రమాలను రూపొందించారని గుర్తుచేశారు. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన ఘనత సావిత్రిభాయి పూలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు గిరికుమార్‌రెడ్డి, ప్రసన్న, నాయకులు శివతేజ, మహేష్, ఉదయ్, సుధాకర్ గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఏబీహెచ్ వైద్య బృందంతో సూపరింటెండెంట్ సిద్ధానాయక్, ఆర్ఎంవో శ్రీహరి తదితరులు

కొనసాగిన ఎన్ఏబీహెచ్ బృందం పరిశీలన

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్(ఎన్ఏబీహెచ్) బృందం సభ్యులు బుధవారం కూడా తమ పరిశీలన కొనసాగించారు. బృందంలోని ఎన్ఏబీహెచ్ పరిశీలకులు డాక్టర్ ఆంథోని, డాక్టర్ ముక్తా నాగపాల్ రుయాలోని ఎముకల విభాగం, శస్త్రచికిత్స విభాగం, చిన్నపిల్లల ఆసుపత్రి, వార్డులు, రోగులకు అందిస్తున్న భోజనం, రక్తనిధి విభాగాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వారు గుర్తించిన లోపాలను రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆసుపత్రిలోని విభాగాధిపతులు, హెడ్‌నర్సులు, స్టాఫ్‌నర్సులు, రుయాకు సేవలు అందించే వారితో సమావేశమైన ఆసుపత్రిలో వారు గుర్తించిన లోపాలు(గాప్స్)ను వారికి తెలియజేశారు. వాటిని సరిదిద్దుకోవడంపై వారికి అవగాహన కల్పించారు. రుయాలోని చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. పరిశీలనలో రుయా సీఎస్ఆర్ఎంవో మునిరత్నం, ఆర్ఎంవో శ్రీహరి, వైద్యవిభాగాధిపతులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న వూకా విజయకుమార్

సంక్రాంతి కానుక పంపిణీ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూవీధిలోని చౌకదుకాణంలో బుధవారం సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని తెదేపా సీనియర్ నాయకుడు, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వూకా విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా సంక్రాంతి చేసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం చంద్రన్న కానుక పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ డివిజన్ అధ్యక్షుడు వూకా ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గోవిందాచారి, నాయకులు జ్యోతిబాబు, జాఫర్, మునికృష్ణా, బాబు, లక్ష్మీ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

గరళ గంగ..!

అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలుగు గంగ పైపులైన్ల నిర్వహణలో అధికారులు చూపుతున్న వైఖరి. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ మంగళం పరిధిలో తెలుగు గంగ నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులైన్ల లీకేజీ వ్యవహారం గత కొన్నిరోజులుగా వివాదాస్పదమైంది. పంచాయతీ పాలకవర్గం, కార్పొరేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక సమస్య జటిలంగా మారింది. ఫలితంగా ప్రజలు కలుషితనీరు తాగి అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, మంగళం(తిరుపతి)

- పైపులు పగిలి మురుగుతో కలుస్తున్న నీరు
- వారం రోజులుగా సమస్య
- పట్టించుకోని అధికారులు



మంగళం ఆర్టీఏ కార్యాలయం కూడలిలో తెలుగు గంగ పైపులు పగిలి లీకవుతున్న నీరు

కరకంబాడి- తిరుపతి ప్రధాన మార్గంలో ఆర్టీఏ కార్యాలయం కూడలి నుంచి శెట్టిపల్లె మీదుగా రేణిగుంటకు గతంలో గంగ పైపులైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీఏ కార్యాలయం కూడలిలోని ప్రధాన మురుగుకాలువను ఆనుకునే పైపులైన్ల నిర్మాణం జరిగింది. ఇటీవల కాలంలో కాలువ పూర్తిగా పూడిపోయి, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే పంచాయతీ పాలకవర్గం పూర్తిస్థాయి కాలువ నిర్మాణం కోసం భారీ యంత్రాలతో కాలువ తవ్వే పనులు చేపట్టింది. అదే సమయంలో మంగళంలోని గంగ ఫిల్టర్ హౌస్ నుంచి ఆటోనగర్‌కు గంగ నీటిని సరఫరా చేసేందుకు కార్పొరేషన్ అధికారులు కూడా రెండో పైపులైన్ నిర్మాణం కోసం అదే స్థలంలో యంత్రాల సహాయంతో కాలువ తవ్వి, పైపులు పూడ్చారు.

గతంలో రేణిగుంటకు ఏర్పాటు చేసిన పైపులైనుకు రెండు మూడు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయి. అంతకు ముందే పంచాయతీ పాలకవర్గం ప్రధాన మురుగునీటి కాలువ కోసం ఆపిన పనులను తిరిగి ప్రారంభించారు. ఈక్రమంలోనే వారం రోజుల నుంచి అక్కడి మురుగునీరు అప్పటికే పగిలిన గంగ పైపుల్లోకి చేరుతోంది. మురుగునీటి ప్రవాహం గంగ పైపులైన్లలోకి చొరబడకుండా ప్రధాన కాలువ నుంచి తూర్పు దిశగా తాత్కాలిక కాలువను తవ్వి మురుగునీటిని పంచాయతీ పాలకవర్గం దారి మళ్లించారు. అయినా కొంత మురుగునీరు గంగ నీటిలో కలిసిపోవడం ప్రారంభించింది. విషయం గమనించిన పంచాయతీ పాలకవర్గం, అధికారులు గంగ పైపులైన్ల నిర్వహణ అధికారులకు పరిస్థితి వివరించారు.

మీరే.. కాదు మీరే కారణం

పైపులైన్ల పగుళ్లకు మీరేకారణం.. ముందు పైపులు కొనివ్వండి తరువాత మేము మరమ్మతులు చేస్తామంటూ



గంగ నీటితో కలుస్తున్న మురుగునీరు

అధికారులు పంచాయతీ పాలకవర్గానికి చెప్పారు. ఈ దశలో ఇరువర్గాలకు వాగ్వాదం జరిగింది. గంగ రెండో పైపులైన్ల నిర్మాణం సమయంలోనే రేణిగుంట పైపులైను దెబ్బతినిందని, దీనికి పంచాయతీకి ఏమాత్రం సంబంధంలేదని పంచాయతీ పాలకవర్గం తేల్చి చెప్పింది. ఆ తరువాత గంగ పైపుల నిర్వహణ అధికారులుకానీ, కార్పొరేషన్ అధికారులు కానీ పైపుల లీకేజీ విషయాన్ని పట్టించుకోవడం మానేశారు. పంచాయతీ పాలకవర్గం మాత్రం ప్రధాన కాలువ నిర్మాణం పనులు చేపట్టారు. గంగ నీరు మురుగు నీటితో కలసి ప్రవహిస్తూనే ఉంది. ఇదిలా ఉంచితే సమీపంలోనే గంగ పైపులైనుకు ఏర్పాటు చేసిన ఎయిర్ పైపు సమీపంలో కొన్ని నెలల క్రితమే భారీ లీకేజీ ఏర్పడి, మురుగు నీటితో కలసి ప్రవహించేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పుడు ప్రధాన పైపులైనుకు ఏర్పడిన పగుళ్ల కారణంగా రేణిగుంట ప్రజలు తాగుతున్న గంగనీరు సురక్షితమేనా అని అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఒకవేళ గంగ నీటిలో మురుగునీరు కలసిపోయి ఉంటే ప్రజలు ఆరోగ్య పరంగా భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. పరిస్థితి విషమించకముందే కార్పొరేషన్ అధికారులు మేలుకోవాల్సి ఉంది.

బడి రుణం తీర్చుకోవడం మన బాధ్యత

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: జీవితానికి వెలుగునిచ్చిన బడి రుణాన్ని తీర్చుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సమత విద్యాలయ సంచాలకులు గోపీనాథ్ అన్నారు. తిరుపతి మంచాల వీధిలోని నగరపాలిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆయన రూ.16 వేల విలువైన పాఠశాల పుస్తకాల సంచులను ఉచితంగా అందజేశారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు బడి రుణం తీర్చుకుందాం అన్న పిలుపునకు స్పందించి పాఠశాలకు సంచులను అందజేస్తున్నట్లు వివరించారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ధనుంజయులునాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి దాతలు గోపీనాథ్, నగరపాలిక ప్రత్యేకాధికారి రమణయ్య, వార్డు అధికారి హరిమోహన్‌లు పాల్గొని విద్యార్థులకు సంచులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ బడి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలిక, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. మంచాల వీధిలో దాతల



విద్యార్థులకు సంచులు పంపిణీ చేస్తున్న దాతలు

సహకారంతో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనుంజయులు నాయుడు వివరించారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, మునికృష్ణారెడ్డి, శ్రీనివాసులు, బలరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజల్లో అవగాహన

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన జీవితం, పర్యావరణ పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) ఆధ్వర్యంలో ప్రారంభించిన



మాట్లాడుతున్న ఎస్పీఎఫ్ కమాండెంట్ రామిరెడ్డి

సైకిల్ ర్యాలీ గురువారం జిల్లాకు రానుందని ఎస్పీఎఫ్ కమాండెంట్ బి.వి.రామిరెడ్డి తెలిపారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రారంభమైన సైకిల్ యాత్రకు సంబంధించిన వివరాలను బుధవారం విలేకరుల సమావేశంలో వివరించారు. డిసెంబరు 27వ తేదీన ప్రారంభమైన యాత్ర 4వ తేదీ నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తి, రేణిగుంట మీదుగా రైల్వేకోడూరు వరకు సాగనుందన్నారు. ఇందులో భాగంగా రేణిగుంట వద్ద సైకిల్ యాత్రకు మద్దతుగా విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొంటారని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తితిదే సీవీఎస్‌వో ఆకె.రవికృష్ణ పాల్గొని సైకిలింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇలాంటి కార్యక్రమం మొదటిసారిగా ఎస్పీఎఫ్ సిబ్బంది ప్రారంభించిందని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు ఎం.ఎల్ మనోహర్, ఎం.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి నీరాటోత్సవం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శ్రీఆండాళ్ మార్గాళి నీరాటోత్సవం ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు శ్రీఆండాళ్ అమ్మవారు శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయం నుంచి రామచంద్ర పుష్కరిణికి ఊరేగింపుగా వెళ్లగా.. అక్కడ వేడినీళ్లతో అభిషేకం చేస్తారు. అమ్మవారు స్వామి వారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం 5 గంటలకు అమ్మవారు శ్రీకోదండ రామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి చేరుకుంటారు.

8వ రోజుకు చేరుకున్న దీక్షలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: డాక్టర్ ఆఫ్ ఫార్మశి(ఫార్మా-డి) కోర్సులను పూర్తిచేసిన పట్టభద్రులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరుద్యోగులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు బుధవారం 8వ రోజుకు చేరుకున్నాయి. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షా శిబిరంలో ఫార్మా-డి పట్టభద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ.. గత 8 రోజులుగా ఫార్మా-డి నిరుద్యోగులు రోడ్డుపైకి వచ్చి నిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వైద్యశాఖమంత్రి కామినేని శ్రీనివాస్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు లేఖను పోస్ట్ చేయనున్నట్లు వెల్లడించారు. అప్పటికైన ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విన్నవించారు. దీక్షలో ఫార్మా-డి నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

62 వేల మందికి దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారిని మంగళవారం వేకువజామున మూడున్నర గంటల నుంచి అర్ధరాత్రి వరకు 62,407 మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. బుధవారం తెల్లవారుజామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 47,181 మంది భక్తులు దర్శించుకున్నారు. ముందస్తుగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను ఉదయం 9 గంటల నుంచి ఆలయానికి అనుమతించారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు. అద్దె గదులు ఓ మోస్తరుగా లభిస్తున్నాయి. మంగళవారం శ్రీవారికి 18,249 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

రెండోరోజు జన్మభూమిలో వినతుల వెల్లువ



జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. జన్మభూమి- మా ఊరు రెండో రోజైన బుధవారం నగరంలోని ఐదు వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. తిరుపతి నగరపాలిక కమిషనర్ సి.హరికిరణ్, తిరుపతి సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్‌లు నగరంలోని జన్మభూమి సభల్లో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నగరంలోని రెండో వార్డుకు సంబంధించి కృష్ణారెడ్డినగర్‌లోని గంగమ్మ గుడి వద్ద, 12వ వార్డులో కెన్నడి నగర్ నగరపాలిక ప్రాథమిక పాఠశాల, 22వ వార్డు పరిధిలోని మునిరెడ్డినగర్, 32వ వార్డు పరిధిలోని ఆర్.ఎస్.మాడా వీధి, 42వ వార్డు ప్రజల కోసం సప్తగిరి నగర్‌లోని శివశక్తి కల్యాణ మండపంలో జన్మభూమి సభలను బుధవారం నిర్వహించారు. నగరపాలిక అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వార్డుల్లో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలలో అందుబాటులో ఉన్నారు. తిరుపతి ఎమ్మెల్యే, తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్, నగరపాలిక కమిషనర్, సబ్‌కలెక్టర్ సభల్లో పాల్గొని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. నగరపాలిక కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అత్యాధునిక వైద్య సేవలు లభిస్తున్నాయన్నారు. ఐదు ఆరోగ్య కేంద్రాలు, కృష్ణాపురం ఠాణా వద్ద ఉన్న నగరపాలిక వైద్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజల్లో చైతన్యం కలిగించేలా జన్మభూమి సభలు నిర్వహిస్తున్నామని, తద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందాలని కోరారు. తుడా అధ్యక్షుడు నరసింహ యాదవ్ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. నగరపాలిక అదనపు కమిషనర్ శ్రీదేవి, ఉపకమిషనర్ బాలాస్వామి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, అగ్నిమాపక అధికారి రమణయ్య, వైద్యాధికారిణి ఉషాకుమారి, పశువైద్యాధికారి సుబ్బారావు, ఎస్.ఈ సుధాకరరావు, ఎంఈలు చంద్రశేఖర్, జానీ, ప్రత్యేకాధికారులు ఈ సభలను పర్యవేక్షించారు.

ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ

నగరపాలిక పరిధిలోని వార్డులలో నిర్వహించిన జన్మభూమిలో 177 మందికి రేషన్‌కార్డులు, 72 మందికి పెన్షన్లు, 193 మందికి ఇళ్లు మంజూరు పత్రాలను నగరపాలిక కమిషనర్, తిరుపతి ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్న బీమా ద్వారా ముగ్గురికి పరిహారం పంపిణీ చేశారు. అన్ని వార్డుల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. జన్మభూమి సభల వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఉచిత నిరుద్యోగ శిక్షణకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలను పెద్ద సంఖ్యలో పేదలు వినియోగించుకున్నారు.



నూతన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

నేడు జన్మభూమి సభలు జరగనున్న వార్డులు

జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని ఐదు వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించడానికి నగరపాలిక అధికారులు ఏర్పాట్లు చేశారు. మూడోవార్డు పరిధిలోని పార్వతీపురం మాతమ్మగుడి వద్ద, 13వ వార్డు పరిధిలోని న్యూ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్, 23వ వార్డు పరిధిలోని లక్ష్మీనారాయణ కళ్యాణ మండపం, 33వ వార్డు పరిధికి సంబంధించి స్కావెంజర్స్ కాలనీ, 43వ వార్డు పరిధిలోని సప్తగిరి నగర్‌లోని శ్రీరామ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో భలు నిర్వహించనున్నట్లు నగరపాలిక కమిషనర్ హరికిరణ్ స్పష్టం చేశారు.



సంధ్య - ఎమ్‌సీఏ
సీవీఎస్-సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్- టైగర్ జిందాహై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రామునికోసం
ఐ.ఎస్.మహల్- నెక్స్ట్ నువ్వే
పళణి- వేళక్కారన్, సక్కా పోడు పోడు రాజా
సీఎస్ సినిమాస్(దేవేంద్ర)- జ్యూమాంజి
ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్ - ఆక్సిజన్
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస - ఒక్కక్షణం
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్

చెవిరెడ్డికి అరెస్టు వారెంట్ జారీ

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: ఓ క్రిమినల్ కేసులో తీర్పు వాయిదాకి హాజరు కాని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ న్యాయమూర్తి శాయికుమారి నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. పోలీసు కేసులోని కథనం మేరకు... 2016లో ముత్యాలరెడ్డిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన ఓ క్రిమినల్ కేసులో చెవిరెడ్డి నిందితులుగా ఉన్నారు. కేసు మూడో అదనపు మున్సిఫ్ కోర్టులో సాక్షుల విచారణ ముగిసింది. తుది తీర్పు వెలువరించాల్సిఉంది. కేసులో కోర్టు వాయిదాలకి చెవిరెడ్డి హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి నాన్‌బెయిల్‌బుల్ అరెస్టువారెంట్ జారీ చేశారు. అరెస్టు వారెంట్‌కి స్పందించక పోవటంలో బుధవారం కేసులో చెవిరెడ్డి బెయిల్‌కి జామీను ఇచ్చిన జామీనుదారులకి న్యాయస్థానం నోటీసులు జారీ చేస్తూ ఈ కేసుని ఈనెల 10కి వాయిదా వేశారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 84980 27965.

EDUCATION

మార్గ్ ఆధ్వర్యంలో మెప్మా ద్వారా 3 నెలలు 10th పాస్, తెల్ల రేషన్ కార్డు కలిగిన 18- 35 సం॥ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, MS Office, Tallyలో ఇవ్వబడును. ✆ 99897 25927, 77992 23265.

FURNITURE & FURNISHING

PEOPLE CARE

OLD AGE HOME

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

16 లక్షల 20 వేలకే డబుల్ బెడ్‌రూమ్ అపార్టుమెంట్స్. చంద్రగిరి పట్టణంలో తిరుపతి మెయిన్‌రోడ్డునందు అంజనాద్రి రెసిడెన్సి-IIలో అలార్టెడ్ కార్ పార్కింగ్, లిఫ్ట్ విత్ పవర్ జనరేటర్, 24 గంటల నీటిసరఫరా సౌకర్యాలతో అపార్టుమెంట్ కట్టి అమ్మబడును. కారు పార్కింగ్ మరియు లిఫ్ట్‌నకు ఛార్జీలు అదనం. బుకింగ్‌లు ప్రారంభం. ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇన్‌కంటాక్స్ అసోసియేట్స్ లేనివారికి కూడా బ్యాంకు రుణసదుపాయం కలదు. లార్వెన్ డెవలపర్స్, చంద్రగిరి. ✆ 93936 26376.

FLAT FOR SALE

తిరుపతి, కె.టి.రోడ్డు, లక్ష్మీ అపార్ట్‌మెంట్స్‌నందు అన్ని వసతులు గల 2 BHK ఫ్లాటు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించండి ✆ 95151 25854, 98856 34077.

HOUSE FOR SALE

తిరుచానూరు ప్రక్కన 35 అంకణములు ఇల్లు 46 లక్షలకు, తిరుచానూరులో 50 అంకణముల ఇల్లు 3 అంతస్తులు 67 లక్షలకు అమ్మబడును. ✆ 99088 80082, 93984 08829.

PLOT FOR SALE

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి గుడికి **3KM** సమీపంలో కొత్తూరు-గంగనగుంట వద్ద లక్ష్మీనారాయణ టెంపుల్ సిటి నందు Tuda ప్లాట్లు కలవు. ✆ 98490 99268.

MK GARDENS: ఏర్పేడు IIT, IISER, IT HUB లకు అతి చేరువలో హైవే మెయిన్ రోడ్డు వెంచర్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాట్లు కలవు. RKN Homes & Developers. ✆ 88015 01376, 90006 37999.

శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలకు దగ్గరగా లారాగార్డెన్స్ TUDA అప్రూవల్ వెంచర్‌నందు Plots సేల్స్‌కు కలవు. Sq.ft. Rs.750/- only. Jan 3 నుండి 15వ తేదీలోపు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg. వెండి ఫ్రీ. ✆ 98855 48822, 95055 78443.

TO-LET

TIRUPATI P.K.LAYOUT, 1st Floor & 2nd Floor. Each Floor 700 Sqt. Water facility. Rent for Offices. Cont: 91773 03076.

తిరుపతి ఆర్.సి.రోడ్ దగ్గర గోపాలరాజుకాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK, 1st & 2nd ఫ్లోర్స్‌లో 1 BHK అద్దెకు కలవు. 24 గం॥ నీటివసతి సౌకర్యం. LIC రోడ్‌లో సెకండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్ అద్దెకు కలదు. ✆ 97034 76777, 98854 67000.

తిరుపతి ఎయిర్ బైపాస్‌రోడ్‌లో అన్ని వసతులతో కూడిన బ్యూటీపార్లర్ మరియు ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ కెనరా బ్యాంకు దగ్గర బార్బర్ షాపు అద్దెకు కలదు. ✆ 97034 76777, 98854 67000.

JOBS

Wanted Doctors MBBS, DCH & Skin specialist. Ramachandra Hospital, Rajampet. ✆ 9666100254, 9866862008.

Wanted Lady Receptionist to work at Tirupathi in Ayurvedic Hospital Q: Inter+ Interview on 4th January Cont: 9581216216/ 8919649889.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

WANTED RECEPTIONIST & Student Councillors. Sal: Upto 12,000. Qlf: Any Degree. 2011- 2017 Pass Outs. Balaji Colony, Tirupati. ✆ 99665 57583.

WANTED COMPUTER OPERATORS for Physics/ Chemistry Material typing (In Math Type Software) ✆ 95507 26051, 97005 69912.

తిరుపతిలో TATA SKY లో పనిచేయుటకు Female Co-Ordinator కావలెను. Q: ఇంటర్ +. జీతం: Upto 10,000/- + ఇన్సెంటివ్స్. సం॥ SLV డిస్ట్రిబ్యూటర్స్, యశోదనగర్, కె.టి.రోడ్. ✆ 89775 59999.

SSC, ఇంటర్, డిగ్రీ, P.G., B.Tech వారికి ప్రైవేటు సంస్థలలో, MNC కంపెనీలలో అవుట్ సోర్సింగ్ ద్వారా కంప్యూటర్ OP, అటెండర్స్, సూపర్‌వైజర్స్, నర్సింగ్, హౌస్‌కీపింగ్ వారు కావలెను. తిరుపతి ✆ 70939 76549.

తిరుపతిలోని ప్రముఖ ISO సర్టిఫైడ్ వివాహ సంస్థ నందు పనిచేయుటకు లేడీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 0877-2245461, 98666 98833.

బెంగుళూరు & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

హోటల్‌లో తిరుపతినందు పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్, అసిస్టెంట్స్ అర్జంటుగా కావలెను. ✆ 97049 06250, 91820 23979.

VAGMI FINANCE, చిత్తూరునందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు 2 వీలర్ కలిగిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 88951.

శ్రీరామ్ గ్రూప్ సంస్థలో ఉత్సాహవంతులైన బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఏదైనా డిగ్రీ. వ: 30 సం॥లోపు. 2 వీలర్ తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం. పెట్రోలు, ఇన్సెంటివ్స్ కలవు. ఇంటర్వ్యూ 6-1-18. శ్రీరామ్ చిట్స్ జోనల్ ఆఫీసు, కెనరా బ్యాంక్ 3rd ఫ్లోర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సంప్రదించండి ✆ 98498 24011.

సూర్య హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు GNM/ ANM, PRO లు, ఫార్మసిస్టులు, ఆయమ్మలు మరియు Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 95021 94848, 92477 99341.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.





దేవాలయాల నిర్మాణ బృందాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నెల్లూరు జిల్లా సమన్వయకర్త సునీల్

జిల్లాలో 48 నూతన దేవాలయాలు నిర్మాణం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : తితిదే ఆర్థిక సహకారంతో, ఎండోమెంట్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. చిత్తూరు జిల్లాలో 48 నూతన ఆలయాలు నిర్మాణం జరుగుతోందని దేవాదాయశాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్‌డీపీటీ) నెల్లూరు జిల్లా కో- ఆర్డినేటర్ సునీల్ అన్నారు. బుధవారం మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీలో ఉన్న రామాలయంలో దేవాలయ నిర్మాణ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తితిదే సహకారంతో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాల్లో గత ఏడాది కాలంలో 500 ఆలయాలు నిర్మాణం చేపట్టామన్నారు. చిత్తూరు జిల్లాలో 48 ఆలయాల నిర్మాణం జరుగుతుండగా, ఇందులో 18 ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 30 ఆలయాలు మార్చి చివరి నాటికి పూర్తవుతాయని ఆయన తెలిపారు. ప్రతి ఆలయానికి రూ.5 లక్షలు తితిదే నిధులు ఇస్తుందన్నారు. నెల రోజుల పాటు పూజారి శిక్షణ ఉచితంగా ఇస్తామన్నారు. ఎంపికైన వ్యక్తి పూజారిగా ఉంటూ హిందూ ధర్మ ప్రచారకునిగా కొనసాగుతారని ఆయన పేర్కొన్నారు. తితిదే నిర్మించిన ఆలయాలకు తితిదే ద్వారా విగ్రహం, గొడుగులు, మైక్‌సెట్ కూడా ఇస్తామన్నారు. కాణిపాకం కేంద్రంగా ప్రతి నెలా 10 రోజుల పాటు 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉచితంగా భజన శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ త్రిశూలపాణి, జిల్లా ధర్మప్రచారక్ కె.రెడ్డెప్ప, రెడ్డెప్పరావు, రాజేష్‌లతో పాటు జిల్లా మొత్తంలో నిర్మాణంలో ఉన్న 48 ఆలయాల నుంచి 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

జన్మభూమిసభలో గందరగోళం

భాస్కరపేట (శ్రీకాళహస్తి), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి పట్టణం ఆరో వార్డులో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదానికి దారితీసింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వైకాపా పురపాలక సంఘ ఫ్లోర్‌నేత మిద్దెల హరి, అక్కడి వార్డు కౌన్సిలర్ గీత మాట్లాడుతూ నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ప్రజలకు ఒరిగింది శూన్యమేనంటూ విమర్శించారు. పురపాలక పరిధిలో దాదాపు రూ.80 లక్షల మేర పనులను తుఫాన్‌నగర్ వార్డుకు కేటాయించడం పట్ల తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. రేషన్‌కార్డుల కోసం నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. లంకమిట్ట గిరిజన కాలనీ అభివృద్ధికి ప్రస్తుత పాలకులు తీసుకున్న చర్యలు నామమాత్రమేనంటూ ధ్వజమెత్తారు. పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథితో పాటు భాజపా కౌన్సిలర్ లత, తెదేపా కౌన్సిలర్లు సుప్రజ, ప్రసాద్‌నాయుడు, విజయకుమార్, జయ తదితరులు తమదైన రీతిలో వాళ్ల విమర్శలను తిప్పికొట్టారు. సొంత వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి గైర్హాజరైన వైకాపా కౌన్సిలర్ మిద్దెల హరి ఆయనకు సంబంధం లేని వార్డుకు వచ్చి ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. ఎస్సీ, ఎస్టీ వార్డుల నిధులను అన్నీ ఒకే వార్డుకు అప్పగించడంపై పురపాలక సంఘ సమావేశంలో చర్చకు తీసుకువచ్చినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదంటూ భాజపా కౌన్సిలర్ లత ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల విషయమై ప్రస్తుతం ఎవరైతే విమర్శలు చేస్తున్నారో.. వాళ్లే ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంత వరకు సమంజసమంటూ ఆమె ప్రశ్నించారు. అలాగే ఇక రేషన్‌కార్డుల విషయానికి వస్తే.. కుటుంబం నుంచి వేరు పడ్డాక విధిగా అందుకు తగ్గ సమాచారంతో దరఖాస్తులు అందజేయాల్సి ఉందన్నారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయ ప్రతినిధులు చెప్పినా లబ్ధిదారులు ఆ ప్రకారం చేపట్టని కారణంగా రేషన్‌కార్డులు రాలేదని, ప్రస్తుతం ఆన్‌లైన్ చేపట్టడంతో వీలైనంత త్వరలో కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామంటూ కమిషనర్ రమేష్‌బాబు హామీ ఇచ్చారు. అందరూ సర్దుబాటు చేయడంతో సమావేశం సద్దుమణిగింది.



ఆరోవార్డు సభలో వైకాపా, తెదేపా నేతల వాగ్వాదం

ననియాలలో ఏర్పాట్లు ప్రారంభం

○ 9న ముఖ్యమంత్రి చంద్రబాబు రాక ○ జిల్లా పాలనాధికారి స్థల పరిశీలన

రామకుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే మంగళవారం (9న) రామకుప్పం మండలంలో పర్యటించనుండటంతో జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్‌బాబు తదితర అధికారులు బుధవారం ఏర్పాట్లను ప్రారంభించారు. ననియాల వద్ద బహిరంగ సభ నిర్వహణకు స్థలాలను పరిశీలించారు. ఏనుగుల శిక్షణ కేంద్రంలో గజరాజులను వీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తొమ్మిదిన మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇక్కడికి చేరుకుంటారన్నారు. స్థానికంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి అభివృద్ధి కార్యక్రమాల స్టాల్స్‌ను చూస్తారన్నారు. అనంతరం 'జన్మభూమి-మాఊరు' బహిరంగ గ్రామసభలో పాల్గొంటారని చెప్పారు. సాయంత్రం రోడ్డు మార్గంలో కుప్పం రహదారులు, భవనాలశాఖ అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేస్తారు. 10న పీఈఎస్ వైద్య కళాశాలకు చేరుకుని సమీపంలోని డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభిస్తారు. పీఈఎస్ హెలిప్యాడ్ నుంచి తిరుగుపయనమవుతారు. ఈమేరకు పర్యటన ప్రాథమికంగా ఖరారైనట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డీఎస్పీ మహేశ్వరరాజు, స్పెషల్‌బ్రాంచి డీఎస్పీ రామకుమార్, పలమనేరు డీఎస్పీ చౌడేశ్వరి, కుప్పం సీఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది, ఇతర అధికారులతోపాటు మండల తెదేపా అధ్యక్షులు ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మునస్వామి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, నాయకులు సీతాపతి, పట్రనారాయణ, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్‌బాబు తదితరులు



ననియాల శిక్షణ కేంద్రంలో ఏనుగు వద్ద జిల్లా పాలనాధికారి, పోలీసు అధికారి, తదితరులు

(మొదటి పేజీ తరువాయి) నగరపాలిక కార్మికులు, 649 మంది ఒప్పంద ఉద్యోగులు ఇంటింటి చెత్త సేకరిస్తున్నారు. రహదారులు, వీధులను శుభ్రం చేస్తున్నారు. వీరిపై 10 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, ఇద్దరు శానిటరీ సూపర్‌వైజర్‌లు పర్యవేక్షిస్తారు. నగరంలో వెయ్యి కిలోల సామర్థ్యం గల 144 చెత్త కుండీలు, 500 కిలోల సామర్థ్యం గల 200 చెత్త కుండీలు (డంపర్ బిన్స్) ఉన్నాయి. ఒకేసారి 6 టన్నుల చెత్తను తరలించగల 11 డంపర్ ప్లేసర్లు, 12 టన్నుల చెత్తను తరలించగల 4 కాంపాక్టర్‌లు, 16 ట్రాక్టర్లు, 4 టిప్పర్‌లు ఉన్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలకు అనుగుణంగా నగరంలో ప్రతి 500 మీటర్లకో మరుగుదొడ్డి అందుబాటులో ఉండాలి. నిబంధనలను అనుసరిస్తూ ప్రస్తుతం నగరంలో ప్రజా, ఈ-మరుగుదొడ్లను కలిపి 38 మరుగుదొడ్లు అందుబాటులోకి తెచ్చింది. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ప్రజా సమూహాల ఉన్న ప్రాంతాలలో 11 సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. బహిరంగ మూత్ర విసర్జనను నియంత్రించేందుకు నగరంలో 31 ప్రాంతాల్లో ఉచిత మూత్ర విసర్జన కేంద్రాలను ఏర్పాటు చేశారు. తిమ్మినాయుడు పాలెం, రాజీవ్‌నగర్, ముత్యాలరెడ్డిపల్లె పంచాయతీలు నగరపాలికలో విలీనం కాక ముందు ఉన్న 16 కి.మీ విస్తీర్ణంలో పెద్ద సంఖ్యలో మరుగుదొడ్లను నిర్మించారు. నగరంలోని 18 పెట్రోలు బంకుల్లో మరుగుదొడ్లను ప్రజల అవసరాలకు అనుమతించేలా ఆదేశాలు జారీ చేశారు. భక్తులు సంచరించే ఏడు ప్రధాన రహదారులు రోజుకు రెండు సార్లు శుభ్రం చేస్తారు.

మన నగరం... మన చేతుల్లో!

మార్కులు కొట్టేద్దాం!

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో మూడు విభాగాలలో మార్కులు కేటాయిస్తారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక పరిశీలనల బృందం తిరుపతికి వచ్చి.. పరిశీలించి మార్కులు వేస్తారు. నగరపాలిక చేపట్టిన చర్యలు (డాక్యుమెంటేషన్), ప్రత్యక్ష పరిశీలనలు (డైరెక్ట్ అబ్జర్వేషన్), ప్రజాభిప్రాయాలు (సిటిజన్ ఫీడ్ బ్యాక్) అనే మూడు విభాగాల్లో మార్కులు ఉంటాయి. మొదటి పరీక్ష కార్యాలయానికే పరిమితమవుతుంది. దస్త్రాల మీద ఉన్న అంశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? లేదా అని తెలుసుకునేందుకు రెండు, మూడో పరీక్షల్లో తేలుస్తారు. ఈ విభాగాల్లో చేసే స్కోర్‌ను బట్టి.. ర్యాంకు నిర్ధరణ అవుతుంది. దేశంలోని వంద మంది నగరపాలిక కమిషనర్లు, వారి ప్రతినిధులు ఇటీవల తిరుపతిలో పర్యటించి ఇక్కడ చేపట్టిన శుభ్రత చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కాని స్థానికుల్లో మాత్రం సంతృప్తి లోపించింది. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, మలమూత్ర విసర్జన చేస్తున్నప్పటికీ పౌరస్పందన కొరవడింది. కాలనీ కమిటీలు, వాణిజ్య, వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు, నగరాభివృద్ధిని ఆశిస్తున్న క్లబ్బులు చొరవ తీసుకొని ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేస్తేనే ఆశించిన ర్యాంకు తిరుపతి సొంతమవుతుంది.

సవరించుకోవాల్సిన అంశాలు: 2017 స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో రెండు అంశాలలో తిరుపతి నగరం మెరుగైన ఫలితాలు రాబట్టగలిగి ఉంటే దేశంలోనే తొలి మూడుస్థానాల్లో నిలిచేది. డాక్యుమెంటేషన్ పరంగా నగరపాలిక అధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవస్థీకృతమైన అన్ని చర్యలు చేపట్టారు. అసలు సమస్య ప్రజాభిప్రాయ సేకరణతోనే ఏర్పడుతుంది. సర్వే బృందం అధికారులు తిరుపతి స్థానికులను, యాత్రికులను ఇక్కడి పరిశుభ్రతపై ప్రశ్నించినప్పుడు ఎక్కువ మంది పెదవి విరిచారు. నగరపాలిక చేపట్టిన చర్యలేంటి? గతంలో తిరుపతి ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉంది? మన బాధ్యత ఎంత? అన్న అంశాలపై అవగాహన లేకుండా.. తేలిగ్గా 'బాగాలేదు', 'ఫర్లేదు' అని జవాబిచ్చారు. వాస్తవాలు గ్రహించి.. అభిప్రాయాలు వెల్లడిస్తే.. తిరుపతి మెరుగైన ర్యాంకు సాధించడంతో పాటు.. ఆ మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టుకునే ఆస్కారం ఉంది.

కేంద్ర బృందం పరిశీలించే అంశాలు

మురికివాడలు, కాలనీలు, ప్రణాళిక బద్ధంగా నిర్మించిన ప్రాంతాలు, ప్రణాళికేతర నిర్మాణాలు, గృహ సముదాయాలు, ప్రధాన రహదారులు, మార్కెట్‌లు, వాణిజ్య ప్రాంతాలు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, కుంటలు, చెరువులు, రద్దీ ప్రాంతాలు, హోటళ్లు వద్ద నగరపాలిక చేపట్టిన శుభ్రత చర్యలు. అనంతరం అధికారులతో సంబంధం లేకుండా రహస్యంగా ప్రజాభిప్రాయ సేకరణ.

నిబంధనలు కఠినతరం

అపరిశుభ్రతను నియంత్రించేందుకు నగరపాలిక అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించే వారి నుంచి అపరాధ రుసుములు వసూలు చేస్తున్నారు. నగరపాలిక పారిశుద్ధ్య కార్మికులకు ముఖ ఆధారిత బయో మెట్రిక్, సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను తప్పనిసరిగా తూకివాకం ప్లాంటుకు చేర్చడం, అన్‌సైట్ కంపోస్టింగ్‌కు ప్రోత్సాహం, చెత్త కుండీలు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే అనుమతులు రద్దు, కార్మికులు శుభ్రం చేశాక దుకాణదారుల నుంచి సంతకాల సేకరణ, శాస్త్రీయ విధానాల్లో తడి, పొడి చెత్త నిర్వహణ, మార్కెట్‌లలో ఉత్పత్తి అయ్యే చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారీ లాంటి అనేక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు వాటిని మండలి తీర్మానాల రూపంలో అమలు చేస్తున్నారు.

మహా సంకల్పం.. ఆదిలోనే విఘాతం

(మొదటి పేజీ తరువాయి) ఉపాధ్యాయులు భాగస్వాములయ్యారు. పూర్తైన ప్రశ్న పత్రాలను సంబంధిత పాఠశాలలకు మెయిల్ ద్వారా పంపించే బాధ్యత విద్యాశాఖ చేపట్టింది. ఇలా చేపట్టడం విద్యార్థులకు ఎంత ఉపయోగకరం. అయితే ప్రశ్నపత్రాలను ముందుగా పంపించడం ద్వారా విద్యార్థులను ఆ ప్రశ్నలకు సమాధానాలు చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించడంతో ఆ విద్యార్థి ప్రతిభను గుర్తించేందుకు విఘాతం ఏర్పడుతుంది.

ఇకపై మధ్యాహ్నం 2గంటలకు పంపిస్తాం



మహాసంకల్పానికి రూపొందించిన ప్రశ్నపత్రాలను గురువారం నుంచి మధ్యాహ్నం 2గంటల తర్వాత సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపించాలి. మెయిల్ గాని వాట్సప్ ద్వారా పంపించాలని అధికారులను ఆదేశించాం. ఇకపై ఎట్టి పరిస్థితుల్లో ముందుగా ప్రశ్నపత్రం పంపించకూడదు. పదోతరగతి విద్యార్థులు కోసం ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తరగతులు బోధిస్తున్నాం. సంకల్పానికి విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రతి విద్యార్థి కనీస ఉత్తీర్ణత మార్కులు సాధించాలన్నదే మహా సంకల్ప ఉద్దేశం. **- పాండురంగ స్వామి, జిల్లా విద్యాశాఖాధికారి**

11గంటలకే వాట్సాప్‌లో ప్రత్యక్షం

మహాసంకల్పం జిల్లాలో ప్రారంభమైన తొలి రోజు (బుధవారం) పరీక్ష ప్రారంభానికి ముందే ప్రశ్నపత్రం వాట్సాప్‌లో ప్రత్యక్షమయింది. చదువులో వెనుకబడిన విద్యార్థులకు పునశ్చరణ ద్వారా కనీసం ఉత్తీర్ణత మార్కులు సాధించడం, ర్యాంకర్ విద్యార్థి మరిన్ని మార్కులు సాధించడానికి ఈ మహా సంకల్పం దోహదపడుతుంది. జిల్లా విద్యాశాఖ గత కొన్నేళ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తోంది. సంకల్పం ప్రారంభమైన రోజు నుంచి ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేకంగా కేటాయించిన గంట సమయంలో విద్యార్థులను అర్ధగంట చదివించడం, తర్వాత మరో అర్ధగంట 25మార్కులకు పరీక్ష పెట్టడం ఇందులో కీలకాంశం. సాధారణంగా పరీక్ష నిర్వహించే సమయానికి గంటన్నర ముందుగా ప్రశ్న పత్రాన్ని వాట్సాప్‌లో, లేదా పాఠశాలకు మెయిల్ ద్వారా అధికారులు పంపించాల్సి ఉంది. అయితే 11గంటలకే ప్రధానోపాధ్యాయులకు తొలి రోజు మెయిల్‌లో ప్రశ్నపత్రాన్ని అధికారులు పంపించారు. అందులో చాలా మంది హెచ్ఎంలు వాటిని వెంటనే వాట్సప్‌లో ఉంచడంతో ఈ ప్రశ్నపత్రం బహిర్గతమైంది. ఆ ప్రశ్నలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయడంతో విద్యార్థుల నుంచి ఆశిస్తున్న ప్రయోజనానికి ఆటంకం కల్గింది. తద్వారా విద్యార్థులకు ఎంత మేరకు ప్రయోజనమో అధికారులు పునరాలోచించాలి.

● ఇటీవల జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పదిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించే విద్యార్థుల వివరాలను తీసుకుని వారికి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొనడంతో ఈ ఏడాది రెండు రకాల ప్రశ్న పత్రాలను తయారు చేశారు. అందులో ఏ గ్రేడు సాధించిన విద్యార్థులకు, మరొకటి దిగువశ్రేణి గ్రేడు కల్గిన విద్యార్థులకు రూపొందించారు. అయితే అందులో తప్పులు కన్పించడం విశేషం. మొదటి రోజు జరిగిన ప్రశ్నపత్రానికి 1, 2, 3 పాఠ్యంశాలతో పాటు ఉపవాచకమైన రామయణంలోని బాలకాండ, అపరిచిత గద్యం ఇవ్వాల్సి ఉంది. అయితే నాల్గో పాఠానికి సంబంధించిన ప్రశ్నలు ఇవ్వడం గమనార్హం. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మహా సంకల్పం సిద్ధించేలా విద్యాశాఖ కృషి చేయాల్సి ఉంది.

15 శాతం రిజర్వేషన్ సాధించుకుందాం

ముద్రగడ పద్మనాభం

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: బీసీల్లో స్థానం కోసం ప్రభుత్వం ప్రకటించిన ఐదుశాతం రిజర్వేషన్‌కు బదులు 15 శాతం సాధించుకునేందుకు కాపు, బలిజలు ప్రయత్నించాలని రాష్ట్ర కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం కోరారు. వ్యక్తిగత కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి తిరుపతికి చేరుకున్న ఆయన్ను వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో జిల్లా బలిజ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రైవేటు హోటల్‌కు చేరుకుని, అక్కడ బలిజ సంఘం నాయకులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. బీసీల్లో స్థానం, రిజర్వేషన్ సాధించుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమానికి జిల్లా బలిజ కులస్తులు మద్దతుగా నిలిచారని అన్నారు. చిత్తూరు జిల్లా నుంచి ఉద్యమం ఉద్ధృతంగా నిర్వహించడానికి కృషి చేసిన బలిజ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్‌ను 15 శాతం పెంచుకునేందుకు కాపులు, బలిజలు అవసరమైతే మళ్లీ ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీ చేసిన ప్రతిపాదన బిల్లు పార్లమెంట్‌కు చేరేవిధంగా కాపు నాయకులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం ఉద్యమానికి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైకాపా యువజన విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు, జిల్లా బలిజ సంఘం నాయకుడు బండ్ల లక్ష్మీపతి, కాపు, బలిజ సంఘం నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముద్రగడ పద్మనాభాన్ని సత్కరిస్తున్న జిల్లా బలిజ సంఘం నాయకులు

ప్రత్యేకాధికారిగా వేణుగోపాల్ నియామకం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు ప్రత్యేకాధికారిగా ఎస్.వేణుగోపాల్‌ను నియమిస్తూ తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో ట్రస్టు డిప్యూటీ ఈవోగా పని చేస్తూ గత నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. వేణుగోపాల్ సేవలు వినియోగించుకోవాలని సంకల్పించిన దేవస్థానం యాజమాన్యం ప్రత్యేకాధికారిగా నియమించింది. ఏడాది పాటు విధుల్లో ఉండేలా నియామకం జరిగింది.



'అంగన్‌వాడీలకు వెలుగులు'

రూ.20 లక్షల విరాళం అందించిన గ్రానైట్ పరిశ్రమల సంఘం



రూ.20 లక్షల చెక్కును జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్నకు అందిస్తున్న చిత్తూరు జిల్లా గ్రానైట్ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు నాని, సభ్యులు

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జన్మభూమి స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా ఉన్న 150 అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టీవీలను అందించేందుకు రూ. 20 లక్షల విరాళాన్ని అందించారు జిల్లా గ్రానైట్ పరిశ్రమల సంఘం సభ్యులు. బుధవారం రాత్రి జిల్లా గ్రానైట్ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు నాని ఆధ్వర్యంలో సంఘం నేతలు, సభ్యులు జిల్లా సచివాలయంలో జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్నను కలిసి రూ. 20 లక్షల చెక్కును అందించారు. జిల్లాలో వినూత్నంగా చేపట్టిన అంగన్‌వాడీకి వెలుగులు.. జన్మభూమి-మాఊరు కార్యక్రమాల స్ఫూర్తితో తమవంతు సాయంగా ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు నాని ఈ సందర్భంగా చెప్పారు. జిల్లాలో లక్షలాది మంది చిన్నారులకు మంచి జరగాలనే ఉద్దేశంతో గ్రానైట్ పరిశ్రమలోని వారంతా చర్చించుకొని 150 టీవీలను అందించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. గ్రానైట్ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు, సభ్యులను జిల్లా పాలనాధికారి అభినందించారు. మీ ఉదార విరాళం మరింతమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

గజమంత బంధం.. శిక్షణతో అందలం!

- జూలో మదపుటేనుగులకు శిక్షణ
- కుంకీల సేవలోనూ ప్రథమం



శిక్షణలో భాగంగా ఏనుగులను తిప్పుతున్న శిక్షకుడు

ఏనుగు అంటే పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఆసక్తి. సరదాలను తీర్చే వన్యప్రాణి. అంతకు మించి అతి భయంకరమైంది. అడవుల్లో స్వేచ్ఛగా సంచరిస్తూ పెద్ద బలంతో తిరిగే జంతువు. తన దారిలో వటవృక్షాలు ఎదురొచ్చినా కూకటివేళ్లతో పెకలించగల బలశాలి. అలాంటి ఏనుగుల బలాన్ని సైతం అణచివేసి, సాధారణ జీవిగా మార్చగల అసాధ్యుల బలంతో, తన గజ బలగాన్ని పెంచుకుంటోంది.. తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల.

- న్యూస్‌టుడే, మంగళం

తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో మూడు మగ, మూడు ఆడ ఏనుగులు పునరావాసం పొందుతున్నాయి. జూకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతూ, సరదగా తన విన్యాసాలతో అలరిస్తున్నాయి. వీటి గతమెంతో భయానకం. జనాన్ని ఠారెత్తించి, రైతులను పొలాల వెంట పరుగులు పెట్టించాయి. గ్రామాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించాయి. కొంతమంది ప్రాణాలను బలితీసుకున్నాయి. ఇందులో మొదటి వరుసలో నిలిచేది 44 సంవత్సరాల వయసున్న మగ ఏనుగు **గణేష్.** ఇది రామకుప్పం మండలం పరిధిలోని ననియాల అటవీ ప్రాంతంలో ఉంటూ, తన మందీ మార్బలంతో సమీప గ్రామాల పరిధిలోని పంటపొలాలను ధ్వంసం చేస్తూ బీభత్సాన్ని సృష్టించేది. అప్పట్లో ఇది వేటగాళ్ల తుపాకీ గుళ్ల దెబ్బ తిని, బుల్లెట్ శరీరంలో ఉన్నా తన ఆగడాలను సాగించేది. 1997లో తిరుపతి జూపార్కు అధికారులు, వైద్యుల సహకారంతో పట్టి బంధించి జూకు తీసుకువచ్చారు. వైద్యులు గణేష్ శరీంలోని బుల్లెట్‌ను తొలగించి, మావటీల సహకారంతో శిక్షణ ఇప్పించి దారికి తెచ్చారు. ఇప్పుడు ఈ ఏనుగే కుంకీగా మారి అభయారణ్యంలో భయానకం సృష్టిస్తూ తనలాగే ప్రవర్తిస్తున్న మదపుటేనుగుల ఆగడాలను అణచివేస్తోంది.

సాధారణ జీవిగా బాలాజీ

గణేష్‌లానే విధ్వంస చరిత్ర కలిగి ఉన్న 23 సంవత్సరాల వయసున్న మరో ఏనుగు **బాలాజీ.** ఇది జిల్లాలోని రామసముద్రం అటవీ ప్రాంతం పరిధిలోని పంటపొలాలను ధ్వంసం చేస్తూ అడ్డువచ్చిన రైతు ప్రాణాలను తీసుకుంది. 2016లో జూ అధికారులు పట్టి బంధించి జూపార్కుకు తీసుకువచ్చారు. శిక్షకుల చేత శిక్షణ ఇప్పించి, దారిలోకి తీసుకువచ్చారు.

- మందలో సీనియర్ ఏనుగు 55 సంవత్సరాల **రాణి.** దీన్ని హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కు నుంచి తీసుకువచ్చారు. దీనికి కూడా జూలోని ఏనుగుల శిక్షకులు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. 43 సంవత్సరాల వయసున్న **వెంకన్న** 12 ఏళ్ల వయసులో తన మంద నుంచి వేరుపడి ఒంటరిగా నెల్లూరు సమీపంలోని మైపాడు బీచ్‌లో సంచరిస్తూ, జనాన్ని హడలెత్తిస్తూ ఉండేది. దీన్ని 1989లో జూపార్కుకు తీసుకువచ్చి, శిక్షణ ఇప్పించి సందర్శకులకు పరిచయం చేశారు. **పద్మావతి** 19 సంవవత్సరాల వయసున్న ఈ ఏనుగును 6 సంవత్సరాల వయసులో రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి తీసుకువచ్చారు. 2002 సంవత్సరంలో ఇక్కడికి తీసుకువచ్చి శిక్షణ ఇప్పించి, సందర్శకులను అలరించేలా చేస్తున్నారు. ఆరో ఏనుగు 50 సంవత్సరాల **లక్ష్మీ** కర్నూలు జిల్లా మంత్రాలయం సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి తీసుకువచ్చారు.

సుశిక్షితులైన శిక్షకులు..

ఏనుగుల మదాన్ని అణచి, వాటిని పట్టి బంధించి, సాధు జంతువులుగా మార్చడంలో జూపార్కులోని సుశిక్షితులైన శిక్షకులు పాత్ర ప్రధానం. జూపార్కులో శిక్షకులుగా అలిగేషన్, పొన్నుస్వామి, నాగరాజు, గంగాధర్, శివయ్య, కృష్ణయ్య ఉన్నారు. వీరు జూ వైద్యులు తోయిబాసింగ్, అరుణ్‌ల సహకారంతో ఏనుగులకు సమర్థ శిక్షణ ఇస్తున్నారు. అడవుల నుంచి రెస్క్యూ చేసి జూకు తీసుకువచ్చే ఏనుగులను మొదటగా వీరు దుంగలతో ఏర్పాటు చేసిన క్రాల్‌లో ఉంచి శిక్షణ ఇస్తారు. ప్రత్యేక శబ్దాలతో ఏనుగుల నడక, నడత, ప్రవర్తనను క్రమబద్ధీకరిస్తారు. అలానే అడవి ఏనుగులను నియంత్రించే కుంకీలుగా తీర్చిదిద్దుతారు. రోజూ శిక్షణ ఇప్పించడంతోపాటు, ఉదయం 9 గంటల నుంచి 11 వరకు ఐదు కిలోమీటర్లమేర నడిపిస్తారు. సమయానికి ఇష్టమైన ఆహారాన్ని అందించడాన్ని కూడా వీరే ప్రధానంగా చేస్తుంటారు. ఈబంధంతోనే ఏనుగులు శిక్షకులను బాగా గుర్తుపెట్టుకుని, వారి ఆదేశాలను శిరసావిహిస్తూ ఉంటాయి.

పర్స్ కేంద్రం.. పరిశోధన క్షేత్రం!

భారతదేశంలో విశ్వవిద్యాలయాల కేంద్రంగా పరిశోధన రంగాన్ని విస్తృతం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశోధన ప్రోత్సాహక సంస్థ(రీసెర్చ్ ఫండెడ్ ఏజెన్సీస్)ల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ'(డీఎస్‌టీ) ప్రముఖమైంది. భారతదేశ పరిశోధన రంగం ప్రగతి మలుపు తిరగడానికి 2011 వేదికైంది. ఆ ఏడాది డీఎస్‌టీ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలతో దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల్లో పరిశోధన రంగానికి మహర్దశ పట్టింది. ఆ కోవలోనే శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం సైతం డీఎస్‌టీ అందించిన చేయూతతో పరిశోధన రంగాన్ని పదిలం చేసుకుంది. దేశవ్యాప్తంగా డీఎస్‌టీ ప్రవేశపెట్టిన 'ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'(పర్స్) సెంటర్ ఎస్వీయూకు అందివచ్చింది. 2011లో ఎస్వీయూ వేదికగా ఏర్పాటైన ఈ కేంద్రం వర్సిటీలోని శాస్త్ర, సాంకేతిక విభాగాల్లో పరిశోధనలు విస్తృతం చేసేందుకు దోహదపడింది. మొదటి దశను పూర్తిచేసుకుని ప్రస్తుతం రెండో దశలోకి అడుగుపెట్టింది.

- న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం)



పరిశోధనలు నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

- పరిశోధక విద్యార్థులకు ఉపయుక్తం
- తాజాగా రెండోదశలో రూ.17.15 కోట్లు కేటాయింపు
- డీఎస్‌టీ ఆధ్వర్యంలో పరిశోధనలకు పెద్దపీట



కేంద్రంలో ప్రయోగాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏర్పాటైన పర్స్ సెంటర్‌కు ఇప్పటివరకు రూ. 23 కోట్లు డీఎస్‌టీ మంజూరు చేసింది. నిబంధనల మేరకు సీనియర్ ఆచార్యులైన డాక్టర్ డీవీఆర్ సాయిగోపాల్, డాక్టర్ ఎస్. విజయ భాస్కర్ రావు నేతృత్వంలో యువ శాస్త్రవేత్తలైన డాక్టర్ కె. వెంకట సుబ్బయ్య, డాక్టర్ వై. సుబ్బారావు కేంద్రంలో పరిశోధన శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు. కేటాయించిన నిధులతో అంతర్జాతీయ స్థాయి పరిశోధన పరికరాలు కొనుగోలుచేశారు. ఆధునిక పరిశోధన పరికరాలతో ఏర్పాటైన కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించారు. ప్రతిరోజూ ఉదయం 10గంటల నుంచి ప్రారంభమై.. విద్యార్థుల అవసరాన్ని బట్టి పనివేళలు మారుతుంటాయి.

విస్తృత సేవలు

విశ్వవిద్యాలయాల్లో ప్రతి విభాగంలోనూ ప్రయోగశాలలను ఏర్పాటు చేయడమంటే ఆర్థిక భారంతో కూడుకున్న అంశం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న డీఎస్‌టీ ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాలకు పర్స్ సెంటర్లను కేటాయించింది. అలా ఎస్వీయూలో ఏర్పాటైన కేంద్రం తన సేవలను ఎస్వీయూకే కాకుండా, పక్కనున్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధకులకు, ఐఐటీ, ఐఐఐటీ, ఐజర్, వీఐటీ(వేలూరు), పశువైద్య, వ్యవసాయ వర్సిటీలు, కర్నూలులోని రాయలసీమ, నెల్లూరులోని విక్రమసింహపురి, అనంతపురంలోని ఎస్కేయూ తదితర ఉన్నత విద్యా సంస్థలకు సంబంధించిన పరిశోధకులు ఉపయోగించుకుంటూ పరిశోధనలను సాగిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలో నానోటెక్నాలజీ రీసెర్చ్, క్యాన్సర్ రీసెర్చ్, యాంటీ డయాబెటిక్ స్టడీస్, శాంపిల్ అనాలసిస్, స్పెక్ట్రోస్కోపిక్ అనాలసిస్, పార్టికల్ అండ్ జీటా పొటెన్షియల్ అనాలసిస్, టాక్సిలాజికల్, ఎలిమెంటల్ అనాలసిస్, స్ట్రక్చర్ అండ్ మాలిక్యూల్ అనాలసిస్, జీన్ ఎక్స్‌ప్రెషన్ స్టడీస్, డీఎన్ఏ, ఆర్ఎన్ఏ ప్రొటీన్ అనాలసిస్, ఎంజైమ్ అనాలసిస్, యాంటీ మైక్రోబియల్ స్టడీస్ తరహా పరిశోధనలు, 'ఇన్‌హౌస్ ప్రాజెక్ట్స్' ఇక్కడ నిరంతరం కొనసాగుతున్నాయి.

ఎస్వీయూ విద్యార్థులకు ఉచితం..

కేంద్రంలో పరిశోధనలు నిర్వహించుకోవడానికి ఎస్వీయూలోని అన్ని విభాగాల విద్యార్థులు ఎలాంటి పరిశోధన రుసుం చెల్లించనక్కర్లేదు. బయటి విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థుల నుంచి నామమాత్రంగా యూజర్ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. వారి నుంచి వసూలు చేసే ఛార్జీలను కేంద్రం నిర్వహణ, రసాయనాల కొనుగోలు, మరమ్మతులకు వినియోగిస్తున్నారు. పరిశోధనల నిర్వహణ కోసం వచ్చే అభ్యర్థనలను పరిశీలించి, వారికి నిర్దేశిత తేదీ, సమయాన్ని కేటాయిస్తున్నారు. పరిశోధకులకు కేటాయించిన సమయంలోనే నేరుగా వచ్చి పరిశోధనలు నిర్వహించుకోవచ్చు. సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేకంగా పరిశోధన శిక్షకులు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. వీరితో పాటుగా, ఆయా సబ్జెక్టులో ప్రావీణ్యం ఉన్నవారు సేవలందిస్తున్నారు. వర్సిటీకి నాక్ ఏ+ గ్రేడ్ రావడంలోనూ కేంద్రం కీలకపాత్ర పోషించిందనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఎస్వీయూ పరిశోధన రంగానికే తలమానికంగా ఉన్న కేంద్రం నిర్వహణను శాశ్వత ప్రాతిపదికన యంగ్ సైంటిస్ట్‌లను కేటాయించాలని విద్యార్థులు కోరుతున్నారు.



ఎస్వీయూలోని పర్స్ సెంటర్

నూతన పరికరాలు కొనుగోలు చేయబోతున్నాం



పర్స్ సెంటర్‌కు ఇటీవలే డీఎస్‌టీ రెండో దఫా క్రింద రూ. 17. 15కోట్లు కేటాయించింది. ఈ నిధులతో మరింతగా అభివృద్ధి చేయబోతున్నాం. పరిశోధన అవసరాల దృష్ట్యా అధునాతన పరిశోధన పరికరాలను కొనుగోలు చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. దక్షిణ భారతదేశంలోకే అత్యంత అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రంగా పర్స్ కేంద్రం ఖ్యాతికెక్కడం సంతోషంగా ఉంది.

- ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్, కో-ఆర్డినేటర్, పర్స్ సెంటర్

పరిశోధకులకు చేయూత





పర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్వీయూతో పాటుగా, రాయలసీమలోని ఉన్నత విద్యాసంస్థల్లో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులకు, బోధన సిబ్బందికి పరిశోధన చేయూతను అందిస్తున్నాం. కేవలం పరిశోధనలకే కాకుండా, శాస్త్ర, సాంకేతిక విద్యపై అన్ని తరగతుల విద్యార్థులకు ఈ రంగాలపై అవగాహన కల్పించే దిశగా కార్యశాలలు, సెమినార్లు నిర్వహిస్తున్నాం.

- డాక్టర్ కె.వెంకట సుబ్బయ్య, వై.సుబ్బారావు, పరిశోధన శాస్త్రవేత్తలు, పర్స్ సెంటర్.

- ఉద్యానవన కేంద్రానికి మార్గం సుగమం
- రూ.50 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- ఇప్పటికే కొలిక్కివచ్చిన భూసేకరణ



పరిశోధన కేంద్రానికి కేటాయించిన భూమి ఇదే

పర్యాటక కేంద్రంలో.. ఉద్యాన పీఠం..!

హార్సిలీహిల్స్ దిగువన ఉద్యానవన పరిశోధన కేంద్రం ఏర్పాటునకు మార్గం సుగమమవుతోంది..బి.కొత్తకోట మండలం బయ్యప్పగారిపల్లె పంచాయతీ మొగసాలమర్రి వద్ద ఉన్న 89 ఎకరాల్లో కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది..నిర్మాణ పనుల కోసం తొలి విడతగా రూ.50 లక్షలను ప్రభుత్వం కేటాయించింది.. మరోవైపు ఉద్యానవన పరిశోధన కేంద్రం భూసేకరణ ప్రక్రియ కొలిక్కి వచ్చింది..ఉద్యానవన పరిశోధన కేంద్రం నిర్మాణ పనులను చేపట్టడానికి టెండర్ల ప్రక్రియను చేపట్టడమే ఇక మిగిలింది.

బి.కొత్తకోట,న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో నవ్యాంధ్రలో కొత్తగా ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అనివార్యంగా మారింది. టమోటాతో పాటు ఇతర కూరగాయల పంటల కోసం పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయ అధికారులు పరిశీలించారు. హార్సిలీహిల్స్‌కు దిగువన ఉన్న భూములు పరిశోధన కేంద్రం ఏర్పాటునకు అనువుగా ఉన్నాయని అధికారులు నిర్ధరించారు. కేంద్రం నిర్మాణ పనుల్లో భాగంగా భవనాలతో పాటు ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టడానికి ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు.

వచ్చే ఏడాది పరిశోధనలు ప్రారంభం


వచ్చే ఏడాది జూన్ నుంచి పరిశోధనలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. వివిధ ప్రాజెక్టుల కింద నాబార్డు కేటాయించే నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయి. భూసేకరణ ముగిసినట్లు రెవెన్యూశాఖ నుంచి లేఖ అందగానే పరిశోధన కేంద్రం పనులకు టెండర్ల ప్రక్రియ మొదలవుతుంది. పరిశోధన కేంద్రం కోసం ఉద్యోగులను నియమించాలని ఇప్పటికే ప్రభుత్వానికి అధికారులు లేఖను రాశారు. అనకాపల్లె పరిశోధన కేంద్రానికి ఉద్యోగుల నియామకానికి అనుమతి రావడంతో పాటు రూ. 50 లక్షలను ప్రభుత్వం ఇటీవల కేటాయించింది.



- వెంకట్రమణ, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త, చీని,నిమ్మ పరిశోధన కేంద్రం, తిరుపతి

రైతులకు రూ.2.83 కోట్లు చెల్లింపు

ఉద్యానవన పరిశోధన కేంద్రం కోసం భూములను కోల్పోతున్న 46 మంది రైతులకు రూ. 2.83 కోట్ల పరిహారాన్ని రెవెన్యూశాఖ ఇటీవల చెల్లించింది. రైతుల ఖాతాల్లోకి నగదును జమ చేశారు. రెండో విడతలో కొంతమంది రైతులకు చెల్లింపులు చేసేందుకు అధికారులు కసరత్తు చేపట్టారు. మదనపల్లె ఉపపాలనాధికారిణి వెట్రిసెల్వీ, స్థానిక తహసీల్దారు బలరాముడు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 60 ఎకరాల భూమికి పరిహారాన్ని చెల్లించారు. పరిశోధన కేంద్రానికి కీలకమైన భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో నిర్మాణ పనులు చేపట్టడానికి మార్గం సుగమమైంది.



ఉద్యానవన పరిశోధన కేంద్రం భూముల మ్యాపు

ఉమ.. పతకాలు జమ!

- రాష్ట్రస్థాయి అంతర కళాశాలల పోటీల్లో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం
- తిరుపతి పరిశోధక విద్యార్థిని ఉమాదేవి ప్రతిభ

వ్యవసాయ విద్య కఠిన నిబంధనల మధ్య అభ్యసించాల్సి ఉంటుంది. విద్యార్థులు నిత్యం నాలుగు గంటల పాటు ప్రయోగాలు చేస్తూ, రెండున్నర గంటలు తరగతిలో విద్యాబోధనకు హాజరు కావాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాలలో ఉంటూనే వారికి కేటాయించిన భూమిలో పరిశోధనలు చేయాలి. వీరు వినోదాలు, క్రీడలకు దూరంగా ఉంటారు. ఇటీవల కాలంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడలకు ప్రాధాన్యం పెంచింది. విశ్వవిద్యాలయం గతనెల 16 నుంచి రాష్ట్రస్థాయిలో మూడు విడతల్లో అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించింది. పోటీల్లో తిరుపతి వ్యవసాయ కళాశాలకు చెందిన ఉమాదేవి రాష్ట్రస్థాయి వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకుని.. జాతీయస్థాయి పోటీలకు ఎంపికై స్ఫూర్తిగా నిలిచింది.

- న్యూస్‌టుడే, తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం)



తిరుపతి వ్యవసాయ కళాశాలలోని సేద్య విభాగపు పరిశోధన విద్యార్థి జి. డి. ఉమాదేవిది అనంతపురం జిల్లా అమరాపురం మండలం అలదపల్లె. తొమ్మిదో తరగతి చదివే సమయంలో పరుగు పందెంలో రాణించడంతో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రోత్సహించి క్రీడలపై ఆసక్తి కలిగేలా చేశారు. గెలుపోటములు కాదు.. పోటీల్లో పాల్గొనడమే ముఖ్యం అంటూ క్రీడా పోటీల సమయంలో ప్రముఖుల ఉపన్యాసాల్లో చేప్పే మాటలు వంటబట్టించుకుంది. మహానందిలో వ్యవసాయ విద్యలో ప్రవేశించే సమయానికి క్రీడా పోటీల్లో పాల్గొనడం తప్పనిసరి చేసుకుంది. ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి అంతర కళాశాలల క్రీడా పోటీల్లో పాల్గొంటు బహుమతులు దక్కించుకునేది.

పరుగుపందెంలో సత్తా

ఈమె పరుగు పందెంలో సత్తా చాటుతోంది. గతనెల చివరి వారంలో బాపట్లలో నిర్వహించిన బాలికల క్రీడా పోటీల్లో అథ్లెటిక్స్ ఐదు విభాగాల్లో ప్రతిభ చూపి వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకుంది. అథ్లెటిక్స్‌లోని 400 మీటర్లు, 200మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెంలో తొలి, రెండోస్థానం, లాంగ్‌జంప్‌లో మూడోస్థానం, 4××100 మీటర్ల రిలే పరుగు పందెంలో రెండోస్థానంలో నిలవడంతో విశ్వవిద్యాలయం ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ప్రకటించింది. నాలుగుసార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా మూడుసార్లు పోటీల్లో పాల్గొంది. అకోలా(మహారాష్ట్ర), బీదర్(కర్ణాటక), జోరట్(అసోం)లో వరుసగా జరిగిన జాతీయ స్థాయి అంతర కళాశాలల పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. ఈ ఏడాది మరోసారి జాతీయ పోటీలకు అవకాశం దక్కించుకుంది.



వీసీ దామోదర్‌నాయుడు నుంచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న ఉమాదేవి (పాతచిత్రం)

బహుమతులు ముఖ్యం కాదు

పల్లెటూరి వాతావరణంలో పెరిగిన నేను చిన్ననాటి నుంచి క్రీడలపై ఇష్టం పెంచుకున్నా. సాధన చేసే సమయం లేకపోయినా ఖాళీ సమయం దొరికినా సద్వినియోగం చేసుకుంటా. క్రీడా పోటీల సమయంలో మరింతగా సాధన చేసి పోటీల్లో పాల్గొంటున్నా. పీజీ కోర్సులో పరిశోధనలో భాగంగా నాకు కేటాయించిన భూమిలో పనిచేయడం సాధనగా భావిస్తా. ఆరేళ్ల పాటు పడిన శ్రమకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో పాల్గొని పతకాలు సాధిస్తా. మా తండ్రి గౌడ దిబ్బన్న రైతుగా పడుతున్న కష్టం నేను ప్రత్యక్షంగా చూశా.. ఉన్నత చదువులు చదివి.. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించి తండ్రి కష్టం తీరుస్తా.

- జి.డి.ఉమాదేవి, విద్యార్థిని

ప్రయోగాత్మకం.. ప్రగతికి రూపం



స్వచ్ఛభారత్ అమలులో భాగంగా జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టారు. వచ్చే మార్చి నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించాలని కలెక్టర్ ప్రద్యుమ్నతో పాటు జిల్లా యంత్రాంగం శ్రమిస్తోంది. జిల్లాలో రోజుకు సరాసరి 800 మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. వీటిని వేగవంతం చేసేందుకు ప్రయోగాత్మకంగా ఆలోచించారు. జిల్లాలో ఇటీవల పడిన వర్షాలకు వాగులన్నీ ప్రవహిస్తున్నాయి. ఈ కారణంగా ఇసుక కొరత ఏర్పడింది. దీనికి తోడు ఇటుకల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడు ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే హడలెత్తిపోతున్నాడు. సమస్యను అధిగమించేందుకు కలెక్టర్ వినూత్నంగా ఆలోచించి... అతి తక్కువ ఖర్చుతో పాటు కొద్ది గంటల్లోనే మరుగుదొడ్డిని కలెక్టరేట్ ఆవరణంలో నిర్మించారు. నిర్మాణానికి తక్కువ సమయం, ఖర్చు అత్యల్పమేకాదు.. ఇసుక, సిమెంటు కూడా అవసరం లేదు. కేవలం 60 ఫ్లైయాస్ ఇటుకలు, అడ్‌హాక్ కెమికల్‌ను ఉపయోగించి నిర్మించారు. ఇటుకలు నునుపుగా ఉండడంతో పూతతో పని లేకుండానే రంగులు అద్దొచ్చు. రోజుకు ముగ్గురు కూలీలు నాలుగు మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. ప్రయోగ్మాతకంగా నిర్మించిన మరుగుదొడ్డి.. నాణ్యత సంతృప్తికరంగా ఉండటంతో జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలంలో నిర్మాణాలు ప్రారంభించారు. ఇటాంటి నిర్మాణాలు జిల్లా మొత్తం అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. **- ఈనాడు, చిత్తూరు**

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



బింబా & బబ్లూ - అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


Thumb - థమ్
Subtle - సటల్



కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We ______ with our (nose)
2. We ______ with our (eyes)
3. We ______ with our (ear)
4. We ______ with our (tongue)
5. We ______ with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.నయా రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

ఆలోచన.. ఉపాధి కల్పన!

● పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు యువతకు ప్రోత్సాహం
● మహిళా వర్సిటీలో ఐబూట్ క్యాంప్ ● పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు

రాష్ట్రంలో శక్తివంతమైన పారిశ్రామిక అనుకూల వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేయడానికి ఏపీ స్టేట్ స్కిల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ కృషిచేస్తోంది. అందులో భాగంగా యూఎస్ఏలోని నార్త్ఈస్టర్న్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, అంతర్జాతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలెప్‌మెంట్ (ఐ2ఈ), యూఎస్ఏ బోస్టన్‌లోని నార్త్ఈస్ట్రన్ వర్సిటీతో కలిసి రాష్ట్రంలోని యువతకు పారిశ్రామిక రంగంపై ఆసక్తి పెంచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు ఆ రంగంలో ఆదాయంవైపు ఎలా బాటలు వేయాలి? వ్యాపార సంస్థను ప్రారంభించే విధానం, అందులో మెలకువలు తదితర అంశాలపై శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇన్నోవేటివ్ సెంటర్ సంయుక్తంగా బుధవారం ఒక్కరోజు 'ఐబూట్ క్యాంప్'ను వర్సిటీలో నిర్వహించారు. జిల్లాలోని 50 కళాశాలల నుంచి ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి)



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

దేశ పారిశ్రామిక రంగంలో కొత్త ఒరవడిని సృష్టించాలన్నా.. వ్యాపార రంగంలో ప్రపంచ దేశాలకు గట్టిపోటీ ఇవ్వాలన్నా.. యువత ఆ రంగంలో స్థిరపడేందుకు 'ఐబూట్ క్యాంప్'ను నిర్వహిస్తున్నారు. కళాశాల, వర్సిటీల్లోని యువతనే లక్ష్యంగా చేసుకుని వారిలోని వ్యాపార ప్రతిభను, నూతన ఆలోచనలను బయటపెట్టడం, ఆలోచనలు కార్యరూపం దాల్చేవరకు వారికి సలహాలు, సూచనలు అందించడం, మంచి ఆలోచనలతో వచ్చిన యువతకు నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు అందించడం వంటి కార్యక్రమాల ద్వారా యువతీ యువకుల్ని వ్యాపార రంగం వైపు దృష్టి సారించేలా చేస్తున్నారు.

వినూత్న ఆలోచనలకు కార్యరూపం

ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలెప్‌మెంట్ ఇటీవలే ఐ2ఈ స్మార్ట్ ఐడియా పోటీలను ప్రారంభించింది. వ్యాపార ప్రారంభానికి సంబంధించిన ఆలోచనలను సమర్పించిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడంతోపాటు ఆ ఆలోచనలను అభివృద్ధి చేయడానికి తగిన శిక్షణ ఇస్తూ వారికి మార్గనిర్దేశం చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి వారి ఆలోచనలను ఆచరణాత్మక వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తారు. విజయవాడలో డిసెంబరు 18వ తేదీన జరిగిన తొలి పోటీలో ఆంధ్రప్రదేశ్‌లోని 67 కళాశాలల నుంచి 434మంది విద్యార్థులు తమ ఆలోచనలను పంపించారు. వినియోగదారుల సేవలు, డీప్‌టెక్, హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో నూతన ఆలోచనలను పంపారు. 434మందిలో ఏడుగురి ఆలోచనలను వినూత్నమైన ఆలోచనలుగా గుర్తించి వారికి నగదు బహుమతితోపాటు వారి ఆలోచనలకు కార్యరూపం ఇస్తున్నారు.

జిల్లాలో 900మంది

జిల్లాలో ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలకు చెందిన 900మంది విద్యార్థినీ, విద్యార్థినులు ఏపీఎస్ఎస్‌డీసీ, ఐ2ఈ వెబ్‌సైట్‌కు తమ నూతన ఆలోచనలను పంపారు. వీరందరికీ బుధవారం వర్సిటీలో బూటింగ్ క్యాంప్ జరిగింది. ఇందులో తమ ఆలోచనలను వ్యాపారంగా ఎలా మార్చుకోవాలో నిపుణులు వివరించారు. ఒక ఆలోచన వ్యాపారంగా మారడానికి కావాల్సిన రెడీ, సెట్, గో, లాంచ్ అనే విధానాలను ఎలా సక్రమ పద్ధతిలో అమలు చేసుకోవాలో నార్తైఈస్ట్రన్ యూనివర్సిటీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బోర్డు సలహాదారు క్రిష్‌సంగెగడ్డ వివరించారు.

5లోపు వెబ్‌సైట్లో నమోదు చేసుకోవాలి

వ్యాపార రంగంలో తమకున్న నూతన ఆలోచనలను పంచుకోవడాని జిల్లాలోని యువతకు ఏపీఎస్ఎస్‌డీసీ సువర్ణావకాశం కల్పించింది. అవకాశాన్ని ఇప్పటికే 900మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. వీరు పంపిన ఆలోచనలను పరిశీలించి మరిన్ని నూతన విషయాలను బూట్‌క్యాంప్‌లో నిపుణులు విద్యార్థులకు వివరించారు. వినూత్న వ్యాపారాన్ని, ప్రజలను త్వరగా ఆకర్షించే వ్యాపారాలను ఎలా గుర్తించాలి.. వాటిని ఎలా ప్రారంభించాలి వంటి విషయాలను తెలిపారు. ఈ విషయాలు విన్న విద్యార్థులు ఏవైనా నూతన ఆలోచనలు ఉన్నా.. లేదంటే గతంలో పంపిన ఆలోచనలను మార్చి పంపాలంటే ఈ నెల 5లోపు అప్‌లోడ్ చేసుకోవచ్చు. గడువు పూర్తయిన తరువాత దరఖాస్తులను పరిశీలించి వాటిలో మంచి ఆలోచనలను ఎంపిక చేస్తారు. ఈ ఆలోచనలు పంపిన వారిని ఈనెల 10న కరకంబాడిలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే క్యాంపునకు ఆహ్వానిస్తారు. అక్కడ 3 నిమిషాల్లో ఎవరైతే చక్కగా తమ ఆలోచనలను వివరిస్తారో వారిని విజేతలుగా ఎంపిక చేసి రూ.లక్ష నగదు బహుమతి అందచేస్తారు.

పారిశ్రామిక రంగంవైపు ఆసక్తి పెంచేందుకు



ప్రస్తుతం యువతలో ఎక్కువ మంది ఉద్యోగంవైపు వెళ్తున్నారు. వ్యాపార రంగంలో వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రంలో పలు కార్యక్రమాలు చేశాం. యువతకు నూతన ఆలోచనలు ఉంటాయి. వాటిని ప్రోత్సహిస్తే ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. దేశం గర్వించే స్థాయికి మన వ్యాపార రంగాన్ని తీసుకెళ్తారు. ఆ ఉద్దేశంతోనే ఏపీఎస్ఎస్‌డీసీ యువతకు వ్యాపార రంగంలో ప్రోత్సాహకాన్ని అందిస్తోంది.

- శ్రీవల్లి, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రోగ్రాం మేనేజర్

మంచి అవకాశం



ఇది మాకు మంచి అవకాశం. మాలో ఉన్న ఆలోచనలకు కార్యరూపం కల్పించడానికి ఏపీఎస్ఎస్‌డీసీ తోడ్పాటునిస్తోంది. ఉద్యోగాలు వెతకడం కంటే ఒక మంచి సంస్థను స్థాపించి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా సహకరిస్తోంది. మంచి ఆలోచనలకు నగదు బహుమతితోపాటు వారికి సరైన మార్గనిర్దేశం చేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. సోలార్‌పవర్ విండో, ఈ మెకో అనే వ్యాపారాలకు సంబంధించిన ఆలోచనలను పంపాం. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో నూతన విషయాలు తెలుసుకున్నాం. చదువు పూర్తవగానేవ్యాపారంలో స్థిరపడాలనుకుంటున్నాం.

- దర్శన్‌కుమార్, సుధీర్, ఇంజినీరింగ్ విద్యార్థులు, సిద్దార్థ కళాశాల, పుత్తూరు



శ్రీవారి ప్రణయ కలహోత్సవం

శృంగార భరితం.. ప్రణయకలహోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: నిత్యకల్యాణం పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల దివ్య క్షేత్రంలో కొలువైన ఉత్సవాల దేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి తన దేవేరులతో పాల్గొనే కలహ శృంగార భరితమైన ప్రణయ కలహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజున తిరుమలలో ఈ ఉత్సవం నిర్వహించడం పరంపరంగా వస్తోంది. తూర్పు మాడవీధిలో జరిగిన పూలబంతులాట సన్నివేశం భక్తులకు రసానుభూతిని మిగిల్చింది. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలబంతులను విసురుకున్నట్లుగా సన్నివేశాన్ని అర్చకులు రక్తి కట్టించారు. స్వామివారు పుష్పఘాతం నుంచి తప్పించుకునేందుకు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీనమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నింద.. స్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ఈ వేడుక ప్రత్యేకత. కార్యక్రమంలో పెద్దజీయంగార్, చిన్నజీయంగార్, తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండ రామారావు, ఆలయ పేష్కారు రమేష్, బొక్కసం బాధ్యులు గురురాజారావు, పార్‌పత్తేదారు రామచంద్రరావు పాల్గొన్నారు.

10 ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక



తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తిరుమలకు ఈనెల 10న రానున్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానానికి బుధవారం సమాచారం అందింది. న్యూదిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతికి సాయంత్రం 5.35 గంటలకు చేరుకుంటారు. అనంతరం ఇక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు తిరుమల పద్మావతి విశ్రాంతి సముదాయానికి చేరుకుని బస చేస్తారు. 11న శ్రీవారిని దర్శించుకుని ఉదయం 11 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి రేణిగుంట నుంచి హెలికాప్టర్‌లో నెల్లూరు బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండోసారి తిరుమలకు వస్తున్నారు.



బండివాళ్లవూరులో సిమెంటు రోడ్లను ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్సీలు రాజసింహులు, పోతుల సునీత తదితరులు



ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ రాజసింహులును కోరుతున్న రైతులు, చిత్రంలో రాష్ట్ర కోళ్ల సమాఖ్య అధ్యక్షుడు సుందరనాయుడు తదితరులు

జన్మభూమికి సేవలు స్ఫూర్తిదాయకం

⏭ ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

బండివాళ్లవూరు (యాదమరి), న్యూస్‌టుడే: బండివాళ్లవూరులో ప్రవాస భారతీయుడు గొట్టిపాటి ఆదికేశవులునాయుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ గీర్వాణి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో స్వగ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఆయన సేవలు ఎందరికో ఆదర్శమన్నారు. బండివాళ్లవూరులో ఎన్ఆర్ఐ ఆదికేశవులునాయుడు పంచయాత్ర ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ నిధులతో చేసిన పనులను ఎమ్మెల్సీలు రాజసింహులు, పోతుల సునీత, రాష్ట్ర కోళ్ల సమాఖ్య అధ్యక్షుడు సుందరనాయుడు ఇతర తెదేపా నేతలతో కలసి ప్రారంభించారు.

స్వగ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడిన వారు వారి స్వగ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐలను భాగస్వాములను చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎమ్మెల్సీలు రాజసింహులు, పోతుల సునీత గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను కొనియాడారు. గ్రామంతో పాటు.. పరిసర గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాలని కోళ్ల సమాఖ్య అధ్యక్షుడు సుందరనాయుడు పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాలకు తీసుకు రావాలన్నారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. బండివాళ్లవూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఆదికేశవులునాయుడు దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

సిమెంటు రోడ్లు ప్రారంభం

అంతకుముందు పంచయాత్ర ట్రస్టు ఆధ్వర్యంలో రూ.11.6లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు, రూ.15లక్షలతో నిర్మించిన కల్యాణమండపం, రూ.6 లక్షలతో నిర్మించిన తాగునీటి శుద్ధి యంత్రాన్ని పూజలు చేసి ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు, మట్టి రోడ్డు, సిమెంటు రోడ్లకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన కల్యాణమండపంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ.. ఇంత వర్షాలు పడినా తమ చెరువులకు నీరు రాలేదని వాపోయారు. నీవానది నుంచి ఎత్తిపోతల ద్వారా 1.5 కిలోమీటర్ల దూరంలో బండివాళ్లవూరు చెరువుకు నీరును రప్పించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇక్కడ నుంచి లింకు కాలువల ద్వారా చిత్తూరు గ్రామీణ మండలం పరిధిలో సుమారు 20 చెరువులకు సులభంగా నీరు చేరుతుందని కోరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, నెక్ జోనల్ ఛైర్మన్ వి.రమేష్ బాబు, సర్పంచి సుజాత, ఎంపీడీవో పారిజాతం, తహసీల్దారు రెడ్డప్ప, తెదేపా నాయకులు వినాయకం, కృష్ణమూర్తినాయుడు, గోపాల్‌నాయుడు, బాలాజీ పాల్గొన్నారు.

నీటిగుంతలో పడి విద్యార్థి మృతి

కాసరం (తొట్టంబేడు), న్యూస్‌టుడే: మండలంలోని కాసరంలో అదృశ్యమైన విద్యార్థి పవన్‌కుమార్ పాఠశాల వెనుకవైపు ఉన్న గుంతలో పడి మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన గున్నయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. రెండో కుమారుడు పవన్‌కుమార్ (13) ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు సెలవు కావడంతో గ్రామంలో ఆడుకుంటున్న కాలకృత్యాలు కోసం వెళ్లి అతను గుంతలో పడిపోయాడు. ఈ విషయం తెలియని కుటుంబ సభ్యులు మంగళవారం వరకు వెతికి విద్యార్థి అదృశ్యమైనట్లు గుర్తించి సమీప ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోయింది. బుధవారం ఉదయం గుంతలో బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. తొట్టంబేడు ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేశారు.



పవన్‌కుమార్ (పాతచిత్రం)

ఎస్సై కొట్టాడని ఆరోపణ

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : తనను స్టేషన్‌కు పిలిపించి ఎస్సై కొట్టాడని బి.కొత్తకోట మండలం వాయలవంకకు చెందిన అంజాద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్ ఎస్సై మల్లికార్జున మూడుసార్లు స్టేషన్‌కు పిలిపించి తనపై ఉన్న నేరం ఏమిటో చెప్పకుండా కొట్టాడన్నారు. మంగళవారం రాత్రి కూడా స్టేషన్‌కు పిలిపించి కొట్టాడని ఆరోపించారు. ఎస్సై వల్ల తనకు ప్రాణహాని ఉందని మదనపల్లెకు చెందిన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయమైన బి.కొత్తకోట ఎస్సై మల్లికార్జునను వివరణ కోరగా.. అంజాద్‌ఖాన్‌పై హత్యాయత్నం కేసు ఉందని, అందుకోసమే స్టేషన్‌కు పిలిపించి విచారించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని సోనువారిపల్లెకు చెందిన రవి (45), అతడి భార్య మంజుల (33) ద్విచక్రవాహనంపై సొంత పని నిమిత్తం పెద్దతిప్పసముద్రం గ్రామానికి వెళ్తుండగా.. బొమ్మకవారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు కిందకు పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. వీరిలో రవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మదనపల్లె రెండోపట్టణ పోలీసులు సమాచారాన్ని పెద్దతిప్పసముద్రం పోలీసులకు తెలిపారు.



గాయపడ్డ రవి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ – సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గె, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC – **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV – **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు – **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్నేషనల్ (రిపీట్).

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI – **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్ళు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO – **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

రైతేరాజు

ఫెర్టిగేషన్‌తో ప్రయోజనాలు

ఈ మధ్య కాలంలో చాలామంది రైతులు డ్రిప్ పద్ధతిలో పంటలను సాగు చేస్తున్నారు. డ్రిప్‌ద్వారానే ఆయా పంటలకు అవసరమైన ఎరువులు కూడా అందించే అవకాశం ఉంది. ఈ విషయం తెలియక చాలా మంది రైతులు మొక్కల మొదళ్ల వద్ద ఎరువులు వేస్తూ శ్రమ పడుతున్నారు. మొదళ్ల వద్ద వేసిన ఎరువులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావడం లేదు. ఈ నేపథ్యంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిలో కరిగే రసాయనిక ఎరువులను ఫెర్టిగేషన్ ద్వారా అందించవచ్చు.

ఫెర్టిగేషన్ అంటే..

నీటిలో కరిగే రసాయనిక ఎరువులను నీటితో సహా సరైన మోతాదులో మొక్కకు నేరుగా అందజేయడాన్ని ఫెర్టిగేషన్ అంటారు. ఈ పద్ధతిలో మొక్కలకు సాగునీరు, పోషకాలు ఏకకాలంలో అందుదాయి. పర్యావరణంపై కూడా ఎలాంటి చెడు ప్రభావం ఉండదు.

లాభాలు: మొక్కలకు నీరు, పోషక పదార్థాలు ఎప్పుడూ అందుబాటులో ఉండటం వల్ల మొక్కల పెరుగుదల బాగుండి, నాణ్యమైన పంటలు పండుతాయి. ఫెర్టిగేషన్ అన్ని వాతావరణ పరిస్థితుల్లో చేయవచ్చు. తగిన సమయంలో, తగిన మోతాదులో ప్రతి సారి మొక్కల వేర్ల దగ్గరకు పోషకాలను అందించడం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. వేసిన ఎరువులు భూమిలో ఇంకిపోకుండా ఉంటాయి. మొక్కల వేర్లకు ఎలాంటి హాని ఉండదు. సమయం కూడా కలిసి వస్తుంది. కూలీల ఖర్చు తగ్గుతుంది. నేల గట్టిపడదు.



ఫెర్టిగేషన్ పరికరాలు

ఏ రకమైన ఎరువులు వాడాలి?

ఈ విధానంలో వాడే ఎరువులు నీటిలో పూర్తిగా, త్వరగా కరగాలి. నీటిలో కరిగిన తర్వాత అవశేషాలు మిగిలిపోయి డ్రిప్పర్లు మూసుకుపోకుండా ఉండాలి. నీటిలో రసాయన ప్రక్రియ జరుగకుండా ఉండాలి. పోషకాల శాతం వీలైనంత ఎక్కువగా ఉండాలి. ఇలా నీటిలో కరిగే ఎరువులను ఫెర్టిగేషన్ ట్యాంక్ ద్వారా అందించవచ్చు. ఎరువులు కారిపోయి వృథా (లీకేజీ) కాకుండా చూసుకోవాలి. డ్రిప్‌లో లీకేజీలు ఉంటే రసాయనాలు వృథా కావడమే కాకుండా అన్ని మొక్కలకు నీరు, రసాయనాలు సమానంగా అందే అవకాశం ఉండదు. ఫెర్టిగేషన్ చేసే రోజుల్లో మొక్కలకు అవసరాన్ని మించి ఎక్కువ నీరు పెట్టొద్దు. ఫెర్టిగేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ ఎరువులను ఒకేసారి డ్రిప్‌లోకి పంపించాలనుకుంటే.. ఆ ఎరువుల మధ్య రసాయనిక చర్యలు జరగకుండా ఉండేలా చూసుకోవాలి.

ఇందుకోసం ఫెర్టిగేషన్‌కు వాడే ఎరువులను ముందుగా గాజు గ్లాస్‌లో నీటిలో పోసి రెండు గంటల సమయం వరకు కదలకుండా ఉంచాలి. గ్లాస్‌లో మడ్డి లవణాలు పేరుకుపోకుండా ఉంటే డ్రిప్‌ద్వారా ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

ఫెర్టిగేషన్ పరికరాల ఇంజక్షన్ రేటు సరిచూసుకొని అనుకున్న విధంగా రసాయనాలు సిస్టంలోకి వెళుతున్నాయా లేదా తెలుసుకోవాలి. నీరు పెట్టే మొత్తం సమయంలో చివరి 40-50 నిమిషాల ముందు ఫెర్టిగేషన్ పూర్తయ్యేలా చూసుకోవాలి. ఇలా కాకుండా ఫెర్టిగేషన్ తర్వాత ఎక్కువసేపు నీరు పెడితే రసాయనాలు భూమి లోపలి పొరల్లోకి చేరి, వేర్లకు అందకుండా పోయే ప్రమాదం ఉంది. ఫెర్టిగేషన్ తర్వాత డ్రిప్ వ్యవస్థను వెంటనే ఆపేస్తే రసాయన ద్రవం సిస్టంలో ఉండిపోతుంది. డ్రిప్ భాగాలు పాడవుతాయి.

– డాక్టర్ ఎన్.కృష్ణప్రియ,
డాక్టర్ ఎస్.ఎం.మునీంద్రనాయుడు
కె.వి.కె., నెల్లూరు

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

చిన్నపాండూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: మండలంలోని చిన్నపాండూరు పంచాయతీ వీకేఆర్‌వై కాలనీ వద్ద ఏర్పాటు చేయనున్న అపోలో టైర్ల పరిశ్రమకు ఈ నెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమిపూజ చేపట్టేందుకు ముహూర్తం ఖరారైంది. జన్మభూమి-మా ఊరులో భాగంగా చిత్తూరు జిల్లాలో పర్యటన నిమిత్తం విచ్చేస్తున్న సీఎంతో అపోలో టైర్ల పరిశ్రమకు భూమిపూజ నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. తిరుపతి ఉపపాలనాధికారి నిశాంత్‌కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు ఐఎల్ రామ్ మంగళవారం వీకేఆర్‌వైకాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా పరిశ్రమకు కేటాయించిన భూముల్లో వాస్తు పరంగా భూమిపూజ నిర్వహించడానికి అనువైన ప్రదేశం, భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలను గురించి పోలీస్ అధికారులతో సమీక్షించారు. పరిశ్రమ యాజమాన్యం చేపట్టాల్సిన జాగ్రత్తలు, ఇతర కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలపై పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి, పర్యటన కార్యక్రమాలపై ప్రణాళికను సిద్ధం చేయాలని ఉపపాలనాధికారి అధికారులతో చర్చించారు. పరిశ్రమల శాఖ జీఎం అనిల్‌కుమార్‌రెడ్డి, పుత్తూరు డీఎస్పీ భవానీ శ్రీహర్ష, సీఐ నరసింహులు, ఎస్సైలు హరిప్రసాద్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షిస్తున్న ఉపపాలనాధికారి నిశాంత్‌కుమార్

ప్రయోగాత్మకం.. ప్రగతికి మార్గం



చిత్తూరు, ఈనాడు: స్వచ్ఛభారత్ అమలులో భాగంగా జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టారు. వచ్చే మార్చి నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించాలని కలెక్టర్ ప్రద్యుమ్నతో పాటు జిల్లా యంత్రాంగం శ్రమిస్తోంది. జిల్లాలో రోజుకు సరాసరి 800 మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. వీటిని వేగవంతం చేసేందుకు ప్రయోగాత్మకంగా ఆలోచించారు. జిల్లాలో ఇటీవల పడిన వర్షాలకు వాగులన్నీ ప్రవహిస్తున్నాయి. ఈ కారణంగా ఇసుక కొరత ఏర్పడింది. దీనికి తోడు ఇటుకల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడు ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే హడలెత్తిపోతున్నాడు. సమస్యను అధిగమించేందుకు కలెక్టర్ వినూత్నంగా ఆలోచించి... అతి తక్కువ ఖర్చుతో పాటు కొద్ది గంటల్లోనే మరుగుదొడ్డిని కలెక్టరేట్ ఆవరణంలో నిర్మించారు. నిర్మాణానికి తక్కువ సమయం, ఖర్చు అత్యల్పమేకాదు.. ఇసుక, సిమెంటు కూడా అవసరం లేదు. కేవలం 60 ఫ్లైయాస్ ఇటుకలు, అడ్‌హక్ కెమికల్‌ను ఉపయోగించి నిర్మించారు. ఇటుకలు నునుపుగా ఉండడంతో పూతతో పని లేకుండానే రంగులు అద్దొచ్చు. రోజుకు ముగ్గురు కూలీలు నాలుగు మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. ప్రయోగ్మాతకంగా నిర్మించిన మరుగుదొడ్డి.. నాణ్యత సంతృప్తికరంగా ఉండటంతో జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలంలో నిర్మాణాలు ప్రారంభించారు. ఇటాంటి నిర్మాణాలు జిల్లా మొత్తం అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు.

కొడుకు హత్య కేసులో తండ్రికి జీవితఖైదు

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో అయిదునెలల కుమారుడ్ని అంతమొందించిన తండ్రికి జీవితఖైదు, రూ.2వేల జరిమానా విధిస్తూ తిరుపతి పదో అదనపు జిల్లా సెషన్సు న్యాయమూర్తి సి.హెచ్.పురుషోత్తం కుమార్ బుధవారం తుది తీర్పు వెలువరించారు. కోర్టు పోలీసు లైజన్ అధికార్లు, ఏపీపీ శాఖమూరి ఆదినారాయణ తెలిపిన ప్రాసిక్యూషన్ కథనం మేరకు... నిందితుడు నగరి మండలం మేలపట్టు ఎస్సీకాలనీకి చెందిన జి.బాబుకి శ్రీరామాపురానికి చెందిన రూతమ్మతో 2011లో వివాహమైంది. పెళ్లి సందర్భంగా ఆమె తల్లిదండ్రులు నిందితుడు బాబుకి రూ.30 వేలు నగదు, 15 సవర్ల బంగారం కట్నం కింద ఇచ్చారు. ఆయన బంగారు వస్తువులు అమ్మి దుబారా చేసి.. అదనపు కట్నం తేవాలంటూ తరచూ వేధించేవాడు. ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. అయిదునెలల గర్భిణిగా ఉన్న సమయంలో తల్లిదండ్రులు రూతమ్మని కాన్పు నిమిత్తం శ్రీరామపురం తీసుకెళ్లారు. 2013 జనవరిలో ఆమె మగబిడ్డకి జన్మనిచ్చింది. నిందితుడు బాబు తరచూ రూతమ్మ వద్దకి వెళ్లి వస్తుండేవాడు. ఆమెపై ఉన్న అనుమానంతో కొడుకుని అంతమొందించాలని పథకం వేసుకున్నాడు. 2013 జూన్ 9న రాత్రి శ్రీరామాపురంలో అందరూ భోజనంచేసి పడుకున్నారు. బాబు తన కొడుకుని ఓ టవల్‌లో కట్టుకుని అరణియార్ రిజర్వాయర్ సమీపానికి తీసుకు వెళ్లి గొంతునులిమి చంపి.. పక్కనున్న చెట్ల పొదల్లో శవాన్ని దాచిపెట్టి మేలపట్టుకి వెళ్లిపోయాడు. నిద్రలేచిన ఆమె భర్త, బిడ్డ కోసం వెతకగా కనిపించలేదు. స్థానికులు బిడ్డ శవం చూసి పోలీసులకి సమాచారం అందించారు. నింద్ర పోలీసులు హత్యకేసు నమోదుచేసి నిందితుడ్ని న్యాయస్థానంకి అప్పగించారు. కేసు సాక్ష్యాధారాలతో నిరూపితం కావడంతో బాబుకి జైలుశిక్ష, జరిమానా విధించారు.

10, 11 తేదీల్లో బౌద్ధ మహా సమ్మేళనం

9న నగరంలో ర్యాలీ

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్థాపించిన బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ శాఖ ఆధ్వర్యంలో '8వ బౌద్ధ మహా సమ్మేళనం' జరగనున్నట్లు నిర్వాహణ కమిటీ కన్వీనర్ గోవిందస్వామి, సభ్యులు శ్రీహరిరావు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సమ్మేళనం సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి- తనపల్లి రోడ్డులోని డి.రామానాయుడు కల్యాణ మండపం వేదికగా ఈ నెల 10, 11 తేదీల్లో 8వ బౌద్ధ మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమ్మేళనాన్ని ప్రాచీన భారతీయ వారసత్వ బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలుగా నిర్వహించే అవకాశం జిల్లా శాఖకు లభించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇందులో భాగంగా 9వ తేదీన మధ్యాహ్నం 4 గంటలకు స్థానిక బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా శాఖ తలపెట్టిన సమ్మేళనానికి బౌద్ధ అభిమానులు, ప్రజా సంఘాలు, ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కమిటీ సభ్యులు విశ్రాంత న్యాయమూర్తి పి.గురప్ప, దినకర మూర్తి, మునిరత్నం, ధర్మారావు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


బౌద్ధ మహా సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

నారావారిపల్లిలో పనుల వేగం పెంచాలి


నారావారిపల్లిలో అభివృద్ధి పనులు సమీక్షిస్తున్న జిల్లా సంయుక్త పాలనాధికారి గిరీష

నారావారిపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తమ కుటుంబసభ్యులతో సంక్రాంతి సంబరాలకు నారావారిపల్లికి రానున్న విషయం విదితమే. ఈ క్రమంలో గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థానంలో 30 పడకల ఆసుపత్రి, ప్రస్తుతం ఉన్న కల్యాణమండపం పైభాగంలో అదనపు మండపం, నూతనంగా తితిదే విశ్రాంతి భవనం నిర్మాణ పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఈ పనులను బుధవారం సాయంత్రం జిల్లా సంయుక్త పాలనాధికారి గిరీష సందర్శించారు. తొలుత 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన తితిదే విశ్రాంతి భవనంలో జరుగుతున్న వైరింగ్, అదనపు మండపం నిర్మాణ పనులను చూశారు. ఈ సందర్భంగా సంబంధిత గుత్తేదారులతో మాట్లాడారు. రోజుకు 300 మందికి పైగా కార్మికులతో పనులు చేయిస్తున్నామన్నారు. ఈనెల 11 లోగా పనులను పూర్తి చేసి అప్పగిస్తామని చెప్పారు. నిర్మాణ పనులను మరింత వేగంగా చేపట్టాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు. ఆరేపల్లి రంగంపేట నుంచి నారావారిపల్లి వరకు రహదారికి ఇరువైపులా శుభ్రం చేయించి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాశం చంద్రకుమార్ నాయుడు, తహసీల్దారు పాకాల వెంకట్రాయులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వాసుదేవకుమార్, టీఎన్‌ఎస్వీ మండల అధ్యక్షుడు రాకేష్ పాల్గొన్నారు.

పశుగ్రాసం సాగును

ఆదాయ వనరుగా మలుచుకోండి

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు సోమశేఖర్



చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : పశుగ్రాసం సాగును ఆదాయ వనరులుగా మలుచుకోవచ్చని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు సోమశేఖర్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన బుధవారం సాయంత్రం స్థానిక పశుసంవర్ధక శాఖ ఏడీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ పశుగ్రాసం కొరతను శాశ్వతంగా నిర్మూలించేందుకు ఊరూరా, మెగా పశుగ్రాసం క్షేత్రాల పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్షేత్రాల నిర్వహణతో గ్రామాల్లో అడిగిన రైతులందరికి రాయితీపై రూపాయికే కిలో గడ్డిని అందిస్తామన్నారు. మెగా పశుగ్రాసం క్షేత్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. నిరుద్యోగ యువత గ్రాసం సాగును ఆదాయ వనరులుగా మలుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీలు సుకుమార్, వర్మ, చిట్టిబాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుంటూరులో శ్రీనివాస కల్యాణం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ గురువారం గుంటూరు జిల్లా చుండూరు మండలం ఆలపాడులో శ్రీవారి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా కల్యాణాలు తితిదే నిర్వహిస్తోంది. కల్యాణ ఏర్పాట్లను ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ప్రభాకరరావు పర్యవేక్షిస్తున్నారు.

ఎస్వీయూ పరీక్షల విభాగానికి నోడల్ అధికారులు

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో విభిన్న పరీక్షల విషయంలో గోప్యత పాటిస్తూ పరీక్షలు సమర్థంగా నిర్వహించడం కోసం నోడల్ అధికారులను ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య దామోదరం నియమించారు. వీరిలో ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య రత్నాకరం, డాక్టర్ సురేంద్ర బాబు, డాక్టర్ సత్యసాయి ప్రసాద్, డాక్టర్ గోపినాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పరీక్షల విభాగంలో అన్ని ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు.

హత్యాయత్నం కేసులో యువకుడి అరెస్టు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : చిత్తూరు నగరం దుర్గానగర్ కాలనీలో సోమవారం కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన బాలా అనే యువకుడిని అరెస్టు చేసినట్లు చిత్తూరు రెండో పట్టణ సీఐ వెంకటకుమార్ తెలిపారు. స్థానిక రోసినగర్ కాలనీలోని ఓ యువతిని దుర్గానర్‌కాలనీకి చెందిన పురుషోత్తం, బాలాలు ప్రేమిస్తున్నారు. యువతి పురుషోత్తంతో సన్నిహితంగా ఉండడంతో బాలా అసూయతో యువతిని దూషించగా, పురుషోత్తం అడ్డుపడి ప్రశ్నించాడు. దీంతో బాలా ఆవేశానికి గురై, తన వద్ద ఉన్న చిన్న కత్తితో పురుషోత్తంపై దాడి చేశాడు. హత్యాయత్నానికి పాల్పడిన బాలాను బుధవారం పోలీసు అధికారులు అరెస్టు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.

✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.

✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్ఠవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.

✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.

✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.

✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.

✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.

✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.

✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

> ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.

✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ఏపీ టెట్

చరిత్ర

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత

బొత్స నాగరాజు
విషయ నిపుణులు

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చట్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళ స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
  - శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
  - నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
  - వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
  - చింతకుంట, దాపల్లి - కడప
  - కావలి, నందిపాడు - నెల్లూరు
  - వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పొళ్వాయిలో బూడిద దిబ్బలు/మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్లు పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో ఢిల్లీ, ఆత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గొండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13వ శిలాశాసనంలో (దౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8వ పాలనా సంవత్సరంలో మాక్యదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహనాహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మాక్యదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతమూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతమూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలెండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కందగుప్తుడు.

చిత్తూరు పాలడెయిరీని పునరుద్ధరిస్తాం

❖ లీటరుకు రూ.4 లు రాయితీ ❖ కలికిరి ప్రజాసంకల్పయాత్రలో జగన్


ప్రజాసంకల్పయాత్రలో ప్రజలతో సెల్ఫీ తీసుకుంటున్న జగన్


కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : వైకాపా అధికారంలోకి వస్తే మూతపడిన చిత్తూరు పాలడెయిరీని పునరుద్ధరించి పాడిరైతులను ఆదుకుంటానని ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం వాల్మీకిపురం మండలం చింతపర్తి నుంచి ప్రారంభించిన ప్రజాసంకల్పయాత్ర సాయంత్రం 4 గంటలకు కలికిరి మండలానికి చేరుకుంది. కలికిరి మండల సరిహద్దులోకి చేరుకున్న పాదయాత్రకు స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, జానపద నృత్యాలతో స్వాగతం పలికారు. టేకలకోన, ఇందిరమ్మకాలనీ, బీడీ కాలనీ మీదుగా కలికిరి నాలుగురోడ్ల కూడలికి జగన్ చేరుకున్నారు. అక్కడ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చంద్రబాబునాయుడు తన హెరిటేజ్ పాలడెయిరీ కోసం చిత్తూరు పాలడెయిరీని మూతవేయించే విధంగా చేశారన్నారు. పాడిపరిశ్రమ బాగుంటే రైతులు బాగుంటారని, తాము అధికారంలోకి రాగానే చిత్తూరు డెయిరీని పునరుద్ధరించి లీటరు పాలకు రూ.4 రాయితీ అందజేస్తామని హామీ ఇచ్చారు. తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్తూరు, అనంతపురం జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు కృష్ణా జలాలను అనుసంధానిస్తూ హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు చేపట్టారన్నారు. అప్పట్లోనే 80 శాతం పనులు పూర్తిచేసినా ప్రస్తుత ముఖ్యమంత్రి నాలుగేళ్లుగా అదిగో నీళ్లు అంటూ కబుర్లు చెబుతూ కాలయాపనతో రైతులను మోసం చేస్తున్నారని జగన్ విమర్శించారు. వందల కోట్లు ఖర్చుచేసి పులివెందులలో సాగునీటి ప్రాజెక్టు పనులు చేపడితే చంద్రబాబు తాను చేసినట్లు భ్రమపడి మాట్లాడుతున్నారని విమర్శించారు. పీలేరు నియోజకవర్గం తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఇక్కడ 50 వేల ఇళ్లు మంజూరు చేశామని వివరించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిన చంద్రబాబునాయుడు ప్రజలను చూసి సిగ్గుపడాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను, అక్కచెల్లెలను మోసం చేశారన్నారు. ఆయన చేసిన రుణమాఫీ బ్యాంకుల వడ్డీకి సైతం సరిపోలేదన్నారు. మూడుసార్లు కరెంటు బిల్లులు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, డీజిల్, పెట్రోలు ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. రేషన్ సరకులను పూర్తిగా తగ్గించి బియ్యానికే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే 'నవరత్నాలు' అమలుచేసి ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపుతామన్నారు. నవరత్నాలతో ప్రతిఏడాది ఖరీఫ్‌లో సాగుకు పెట్టుబడి నిధి రూ.12,500లు రైతులకు అందజేస్తామన్నారు. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏకపక్ష వైఖరితో పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను తెదేపా ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కలికిరిలో ఏర్పాటుచేసిన నిరుద్యోగ శిక్షణా కేంద్రం (నాక్)ను సీఎం నియోజకవర్గం కుప్పంకు తరలించుకుపోయారని ఆరోపించారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనరు చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వెంకటరెడ్డి, వైకాపా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు రాహుల్ చక్రవర్తిరెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఖాదర్‌వల్లి, పెద్దఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపర్తి నుంచి చెరువుముందరపల్లె వరకు 13 కి.మీలు

వాల్మీకిపురం మండలం చింతపర్తిలో బుధవారం ఉదయం బయల్దేరిన జగన్ పాదయాత్ర చింతపర్తి, గండబోయనపల్లె, కలికిరి ఇందిరమ్మకాలనీ, కలికిరి క్రాస్‌రోడ్డు, టీబీ రోడ్డు గుండా సాగింది. కలికిరి పట్టణం సమీపంలోని చెరువుముందుపల్లె వద్దకు చేరుకుంది. 13 కి.మీల మేరకు జగన్ పాదయాత్ర నిర్వహించారు. దారి పొడవునా మహిళలు, వృద్ధులు, రైతులను పలకరిస్తూ వచ్చారు. చెరువుముందరపల్లె సమీపంలో రాత్రికి బసచేసి గురువారం సదుం మండలంలో జగన్ పర్యటించనున్నారు. నగరి ఎమ్మెల్యే రోజా జగన్ పాదయాత్రలో పాల్గొన్నారు.

పోలీస్ దొంగ

- పేకాట శిబిరంపై నకిలీ పోలీసులతో దాడి
- స్కెచ్ వేసిన అలిపిరి స్టేషన్ అధికారి
- ఎస్పీ దృష్టికి వెళ్లకుండా నానా తంటాలు



ఈనాడు, తిరుపతి : దొంగ... పోలీసు ఆట అందరికీ తెలిసే ఉంటుంది. మరీ పోలీసే దొంగగా మారితే... ఎలా ఉంటుంది? ఇదిగో చదవండి.. డిసెంబరు 31న రాత్రి... రాజీవ్‌గాంధీనగర్‌లో భారీగా పేకాట శిబిరం జరుగుతోందని పోలీసులకు కొందరు వ్యక్తులు సమాచారం ఇచ్చారు. అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో కీలకమైన అధికారి ఒకరు ఈ సమాచారాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులకే ఫోన్ చేసి తన వద్దకు రప్పించుకున్నారు. పేకాట శిబిరంలో ఎంతమంది ఉన్నారు..? ఎంత ఆట జరుగుతుందో తెలుసుకున్నారు. పెద్ద ఆట అని తెలియడంతో సమాచారమిచ్చిన వ్యక్తులనే పోలీసుల వేషం వేయాలని సదరు అధికారి సూచించారు. వెంటనే పేకాట శిబిరం వద్దకు వెళ్లి దాడి చేయాలని చెప్పారు. అధికారే చెప్పడంతో సమాచారం ఇచ్చిన యువకులు పేకాట శిబిరం వద్దకు వెళ్లి హడావుడి సృష్టించారు. అక్కడున్న వారిని పట్టుకున్నారు. డబ్బులు ఎంతో కొంత ముట్టజెబితే వదిలేస్తామని... నేరుగా పోలీస్ అధికారితోనే మాట్లాడించారు. బేరం కుదరడంతో వారిలో ఆరుగురిని వదిలేశారు. మిగిలిన వారు డబ్బులు ఇవ్వాలని డిమాండు చేశారు. అయితే తమను పట్టుకున్న వారు సాధారణ పౌరులేనని గుర్తించిన శిబిరంలోని వారు బ్లూకోల్ట్సకు సమాచారం ఇచ్చారు. పోలీసుల వేషంలో కొందరు వచ్చి తమ వద్ద ఉన్న డబ్బును తీసుకుపోయారని చెప్పారు. దీంతో సమాచారం అలిపిరి ఠాణాకే చెందిన మరో అధికారి వద్దకు వెళ్లింది. ఆయన తన సిబ్బందితో వచ్చి సదరు నకిలీ పోలీసులను పట్టుకున్నారు. వారిని పోలీసు భాషలో విచారించగా... వారిని పంపింది అలిపిరి స్టేషన్‌కే చెందిన పోలీసు అధికారి అని తేలింది. దీనిపై వెంటనే స్థానిక పోలీసులు స్పెషల్ బ్రాంచి పోలీసులకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం ఎస్పీ వరకు వెళ్లలేదని సమాచారం. అధికారులే లోలోన సర్దుబాటు చేయాలని భావిస్తున్నారు. దీనిపై 'ఈనాడు' అలిపిరికే చెందిన ఓ అధికారిని వివరణ కోరగా.. అది ఎప్పుడో జరిగిన ఘటన అని... దానిపై ఇప్పుడేమీ సమాచారం లేదంటూ ఫోన్ పెట్టేశారు.

జిల్లాలో 55 'నిర్భయ పెట్రోల్స్'

సీఎం చేతుల మీదుగా ప్రారంభం?

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : మహిళలపై నేరాలను తగ్గించి.. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి పోలీసులు అందుబాటులోకి తెచ్చిన నిర్భయ పెట్రోల్స్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 9వ తేదిన ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లాలో పాలనాధికారి ప్రద్యుమ్న నాలుగు నిర్భయ పెట్రోల్స్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. వాటితో మహిళా పోలీసులు ప్రతినిత్యం సంచరిస్తూ.. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి దుశ్చర్యలను అరికడుతున్నారు. మహిళలు, పురుషుల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. దీంతో మహిళా నేరాల సంఖ్య తగ్గుతుండడంతో జిల్లా వ్యాప్తంగా 55 నిర్భయ పెట్రోల్స్‌ను ప్రారంభించాలని పోలీసు అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. నిర్భయ పెట్రోల్స్‌ను ఈ నెల 9 ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం.


విజేతకు బహుమతిని అందజేస్తున్న అదనపు కమిషనర్ శ్రీదేవి తదితరులు

సిరికళ నెక్లెస్ డ్రా విజేత హైందవి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: సిరికళ షాపింగ్ మాల్ 3వ నెక్లెస్ డ్రా విజేతగా హైందవి నిలిచినట్లు షాపింగ్ మాల్ అధినేత ఐ.వి.విజయ భాస్కర్‌రావు పేర్కొన్నారు. సిరికళ షాపింగ్ మాల్స్ తిరుపతి, ఒంగోలు, నెల్లూరుకు సంబంధించి నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఆరు వారాలు.. ఆరు బంగారు నెక్లెస్‌ల ఆఫర్లు ప్రకటించిన విషయం విధితమే. అందులో భాగంగా స్థానిక వి.వి.మహల్ రోడ్డులోని షాపింగ్ మాల్‌లో బుధవారం నిర్వహించిన 3వ డ్రాకు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై డ్రా తీశారు. డ్రాలో గెలుపొందిన హైందవి (కూపన్ నెంబరు- 7206)కి బంగారు నెక్లెస్‌ను బహుమతిగా అందజేశారు. సంకాంత్రి పండుగ సందర్భంగా షాపింగ్ మాల్‌లో ప్రత్యేక తగ్గింపు ధరలతో వివిధ రకాల వస్త్రాలను అందుబాటులో ఉంచామని విజయ భాస్కర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శేషు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సృ'జన' హితం..!

ఆగండి..భలే ఆలోచనండి.. తిరుపతి నుంచి రేణిగుంట వెళ్లే రహదారి మధ్యలోని సి.ఆర్.ఎస్. లెవల్ క్రాసింగ్ వద్ద వినూత్నంగా రైలు పెట్టెను పోలిన ఓ పెద్ద బొమ్మను ఏర్పాటు చేశారు. గతంలో ఇక్కడ పలు ప్రమాదాలు జరగడాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్తగా వచ్చిన వారికి సైతం ఇక్కడ రైల్వే గేటు ఉందని అప్రమత్తత చేస్తోంది. ఇటుగా వెళ్లే వాహనాదారులు, ప్రజలు ఈ రైల్వే గేటును చూసి అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

- ఈనాడు, తిరుపతి

చంద్రగిరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో బాబ్జీ

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

దామలచెరువు(పాకాల), న్యూస్‌టుడే: పాఠశాల చిన్నారులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాశాఖాధికారి బాబ్జీ అన్నారు. బుధవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ యల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో వంట ఏజెన్సీ ఎంపిక సందర్భంగా ఆయన హాజరయ్యారు. వంట చేస్తామంటూ నలుగురు మహిళలు ముందుకు రావడంతో పాఠశాల యాజమాన్యకమిటీ, గ్రామస్థుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఇద్దరిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయుడు ధనుంజయనాయుడు, సీఆర్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



చల్లావారిపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో కూరగాయలు పెంచాలి

చల్లావారిపల్లి(రామచంద్రాపురం), న్యూస్‌టుడే : మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి. తద్వారా పిల్లలకు ఆకుకూరలు, కూరగాయలు లభ్యమవుతాయని ఐసీడీఎస్ పుత్తూరు ప్రాజెక్ట్ సీడీపీవో పద్మజారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సొరకాయలపాళ్యం పంచాయతీ చల్లావారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె వివిధ రకాల మొక్కలతో పాటు కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన బృందం పరిశీలన

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్(ఎన్ఏబీహెచ్) బృందం సభ్యులు బుధవారం కూడా తమ పరిశీలన కొనసాగించారు. బృందంలోని ఎన్ఏబీహెచ్ పరిశీలకులు డాక్టర్ ఆంథోని, డాక్టర్ ముక్తా నాగపాల్ రుయాలోని ఎముకల విభాగం, శస్త్రచికిత్స విభాగం, చిన్నపిల్లల ఆసుపత్రి, వార్డులు, రోగులకు అందిస్తున్న భోజనం, రక్తనిధి విభాగాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వారు గుర్తించిన లోపాలను రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆసుపత్రిలోని విభాగాధిపతులు, హెడ్ నర్సులు, స్టాఫ్‌నర్సులు, రుయాకు సేవలు అందించే వారితో సమావేశమైన ఆసుపత్రిలో వారు గుర్తించిన లోపాలు(గ్యాప్స్)ను వారికి తెలియజేశారు. వాటిని సరిదిద్దుకోవడంపై వారికి అవగాహన కల్పించారు. రుయాలోని చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. పరిశీలనలో రుయా సీఎస్ఆర్ఎంవో మునిరత్నం, ఆర్ఎంవో శ్రీహరి, వైద్యవిభాగాధిపతులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



తిరుపతి

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్- ఆక్సిజన్
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- - ఎమ్‌సీఏ
శ్రీనివాస- ఒక్కక్షణం
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్
సంధ్య - ఎమ్‌సీఏ
పీఎస్- సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్- టైగర్ జిందా హై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రాముని కోసం
ఐ.ఎస్.మహల్- నెక్స్ట్ నువ్వే
పళని- వేళక్కారన్, సక్కా పోడు పోడు రాజా
పీఎస్ సినిమాస్(దేవేంద్ర)- జ్యూమాంజి

అమ్మవారిసేవలో ఈనాడు

తిరుచానూరు: ఉదయం4.00-4.30: సుప్రభాతం;4.30-5.00: ధనుర్మాసం గంట;5.00-6.00: ధనుర్మాస దర్శనం;6.00-6.30: సహస్రనామార్చన;6.30-7.00: నిత్యార్చన;7.00-8.00: తిరుప్పావై;8.00-5.30: సర్వదర్శనం;10.30-12.00: కల్యాణోత్సవం;6.00-7.00: శుద్ధి, రాత్రిగంట, నైవేద్యం;6.00-7.00: ఊంజల్‌సేవ;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంతసేవ. **-న్యూస్‌టుడే, తిరుచానూరు**

అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలుగు గంగ పైపులైన్ల నిర్వహణలో అధికారులు చూపుతున్న వైఖరి. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ మంగళం పరిధిలో తెలుగు గంగ నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులైన్ల లీకేజీ వ్యవహారం గత కొన్నిరోజులుగా వివాదాస్పదమైంది. పంచాయతీ పాలకవర్గం, కార్పొరేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక సమస్య జటిలంగా మారింది. ఫలితంగా ప్రజలు కలుషితనీరు తాగి అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, మంగళం(తిరుపతి)

గరళ గంగ..!

✷ పైపులు పగిలి మురుగుతో కలుస్తున్న నీరు
✷ వారం రోజులుగా సమస్య ✷ పట్టించుకోని అధికారులు

కరకంబాడి- తిరుపతి ప్రధాన మార్గంలో ఆర్టీఏ కార్యాలయం కూడలి నుంచి శెట్టిపల్లె మీదుగా రేణిగుంటకు గతంలో గంగ పైపులైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీఏ కార్యాలయం కూడలిలోని ప్రధాన మురుగుకాలువను ఆనుకునే పైపులైన్ల నిర్మాణం జరిగింది. ఇటీవల కాలంలో కాలువ పూర్తిగా పూడిపోయి, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే పంచాయతీ పాలకవర్గం పూర్తిస్థాయి కాలువ నిర్మాణం కోసం భారీ యంత్రాలతో కాలువ తవ్వే పనులు చేపట్టింది. అదే సమయంలో మంగళంలోని గంగ ఫిల్టర్ హౌస్ నుంచి ఆటోనగర్‌కు గంగ నీటిని సరఫరా చేసేందుకు కార్పొరేషన్ అధికారులు కూడా రెండో పైపులైన్ నిర్మాణం కోసం అదే స్థలంలో యంత్రాల సహాయంతో కాలువ తవ్వి, పైపులు పూడ్చారు. గతంలో రేణిగుంటకు ఏర్పాటు చేసిన పైపులైనుకు రెండు మూడు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయి. అంతకు ముందే పంచాయతీ పాలకవర్గం ప్రధాన మురుగునీటి కాలువ కోసం ఆపిన పనులను తిరిగి ప్రారంభించారు. ఈక్రమంలోనే వారం రోజుల నుంచి అక్కడి మురుగునీరు అప్పటికే పగిలిన గంగ పైపుల్లోకి చేరుతోంది. మురుగునీటి ప్రవాహం గంగ పైపులైన్లలోకి చొరబడకుండా ప్రధాన కాలువ నుంచి తూర్పు దిశగా తాత్కాలిక కాలువను తవ్వి మురుగునీటిని పంచాయతీ పాలకవర్గం దారి మళ్లించారు. అయినా కొంత మురుగునీరు గంగ నీటిలో కలిసిపోవడం ప్రారంభించింది. విషయం గమనించిన పంచాయతీ పాలకవర్గం, అధికారులు గంగ పైపులైన్ల నిర్వహణ అధికారులకు పరిస్థితి వివరించారు.



గంగ నీటితో కలుస్తున్న మురుగునీరు

మీరే.. కాదు మీరే కారణం

పైపులైన్ల పగుళ్లకు మీరేకారణం.. ముందు పైపులు కొనివ్వండి తరువాత మేము మరమ్మతులు చేస్తామంటూ అధికారులు పంచాయతీ పాలకవర్గానికి చెప్పారు. ఈ దశలో ఇరువర్గాలకు వాగ్వాదం జరిగింది. గంగ రెండో పైపులైన్ల నిర్మాణం సమయంలోనే రేణిగుంట పైపులైను దెబ్బతిందని, దీనికి పంచాయతీకి ఏమాత్రం సంబంధంలేదని పంచాయతీ పాలకవర్గం తేల్చి చెప్పింది. ఆ తరువాత గంగ పైపుల నిర్వహణ అధికారులుకానీ, కార్పొరేషన్ అధికారులు కానీ పైపుల లీకేజీ విషయాన్ని పట్టించుకోవడం మానేశారు. పంచాయతీ పాలకవర్గం మాత్రం ప్రధాన కాలువ నిర్మాణం పనులు చేపట్టారు. గంగ నీరు మురుగునీటితో కలిసి ప్రవహిస్తూనే ఉంది. ఇదిలా ఉంటే సమీపంలోనే గంగ పైపులైనుకు ఏర్పాటు చేసిన ఎయిర్ పైపు సమీపంలో కొన్ని నెలల క్రితమే భారీ లీకేజీ ఏర్పడి, మురుగునీటితో కలసి ప్రవహించేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పుడు ప్రధాన పైపులైనుకు ఏర్పడిన పగుళ్ల కారణంగా రేణిగుంట ప్రజలు తాగుతున్న గంగనీరు సురక్షితమేనా అని అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఒకవేళ గంగ నీటిలో మురుగునీరు కలసిపోయి ఉంటే ప్రజలు ఆరోగ్య పరంగా భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. పరిస్థితి విషమించకముందే కార్పొరేషన్ అధికారులు మేలుకోవాల్సి ఉంది.



మంగళం ఆర్టీఏ కార్యాలయం కూడలిలో తెలుగు గంగ పైపులు పగిలి లీకవుతున్న నీరు

పాదయాత్ర విజయవంతం చేద్దాం

సూరావారిపల్లి(రామచంద్రాపురం), న్యూస్‌టుడే: మండలంలో త్వరలో వైకాపా అధ్యక్షుడు జగన్ నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని వైకాపా మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సికేపల్లి పంచాయతీ సూరావారిపల్లిలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర నిర్వహణపై చర్చించారు. మండలంలో తెదేపాకు చెందిన నలుగురు కార్యకర్తలు వైకాపాలో చేరినట్లు వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రోగ్రామ్ రాష్ట్ర సమన్వయ కర్త రఘురాంరెడ్డి అనుపల్లి నుంచి రాయలచెరువు కట్ట రూట్‌ను పరిశీలించారు.

రైతులకు విరివిగా రుణాలు అందిస్తాం

భాకరాపేట, న్యూస్‌టుడే: రైతులకు విరివిగా పంట రుణాలు అందిస్తామని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజరు పూర్ణ చంద్రరావు అన్నారు. బుధవారం దీన్‌దార్‌పల్లె పంచాయతీలోని కిసాన్ సువిధ రైతు సంఘం సమావేశం కంపెనీ డైరెక్టరు అబ్దుల్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు పంటరుణాలు విరివిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌బ్యాంకు మేనేజరు ఇంద్రాణి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని సందర్శిస్తున్న డీఐజీ ప్రభాకర్‌రావు, ప్రిన్సిపల్ సూర్యభాస్కర్‌రెడ్డి

పీటీసీలో మెగా రక్తదాన శిబిరం

కల్యాణిడ్యాం(చంద్రగిరి), న్యూస్‌టుడే: సమాజ రక్షణతో పాటు ఆపన్నుల ప్రాణాలను ఆదుకోవడానికి మేముసైతం మంటూ పోలీసు శిక్షణకేంద్రంలో కానిస్టేబుళ్లు ముందుకు వచ్చారు. రక్తదానం చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కె.సూర్యభాస్కర్‌రెడ్డి పిలుపు మేరకు శిబిరంలోని 264 మంది పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా బుధవారం రక్తదానం చేశారు. పీటీసీని సందర్శించిన రాయలసీమ డీఐజీ ప్రభాకర్‌రావు రక్తదానశిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు సమాజసేవతో సేవాదృక్పథం అలవరచుకోవడం అభినందనీయమన్నారు. శిక్షణార్థుల నుంచి సేకరించిన 264 యూనిట్ల రక్తంలో 130 యూనిట్లు ఎస్వీఆర్ఆర్(రుయా), 134 యూనిట్లు ప్రసూతి ఆసుపత్రి వారికి అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మునిరాజ, డీఎస్పీలు నాగరాజు, రామరాజు, అల్లాబక్ష్, ప్రసూతి ఆసుపత్రి వైద్యులు హరిత, వైద్యసహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

తుమ్మలగుంట, తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తుమ్మలగుంట తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు బి.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంట గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛ పంచాయతీలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, వీఆర్వో నూతన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాకాల: కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు గోపి



చంద్రగిరి: స్వమాక్స్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

మొగరాల(పాకాల), న్యూస్‌టుడే: మహిళలను విద్యావంతులను చేసేందుకు తొలిఅడుగులు వేసిన ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్‌పూలే అని మొగరాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, ఆంజనేయులు, బాబు, గణపతి, గోవిందరాజులు, బాలాజీ, బాలరాజు, శేఖర్, రేవతి, హేమశ్రీ, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి, న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం చంద్రగిరిలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వమాక్స్‌సంస్థ, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంఈవో లలితకుమారి మాట్లాడుతూ ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సీఈవో సంగీతం విశ్వనాథ్, ఎంపీటీసీ సభ్యుడు సీవం కేశవులు, షీ టీమ్ కన్వీనరు సుమతి తదితరులు పాల్గొన్నారు.

కమ్మకండ్రిగలో...

కమ్మకండ్రిగ(రామచంద్రాపురం), న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు వాగ్దేవి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం యూటీఎఫ్ శాఖ మండల అధ్యక్షుడు ఆర్.నాగేశ్వరనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలిని దుశ్శాలువాతో ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు జనసేవా సంస్థ సభ్యులు బుధవారం హాస్టల్ వార్డెన్ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేవా సంస్థ అధ్యక్షుడు భానుచంద్ర మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.



తిరుపతి గ్రామీణ: చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న సర్పంచి మునిరాజమ్మ



తుడా క్వార్టర్స్‌లో చంద్రన్న సంక్రాంతి కానుక అందిస్తున్న సర్పంచి బత్తల స్వప్న



ఎర్రావారిపాళెం: ఎల్లమంద పంచాయతీలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం

తెదేపాతోనే పేదల జీవితాల్లో వెలుగులు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికీ దక్కుతున్నాయని వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. జన్మభూమి - మాఊరు బుధవారం వెంకట రామాపురం, కె.కె.వి.పురం, పాతకండులవారిపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను సభలోనే చర్చించి అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిందుమాధవి, ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, మండల ప్రత్యేకాధికారి భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

పుదిపట్లలో..

పుదిపట్ల (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: తెదేపాతోనే పేదల ఇళ్లలో వెలుగులు సాధ్యమని పెరుమాళ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు ఈశ్వర్‌రెడ్డి, పుదిపట్ల ఎంపీటీసీ సభ్యులు బడి సుధాయాదవ్ అన్నారు. పెరుమాళ్లపల్లి, పుదిపట్ల పంచాయతీల్లో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగంపేటలో...

రంగంపేట (చంద్రగిరి), న్యూస్‌టుడే: ఆరేపల్లి రంగంపేట గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచి చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరమణ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చిగురువాడలో...

చిగురువాడ, (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: తెదేపాతోనే గ్రామాల్లో సంక్షేమం సాధ్యమని చిగురువాడ పంచాయతీ సర్పంచి మునిరాజమ్మ అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం చిగురువాడలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కె.వడ్డేపల్లిలో...

కె.వడ్డేపల్లి(పాకాల), న్యూస్‌టుడే: కావలివారిపల్లి, కె.వడ్డేపల్లి, అచ్చమ్మఅగ్రహారం, బయనపల్లి పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. ఇళ్లనిర్మాణాలకు నిధులు మంజూరుచేయాలని 47 మంది దరఖాస్తులు సమర్పించారు. రేషన్‌కార్డులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 40, రుణాలు, పింఛన్ల కావాలంటూ 39 మంది అర్జీలు అందించారు. 104 వాహన సేవలు అధ్వానంగా ఉన్నాయని బయనపల్లిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకిశోర్, తహసీల్దారు బాబూరాజేంద్రప్రసాద్, ఎంపీపీ చాముండేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, సర్పంచులు సుమలత, వరలక్ష్మి, గణేశ్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. బుధవారం ఎం.కొంగరవారిపల్లి, ముంగిళిపట్టు, నడింపల్లి గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. అర్హులైన వారికి కొత్త బియ్యంకార్డులు, పింఛన్లు, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు చెక్కులను అందించారు. గ్రామ సర్పంచులు అనిత, ధనలక్ష్మి, ఇందిరమ్మ, సుబ్రహ్మణ్యం ఆచారి, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, తహసీల్దారు వెంకట్రాయులు, ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పాతకండులవారిపల్లిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి తదితరులు

మంగళంలో...

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో జైత్రయాత్ర కొనసాగిస్తోందని శెట్టిపల్లె పంచాయతీ సర్పంచి బత్తల స్వప్న అన్నారు. శెట్టిపల్లె పంచాయతీ తుడా క్వార్టర్స్‌లో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆమె లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బత్తల గోపి, గోపీనాథ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రావారిపాళెంలో..

ఎర్రావారిపాళెం, న్యూస్‌టుడే: మండలంలో పేదవిద్యార్థులకు విద్యనందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపకార వేతనాల్లో ఎర్రావారిపాళ్యం మండలం మొదటిస్థానంలో నిలిచిందని మండల విద్యాశాఖాధికారి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లమంద పంచాయతీలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన పలు విషయాలు వివరించారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు శిరీషా, ఎంపీడీవో మురళి, సర్పంచి సుప్పు తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డికి అరెస్టు వారెంట్ జారీ

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: ఓ క్రిమినల్ కేసులో తీర్పు వాయిదాకి హాజరుకాని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ న్యాయమూర్తి శాయికుమారి నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. పోలీసు కేసులోని కథనం మేరకు.. 2016లో ముత్యాలరెడ్డిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన ఓ క్రిమినల్ కేసులో చెవిరెడ్డి నిందితులుగా ఉన్నారు. కేసు మూడో అదనపు మున్సిఫ్ కోర్టులో సాక్షుల విచారణ ముగిసింది. తుది తీర్పు వెలువరించాల్సి ఉంది. కేసులో కోర్టు వాయిదాలకి చెవిరెడ్డి హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి నాన్‌బెయిల్‌బుల్ అరెస్టువారెంట్ జారీ చేశారు. అరెస్టు వారెంట్‌కి స్పందించక పోవటంలో బుధవారం కేసులో చెవిరెడ్డి బెయిల్‌కి జామీను ఇచ్చిన జామీనుదారులకి న్యాయస్థానం నోటీసులు జారీ చేస్తూ ఈ కేసుని ఈనెల 10కి వాయిదా వేశారు.

62 వేల మందికి దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారిని మంగళవారం వేకువజాము మూడున్నర గంటల నుంచి అర్ధరాత్రి వరకు 62,407 మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. బుధవారం తెల్లవారుజామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 47,181 మంది భక్తులు దర్శించుకున్నారు. ముందస్తుగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను ఉదయం 9 గంటల నుంచి ఆలయానికి అనుమతించారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు. అద్దె గదులు ఓ మోస్తరుగా లభిస్తున్నాయి. మంగళవారం శ్రీవారికి 18,249 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల మొదటి కనుమ రహదారిలో బుధవారం భక్తులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. తిరుమల నుంచి తిరుపతికి అద్దె జీపులో భక్తులు ప్రయాణిస్తున్నారు. వినాయకస్వామివారి ఆలయానికి సమీపంలో వాహనం అదుపుతప్పి లోయ వైపునకు దూసుకుపోయింది. చెట్టును ఢీకొని వాహనం ఆగిపోవడంతో యాత్రికులు సురక్షితంగా బయటపడ్డారు. క్రేన్ సాయంతో వాహనాన్ని రహదారి నుంచి తరలించారు. తితిదే రవాణా విభాగం డీఐ భాస్కరనాయుడు చర్యలు చేపట్టారు.



క్రేన్ సాయంతో జీపును తరలిస్తున్న దృశ్యం

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు బుధవారం మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఉపవాసదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రవిమాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం దీర్ఘకాలికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజయ్, చెంగల్రాయుడు, మధుకుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు



గుడిపాల: జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

పరిశ్రమలతోనే రాష్ట్రాభివృద్ధి: ఎమ్మెల్యే సత్యప్రభ

పాపసముద్రం(గుడిపాల), న్యూస్‌టుడే: పరిశ్రమలను ఎక్కువగా నెలకొల్పడంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గుడిపాల, పాపసముద్రంలలో జరిగిన గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక లోటును తట్టుకోవాలంటే పరిశ్రమలు ఎక్కువగా ఉండాలన్నారు. గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే పరిశ్రమలు నెలకొల్పడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. నదుల అనుసంధానంతో ప్రజలకు సాగు, తాగునీటి సమస్య తీరుతుందని చెప్పారు. పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు చంద్రన్న కానుక, ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయినాథ్, రాష్ట్ర తెదేపా నాయకురాలు వై.వి.రాజేశ్వరి, ఎంపీడీఓ మల్లికార్జున, తహసీల్దార్ బెన్నిరాజ్, జిల్లా తెదేపా కార్యవర్గ సభ్యుడు శాంబశివనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కమలేష్‌బాబు, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, పార్టీ ప్రధానకార్యదర్శి చంద్రమోహన్, మాజీ ఎంపీపీ నాగరాజయాదవ్, వ్యవసాయాధికారి హిమబిందు, డాక్టర్లు లావణ్య, శివరాజన్, ఏఈలు పవన్‌కుమార్, మహేష్‌బాబు, భవాని పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంచిమాట

కార్యాచరణ మంచిదే, కానీ దానికి మూలం ఆలోచన.. కాబట్టి బుద్ధిని ఉన్నత విషయాలతో, అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకోండి. రేయింబవళ్లు వాటినే స్మరించండి. అప్పుడే అద్భుతాల్ని సాధించగలరు.

- స్వామి వివేకానంద



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ, పక్కన ఎంపీపీ సునీత, వైవీ.రాజేశ్వరి, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి



ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీపీ సునీత, వైవీ.రాజేశ్వరి



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీపీ సునీత, వైవీ.రాజేశ్వరి

అభివృద్ధి చూడండి.. ప్రభుత్వాన్ని దీవించండి : ఎమ్మెల్యే సత్యప్రభ

పచ్చనపల్లె (చిత్తూరు గ్రామీణ), న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాల్ని చూసి, ఆశీర్వదించాలని చిత్తూరు శాసనసభ్యురాలు సత్యప్రభ అన్నారు. బుధవారం ఉదయం పచ్చనపల్లె, మధ్యాహ్నం అనంతాపురం గ్రామపంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ పారదర్శకత, పేదరిక నిర్మూలన, ఆర్థిక ప్రగతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చైతన్యవంతులై.. విధుల్ని, బాధ్యతల్ని చిత్తశుద్ధిగా నిర్వహించాలన్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలపై అవగాహన పొంది, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వచ్ఛతలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతిఒక్కరూ నిర్మించుకొని సామాజిక ఆరోగ్యాభివృద్ధికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ మహిళా ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్ని మరింతంగా బలోపేతం చేస్తోందన్నారు. స్వయం ఉపాధి శిక్షణ, రాయితీ, తక్కువ వడ్డీ రుణాలను అందిస్తున్నట్లు, మహిళలందరూ సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆమె కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు ఎల్‌ఈడీ బల్బులు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సాధికార సంస్థ డైరెక్టరు వై.వీ.రాజేశ్వరి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్వర్‌రెడ్డి, విద్యుత్తు శాఖ డీఈ వాసురెడ్డి, ఏడీ పద్మనాభపిళ్లై, ఎంపీడీవో శ్రీనివాసన్, తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్సై రాంలక్ష్మిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినాయక్, సర్పంచ్‌లు జనార్ధన్, దామోదరం, తెదేపా నాయకులు జయచంద్రనాయుడు, శశికర్‌బాబు, కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరు ప్రాంతాల్లో జన్మభూమి సభలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని 12, 13, 14, 15, 16, 48వ డివిజన్లలో జన్మభూమి-మాఊరు సభలు గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉదయం 9గంటలకు 190-రామాపురం, ప్రశాంత్‌నగర్, 11గంటలకు మాపాక్షి, దుర్గానగర్‌కాలనీ వినాయక ఆలయం, మధ్యాహ్నం 3గంటలకు నేషనల్ పాఠశాల, అనుప్పల్లిలో సభలు జరుగుతాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్, నగరపాలక కమిషనర్, కార్పొరేటర్లు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు.



9వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

నగర సుందరీకరణకు చర్యలు

జన్మభూమి సభలో ప్రజాప్రతినిధులు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: చిత్తూరు నగర సుందరీకరణకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, ఎమ్మెల్సీ దొరబాబు, నగర మేయర్ హేమలత వెల్లడించారు. స్థానిక కొంగారెడ్డిపల్లిలోని భజనగుడివీధి, శ్రీనివాస నగర్, శేషాద్రి కల్యాణ మండపం, నాయీబ్రాహ్మణకాలనీ, 190-ధర్మరాజులగుడి, తోటపాళ్యం ప్రాంతాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దశాబ్దాల తరబడి ఇరుకుగా ఉన్న సంతపేట రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపినట్లు వెల్లడించారు. పలమనేరు రోడ్డు, హైరోడ్డు విస్తరణ ప్రక్రియను భవిష్యత్తులో కచ్చితంగా ప్రారంభించనున్నట్లు వివరించారు. గాంధీవిగ్రహ కూడలిలో సుందరమైన ఐల్యాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. చిత్తూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని.. ఆయన సహకారంతో తిరుపతి నగరంతో సమానంగా ఇక్కడ సదుపాయాలు కల్పిస్తామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ ఆరోగ్య పథకం, చంద్రన్న బీమా తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చిత్తూరు నగరాన్ని బహిరంగ మల మూత్ర, విసర్జన రహిత ప్రాంతంగా కేంద్రప్రభుత్వం ప్రకటించడం అభివృద్ధికి గీటురాయిగా పేర్కొన్నారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. నగరంలోని మురికివాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు తగు పరిష్కారాన్ని చూపిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోహన్, కార్పొరేటర్లు లలిత, లక్ష్మి, తెదేపా నాయకులు ప్రవీణ్, యువరాజులునాయుడు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.




బండపల్లిలో జరిగిన జన్మభూమి సభలో గర్భిణులకు సామూహిక సీమంతం చేస్తున్న మేయర్ హేమలత



కొంగారెడ్డిపల్లిలో జరిగిన సభలో మహిళకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దొరబాబు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మంగళపల్లె(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని మంగళపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత చెప్పారు. ఈనెల 2వ తేదీన అరగొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూతలపట్టు జోనల్ స్థాయిలో జరిగిన సీనియర్ బాలికల విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. షాట్‌ఫుట్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి పతకాన్ని సొంతం చేసుకున్నారని చెప్పారు. విజేతలైన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిళ్లారప్ప, సుబ్రహ్మణ్యం, మోహన్‌రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు, జ్ఞాపిక చూపుతున్న విద్యార్థులు

పాదయాత్రకు తరలి రావాలి

వైఎస్‌గేటు (ఐరాల), న్యూస్‌టుడే: పూతలపట్టు నియోజకవర్గంలో ఈ నెల 7, 8వ తేదీల్లో జరిగే వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. వైఎస్‌గేటులో బుధవారం మండల వైకాపా నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల వైకాపా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో...

పాలేరు(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: పాలేరులో బుధవారం సాయంత్రం జరిగిన వైకాపా కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడారు. పాదయాత్ర ఈనెల 7వ తేదీ సాయంత్రం ఐరాల మండలంలోని గుండ్లపల్లెకు చేరుకుంటుందని వివరించారు. అక్కడి నుంచి పాటూరు చేరుకొని ఆ రాత్రి అక్కడే జగన్ బస చేస్తారని తెలిపారు. 8న పాటూరు నుంచి తలపల్లె, రంగంపేట క్రాస్, పూతలపట్టు చేరుకుంటారని వివరించారు. పూతలపట్టులో సాయంత్రం మూడుగంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కుమార్‌రాజా, వైకాపా మండల కన్వీనరు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

చిత్తూరు

నేడు లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించనున్నట్లు వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జ్ ఏడీ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరం, శివజ్యోతినగర్‌లోని అంధుల శరణాలయంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంధులకు సేవ చేస్తున్న ప్రముఖులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



శాంతినగర్‌కాలనీలో పచ్చగా మారిన మురుగునీరు


విద్యానగర్‌లో ఆవాసాల మధ్య

పచ్చని మురుగు.. రోగాలకు నెలవు


లక్ష్మీనగర్‌కాలనీలో

గత నెలల్లో కురిసిన భారీ వర్షాలకు ఎప్పుడూ నిండని కొంగారెడ్డిపల్లి చెరువు పుర్తిగా నిండింది. ఆ చెరువు అక్రమణకు గురికావడంతో చుట్టు పక్కన కాలనీల్లో గత రెండు నెలలుగా నీరు ప్రవహిస్తూనే ఉంది. దీంతో కాలనీల్లోని ఖాళీ స్థలాలన్నీ మురుగునీటితో నిండి పచ్చగా పాచి పట్టి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. ఈ మురుగునీటిలో ప్రమాదకర దోమల లార్వాలు అభివృద్ధి చెంది విషజ్వరాలకు కారణమవుతున్నాయి. అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.


కాలువపై ప్రవహిస్తున్న మురుగునీరు



7న శాస్త్రీయ పోటీలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : ప్రజాహిత సేవా సంస్థ బాలబాలికలకు ఈనెల 7న శాస్త్రీయ నృత్యం- శాస్త్రీయ సంగీతం పోటీలను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు రాజరత్నంరెడ్డి తెలిపారు. స్థానిక పొన్నియమ్మన్‌గుడి ఆవరణలో పోటీలు జరుగుతాయన్నారు. శాస్త్రీయ నృత్యపోటీలు ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు, శాస్త్రీయ సంగీతం పోటీలు సాయంత్రం 3:30 నుంచి 5:30 గంటలవరకు జరుగుతాయన్నారు. ఇతర వివరాలకు 9908274927 చరవాణిలో సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

మేయరు దంపతుల హత్యకేసు 18కి వాయిదా

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే : చిత్తూరు దివంగత మేయరు కఠారి అనురాధ దంపతుల హత్య కేసును ఈ నెల 18వ తేదీకి వాయిదా వేస్తూ బుధవారం స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కపర్తి ఆదేశాలు జారీ చేశారు. 2015 నవంబరులో నాటి మేయరు దంపతులు హత్యకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో ప్రధాన నిందితుడు చింటూతో పాటు 22 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసు విచారణలో భాగంగా చింటూ, నిందితులు కోర్టుకు హాజరయ్యారు. విచారణలో భాగంగా ఈ కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నా ఐదుగురు వ్యక్తులు కోర్టుకు డిశ్చార్జి పిటీషన్ దాఖలు చేశారు. పూర్వాపరాలను పరిశీలించిన పిదప కేసును ఈ నెల 18వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

ఆటో, ద్విచక్రవాహనం ఢీ

ఇద్దరికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బంగారుపాళ్యం, అరగొండ రహదారిలోని వజ్రాలపురం బోయకొండ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు... కర్ణాటక రాష్ట్రం ముళబాగల్‌కు చెందిన హరి(32), గోపి(40) అరగొండలోని స్నేహితుడి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈ సమయంలో అరగొండ వైపు నుంచి బంగారుపాళ్యానికి వస్తున్న ఆటో, వీరి ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో హరి, గోపి తీవ్రగాయాలపాలయ్యారు. వీరికి బంగారుపాళ్యం వైద్యవిధాన పరిషత్తు ఆస్పత్రిలో ప్రథమచికిత్స నిర్వహించారు. ఆ తర్వాత ముళబాగల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ విషయమై తమకు సమాచారం అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.


ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హరి


అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు

క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కాశిరాళ్ల (యాదమరి), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడలపై చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకోవాలని కె.గొల్లపల్లె ప్రధానోపాధ్యాయుడు రమేష్ చెప్పారు. ఇటీవల పూతలపట్టు జోనల్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను... బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలవడంపై హర్షం వ్యక్తం చేశారు. జట్టు సభ్యులు దివ్య, ప్రీతి, వాణి, భూమిక, బేబి, లక్ష్మి, చంద్రిక, నందిని, వైష్టవి, ఇకిత, గాయత్రిని అభినందించారు. హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించిన హరదీప్, డిస్క్‌త్రోలో తాండవకుమార్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లక్ష్మి, వంశీ, నితిన్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంతో జన్మభూమి రద్దు

కొండేపల్లె(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని కొండేపల్లె పంచాయతీ ఉపసర్పంచి మునిరాజులు అన్న నరసింహులు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడటంతో బుధవారం నిర్వహించాల్సిన జన్మభూమి-మాఊరు గ్రామ సభను రద్దు చేసినట్లు ఎంపీడీవో షైలా తెలిపారు.

కుదువ మోసంపై కేసు నమోదు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : 'మనప్పురం'లో నకిలీ బంగారంతో నగదు తీసుకుని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై చిత్తూరు రెండో పట్టణ పోలీసు అధికారులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. యాదమరి మండలం కీనాటంపల్లికి చెందిన హనుమంతనాయుడు, ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన లక్ష్మీనరసయ్యలు స్నేహితులు. వీరిద్దరు గత ఏడాది సెప్టెంబరు 13వ తేదిన చిత్తూరు నగరంలోని మనప్పురంలో విడివిడిగా 152 గ్రాముల నకిలీ బంగారం కుదవపెట్టారు. సుమారు రూ.3 లక్షల వరకు నగదు తీసుకున్నారు. మనప్పురం అధికారులు ఇటీవల జరిగిన ఆడిటింగ్‌లో నగలు మెరుస్తుండడం, అధికంగా నగదు పొందడంతో వాటిని పరిశీలించారు. అయితే.. అవి నకిలీ బంగారంగా తేలడంతో ఆ ఇద్దరు యువకులు మోసం చేసినట్లు గుర్తించారు. బుధవారం చిత్తూరు రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. చిత్తూరు రెండో పట్టణ సీఐ వెంకటకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చిత్తూరు

రాఘవా: 2 కంట్రీస్
విజయలక్ష్మి: జుమాంజీ-2 (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: ప్రాజెక్టు 2 (ఇ)
దేవి: ఒక్క క్షణం
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

అనధికార మద్యం దుకాణంపై దాడులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : బంగారుపాళ్యం మండలంలోని నల్లగాడుమలుపులో బుధవారం ఎక్సైజ్ అధికారులు గొలుసు దుకాణంపై దాడులు నిర్వహించి.. శేఖర్(44) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ అధికారులకు అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ ప్రత్యేక టాస్క్‌ఫోర్సు సీఐ లావణ్య తన బృందాన్ని అప్రమత్తం చేశారు. చిత్తూరు ఎక్సైజ్ రూరల్ స్టేషన్ పరిధిలోకి వచ్చే బంగారుపాళ్యం మండలంలో నిఘా ఉంచారు. అదే సమయంలో అక్రమంగా మద్యం సీసాలను ఇంటి వద్ద విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించి దాడులు చేశారు. మొత్తం 30 మద్యం సీసాలను గుర్తించి, వాటన్నింటిని సీజ్ చేశారు. మద్యాన్ని అక్రమంగా అక్రమంగా విక్రయిస్తున్న శేఖర్‌ను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో ఎక్సైజ్ ప్రత్యేక టాస్క్‌ఫోర్సు ఎస్సై అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కర్ పరిస్థితి విషమం

పెనుమూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన నవదంపతుల్లో వరుడు భాస్కర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. మండలంలోని అత్తిమాకులపల్లెకు చెందిన నవ దంపతులు భాస్కర్, పద్మ మంగళవారం పెనుమూరులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. వీరిని చికిత్స నిమిత్తం చిత్తూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పద్మ కోలుకోగా వరుడు భాస్కర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. రెండు రోజులు గడిస్తేనే పూర్తి ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని అక్కడి వైద్యులు తెలిపారన్నారు.

కాంట్రాక్టు కార్మికులను

పర్మినెంట్ చేయాలి

కార్వేటినగరం రోడ్డు కూడలి(పుత్తూరు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్వేటినగరం రోడ్డులో నిరసన తెలిపారు.

వసతిగృహంలో వేడుకలు

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని ఐరాల బాలికల వసతిగృహంలో మంగళవారం రాత్రి విద్యార్థులతో కలసి స్థానిక పోలీసులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐరాల ఎస్సై శివశంకర్, సిబ్బందితో కలసి వసతిగృహంలోని విద్యార్థినుల మధ్య కేక్ కోశారు. అనంతరం విద్యార్థినులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు వసతిగృహాల్లోని విద్యార్థులతో కలసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.


ఐరాల బాలికల వసతిగృహంలో కేక్ కోస్తున్న ఎస్సై శివశంకర్

బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : చిత్తూరు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు (డిప్యూటీ సీటీఎం)గా పి.రాము బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాలో బీవీఎంగా విధులు నిర్వహిస్తూ.. డిప్యూటేషన్‌పై ఇక్కడి బదిలీ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కృష్ణారావు నెల్లూరు జిల్లా డిప్యూటీ సీటీఎంగా బదిలీ అయిన విషయం విధితమే. డిప్యూటీ సీటీఎం రాము మాట్లాడుతూ సంస్థ ఉన్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, సంస్థాగత సంస్కరణల్ని నిర్దిష్టంగా అమలు చేస్తానని చెప్పారు. అనంతరం సీటీఎం డిప్యూటీ సీఎంఈ నరసింహులు, సీఐ అమర్‌నాథ్, ఎల్‌వో.శంకర్, కోటిరెడ్డి, సీటీఎం కార్యాలయ సిబ్బంది మోహన్, మురళీ, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించారు.


చిత్తూరు డిప్యూటీ సీటీఎం రాము

ప్రమాదంతో జన్మభూమి రద్దు

కొండేపల్లె(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని కొండేపల్లె పంచాయతీ ఉపసర్పంచి మునిరాజులు అన్న నరసింహులు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో బుధవారం నిర్వహించాల్సిన జన్మభూమి-మాఊరు గ్రామ సభను రద్దు చేసినట్లు ఎంపీడీవో షైలా తెలిపారు.

గంగాధర నెల్లూరు

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

కార్వేటినగరం రోడ్డు కూడలి(పుత్తూరు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్వేటినగరం రోడ్డులో నిరసన తెలిపారు.

రోడ్లపైనే మురుగు.. ప్రజల బేజారు

◆ వ్యాప్తి చెందుతున్న వ్యాధులు ◆ పట్టించుకోని అధికారులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్, స్వచ్ఛతే సేవ కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడంలేదు. ఫలితంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు లేక పోవడం, కొన్ని గ్రామాల్లో మురుగునీటి కాలువలు దెబ్బతినడంతో మురుగునీరు వెళ్లడానికి దారిలేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. పలు గ్రామాల్లో మురుగునీరు ఇళ్ల వద్దనే నిల్వ ఉండడంతోపాటు అందులో చెత్తా చెదారం, కుళ్లిన వ్యర్థాలు పేరుకు పోవడంతో ప్రగతికి పట్టుగొమ్మలైన పల్లెలు దుర్గంధ భరితంగా మారాయి. దీంతో ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఆకర్షణీయ గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం నీరుగారుతోంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 50శాతానికి పైగా గ్రామాల్లో మురుగునీటి కాలువలు లేక పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పంచాయతీల్లో పారిశుద్ధ్యానికి కేటాయించిన నిధులను ఇతర అభివృద్ధి పనులకు కేటాయించడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు మురుగునీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



దుస్థితిలో మురుగునీటి కాలువ

మండలం: కార్వేటినగరం
పంచాయతీ: అన్నూరు
స్థలం: పాదిరికుప్పం
సమస్య: మురుగునీటి కాలువ దుస్థితికి చేరుకుంది.

కార్వేటినగరం మండలంలోని అన్నూరు పంచాయతీ పాదిరికుప్పంలో మురుగునీటి కాలువ అధ్వానంగా మారింది. కాలువ పాడవడంతో మురుగునీరు వెళ్లే దారిలేక ఇళ్ల వద్దనే నిలుస్తోంది. ఈ మార్గంలో నిత్యం గ్రామస్థులు, విద్యార్థులు వెళుతుంటారు. ఇటు వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురుగునీరు నిల్వ ఉండడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. మురుగునీటి కాలువలు పాడై నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదు.

14వ ఆర్థిక సంఘం నిధుల్లో పారిశుద్ధ్యం వాటా ఎంత..?

నియోజకవర్గానికి 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.9.14కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల్లో ఆయా పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య పరిష్కారానికి కనీసం 15శాతం కేటాయించాలి. ఈ నిధులతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. దీంతో పారిశుద్ధ్య పనులకు నిధుల కొరత ఏర్పడింది. మురుగునీటి కాలువల నిర్మాణానికి కనీస నిధులను కేటాయించడంలేదు. దీనికితోడు చెత్త సేకరణ పనులను ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా నియమించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులు చెత్తను మాత్రమే సేకరిస్తున్నారు. మురుగునీటి కాలువలను కనీసం శుభ్రం చేయడంలేదు. గ్రామాల్లో దెబ్బతిన్న మురుగునీటి కాలువలను పట్టించుకునేవారు లేక పోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది.

కాలువలను బాగు చేయాలి



గ్రామాల్లో మురుగునీటి కాలువలు దుస్థితికి చేరుకున్నాయి. మురుగునీటి కాలువలు పాడవడంతో మురుగునీరు వెళ్లే దారిలేక ఇళ్ల వద్దనే నిలుస్తున్నాయి. కొన్ని వీధుల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. మురుగునీటి కాలువల నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితంలేదు.

- కుమార్, కార్వేటినగరం

నిర్మాణానికి చర్యలు



గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి కాలువల నిర్మాణానికి, దెబ్బతిన్న మురుగునీటి కాలువలను బాగు చేయడానికి వెంటనే చర్యలు తీసుకుంటాం. 14వ ఆర్థిక సంఘం నిధుల్లో 15శాతం నిధులను తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం పనులకు కేటాయిస్తున్నాం. పారిశుద్ధ్యంపై ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- వెంకటరత్నమ్మ, ఎంపీడీవో



రోడ్డుపైనే మురుగు

మండలం: కార్వేటినగరం
పంచాయతీ: సురేంద్రనగరం
స్థలం: సురేంద్రనగరం దళితవాడ
సమస్య: మురుగునీటి కాలువ లేదు

కార్వేటినగరం మండలంలోని సురేంద్రనగరం దళితవాడలో మురుగునీటి కాలువలు లేక పోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలో వంద కుటుంబాలు నివసిస్తున్నాయి. వీధుల్లో మురుగునీటి కాలువలు లేక పోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలుస్తోంది. దీంతో గ్రామానికి వెళ్లాలంటే మురుగునీటిలో పడుతూ లేస్తూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నెలల తరబడి మురుగునీరు ఇళ్ల ముందరే నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో తరచూ గ్రామస్థులు జ్వరాల బారిన పడుతున్నారు. మురుగునీటి కాలువల నిర్మాణానికి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూడిపోయిన కాలువ



మండలం: పెనుమూరు
పంచాయతీ: గుంటిపల్లె
గ్రామం పేరు: కన్నికాపురం
కుటుంబాలు: సుమారు 90
జనాభా: సుమారు 300
సమస్య: కన్నికాపురం గ్రామంలోని ప్రధాన వీధిలో మురుగు కాలువను నిర్మించారు. నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో పూడిపోయింది. కాలువ కనిపించకుండా పిచ్చిమొక్కలు మొలిచాయి. మురుగు నీరుచేరి దుర్వాసన వేస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు స్పందించి బాగు చేయాల్సిన అవసరం ఉంది.



పౌష్టికాహార ఆవశ్యకతను వివరిస్తున్న సర్పంచి దేవరాజు

పౌష్టికాహారంతోనే వ్యాధుల నివారణ

బాలగంగనపల్లె(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంతో మెరుగైన ఎదుగుదలతోపాటు పలురకాల వ్యాధులు రాకుండా నివారించవచ్చని తూగుండ్రం ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి చందన ప్రజలను కోరారు. బుధవారం ఆమె మండలంలోని బాలగంగనపల్లెలో ఆరోగ్యం ఆనందం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, పారిశుద్ధ్యం ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేవరాజు, వీఆర్వో వెంకటముని, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఏఎన్ఎం కోకిల, అంగన్వాడీ కార్యకర్తలు విద్య, భారతి, యశోద, నిర్మల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


గ్యాస్ సమాచారం

చిత్తూరు గృహప్రియ ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీవారు ఈనెల 2వతేది వరకు ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం గ్యాస్‌బండలను పంపిణీ చేయనున్నారు. మండలంలోని రాణాక్రాస్, వేల్కూరు, జీడీ నెల్లూరు, ఎట్టేరి, నెల్లేపల్లె, వేపంజేరి, మునసయ్యగారిపల్లె, తూగుండ్రం గ్రామాల వద్ద గ్యాస్‌బండలను తీసుకోవలసిందిగా వినియోగదారులను నిర్వాహకులు కోరారు. ఇతర వివరాలకు స్థిరవాణి సంఖ్య: 08572-227626లో సంప్రదించాలని సూచించారు.

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

పారదర్శకత కోసమే జన్మభూమి

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: పారదర్శకత కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి చంద్రయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని సంతబైలు, జక్కిదొన, మారేపల్లె పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభల్లో ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు వీటికి దరఖాస్తు చేసుకోవడంతోపాటు వ్యక్తిగత, గ్రామ సమస్యల పరిష్కారానికి అర్జీలు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు నిరుపేదలకు కాకుండా అనర్హులు పొందుతుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రజల వద్దనుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దారు భారతి, సర్పంచులు శ్రీదేవి, పద్మావతి, చెంగల్‌రెడ్డి, అన్నురాజు, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌మురళి, జయమ్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

కళ్లపై నిర్లక్ష్యం తగదు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: కళ్లకు వచ్చే వ్యాధులపై నిర్లక్ష్యం తగదని చెన్నై ఎంఎన్ కంటి ఆస్పత్రి వైద్యాధికారులు అస్లాం, రాహుల్ ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని జీడీ నెల్లూరు, ఆవలకొండలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్లకు వచ్చే వ్యాధులను నిర్లక్ష్యం చేయడం, నాటు వైద్యం చేయించుకోవడంవల్ల చివరకు వ్యాధి తీవ్రతకు కంటిచూపు కోల్పోయే ప్రమాదముందని హెచ్చరించారు. తూగుండ్రం సర్పంచి నియాజ్‌అలీ, వేపంజేరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవా, విశ్రాంత వీఆర్వో భాస్కర్, డైరెక్టర్ ఆంజనేయులు, సమన్వయకర్తలు ఫిలిప్, శివ పాల్గొన్నారు.

భాస్కర్ పరిస్థితి విషమం

పెనుమూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన నవదంపతుల్లో వరుడు భాస్కర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. మండలంలోని అత్తిమాకులపల్లెకు చెందిన నవ దంపతులు భాస్కర్, పద్మ మంగళవారం పెనుమూరులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. వీరిని చికిత్స నిమిత్తం చిత్తూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పద్మ కోలుకోగా వరుడు భాస్కర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. రెండు రోజులు గడిస్తేనే పూర్తి ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని అక్కడి వైద్యులు తెలిపారన్నారు.

పశువుల పెంపకంలో అప్రమత్తంగా మెలగాలి

నెల్లేపల్లె(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: పశువుల పెంపకంలో అప్రమత్తంగా మెలగాలని ఎస్ఎస్ కొండ పశువైద్యాధికారిణి మాధవి పాడి రైతులను కోరారు. బుధవారం ఆమె మండలంలోని నెల్లేపల్లె దళితవాడలో ఉచితపశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా వేయించే అన్నిరకాల టీకాలను ప్రతిపశువుకు వేయించాలని సూచించారు. పేయదూడల పెంపకంలో మెలకువలు పాటించి త్వరగా ఎదను వచ్చేలా చేసి చూలుకట్టించడంవల్ల దూడలు, పాల దిగుబడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఉపాధిహామీ పథకం కింద సామూహిక పశుగ్రాసక్షేత్రాలను సాగు చేయడంవల్ల వేసవిలో పశుగ్రాస కొరత వచ్చే అవకాశం ఉండదన్నారు. అనంతరం పశువులకు సాధారణ, గర్భకోశ చికిత్సలు నిర్వహించారు.

యథావిధిగా సంఘాలు నిర్వహించాలి

పాలసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న డ్వాక్రా సంఘాలు యథావిధిగా సక్రమంగా నిర్వహించాలని ఐకేపీ ఏపీయం చిరంజీవి మహిళా గ్రూపులకు సూచించారు. బుధవారం మండలంలోని స్థానిక ఐకేపీ కార్యాలయంలో ప్రతి సమాఖ్య సంఘం గ్రూపులతో సర్వసభ్య సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కొన్ని గ్రూపులు రుణాలు సక్రమంగా చెల్లించడంలేదని అలాంటి గ్రూపుల్లోని మహిళలు యథావిధిగా రుణాలు చెల్లించి పొదుపు చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి గ్రూపు ఏగ్రేడు సాధించాలన్నారు. సిగ్రేడు గ్రూపులకు రుణాలు అందవన్నారు. ఇకపై మహిళా గ్రూపులు పొదుపును అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని అందుకు పొదుపు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

మంచిమాట



బాధలన్నింటినీ సహిస్తూ, అనుక్షణం క్షమిస్తూ, నిస్వార్థానికి మారుపేరైన మాతృత్వమే భారతీయ నారీమణులకు ఆదర్శం. – స్వామి వివేకానంద

గంగాధర నెల్లూరు

కుటుంబ సహకారంతోనే
సామాజిక వికాసం



శ్రీరంగరాజపురం: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, చిత్రంలో హరికృష్ణ



జీడీ నెల్లూరు: ఎట్టేరి జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



పాలసముద్రం: చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు

పద్మాపురం(శ్రీరంగరాజపురం), న్యూస్‌టుడే: కుటుంబ సహకారంతోనే సామాజిక వికాసం సాధ్యమవుతుందని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. బుధవారం మండల పరిధి పద్మాపురం, ఎగువకమ్మకండ్రిగ, పుల్లూరు పంచాయతీల్లో సర్పంచులు ప్రేమ, సుందరబాబు, జానకీరామయ్యల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. పద్మాపురంలో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకుని ఓడీఎఫ్ గ్రామాలుగా రూపాంతరం చెందాలన్నారు. ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతోందని వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి హరికృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు, పింఛన్లు, బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమావాణి, తెదేపా మండల అధ్యక్షుడు రుద్రప్పనాయుడు, జిల్లా కార్యదర్శి జయశంకర్‌నాయుడు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

తొట్టకండ్రిగ(పాలసముద్రం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల సత్వర పరిష్కారానికి చక్కని వేదికగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం తోడ్పడుతుందని ప్రత్యేకాధికారి చంద్రశేఖరరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు భీమనేని చిట్టిబాబునాయుడు అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ఆర్ఆర్‌కండ్రిగ పంచాయతీ పరిధిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీనా, తహసీల్దారు మోహనవల్లి, ఎస్ఐ జయప్ప, ఎంఈవో రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడీ పర్యవేక్షులు అరుంధతి, ఎంపీటీసీ సభ్యులు షణ్ముగం, సర్పంచి గంగయ్య, ఎంపీడీవో రుక్మిణమ్మ, వైద్యులు వినాయకబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కేఎంపురం(కార్వేటినగరం), న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కరించడమే జన్మభూమి-మాఊరు లక్ష్యమని జిల్లా సంయుక్త పాలనాధికారి గిరీషా అన్నారు. మండలంలోని కేఎంపురం, కొటార్వేడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో తెదేపా నియోజకవర్గ బాధ్యులు హరికృష్ణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనార్దన్‌రాజు, జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్, ప్రత్యేకాధికారి ధనంజయులు, చిత్తూరు చక్కెర కర్మాగారం ఉపాధ్యక్షుడు నాగేశ్వరరాజు, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు చెంగల్రాయులుయాదవ్, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసీల్దారు షేక్‌జరీనా, ఎంఈవో విజయకుమార్, వైద్యాధికారి చక్రపాణి, సీడీపీవో వినతిశ్రీ, సర్పంచులు జ్యోతి, కుప్పయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



కార్వేటినగరం: లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న జిల్లా సంయుక్త పాలనాధికారి గిరీషా

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత సమస్యలే కాకుండా గ్రామ సమస్యలను జన్మభూమి-మాఊరు గ్రామసభ దృష్టికి తీసుకురావాలని మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ ప్రజలను కోరారు. బుధవారం ఆయన మండలంలోని నెల్లేపల్లె, ఎట్టేరిలో జన్మభూమి గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు పూర్ణచంద్రారెడ్డి, మణియమ్మ, వేపంజేరి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీధర్, వైద్యులు డాక్టర్ ప్రకాష్, ఎంపీడీవో షైలా, తహసీల్దారు సుశీల, ఏవో బిందుప్రియ, ఎస్సై రాజశేఖర్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మనోహర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరులో..

గుడ్యాణంపల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే అధికారుల ఉద్దేశమని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గుడ్యాణంపల్లెలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారి అభ్యున్నతికి కృషి చేసేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. చార్వాకానిపల్లె, గుంటిపల్లె పంచాయతీల్లో సర్పంచులు శారద, సుబ్రమణ్యం అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రుద్రయ్యనాయుడు, ఎంపీపీ హరిబాబునాయుడు, మార్కెట్ కమిటీ పర్సన్ ఇన్‌ఛార్జి మోహన్‌నాయుడు, పీహెచ్‌సీ అధ్యక్షుడు పరమేశ్వరరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సరస్వతి, ఏపీడీ సుబ్రమణ్యం, ఎంపీడీవో పార్వతమ్మ, ఎస్సై చాన్‌బాషా, పెనుమూరు సర్పంచి కృష్ణమూర్తి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గురప్పనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



పెనుమూరు: చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న పీడీ రవిప్రకాష్‌రెడ్డి, రుద్రయ్యనాయుడు, హరిబాబునాయుడు



పెనుమూరు: గుడ్యాణంపల్లె గ్రామసభలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



ఉపాధ్యాయిని రజియాబీని సన్మానిస్తున్న నాయకులు

మహిళా ఉపాధ్యాయురాలికి సన్మానం

నింద్ర, న్యూస్‌టుడే: భారత దేశపు ప్రథమ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న దివ్యాంగురాలైన మహిళా ఉపాధ్యాయిని రజియాబీని మండల వైకాపా నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యాంలాల్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన దివ్యాంగురాలైన రజియాబీ చక్కగా చదువుకుని ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడటం ఆదర్శమన్నారు. విద్యార్థులు ఇలాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువుల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేవతి, వైకాపా జిల్లా మహిళా కార్యదర్శి మేరి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఈవో పంకజాక్షి

పదిలో నూరు శాతం
ఉత్తీర్ణత సాధించాలి

బజారువీధి(పుత్తూరు), న్యూస్‌టుడే: పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని డీవైఈవో పంకజాక్షి పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలో గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు పాఠశాలలో 'డి'గ్రేడ్ పిల్లలను గుర్తించి వారికి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మూడేళ్లుగా జిల్లా పదవ తరగతి ఫలితాల్లో 13వ స్థానంలో ఉందన్నారు. అయితే ఎక్కువ మంది పిల్లలు గణితం, ఆంగ్లం, సైన్సుల్లో తప్పుతున్నట్లు తెలిపారు. బుధవారం గణితం, ఆంగ్లం ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు. గురువారం సైన్సు ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందన్నారు. వారు ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఆ విద్యార్థులు 35 మార్కులు సాధించే విధంగా ప్రశ్నలు తయారుచేసి జవాబులు రాబట్టాలన్నారు. ఈ నేపథ్యంలో పుత్తూరు డివిజన్‌లో పుత్తూరు, కార్వేటినగరం, సత్యవేడు, నగరి, శ్రీకాళహస్తిలలో ఉపాధ్యాయులకు శిక్షణ పొందిన విషయనిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 3 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు మహాసంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విషయ నిపుణులు సురేష్, అరుణ, గీతాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిత్తూరు
రాఘవా: టైగర్ జిందా హై (హి)
విజయలక్ష్మీ: జవాన్
గురునాథ్: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: సప్తగిరి ఎల్ఎల్‌బీ
దేవి: జూలియట్ లవ్ ఆఫ్ ఇడియట్
ఆనంద: వెల్లికారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

పెనుమూరు
రాధాకృష్ణ: హలో

కుప్పం

నేటి నుంచి హస్తకళ, చేనేత వస్త్రాల ప్రదర్శన

కుప్పం, న్యూస్‌టుడే: స్థానిక తితిదే కల్యాణ మండపంలో హస్తకళ, చేనేత వస్త్రాల ప్రదర్శనను గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు లేపాక్షి మేనేజర్ దేవేంద్ర కుమార్ తెలిపారు. లేపాక్షి-ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హస్తకళ, చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర హస్తకళలకు విస్తృత ప్రచారం, హస్తకళల వ్యాపారాభివృద్ధితో పాటు ప్రజలకు హస్తకళలపై అవగాహన పెంచేందుకు దేశంలోని వివిధ ప్రదేశాలలో లేపాక్షి హస్తకళా వస్తు, చేనేత వస్త్రాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కుప్పం తితిదే కల్యాణమండపంలో ఈ నెల 4 నుంచి 14 వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

విద్యార్థులకు మానసికోల్లాసం అవసరం

గుడుపల్లె, న్యూస్‌టుడే: చదువుతో పాటు విద్యార్థులకు మానసికోల్లాసం అవసరమని మండల విద్యాశాఖాధికారి శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని జిల్లాపరిషత్ ఉన్న పాఠశాల, ఆదర్శ పాఠశాలతోపాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం 'ఆరోగ్యం-ఆనందం' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం, మనోల్లాసం కూడా అంతే అవసరమన్నారు.

శ్రీదేవికి సావిత్రిబాయి పూలే అవార్డు


మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డును అందుకున్న శ్రీదేవి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సావిత్రి బాయి పూలే అవార్డును రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా కుప్పం పట్టణం పాతపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.వి. శ్రీదేవి అందుకున్నారు. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో బుధవారం జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ వృత్తిలో విశేష కృషి చేసిన మహిళా ఉపాధ్యాయినిలకు ఈ అవార్డును అందించారు. విద్యార్థినుల అభివృద్ధికి చేసిన కృషి, సేవా కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకొని తనను ఎంపిక చేసినట్లు శ్రీదేవి చెప్పారు.

చాలీచాలని గదులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఇక్కడి బాలుర ఉన్నత పాఠశాల ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించింది. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు నిత్యం చాలీచాలని గదులతో అవస్థలను ఎదుర్కోవలసిన పరిస్థితి దాపురించింది. పాఠశాలలో 629 మంది విద్యార్థులు చదువుకుంటున్నానరు. 15 సెక్షన్లు ఉండగా 17 గదులు ఉన్నాయి. ప్రయోగశాలలు, కంప్యూటర్ గది, గ్రంథాలయం తీసేస్తే 14 గదులు. వీటిలో రెండు గదులు మండల పరిధిలోని విద్యార్థులకు సైన్స్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు అగస్త్య ఫౌండేషన్‌కు ఇచ్చారు. మిగిలిన గదులలోనే పాఠశాల నడుస్తోంది. గదుల కొరతతో రేకుల షెడ్ల కింద ఆడిటోరియంలో.. ఆరుబయట తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది. కొన్నేళ్లుగా విద్యార్థులు గదుల కొరతతో నిత్యం అవస్థలు పడాల్సిన దుస్థితి దాపురించింది. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్‌ను వివరణ కోరగా గదుల కొరతపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.


తరగతి గదిగా రేకుల షెడ్డు

'ప్రభుత్వాల రాజ్యాంగ విరుద్ధ పాలన'

కుప్పం, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని, దళితులకు స్వేచ్ఛా, రక్షణ లేకుండా పోయిందని ఎమ్మార్పీఎస్ నాయకులు వాపోయారు. ఆర్టీసీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బుధవారం రెండవ రోజు నల్లగుడ్డలను కళ్లకు కట్టుకొని రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాజపా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలను మోసం చేశారని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్నారని, శాంతియుతంగా ఆందోళన చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యమాలను, మాదిగలను అణచివేసేందుకు కక్ష పూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పత్తికొండ పళణిమాదిగ, శంకర్‌మాదిగ, నారాయణ, పాపన్న, వెంకటేష్ మాదిగ, కృష్ణప్ప, కామాక్షి, సుమిత్ర, నాగమ్మ, లక్ష్మీ, ప్రవీణ్, లక్ష్మీ, మంజుభార్గవి పాల్గొన్నారు.


ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన

నీళ్లున్నా ... నేల తడవదు

- కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు... ఎండిపోతున్న పంటలు
- ప్రత్యామ్నాయం లేక అయోమయంలో అన్నదాతలు


వానగుట్టపల్లె వద్ద నెర్రెలువారిన వరి పొలం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కరవుకోరల్లో చిక్కి బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న రైతులకు ఇటీవలి వర్షాలు ఊరటనిచ్చాయి. భూగర్భజలమట్టం పెరగడంతో అడుగంటిపోయిన బోరుబావులు మళ్లీ ప్రాణం పోసుకున్నాయి. కరవుతో బీళ్లుగా మారిన పొలాల్లో విత్తులు నాటుకున్నాయి. నేడు పచ్చగా కళకళలాడుతున్న పంట పొలాలను పగబట్టినట్లుగా విద్యుత్తు సమస్య వేధిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి 15 రోజులు కావస్తున్నా.. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో రెస్కో యంత్రాంగం విఫలమవుతోంది. ఫలితంగా.. అప్పులు చేసి రైతులు సాగు చేసిన పంటలు నీళ్లు లేక ఎండుముఖం పడుతున్నాయి. పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు అయోమయస్థితిని ఎదుర్కొంటున్నారు. కుప్పం మండల పరిధి వానగుట్టపల్లెలో ఓ ట్రాన్స్‌ఫార్మర్ 15 రోజుల క్రితం కాలిపోగా.. చెక్కునత్తం పంచాయతీ జిఠారిమడుగు గ్రామం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ 17 రోజుల క్రితమే కాలిపోయింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల కింద 20కి పైగా వ్యవసాయ బోరుబావులు ఉన్నాయి. సుమారు 50 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. వీటికి సకాలంలో నీరందించకపోవడంతో ప్రస్తుతం ఎండిపోతున్నాయి.


జిఠారిమడుగు వద్ద ఎండిపోతున్న రాగి పంట



ఈ చిత్రంలో కనిపించేది కుప్పం మండలం వానగుట్టపల్లె వద్ద 15 రోజుల క్రితం కాలిపోయిన 100కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్. దీని కింద 11 వ్యవసాయ బోరుబావులు ఉన్నాయి. రాగి, వరి, పూలు, టమోటా తదితర పంటల సాగు చేపట్టారు. 15 రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా.. ఇంతవరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. నిత్యం రెస్కో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని రైతులు చెబుతున్నారు. అడిగినప్పుడల్లా రెస్కో కార్యాలయంలో ట్రాన్స్‌ఫార్మర్లు లేవని చెబుతున్నారని వారు పేర్కొంటున్నారు.



ఈ చిత్రంలో కనిపించేది కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ జిఠారిమడుగు గ్రామం వద్ద కాలిపోయిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్. 17 రోజుల క్రితం కాలిపోయింది. ఇంతవరకు ప్రత్యామ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదు. దీంతో బోరుబావుల ఆధారంగా సాగు చేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. నిత్యం ట్రాన్స్‌ఫార్మర్ కోసం రెస్కో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని బాధిత రైతులు వాపోతున్నారు.

లోవోల్టేజీతోనే సమస్య

అడుగంటిన బోరుబావుల్లో నీరు చేరడంతో విద్యుత్తు వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో లోవోల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోతున్నాయి. దీనిని గుర్తించిన రెస్కో యంత్రాంగం అక్కడక్కడ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నా.. కొన్ని ప్రాంతాలపై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా రైతులు పంటలను కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది.

పైపుల కోసం రూ.6 వేలు ఖర్చు చేశా

నా బోరుబావికి విద్యుత్తు సరఫరా అయ్యే ట్రాన్స్‌ఫార్మర్ 15 రోజుల క్రితం కాలిపోయింది. కార్యాలయం చుట్టూ తిరిగినా ఇదిగో.. అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. 1.5 ఎకరాలలో చామంతి, వరి, రాగి పంటలు వేశా. నీరు లేక పంటలు ఎండుముఖం పట్టడంతో రూ.6 వేలు ఖర్చు చేసి పైపులను కొనుగోలు చేసి హెచ్‌వీడీఎస్ ట్రాన్స్‌ఫార్మర్‌తో నడుస్తున్న మా తమ్ముడి బోరుబావి నుంచి పంటలకు నీరందిస్తున్నా. అధికారులు, పాలకులు స్పందించి త్వరితగతిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి.



-సిద్ధప్ప, రైతు, వానగుట్టపల్లె

ఎండిన నారుమడి

మా పొలంలో కనకాంబరం, పశువుల గడ్డి సాగు చేస్తున్నాం. కొత్తగా వరిపైరు నాటేందుకు నారు పోశాం. నారు నాటేందుకు పొలాన్ని సిద్ధం చేశాం. అంతలోనే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. నారు నాటేందుకు సిద్ధం చేసిన మడి నీరులేక ఎండిపోయింది. వరి పైరు సైతం నీరులేక ఎండిపోతోంది. మా కుటుంబానికి జీవనాధారంగా ఉన్న కనకాంబరం పూలతోట సైతం నీరులేక ఎండుముఖం పట్టింది. ఏంచేయాలో అర్థంకావడం లేదు. అధికారులు, పాలకులు స్పందించి రైతుల కష్టాలను గుర్తించి త్వరితగతిన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి.



-శారద, మహిళారైతు, వానగుట్టపల్లె.

ఒక్కరోజులో పునరుద్ధరిస్తాం

100 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో లేని కారణంగా కాస్త ఆలస్యమైంది. ఒక్కరోజులో జిఠారిమడుగు, వానగుట్టపల్లెలలో కాలిపోయిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయించి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తాం.

- శంకర్, రెస్కో గ్రామీణ ఏఈ, కుప్పం

మోట్లచేనులో తీరిన దాహార్తి

స్పందనకు వందనం

మల్లానూరు (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధి మల్లానూరు పంచాయతీ మోట్లచేనులో ఉన్న మంచినీటి పథకం బోరుబావి వర్షాభావంతో అడుగంటిపోయింది. దీంతో కొన్నేళ్లపాటు ఈ గ్రామానికి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. ఈ క్రమంలో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. మరోవైపు స్థానికంగా ఉన్న ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు సైతం నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో గత ఏడాది నవంబరులో మల్లానూరు పంచాయతీలో ప్రజలు నీటి కోసం ఎదుర్కొంటున్న కష్టాలపై వార్తా కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి రామచంద్రన్ బుధవారం మోట్లచేనులో అలంకారప్రాయంగా ఉన్న మంచినీటి పథకం బోరుబావికి కొత్త మోటారు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మోట్లచేనులో బోరుబావిలోకి మోటారు దించుతున్న సర్పంచి రామచంద్రన్

రేపు కుప్పంలో ఉపాధ్యాయులకు శిక్షణ

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 125 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అంధ, బధిర పాఠశాలల సమన్వయకర్త గోవిందరాజులు తెలిపారు. అహ్మదాబాద్‌కు చెందిన సెన్స్ ఇంటర్నేషనల్ సంస్థ, జిల్లా విద్యాశాఖలు సంయుక్తంగా ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంధ, బధిరులను గుర్తించే కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కుప్పం-పలమనేరు మార్గంలో శెట్టిపల్లె వద్ద ఉన్న అంధ, బధిర పాఠశాలలో ఈ తరగతులు జరుగుతాయని తెలిపారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఐఆర్‌టీ, ఎస్‌హెచ్‌ఏ, ఎంపికైన ఉపాధ్యాయులు ఈ తరగతులకు హాజరు కానున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ జరుగుతుందని ఆయన తెలిపారు.


ప్రజలకు ఇబ్బందికరంగా నిర్మించిన రోడ్డు

సిమెంటు రోడ్డుతో కొత్త కష్టం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజోపయోగానికి ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి సిమెంటు రోడ్లు నిర్మిస్తోంది. రోడ్డు నిర్మాణమైతే పూర్తయినప్పటికీ కొంత ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తపేట సమీపంలోని రాజీవ్‌కాలనీలో నూతన సిమెంటు రోడ్డు నిర్మించారు. రోడ్డు మొదట్లో ఉన్న మురుగునీటి కాలువ వద్దకు సిమెంటు రోడ్డు వేసి గుత్తేదారు చేతులు దులిపేసుకున్నాడు. వీధిలో రోడ్డు నుంచి ప్రధాన రహదారికి రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ క్రమంలో స్థానికులు మురుగునీటి కాలువపై బండరాళ్లను పరిచి ఇలా ఇబ్బందికరంగా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మదనపల్లె

నిరుపేదలు సంతోషంగా ఉండాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : నిరుపేదలు సంతోషంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షులు దొరస్వామినాయుడు అన్నారు. గ్రామీణ మండలం కొత్తపల్లె పంచాయతీలో సర్పంచి శ్రీనివాస్, వేంపల్లె గ్రామంలో మండలఅధ్యక్షుల ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కొత్తపల్లె, ఈశ్వరమ్మ కాలనీల్లో పంచాయతీ ప్రత్యేకాధికారిణి మాధవి ఆధ్వర్యంలోఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

రైతుకు తీవ్ర గాయాలు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : చెట్టుపై నుంచి పడి రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన బి.కొత్తకోట మండలంలో బుధవారం ఉదయం జరిగింది. బడికాయలపల్లెకు చెందిన వెంకటరమణ (40) వరి మడిలోకి ఆకు వేసేందుకు చెట్టు ఎక్కి ఆకు కొడుతుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబసభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులకు సేవాగుణం అవసరం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవాగుణం అలవర్చుకుని ప్రజలకు సాయం అందించాలని మదనపల్లె రోటరీక్లబ్ అధ్యక్షురాలు, గైడ్స్ జాతీయ శిక్షకురాలు శకుంతలమ్మ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సుబోధిని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. రోటరీక్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అలాంటి సంస్థలను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించి పేదలకు, ప్రభుత్వ పాఠశాలలకు సాయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు ఉమ, ఎన్.జి. పద్మావతి, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంతీయ వైద్యశాలకు జిల్లాస్థాయి హోదా

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు జిల్లాస్థాయి హోదా దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని భాజపా జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన విజయవాడలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ.. త్వరలో కేంద్రం నుంచి వచ్చే వైద్య కళాశాలల్లో ఒక్క కళాశాలను మదనపల్లెలో ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మదనపల్లెలో ఐఎంఏ భవనానికి స్థలం కేటాయించాలని, ప్రైవేటు ఆసుపత్రులకు అగ్ని ప్రమాద ధ్రువపత్రాల్లో సడలింపు ఇవ్వాలని, కోరారు. పొల్యూషన్ బోర్డు అక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో భాజపా జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ బాబు, డాక్టర్ అజ్మతుల్లాఖాన్, ఫరీద్‌ఖాన్ ఉన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుర్రప్పనాయుడు, మాజీ ఎమ్మెల్యే రమేష్

వైద్య శిబిరం సద్వినియోగం

బొమ్మనచెరువు (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే : పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు అన్నారు. బుధవారం గ్రామీణ మండలం బొమ్మనచెరువు పంచాయతీ కేంద్రంలో వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి, గర్భధారణలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మార్కెట్ యార్డు కార్యదర్శి సుబ్బరాఘవరాజు, పర్యవేక్షకులు వినయ్, డైరెక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పాత్ర పోషణలో జగన్ విఫలం

చెంబకూరు (రామసముద్రం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషణలో వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి విఫలమయ్యారని రాష్ట్ర తెదేపా మీడియా కార్యదర్శి బొమ్మనచెరువు శ్రీరాములు, మదనపల్లె నియోజకవర్గ తెదేపా సమన్వయ సభ్యులు బోడేపాటి శ్రీనివాస్, రామ్‌దాస్‌చౌదరి అన్నారు. చెంబకూరులో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో లొసుగులను ప్రతిపక్ష నేత తెలియజేసి అవి సక్రమంగా అమలు జరిగేలా విమర్శలు చేయాలన్నారు. అలా కాకుండా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు దిగడం సరికాదన్నారు. ఆచరణాత్మకమైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి ప్రతిపక్ష నేత అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపే శక్తి, యుక్తి చంద్రబాబునాయుడికి మాత్రమే ఉందని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గౌతమ్‌రెడ్డి, సర్పంచి తిప్పన్న, చలపతినాయుడు, కృష్ణమరాజుయాదవ్, రామకృష్ణారెడ్డి, తలారి శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించండి.. స్మార్ట్‌గా సంధించండి



వీధికి సిమెంట్ రోడ్డు నిర్మించాలి

సమస్య: కాప్పల్లె కొత్తూరులోని సందువీధి దుస్థితికి చేరింది. వీధికి కనీసం బండ్లపరుపు కూడా లేదు. వర్షం కురిస్తే వీధి దురదమయంగా మారుతుంది. వీధికి సీసీరోడ్డు నిర్మించాలి.

- శంకరప్ప, కొత్తూరు.

సమాధానం: గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎస్సీ ఉపప్రణాళిక నిధుల కింద రూ.8 లక్షలు మంజూరు అయ్యాయి. త్వరలోనే గ్రామంలోని అన్ని వీధులకు సీసీరోడ్ల నిర్మాణం చేపడుతాం. గ్రామస్థులకు సౌకర్యం మెరుగుపరుస్తాం.

- వెంకటరమణ, సర్పంచి కాప్పల్లె గ్రామపంచాయతీ.



సమస్య: రామసముద్రం బలిజవీధిలో మురుగునీరు వీధిపైనే ప్రవహిస్తోంది. వీధికి మురుగునీటి కాలువ సదుపాయం లేదు. దీంతో ఈ దుస్థితి నెలకుంది. దీర్ఘకాలికంగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాం. అధికారులు మురుగునీటి కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

- రెడ్డెమ్మ, బలిజవీధి, రామసముద్రం

సమాధానం: బలిజవీధిలో మురుగునీటి కాలువ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వీధిపై బండ ఉండడంతో కాలువ నిర్మాణం సాధ్యపడడం లేదు. కనీసం బండను తొలిచి కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. గ్రామస్థులకు సౌకర్యం కల్పిస్తాం.

- రెడ్డిశేఖర్, గ్రామకార్యదర్శి, రామసముద్రం

మీ ప్రాంతంలో తాగునీరు సరిగా రావడం లేదా..?..వీధి దీపాలు వెలగడం లేదా..?.. పారిశుద్ధ్యం లోపించిందా..?..శిథిల రహదారులతో ఇబ్బంది పడుతున్నారా..?..దోమలు..ఈగలతో..రోగాల బారిన పడుతున్నారా.. పీహెచ్‌సీలో వైద్యం సరిగా అందడం లేదా..?..ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు సతమతం అవుతున్నారా..?.. అయితే స్పందించండి..ఈనాడు మీ సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తుంది.. మీరు చేయాల్సిందల్లా మీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించడమే..సమస్యల చిత్రాన్ని స్మార్ట్‌ఫోన్‌లో బంధించండి.. సమస్యను సంక్షిప్తంగా రాసి.. మా వాట్సాప్ నంబరుకు పంపండి..

వాట్సాప్ నంబర్లు: 800 857 4614

- న్యూస్‌టుడే, రామసముద్రం



● ఆర్.నడింపల్లె గ్రామపంచాయతీలోని శ్రీరాములపల్లెలోని వీధి దుస్థితిపై ఈనాడులో 2017 జనవరిలో 12న కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి గ్రామసర్పంచి వెంకటప్ప, కార్యదర్శి పుష్పావతి స్పందించారు. గ్రామంలో 2015-2016 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన 14వ ఆర్థిక ప్రణాళిక నిధుల నుంచి రూ.3 లక్షల వ్యయంతో సీసీరోడ్డును నిర్మించారు. ప్రస్తుతం గ్రామంలోని ప్రధానవీధి బాగుపడింది. గ్రామస్థులకు సౌకర్యం ఏర్పడింది.



● మండలంలోని దొడ్డిపల్లెలో వీధి దుస్థితిపై 2017మార్చి 7న ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి స్పందించారు. ఎంపీ మిథున్‌రెడ్డి నిధుల నుంచి రూ.3 లక్షలు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. నేడు వీధి బాగుపడింది. గ్రామస్థులకు సౌకర్యం ఏర్పడింది.

స్పందనకు వందనం

చేమంతి.. రైతు కళ్లలో కాంతి..!

చెంబకూరు(రామసముద్రం),న్యూస్‌టుడే: వ్యవసాయంలో లాభాలు పొందేందుకు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు ఆ రైతు. హైబ్రిడ్ రకం రబ్బరు బంతిని అల్లనేరేడులో అంతరపంటగా సాగు చేశాడు. వర్మీకంపోస్టు ఎరువును వాడి తెగుళ్ల రహితంగా పంటసాగు చేశాడు. క్రిమిసంహారక మందును పిచికారి చేయకుండానే మంచి దిగుబడిని సాధించాడు. సాగు వ్యయాన్ని తగ్గించుకున్నాడు. మన్నికగల రబ్బరు చేమంతి దిగుబడి తీసి మార్కెట్‌కు తరలించి లాభాలు పొందుతున్నాడు రైతు మల్లికార్జున. రామసముద్రం మండలం చెంబకూరు గ్రామానికి చెందిన మల్లికార్జున రెండు ఎకరాల్లో ప్రధానపంటగా అల్లనేరేడు సాగు చేశాడు. ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలు, పూలు, ఇతర పంట దిగుబడులను ధరలను పరిశీలించాడు. ఎక్కువ కాలం నిల్వ, బయట రాష్ట్రాలకు ఎగుమతికి పనికి వచ్చే హైబ్రిడ్ రకం రబ్బరు చేమంతిని సాగుకు ఎంపిక చేసుకున్నాడు. రెండు ఎకరాల్లో 20 వేల మొక్కలను నాటాడు. నార్లకు రూ.8 వేలు, వర్మీకంపోస్టు ఎరువును భూమికి బలంగా వినియోగించాడు. సాగుకు పూర్తిగా కేవలం రూ.20వేల మాత్రం వ్యయం చేశాడు. ప్రస్తుతం రబ్బరు చేమంతికి మార్కెట్‌లో కిలో 40నుంచి రూ.45 ధర ఉంది. దిగుబడిని మదనపల్లె, బెంగళూరు వంటి మార్కెట్లకు తరలిస్తున్నాడు. ఎకరానికి రూ.1.10 లక్షలు ఆదాయం వస్తే సాగు వ్యయం పోనూ రైతుకు మూడునెలల కాలవ్యవధిలో రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతోంది.





అల్లనేరేడుసాగులో అంతరపంటగా సాగు చేసిన రబ్బరు చేమంతి

మల్లికార్జున, రైతు, చెంబకూరు గ్రామం



ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ఆర్‌పీలు

పదోతరగతిలో అందరూ ఉత్తీర్ణులు కావాలి

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : పదోతరగతిలో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా చూడాలని సీనియర్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, రెడ్డెన్నశెట్టి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదనపల్లె డివిజన్‌లో ఉన్న పదోతరగతి బోధించే ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు. సీ, డీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించే విధంగా ఇప్పటి నుంచే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హృషికేశ్, మదనపల్లె డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఆంగ్లం, భౌతికశాస్త్రం, గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదనపల్లె

4న మంత్రి అమరనాథరెడ్డి రాక

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి ఈనెల 4న రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల(మోడల్‌స్కూల్) ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు సుజాత తెలిపారు. అనంతరం రెడ్డివారిపల్లెలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొంటారన్నారు.



నిమ్మనపల్లె: లబ్ధిదారులకు బియ్యం కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి..



నిమ్మనపల్లె: గ్రామ సభలో గర్భవతులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ పారిజాత, జడ్పీటీసీ సభ్యురాలు సుజాత



రామసముద్రం: మహిళలకు రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, సర్పంచి లక్ష్మీనారాయణమ్మ



మదనపల్లె గ్రామీణం: రుణ పత్రాలను పంపిణీ చేస్తున్న బొమ్మన చెరువు శ్రీరాములు, రాందాస్‌చౌదరి, శ్రీనివాస్ తదితరులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు

బాలినాయునిపల్లె(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: ఇళ్లు, పింఛన్లు, కార్పొరేషన్ రుణాలను తెదేపా నాయకులు అమ్ముకుంటున్నారని, డబ్బులు ఇవ్వనిదే అర్హులకు పథకాలు దక్కడం లేదని మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని వెంగంవారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామ సభ సర్పంచి రుకియాబేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మదనపల్లె నియోజక వర్గాన్ని డార్క్ ఏరియాగా ప్రకటించారని, దీంతో రైతులు బోర్లు వేసుకోలేక, ఉన్నవాటికి విద్యుత్తు కనెక్షన్లు తీసుకోలేక కూలీలుగా మారి వలసలు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు దరఖాస్తులు ఇచ్చిన సమస్యల్లో అనేకం సాంకేతిక సమస్యతో ఉన్నాయని, వీటన్నింటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా తెదేపా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మండలంలోని అగ్రహారంలో జరిగిన జన్మభూమి-కార్యక్రమంలో సిమెంటురోడ్లు లేవని, దరఖాస్తు చేసుకున్న చాలామందికి పింఛన్లు మంజూరు కాలేదని ప్రజలు జన్మభూమి అధికారులను నిలదీశారు.



మదనపల్లె గ్రామీణ: సభ ఎదుట ధర్నా చేస్తున్న భాజపా నాయకులు గుప్తహరికృష్ణ, తదితరులు

పౌష్టికాహారం తినాలి

బాలినాయునిపల్లె(నిమ్మనపల్లె): ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాలు భుజించి పండంటి బిడ్డను కనాలని ఎంపీపీ పారిజాత, జడ్పీటీసీ సభ్యురాలు సుజాత అన్నారు. బుధవారం మండలంలోని వెంగంవారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో గర్భవతులకు సీమంతాలు చేశారు.

పథకాలకు డబ్బు తీసుకోవడం హీనం

నిమ్మనపల్లె: ప్రభుత్వ పథకాలైన ఇళ్లు, పింఛన్లు, వివిధ కులాల కార్పొరేషన్ రుణాలను నిస్వార్థంగా ప్రజలకు అందించాల్సిన నాయకులే.. వాటిని అమ్ముకుంటే రేపు ప్రజలవద్దకు ఎలా వెళ్తారని మదనపల్లె తెదేపా నియోజకవర్గ నాయకులు రాటకొండ బాబురెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంగంవారిపల్లెలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన నిమ్మనపల్లె తెదేపా నాయకులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

సమస్యల పరిష్కార వేదిక

ఎలకపల్లె(రామసముద్రం): సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ అన్నారు. మండలంలోని ఎలకపల్లె గ్రామపంచాయతీలో బుధవారం ఉదయం గ్రామసర్పంచి లక్ష్మీనారాయణమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని వివరించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసి రేషన్‌కార్డులు, పింఛన్లు, మహిళా రుణాలు, రైతు రుణమాఫీ పత్రాలను అందజేశారు.

గంట ఆలస్యంగా జన్మభూమి సభ

మదనపల్లె (గ్రామీణ): నీటి కుళాయి కనెక్షన్ తొలగించేందుకు వచ్చారని ఆరోపిస్తూ భాజపా నాయకులు గుప్త హరికృష్ణ జన్మభూమి కార్యక్రమం వద్ద ధర్నా చేశారు. బుధవారం మదనపల్లె పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ జయమ్మ అధ్యక్షతన సుభాష్‌రోడ్డులో జన్మభూమి వార్డు సభను నిర్వహించారు. ప్రారంభానికి ముందు హరికృష్ణ, ఆయన అనుచరులతో అక్కడకు చేరుకుని కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.

మహిళా సంక్షేమమే లక్ష్యం

చెంబకూరు(రామసముద్రం): మహిళా సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ తెదేపా సమన్వయ సభ్యులు రామ్‌దాస్ చౌదరి, బోడేపాటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెంబకూరు గ్రామంలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ సర్పంచి తిప్పన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ పింఛను భరోసా పథకం, రైతుల రుణమాఫీ, మహిళలకు పావలావడ్డీ రుణాలు, పెట్టుబడి నిధి రుణాలను గురించి అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకను తెదేపా నాయకులు రామ్‌దాస్‌చౌదరి, బోడేపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, గౌతంరెడ్డి చేతుల మీదగా మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, తహసీల్దార్ రామచంద్రయ్య, ఎంపీడీవో వెంకటసిద్ధయ్య అందజేశారు.

రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

కోటావారిపల్లె (మదనపల్లె గ్రామీణ): తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, నియోజకవర్గ సమన్వయకర్తలు శ్రీనివాస్, రాందాస్‌చౌదరి పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ మండలం కోటవారిపల్లె గ్రామంలో సర్పంచి రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఓ సంకల్పంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు. తెదేపా సీనియర్ నాయకులు నందకుమార్ మాట్లాడుతూ..చాల వరకు అర్హులైన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయాల్సి ఉంద న్నారు.

అక్రమ అరెస్టులను అరికట్టాలి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ దీక్షలు చేపట్టామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసు, కో-కన్వీనర్ మనోహర్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీ నుంచి వెళ్లిన నరేంద్రబాబును అరెస్టు చేసి ఇప్పటి వరకు బెయిలు ఇవ్వపోవడం రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని తెలిపారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5, 6, 8వ వార్డుల్లో వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకుని, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధి చేకూర్చేందుకు ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. అధికారులు వార్డుల్లో పర్యటించడంతోపాటు, ప్రజల సమస్యలపై వినతులు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భవాని, పురపాలక సంఘం కమిషనర్ భవానీప్రసాద్, డీఈ మహేష్, తెదేపా పట్టణ అధ్యక్షుడు పులిమోహన్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రమేష్, నరేష్, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ భవానిప్రసాద్

5న సంఘం సమావేశం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : స్థానిక పుంగనూరు రోడ్డులోని నర్సరీలో ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యుత్తు విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు చిన్నప్ప, కార్యదర్శి మునుస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మదనపల్లె మండలంలోని విశ్రాంత ఉద్యోగులంతా సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

దళితులపై దాడులు అమానుషం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : మహారాష్ట్రలో దళితులపై దాడులు అమానుషమని భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ అన్నారు. బుధవారం బాస్ సంస్థ ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్డులో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో దళితులకు రక్షణలేకుండా పోతోందని, దళితుడి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బాస్ నాయకులు శ్రీచందు, మను, శేఖర్, గిరిబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్సై కొట్టాడని ఆరోపణ

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : తనను స్టేషన్‌కు పిలిపించి ఎస్సై కొట్టాడని బి.కొత్తకోట మండలం వాయలవంకకు చెందిన అంజాద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్ ఎస్సై మల్లికార్జున మూడుసార్లు స్టేషన్‌కు పిలిపించి తనపై ఉన్న నేరం ఏమిటో చెప్పకుండా కొట్టాడన్నారు. మంగళవారం రాత్రి కూడా స్టేషన్‌కు పిలిపించి కొట్టాడని ఆరోపించారు. ఎస్సై వల్ల తనకు ప్రాణహాని ఉందని మదనపల్లెకు చెందిన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయమైన బి.కొత్తకోట ఎస్సై మల్లికార్జునను వివరణ కోరగా.. అంజాద్ ఖాన్‌పై హత్యాయత్నం కేసు ఉందని, అందుకోసమే స్టేషన్‌కు పిలిపించి విచారించామన్నారు.

ఒత్తిడిని అధిగమించేందుకే క్రీడలు

బసినికొండ (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలు దోహదపడుతాయని కురపర్తి అనాథ శరణాలయం వ్యవస్థాపకుడు పద్మనాభరెడ్డి అన్నారు. గ్రామీణ మండలం బసినికొండ పంచాయతీ కార్యాయం ఎదుట జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సర్పంచి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ .. పిల్లలను తల్లిదండ్రులు చదువు పేరుతో ఒత్తిడి చేయొద్దని సూచించారు. ప్రత్యేకాధికారిణి లీలా మాధవి, కార్యదర్శి భార్గవీలత, వీఆర్వో రాజేంద్ర నాయుడు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మహిళలను విద్యావంతులు చేసిన గొప్ప మహిళ

మదనపల్లె (విద్యావిద్యావిభాగం), న్యూస్‌టుడే : భారతదేశంలో మహిళలను విద్యావంతులను చేసేందుకు మొదట పాఠశాలను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయురాలుగా మారి విద్యాబోధన చేసిన మహిళ సావిత్రిబాయ్‌పూలే అని బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేడ్కర్ కూడలిలో సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై వివక్ష పోవాలంటే ప్రతి మహిళ చదువుకోవాలని ఆమె ఉద్యమించారన్నారు. కార్యక్రమంలో భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు శ్రీచందు, రవిశంకర్, ఎన్.రమణ, వరలక్ష్మి, సచిన్, మనోహర్, గిరిబాబు, రతీష్‌తో పాటు పలువురు మహిళలు, బాస్ నాయకులు పాల్గొన్నారు.



సావిత్రీబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బాస్ నాయకులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: భారతదేశంలో సావిత్రీబాయి పూలే తొలి భారత మహిళా ఆదర్శ ఉపాధాయురాలని నిమ్మనపల్లె ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ అనంతచౌడప్ప అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డివారిపల్లె ఆదర్శపాఠశాల వద్ద జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రెడ్డినాడు క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

రెడ్డినాడు క్యాలెండరు ఆవిష్కరణ

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : స్థానిక బెంగళూరు రోడ్డులోని రెడ్డి సంక్షేమ సంఘం ఆవరణలో అఖిల భారత రెడ్డి సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు కనుగొండ మద్దిరెడ్డి, మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రెడ్డినాడు క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి సంవత్సరం రెడ్డినాడు క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తిమ్మారెడ్డి, వేమనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, ఎ.సిద్దారెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, అంకిరెడ్డి, రామమోహన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత మనేవారిపల్లె

మనేవారిపల్లె(రామసముద్రం),న్యూస్‌టుడే: మండలంలోని మనేవారిపల్లెలో.. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా యువత నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా మనేవారిపల్లె జట్టు నిలిచింది. మనేవారిపల్లె గ్రామంలో బుధవారం మనేవారిపల్లె, నారేవారిపల్లె జట్ల మధ్య తుదిపోరు హోరాహోరీగా సాగింది. చివరికి మనేవారిపల్లె జట్టే విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి బహుమతిగా రూ.7116, ద్వితీయ స్థానం పొందిన నారేవారిపల్లె జట్టు రూ.3116లను నిర్వాహకులు అందజేశారు.



జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : గత ఏడాది డిసెంబరు 30, 31 తేదీల్లో ముంబయిలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మదనపల్లె భాష్యం, కేశవరెడ్డి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు కరాటే మాస్టర్ సదాశివ తెలిపారు. 29వ జాతీయ కరాటే పోటీల్లో మదనపల్లె పాఠశాలలకు చెందిన విద్యార్థులు జి.పి.భరత్ బంగారు పతకం, జి.పి.భగత్ వెండి పతకం, ఎస్.నిఖిల్ సాయి, ఎస్ఎండీ రాహిల్ , తేజేష్‌కుమార్, జ్ఞానేందర్, మాదేష్, బాబాజాన్, ప్రణీత్ కాంస్య పతకాలు సాధించారని ఆయన తెలిపారు.



కరాటేల్లో రాణించిన విద్యార్థులు

భక్తితో మనిషి ఉన్నత శిఖరాలకు..!

రామసముద్రం,న్యూస్‌టుడే: భక్తి, క్రమశిక్షణే మనిషిని ఉత్తర శిఖరాలకు చేరుస్తుందని శ్రీశ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ సూచించారు. స్థానిక కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో బుధవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం శ్రీసంస్థాన్ హళదీపురం శాంతాశ్రమ మఠం వైశ్యకుల 8వ పీఠాధిపతి మహాస్వామీజీచే మండల ఆర్యవైశ్యులకు భక్తిభావనలు, పాపపుణ్యాలపై హితబోధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భగవద్గీతలోని శ్రీకృష్ణ ఉపదేశం, పాపపుణ్యాలు, మనిషిలో మంచి భక్తిభావనలు, క్రమశిక్షణ, సుగుణాలు వంటి లక్ష్యనాలను అలవరుచుకుంటే ఉన్నతశిఖరాలకు చేరవచ్చునని వైశ్యులకు హితబోధన చేశారు.

వినతులపై అధికారుల నిర్లక్ష్యం

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : జన్మభూమిలో వచ్చిన వినతులపై గృహనిర్మాణశాఖ అధికారులు నిర్లక్ష్యం చేశారని 8వ వార్డు కౌన్సిలర్ జయమ్మ ఆరోపించారు. బుధవారం స్థానిక 8వ వార్డులో జన్మభూమి-మా ఊరు వార్డు సభను నిర్వహించారు. కాగా గృహనిర్మాణానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను తీసుకోకుండా వదిలేసి వెళ్లిపోయారని వార్డు కౌన్సిలర్ పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు కౌన్సిలర్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు..మండలంలోని సోనువారిపల్లెకు చెందిన రవి (45), అతడి భార్య మంజుల (33) ద్విచక్రవాహనంపై సొంత పని నిమిత్తం పెద్దతిప్పసముద్రం గ్రామానికి వెళ్తుండగా.. బొమ్మకవారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు కిందకు పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. వీరిలో రవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ – సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్టీ క్యూసైన్) - పార్టీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బిరానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయే - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO — **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:**12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.



ఎస్టీయూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో నారాయణ, యూనియన్ నాయకులు

నగరి

మంచిమాట



మొదట ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి. మీరు చిన్న బుడగలాంటివారై ఉండవచ్చు. ఇంకొకరు శిఖరాగ్రమంత ఎత్తయిన కెరటమే కావచ్చు. అయినా అపరిమితమైన సముద్రమే ఆ రెండింటికీ ఆధారం.

-స్వామి వివేకానంద

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నింద్ర, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు శివప్రసాద్ కోరారు. స్థానిక ఎమ్మార్సీలో బుధవారం యూనియన్‌కు చెందిన కొత్త ఏడాది క్యాలెండర్, డైరీలను ఎంఈవో నారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్రెంటీస్ విధాన్ని రద్దు చేసిన ఘనత ఎస్టీయూకే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎల్లప్పుడూ ముందుంటోందన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ తీసుకురావడంలో రాజీలేని పోరాటం చేసి విజయం సాధించిందన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నెలనెలా జీతాలు అందించడానికి కృషి చేసిందన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్, ఎస్జీటీలకు ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడానికి యూనియన్ కృషి చేస్తోందన్నారు. పీఆర్సీ బకాయిలు విడుదల చేయడానికి సంఘం ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి గోపి, అదనపు కార్యదర్శులు రాజేంద్రరాజు, మధు, బాలబ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

బజారువీధి(పుత్తూరు), న్యూస్‌టుడే: పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని డీవైఈవో పంకజాక్షి పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలో గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు పాఠశాలలో 'డి'గ్రేడ్ పిల్లలను గుర్తించి వారికి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మూడేళ్లుగా జిల్లా పదవ తరగతి ఫలితాల్లో 13వ స్థానంలో ఉందన్నారు. అయితే ఎక్కువ మంది పిల్లలు గణితం, ఆంగ్లం, సైన్సులో తప్పుతున్నట్లు తెలిపారు. బుధవారం గణితం, ఆంగ్లం ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు. గురువారం సైన్సు ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందన్నారు. వారు ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 3 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు మహాసంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విషయ నిపుణులు సురేష్, అరుణ, గీతాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బాలికల విద్యను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి సాధ్యం

పుత్తూరు, న్యూస్‌టుడే: భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రీబాయి పూలే చేసిన త్యాగం మరువరానిదని, జనవరి 3వ తేదీ ఆమె జయంతిని బాలికా అక్షరాస్యతా దినంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వందవాసి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని పుత్తూరు బాలికల జూనియర్ కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848లో మహారాష్ట్రలోని పూణెలో బాలికల కోసం మొదట పాఠశాలను ప్రారంభించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా నేడు మహిళలు వివక్షతకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. బాలికల చదువుపట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, సీపీఎం నాయకులు శ్రీనివాసులు, వెంకటేశులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీపీఐ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



హనుమంతు



ధనంజేయులు

విజయపురం(నింద్ర), న్యూస్‌టుడే: విజయపురం మండల సీపీఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బుధవారం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో మండల పార్టీ కార్యదర్శిగా హనుమంతు, సహాయ కార్యదర్శిగా ధనంజేయులు, గౌరవ సలహాదారులుగా జయరామయ్య, గోపి, మాతయ్య, సుబ్రమణ్యం, సభ్యులుగా వెంకటమ్మ, అమ్ములు, రేవతి, దేశమ్మ, పోలమ్మ, కృష్ణయ్య, వెంకటేష్, గంగాధరంలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కొత్తగా ఎంపికైన నాయకులు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

రైతు ఇంట..

పతకాల పంట

- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినులు
- పల్లె నుంచి రాష్ట్ర స్థాయికి

వడమాలపేట న్యూస్‌టుడే: పేదింట్లో పుట్టారు.. మాణిక్యాల్లా ఎదుగుతున్నారు.. వారే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు. ప్రయివేటుకు పాఠశాలలకు దీటుగా చదువుల్లో ప్రతిభ చూపుతున్నారు. తమ కిష్టమైన క్రీడలపై దృష్టి సారించి పతకాలను కైవసం చేసుకుంటున్నారు. వారి ఆసక్తిని గమనించిన వ్యాయమ ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటల్లో దూసుకెళుతున్నారు. జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తూ పతకాల పంట పండిస్తున్నారు. వడమాలపేట మండలంలోని సీతారామపురం ఉన్నత పాఠశాల విద్యార్థినులు.



ఖోఖోలో రాణించిన బాలికల జట్టు

జాతీయ స్థాయిలో రాణించాలి



మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. క్రీడలకు పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారం బాగుంది. వసతులు లేకున్నా ఉన్న వాటితో వ్యాయామ ఉపాధ్యాయులు కఠోర సాధన చేయిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే పరుగు పందెంలో చక్కగా రాణిస్తూ జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బహుమతులను అందుకున్నాను. కాకినాడలో రాష్ట్ర స్థాయిలో జరిగిన 2కిమీ పరుగు పందెంలో 9వ స్థానంలో నిలిచాను. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో తల్లిదండ్రుల్లో సంతోషాన్ని చూశాను. వారి కళ్లలో ఆనందం చూసి జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నాను.

- తులసి, 9వ తరగతి

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తా



చిన్నతనం నుంచి క్రీడలంటే ఇష్టం. రోజు ఉదయం నిద్రలేవగానే క్రీడలకు కొంత సమయం కేటాయించి సాధన చేస్తా. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరవలేను. రాష్ట్ర స్థాయి అండర్-17 పోటీల్లో ఒంగోలు, అనంతపురంలో పాల్గొని బాలికల ఖోఖోలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోవడం ఆనందంగా ఉంది. వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో నైపుణ్యాన్ని సాధించి ప్రతిభ చాటాలని కృషి చేస్తున్నాను. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఉంది.

- మమత, 10వ తరగతి

ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరువలేను



అమ్మా నాన్న వ్యవసాయం చేస్తారు. క్రీడలంటే తనకు ప్రాణం. ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో తిరుపతిలో జరిగిన అండర్-16 పోటీలల్లో 4కిమీ పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాను. కాకినాడలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పరుగు పందెంలో 7వ స్థానంలో నిలిచాను. జాతీయ స్థాయిలో రాణించాలని కృషి చేస్తున్నాను. క్రీడాకారుల కోటా కింద పోలీస్ శాఖలో ఉన్నతమైన ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో సాధన చేస్తున్నాను. దీంతో ఉదయం, సాయత్రం సాధన చేస్తున్నా. త్వరలో జరగనున్న క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించి అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తా.

- శారద, 10వ తరగతి

ప్రతిభ కనబరుస్తా



వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించాను. తల్లిదండ్రులు వ్యవసాయపనుల్లో నిత్యం శ్రమిస్తున్నారు. క్రీడలంటే ఇష్టంతో సాధన చేస్తున్నాను. వైజాగ్, కాకినాడలలో అండర్-14 ఖోఖో పోటీల్లో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాను. కాకినాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైయ్యాను. ఛత్తీస్‌గఢ్ అండర్-17 పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాను. క్రీడల్లోనూ, చదువులోనూ ప్రతిభ సాటేందుకు నిరంతరం సాధన చేస్తున్నాను. త్వరలో తల్లిదండ్రుల ఆకాంక్ష, ఉపాధ్యాయుల కృషికి తగిన గుర్తింపు తీసుకువస్తా.

- రోజశ్రీ, 10వ తరగతి

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

కార్వేటినగరం రోడ్డు కూడలి(పుత్తూరు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్వేటినగరం రోడ్డు కూడలిలో డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా విద్యుత్తు డీఈ కార్యాలయానికి చేరుకుని సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. దశలవారీగా క్రమబద్ధీకరించాలన్నారు. కార్మికుడు మరణిస్తే వారి కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియో, సంస్థలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీటిని ఈనెల 27వ తేదీలోపు పరిష్కరించని పక్షంలో అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరూ నిరవధిక సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివప్రసాద్, రజని, గురుమూర్తి, మునిరామయ్య, ఆదిశేఖర్, మురళి, కార్మికులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న విద్యుత్తు శాఖలోని కాంట్రాక్టు కార్మికులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నగరి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా రెండు రోజులుగా నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రథమ బహుమతిని రాజా, మణి జట్టు, ద్వితీయ బహుమతిని ప్రదీప్, వెంకీ, తృతీయ బహుమతిని గణేశ్, మణి జట్టు గెలుసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతులను మంగళవారం రాత్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రవిబాబు, హరిహరన్, మణి, మోహన్, విజయ్‌కుమార్, శేఖర్ తదితరులు హాజరయ్యారు.

ఉపాధ్యాయినులకు ఘన సన్మానం

నింద్ర, న్యూస్‌టుడే: భారత దేశపు ప్రథమ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న దివ్యాంగురాలైన మహిళా ఉపాధ్యాయిని రజియా బీని మండల వైకాపా నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యాంలాల్, గ్రామ సర్పంచి రేవతి, వైకాపా జిల్లా మహిళా కార్యదర్శి మేరి, తదితరులు పాల్గొన్నారు.



రజియాబీని సన్మానిస్తున్న నాయకులు



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

నగరి, న్యూస్‌టుడే: మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘుపతి మాట్లాడుతూ మహిళలు అధిక శాతం ఉపాధ్యాయ, అధ్యాపక రంగంలో రాణించడంలో వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు నమశ్శివాయం, కుప్పరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పుదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

పుత్తూరు, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకులు తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు బుధవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ 16వ వార్డులో పేదలు కొత్తగా నిర్మించుకున్న జ్యోతిబసు కాలనీ, తొరూరు దళితవాడ, బొజ్జనత్తం, తాయిమాంబాపురం గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని, వేణుగోపాల్‌సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించాలన్నారు. ఉపాధిహామీ బకాయిలు విడుదల చేయాలని కోరారు. సీపీఎం నాయకులు వందవాసి నాగరాజు, శ్రీనివాసులు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

నగరి



అభివృద్ధి పథకాల అమల్లో ముందుండాలి

ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు


విజయపురం: లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు

కండ్రిగ(పుత్తూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంక్షేమ రంగానికి రూ.60వేల కోట్లు యేటా ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు మున్సిపాలిటీలోని 6వ వార్డులో జరిగిన ఐదవ విడత జన్మభూమి-మాఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా 6వ వార్డులో గర్భిణీలకు సీమంతం సామగ్రిని అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులు, పట్టణ ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి సంబంధించి అంగీకారపత్రాలు అందజేశారు. అలాగే 10వ వార్డులో కౌన్సిలర్ నాగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కరుణాకరన్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీఈ ఎండీ రఫీ, పట్టణ తెదేపా అధ్యక్షుడు గణేష్, మహిళలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నగరి, న్యూస్‌టుడే: అభివృద్ధి పథకాల అమల్లో నగరి జిల్లాలో మొదటి 10 స్థానాల్లో నిలిచేలా ప్రజా పథకాలను ప్రజలకు చేరువ చేసినట్లు ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. నగరి పట్టణంలో 3, 4వ వార్డులలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచినా, ఓడినా నగరి నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం కృషి చేయడమే నా ఆశయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రభుత్వ పథకాల అమల్లో ముందుంటున్నట్లు తెలిపారు. నగరి పట్టణానికి 1422 గృహాలు మంజూరు చేశామని, అపార్టుమెంట్ విధానంలో మరో 827 గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోవాలనే ఆలోచన ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు గుణశేఖర్, బీడీ భాస్కర్, మునికృష్ణారెడ్డి, కౌన్సిలర్ రేవతి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, అధికారులు, తెదేపా నాయకులు బాలన్, బాబురెడ్డి, చంద్రశేఖర్, చిట్టి, శ్రీనివాసులు, బాబు, అల్లిముత్తు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన ఛైర్‌పర్సన్

నగరి పట్టణంలోని 3వ వార్డులో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె. శాంతి ప్రకటించారు. సభ వరకు వచ్చిన ఆమె వేదికపై కూర్చోడానికి నిరాకరించారు. ఈ సందర్భంగా ఆమె వివరణ ఇస్తూ, జన్మభూమి కమిటీ సభ్యులుగా పాత వారిని తొలగించి కొత్తవారిని ఎంపిక చేయడంలో అధికార దుర్వినియోగం చేశారని, పలు కేసులున్న వ్యక్తులను కమిటీ సభ్యులుగా నియమించి నాకు అవమానం కలిగించినందునకు ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధంగా ప్రతి వార్డుకు వెలుతాను, వేదికపై కూర్చోను, ఇదే అంశాన్ని ప్రజలకు చెప్పి వెనుతిరుగుతానన్నారు. ఈ నూతన కమిటీపై జిల్లా కలెక్టర్‌కి, ముఖ్యమంత్రి కార్యాలయానికి, మున్సిపల్ శాఖకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి జరగని జన్మభూమి మా ఊరు సభలకు ప్రజలు రావడంలేదని ఆమె పేర్కొని సభ నుంచి వెనుతిరిగారు.

బహిష్కరణ ఒక సాకు మాత్రమే

మున్సిపల్ ఛైర్‌పర్సన్ సభను బహిష్కరించే సందర్భంలో సాకులు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ఆమె వైకాపా నేత జగన్ అసెంబ్లీ సభలను బహిష్కరించడం, ఎమ్మెల్యే ఆర్. కె. రోజా జన్మభూమిని బహిష్కరించడం ముందే జరిగిపోయాయని, అదే తరహాలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ విన్నూతనంగా జన్మభూమి కమిటీ సభ్యులపై సాకులు చెబుతూ సభకు ప్రజలను రాకుండా అడ్డుకున్నారని జన్మభూమి కమిటీ సభ్యులు గుణశేఖర్, బీడీ భాస్కర్, మునికృష్ణారెడ్డి తెలిపారు.

బుగ్గఅగ్రహారం(నగరి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరువచేయడానికి సాధికార మిత్రలు వారధులుగా పని చేయాలని ఎంపీపీ మీరా కోరారు. నగరి గ్రామీణ మండలం బుగ్గఅగ్రహారం, నంబాకం గ్రామాలలో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ బాలసురేష్, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, దామోదరనాయుడు, నారాయణస్వామినాయుడు, చాంద్‌బాష, ఎంపీడీవో సుశీలాదేవి, తహసీల్దార్ వెంకటరమణ, ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పుదుపేట(నగరి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుపేదలు అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలు అందిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాకా రాజ పేర్కొన్నారు. పుదుపేటలో బుధవారం జరిగిన చంద్రన్న కానుకలు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.


పుదుపేట: చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాకా రాజ

నింద్రలో..

ఐఆర్‌కండ్రిగ(నింద్ర), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే జన్మభూమి-మాఊరు గ్రామ సభల ఉద్దేశమని మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు అన్నారు. మండలంలోని ఐఆర్‌కండ్రిగ, కొప్పేడు పంచాయతీల్లో బుధవారం జరిగిన గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దడానికి గ్రామస్థులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, డీసీసీబీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, ఎంపీడీవో మోహన్‌వర్మ, తహశీల్దారు బాబు, సర్పంచి మునిరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు చెంచమ్మ, మండల జన్మభూమి కమిటీ సభ్యులు రవినాయుడు, ధనంజేయులునాయుడు, నాయకులు తంగరాజ్, గణేష్‌యాదవ్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

వడమాలపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మమ్మకండ్రిగ, పాదిరేడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రన్న ఉపకారవేతనాలు, సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హేమాద్రినాయుడు, వళ్లెమ్మ, ఎంపీడీవో శ్రీలక్ష్మి, తహసీల్దార్ గుర్రప్ప, డీసీసీబీ ఉపాధ్యక్షుడు కరుణాకర్‌చౌదరి, తుడా డైరెక్టర్ ధనంజేయులునాయుడు, నాయకులు దామూయాదవ్, గణపతి, రవిరెడ్డి, భాస్కర్‌నాయుడు, మునికృష్ణ, బాబు, గురుభూషణం పాల్గొన్నారు.


వడమాలపేట: చంద్రన్న ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్న ముద్దుకృష్ణమనాయుడు

కేబీఆర్ పురంలో..

పుత్తూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గంజి మాధవయ్య పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు మండలం కేబీఆర్ పురం, తిరుమలకుప్పం పంచాయతీల్లో సర్పంచులు సుభద్రమ్మ, మంగమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. నియోజకవర్గ నోడల్ అధికారి, జిల్లా అటవీక్షేత్రాధికారి జగన్నాధమ్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నిర్మలాదేవి, ఎంపీటీసీ సభ్యులు దేశమ్మ, సుమతి, వ్యవసాయాధికారిణి లక్ష్మీదేవి, డాక్టర్ హరిప్రసాద్, పరమేశ్వరమంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఛైర్మన్ మోహన్‌రాజు, మండల తెదేపా అధ్యక్షుడు కరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

విజయపురంలో..

నారపరాజుకండ్రిగ(నింద్ర), న్యూస్‌టుడే: విజయపురం మండలాన్ని మరో చెన్నైనగరంగా తీర్చిదిద్దే విధంగా తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. తమిళనాడు సరిహద్దు మండలమైన విజయపురంలో పరిశ్రమలు అధిక సంఖ్యలో స్థాపించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. విజయపురం మండల పరిధిలోని నారపరాజు కండ్రిగలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. మల్లారెడ్డికండ్రిగ, శ్రీహరిపురం పంచాయతీల్లో గ్రామ సభలను మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వర్మ, జడ్పీటీసీ సభ్యురాలు వసంతమ్మ, మండల ప్రత్యేకాధికారి దామోదరనాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దారు వెంకటరమణ, సర్పంచి అంకమ్మ, మండల తెదేపా అధ్యక్షుడు ధశరదరాజు, కార్యదర్శి నాగభూషణంయాదవ్, నాయకులు పాల్గొన్నారు.


పుత్తూరు: గర్భిణులకు సీమంతం సామగ్రిని అందిస్తున్న ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు


పుత్తూరుగ్రామీణం: మండలం కేబీఆర్ పురం గ్రామంలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంజి మాధవయ్య


నింద్ర: రైతులకు రుణబాండ్లను పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్


నగరి 3వ వార్డులో జన్మభూమి మా ఊరు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి



పుత్తూరు

శాంతి: ఎంసీఏ
శ్రీనివాస: టు కంట్రీస్
విష్ణుమహల్: హలో

నగరి

శ్రీనివాస: .టు కంట్రీస్
ఎన్.ఎం.సి: ఎంసిఏ
రాజేశ్వరి: వేలకారన్(త)

నింద్ర

ఎస్వీటాకీస్: వేలకారన్(త)





పలమనేరు



బైరెడ్డిపల్లెలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీ చెక్కును అందజేస్తున్న అమరనాథరెడ్డి

జవ్వునిపల్లెలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న మంత్రి అమరనాథరెడ్డి →



కైగల్‌లో మెగా ఫుడ్‌పార్కు

రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె మండల పరిధిలోని కైగల్‌లో మెగా ఫుడ్‌పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమంలో ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలచే తొలుత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కైగల్ నదిపై రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కైగల్ ఎంతో అనుకూలంగా ఉందన్నారు. చెన్నై- బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డుకు బైరెడ్డిపల్లె కూడలి కావడం, మదనపల్లె- కృష్ణగిరి జాతీయ రహదారి, మరోపక్కన చెన్నై- బెంగళూరు నాలుగు వరుసల జాతీయ రహదారి ఉండటంతో పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో ఉద్యాన, కూరగాయల పంటలు విస్తృతంగా సాగవుతుండటంతో మెగా ఫుడ్‌పార్కు, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లతో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. బైరెడ్డిపల్లె పంచాయతీలో రూ.1.86 కోట్లతో సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. షాదీమహల్ నిర్మాణానికి రూ.20 లక్షలు, ఉర్దూపాఠశాల ప్రహరీకి రూ.8 లక్షలు, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ.52 లక్షలు, ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ తీగల తొలగింపునకు రూ.8.5 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. చివరగా మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీ చెక్కులు, రైతు రథం పథకంలో ట్రాక్టరు, యంత్రాలయ పథకం కింద మండల మహిళా సమాఖ్యకు ట్రాక్టరు, వ్యవసాయ, పశు సంవర్ధకశాఖ ద్వారా రైతులకు యంత్రాలు, పనిముట్లను పంపిణీ చేశారు. జేసీ2 చంద్రమౌళి, జిల్లా ఉప పాలనాధికారిణి వెట్రిసెల్వి, తెదేపా జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, ఎంపీపీ విమల, మండల ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప, జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ, సర్పంచి వెంకటేష్, తెదేపా జిల్లా కోశాధికారి ఆర్వీ బాలాజీ, తెదేపా మండల అధ్యక్షుడు కిషోర్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి మండల సమస్యలు: మంత్రి అమరనాథరెడ్డికి మండల సమస్యలను తెలియజేస్తూ మండల ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప వినతి పత్రం అందజేశారు. బైరెడ్డిపల్లె పీహెచ్‌సీలో వైద్యాధికారిణి నియామకం, బైరెడ్డిపల్లె-పుంగనూరు రహదారి విస్తరణ, కైగల్ రిజర్వాయర్, పేర్నంబట్‌కు అంతర్రాష్ట్ర రహదారి, తితిదే కల్యాణ మండపం, ఎక్స్‌ప్రెస్ హైవే నిర్వాసితులకు ఇంటి స్థలాలు, పరిహారం చెల్లింపులో న్యాయం, తదితర అంశాలను ఆయన ఇందులో ప్రస్తావించారు.



చంద్రన్నబీమా బాండును అందజేస్తున్న ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు సులోచన

రూ.122 కోట్లతో అప్రోచ్ రోడ్లు

వి.కోట, న్యూస్‌టుడే: పలమనేరు నియోజకవర్గంలో రూ.122 కోట్లతో 240 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి అమరనాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జవ్వునిపల్లె గ్రామంలో జరిగిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉగాది నుంచి బీసీలకు 'చంద్రన్న పెళ్లి కానుక' ఇవ్వనున్నట్లు తెలిపారు. నెలాఖరులోపు జిల్లాలో మరుగుదొడ్డి లేని గృహం కనిపించకుండా ప్రతి ఒక్కరు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న మాట్లాడుతూ అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. పండుగ సంబరంలా ఉండాలని, జన్మభూమి తర్వాత గ్రామంలో మార్పు కనిపించాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా చెక్కులు, చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీ2 చంద్రమౌళి, సబ్‌కలెక్టరు వెట్రిసెల్వి, ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ సభ్యురాలు నాగవేణి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రంగనాథ్, ఎంపీడీవో బాలాజీ, తహసీల్దారు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా బాండును పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అమ్మరాజుపల్లె (పెద్దపంజాణి), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండలాధ్యక్షుడు మురళీకృష్ణ పేర్కొన్నారు. అమ్మరాజుపల్లె, బొమ్మరాజుపల్లె, చామనేరు గ్రామపంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకుని, ఆరోగ్యకర వాతావరణం కల్పించుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పథకం కింద అర్హులందరికీ బీమా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సులోచన, మండల ఉపాధ్యక్షురాలు సుమిత్ర, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దారు సురేంద్ర, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మురహరిరెడ్డి, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చెంగారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రాజాకృష్టారెడ్డి, కృష్టారెడ్డి, రామకృష్ణ, మంజునాథ్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

టి.వడ్డూరులో వెల్లువెత్తిన అర్జీలు

టి.వడ్డూరు (పలమనేరు గ్రామీణ), న్యూస్‌టుడే: టి.వడ్డూరులో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి అధికారులకు అర్జీలు వెల్లువెత్తాయి. ప్రతిజ్ఞతో ప్రారంభమైన కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. వెలుగు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలను ఆ శాఖ ఏపీయం చెంగారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శమంతకమణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచి కృష్ణప్ప, మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఎంపీపీ గీత, ఎంపీడీవో హుర్మత్, ఎమ్మార్వో శ్రీనివాసులు, గ్రామీణ ఎస్సై రాంభూపాల్, పంచాయతీ కార్యదర్శి ఓబన్నలతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి

గంగవరం, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దారు జయచంద్ర తెలిపారు. మండల పరిధిలోని గండ్రాజుపల్లె, కీలపల్లె పంచాయతీ కేంద్రాల్లో జరిగిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాల్లో తహసీల్దారు మాట్లాడుతూ ప్రజల నుంచి ఈ ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, వీటి పరిష్కారానికి అధికారులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సరైన రికార్డులు ఉన్నవారికి మాత్రమే న్యాయం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువపత్రాలతో ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండదన్నారు. గ్రామాల్లో దారి, శ్మశాన, పొలాల సరిహద్దు వివాదాలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. కీలపల్లెలో ఎంపీడీవో విద్యారమ, ఎంపీపీ కృష్ణమ్మ, జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖరన్‌ల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శన

అభివృద్ధి పనులకు పెద్దపీట

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7వ వార్డులో కాలువలకు రూ.1.44 లక్షలు ఖర్చు చేశామని, మరో రూ.2 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ ఏడాది సిమెంటు రోడ్లకు రూ.1.85 లక్షలు ఖర్చు చేయగా మరో రూ.17 లక్షలు మంజూరు కానున్నాయని, పైపులైన్లకు రూ.2.62 లక్షలు ఖర్చు చేశామన్నారు. 8వ వార్డులో కాలువల పనులకు 2 లక్షలు ఖర్చు చేయగా మరో రూ. లక్ష మంజూరైనట్లు చెప్పారు. సిమెంటు రోడ్లకు రూ. లక్ష ఖర్చు చేయగా మరో రూ.18 లక్షలు మంజూరైనట్లు వివరించారు. పైపులైన్లకు రూ.2.9 లక్షలు ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. 9వ వార్డులో కాలువలకు రూ.3.28 లక్షలు, రోడ్లకు రూ.3.56 లక్షలు పైపులైన్లకు రూ.1.15 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. కొత్త పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మూడు వార్డుల్లో మొత్తం 10 మందికి కొత్త రేషన్‌కార్డులు, 15 మందికి చంద్రన్నబీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు చాన్‌బాషా, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



కాలమానపట్టికను ఆవిష్కరిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

ఉపాధ్యాయుల పక్షాన ఏపీటీఎఫ్ పోరాటం

పలమనేరు, న్యూస్‌టుడే: గత 70 ఏళ్లుగా ఉపాధ్యాయుల ఏపీటీఎఫ్ పోరాడుతోందని రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇక్కడ ఏపీటీఎఫ్ కాలమానపట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల కోసమే ఏపీటీఎఫ్ పని చేసిందన్నారు. ఈ సందర్భంగా డైరీని కూడా ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ పత్రిక సంపాదకుడు తులసినాథంనాయుడు, నాయకులు అబిదాలీ, సుదర్శనాచారి, బాలసుబ్రహ్మణ్యం, హరిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డీలరు నియామకంపై గ్రామస్థుల నిరసన

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గంగనాయనిపల్లె చౌకదుకాణం డీలరు నియామకంలో అన్యాయం జరిగిందని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, గ్రామస్థులు బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. డీలరు కుటుంబంలో ప్రభుత్వోద్యోగులు ఉండరాదన్న నిబంధనను పట్టించుకోలేదని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన డీలరు నియామకాన్ని రద్దు చేసి అర్హుడిని నియమించాలని కోరారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహసీల్దారు కుమారస్వామిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా డీలరును ఉన్నతాధికారులు నియమించారని తెలియజేశారు.

ఒక్క మొక్కనైనా నాటాలి

చిన్నూరు (గంగవరం), న్యూస్‌టుడే: రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం బారి నుంచి మనలను మనం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని ప్రధానోపాధ్యాయుడు పుష్పరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిన్నూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతపట్టి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

వాహనాల వేగానికి అడ్డుకట్ట

గంగవరం, న్యూస్‌టుడే: మితిమీరిన వేగంతో వాహనాలను అజాగ్రత్తగా నడపటం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) శివారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కల్లుపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణాలను బుధవారం ఆయన అన్వేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై జరుగుతున్న 90 శాతం ప్రమాదాలు ఒక వాహనాన్ని మరో వాహనం అధిగమించే సమయంలోనే జరుగుతున్నాయన్నారు. వాహనాల వేగానికి అడ్డుకట్ట వేసేందుకు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతంలో ప్రతి 100 మీటర్లకు ఒక వేగనిరోధకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బోధనా విధానంలో మార్పులు అవసరం

పలమనేరు, న్యూస్‌టుడే: గణిత బోధనలో మార్పులు అవసరమని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రుక్మిణమ్మ పేర్కొన్నారు. పలమనేరు, వి.కోట, బైరెడ్డిపల్లె, గంగవరం మండలాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం ఇక్కడ నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడుతూ సులభ పద్ధతులను, మెలుకువలను వారికి నేర్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రిసోర్సు పర్సన్లు చెంగల్‌రెడ్డి, గిరిప్రసాద్ శిబిరాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కుటుంబ సంక్షేమ గణాంకాధికారి రమేష్ పేర్కొన్నారు. బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలలో అందజేస్తున్న వైద్య సేవల గురించి సిబ్బందిని విచారించారు. వైద్య, ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తెలియజేసి చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పద్మావతి, ఆరోగ్య పర్యవేక్షకులు రసూల్ పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం, ఆనందం

గంగవరం, న్యూస్‌టుడే: నిరంతర యోగా సాధనతో ఆరోగ్యం, ఆనందంగా ఉంటారని ప్రధానోపాధ్యాయుడు విజయశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని మామడుగు ప్రభుత్వోన్నత పాఠశాలలో బుధవారం వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు విద్యార్థులచే వివిధ యోగాసనాలు సాధన చేయించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి యోగాపై అవగాహన కల్పించటం వల్ల వారు ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటారని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా యోగాసనాల్లో పాల్గొన్నారు.

పలమనేరు

సీనియర్ నాయకుని కుటుంబానికి మంత్రి పరామర్శ

వీరప్పల్లె (పెద్దపంజాణి), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తవీరప్పల్లె గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నేత తిప్పరాజు సతీమణి రాజమ్మ భౌతికాయాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి, సతీమణి రేణుకారెడ్డిలు సందర్శించి నివాళులు అర్పించారు. అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం ఆమె మృతి చెందారు. సమాచారం అందడంతో బుధవారం గ్రామానికి వెళ్లిన మంత్రి దంపతులు కుటుంబీకులను పరామర్శించారు.

లక్ష్యం కుదింపు... పూర్తికి మదింపు

✷ ఈసారైనా పంటకు 'సంజీవని' అందేనా? ✷ జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఫలించేనా!

ప్రభుత్వం ఉన్నతాశయంతో చేపట్టిన పంట సంజీవని కుంటల లక్ష్యం పూర్తి చేయడం అధికారులకు కష్టతరంగా మారింది. అవగాహన లేని రైతులు ఇందుకు ముందుకు రావడం లేదు. కుంటల తవ్వకం చేపట్టడం లేదు. తాజాగా జిల్లా పాలనాధికారి లక్ష్యాలను కుదించి అధికారులకు వెసులుబాటు కల్పించారు. మార్చినాటికి వీటిని పూర్తి చేయాలని నిర్దేశించారు. సంక్రాంతి వెళితే తవ్వకాలకు రైతులు ముందుకు వస్తారని అధికారులు ఆశపడుతున్నారు.



జల్లిపేట కుంటలో వర్షపు నీరు

పలమనేరు, న్యూస్‌టుడే

కరవు కోరల నుంచి రైతాంగాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వం పంట సంజీవని కుంటల తవ్వకానికి శ్రీకారం చుట్టింది. 2016లో ఇందుకోసం అధికారులు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలను ఎంపిక చేసి పంట సంజీవని కుంటల తవ్వకాలను ప్రారంభించారు. మొదట్లో కుంటలను యంత్రాలతో తవ్వుకోవడానికి అవకాశం కల్పించారు. అయితే గత ఏడాది ఉపాధి హామీ పథకం ద్వారా మనుషులే తవ్వుకోవాలని నిబంధనలు మార్చారు. ఇందుకోసం కొత్త మార్గదర్శకాలను కూడా విడుదల చేశారు. ఎంత చేసినా రైతులు ఈ కుంటలు తవ్వుకోవడానికి ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యంలో మూడో వంతు కూడా పూర్తవలేదు. దాంతో లక్ష్యాలను కుదించారు. కనీసం తగ్గించిన కుంటలనైనా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలైనా అమలవుతాయా లేదా అన్నది వేచి చూడాలి. పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లె, వి.కోట, పెద్దపంజాణి మండలాల్లో రెండు వేల కుంటలు చొప్పున తవ్వాలని ప్రభుత్వం గతంలో లక్ష్యంగా నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం గత ఏడాది రూ.4 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు మూడో వంతు కూడా పూర్తవలేదు. ప్రతి మండలంలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం ఆదేశించినట్లు కుంటలను ఇప్పటికే తవ్వేసి ఉంటే ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండేది. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండేది. గతంలో తవ్విన కుంటల్లో మాత్రం వర్షపు నీరు చేరింది. కొన్నింటిలో నీరు కొంత ఇంకినా, కొన్నింటిలో ఇంకా నిల్వ ఉంది. లక్ష్యం పూర్తి చేసి ఉంటే వంద శాతం ఫలితాలను రైతాంగం అందుకుని ఉండేది. దీనితో ఇప్పుడు మండలానికి కనీసం 240 కుంటలనైనా మార్చిలోగా తవ్వాలని జిల్లా పాలనాధికారి నిర్దేశించినట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రయోజనాలు ఇవి

భూగర్భజలాల పెంపు, భూసార పరిరక్షణ సాధ్యపడుతుంది. అటవీకరణ పనులను చేపట్టి సహజవనరులను పెంపొందించడం, తాగునీటి వనరుల వృద్ధి, పశువులకు పచ్చగడ్డి అందుబాటులోకి వస్తాయి. పశువులు, గొర్రెలకు తాగునీరు అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే తవ్విన కుంటల్లో నీరు ఉండటంతో మిగిలిన రైతులు తాము కూడా తవ్వుకోవడానికి ఆసక్తి చూపిస్తారని అధికారులు భావిస్తున్నారు.

పట్టించుకోని ఉద్యానశాఖ

పంట సంజీవని కుంటల తవ్వకాల కోసం ఉద్యానశాఖ శ్రద్ధ చూపాల్సి ఉంది. అయితే నియోజకవర్గం పరిధిలో ఈ శాఖ కుంట తవ్వకాలలో రైతులను ప్రోత్సహించే దిశగా ఎలాంటి సదస్సులు నిర్వహించలేదు. దీంతో అతి తక్కువ మంది ఈ కుంటలను తవ్వుకోవడానికి సిద్ధపడ్డారు. గత ఏడాది కొంతవరకు కుంటలు తవ్వుకున్న వారికి ఉపాధి పథకం ద్వారా బిల్లులు ఆలస్యమయ్యాయి. దాంతో కూడా రైతులు ఆసక్తి చూపలేదన్న అభిప్రాయం ఉంది.

బిల్లులు సకాలంలో చెల్లిస్తాం

గతంలో బిల్లులు ఆలస్యమైన సంగతి వాస్తవమే. అయితే ఇప్పుడు ఏమాత్రం జాప్యం లేకుండా బిల్లులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. వ్యవసాయ పొలాల్లో పంటలు ఉన్నందున రైతులు ఇంత వరకు ఆసక్తి చూపలేదు. ఈ సంక్రాంతికి అన్ని పంటలు చేతికి వచ్చేస్తాయి. తర్వాత కుంటలు తవ్వుకోవడానికి రైతులు ముందుకు రానున్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన లక్ష్యం పూర్తికి రైతులతో మాట్లాడుతున్నాం. ప్రతి మండలానికి 240 కుంటలు తవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. వాటిని మార్చికల్లా పూర్తి చేయాలనుకుంటున్నాం.

- నాగమణి, ఏపీవో, ఉపాధి హామీ పథకం, పలమనేరు



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజలను మభ్యపెట్టడానికే 'జన్మభూమి': వైకాపా

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రజలను మభ్యపెట్టడానికే జన్మభూమి నిర్వహిస్తున్నారని పలమనేరు నియోజకవర్గ వైకాపా కన్వీనర్ సీవీ కుమార్ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రాజెక్టులను పూర్తి చేయకుండా ప్రతిపక్ష పార్టీల మీద ఆరోపణలు చేస్తున్నారన్నారు. జన్మభూమిలో అర్హులైన వారికి లబ్ధి చేకూరడం లేదన్నారు. అందుకే తమ పార్టీ జన్మభూమిని బహిష్కరిస్తోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇది చివరి జన్మభూమి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాబోయేది వైకాపా ప్రభుత్వమని, అప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా పథకాలను అమలు చేస్తామని జగన్ ఇప్పటికే హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి తానే డ్వాక్రా సృష్టికర్తనని, ఈ రాష్ట్రం తన వల్లనే బాగుపడుతుందని ప్రజలను మోసం చేయడానికి ఇప్పటి నుంచే ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను తాము అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 'జన్మభూమి' అనంతరం తాము ప్రజా ఉద్యమాన్ని తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు రెడ్డెమ్మ, రాకేష్‌రెడ్డి, నాయకులు వెంకటేగౌడు, మండిసుధ, శ్యాంసుందర్, ఆకుల గజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



కీలపట్లలో ఉపాధ్యాయినిలను సన్మానించిన సహచర ఉపాధ్యాయులు



రాయలపేటలో కేకును కోస్తున్న దళిత నాయకులు

వ్యాను ఢీకొని యువకునికి గాయాలు

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని నక్కపల్లె వద్ద వ్యాను ఢీకొని ధనరాజ్ (29) అనే యువకుడు గాయపడ్డాడు. కొలమాసనపల్లె నుంచి పలమనేరుకు బుధవారం ఉదయం మోటారు సైకిలు మీద వస్తుండగా ఎదురుగా వచ్చిన వ్యాను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. అదే దారిన బైరెడ్డిపల్లెకు వెళుతున్న డీఎస్పీ చౌడేశ్వరి చూసి తన వాహనంలో అతడిని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు చిత్తూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి

గంగవరం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దేశంలోనే తొలి ఉపాధ్యాయినిగా సేవలందించిన సావిత్రిబాయ్ పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తిరెడ్డి కోరారు. సావిత్రిబాయ్ పూలే జయంతిని బుధవారం స్థానిక శ్రీవాణి-పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూజలు చేశారు. మండల పరిధిలోని కీలపట్ల ప్రభుత్వోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయినిలను సహచర ఉపాధ్యాయులు సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సంచారజాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి, ప్రధానోపాధ్యాయులు దామోదరం, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

రాయలపేట (పెద్దపంజాణి): రాయలపేట బాలికల వసతి గృహంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అఖిలభారత దళితహక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో బాల్యవివాహాలు, సతీసహగమనం జోరుగా జరుగుతున్న సమయంలో బహుజనుల కోసం తొమ్మిది మందితో పాఠశాల ఏర్పాటు చేసిన వీరవనిత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేట్రన్ సులోచన, స్వచ్ఛ రాయలపేట సభ్యులు సాయి, మల్లికార్జున, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు

మంజునాథ: 2 కంట్రీస్
రంగమహల్: హలో
పద్మశ్రీ: ఎంసీఏ
వి.వి.మహల్: ఒక్క క్షణం

తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకటేష్

పలమనేరు, న్యూస్‌టుడే: మండలానికి చెందిన ఆర్.వెంకటేష్ (అమ్ములు)ను తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పలమనేరుకు చెందిన సీనియర్ నాయకులు వెంకటేష్‌ను కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినట్లు అందులో పేర్కొన్నారు. ఆయన గతంలో నియోజకవర్గ తెలుగు యువత నాయకుడిగా పని చేశారు. తన అనుభవాన్ని గుర్తించి పార్టీ నాయకులు తనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు వెంకటేష్ తెలిపారు.



ఆర్.వెంకటేష్

పీలేరు

మంచిమాట

సమస్త శక్తి మీలోనే ఉంది. అసమర్థులమని భావించకండి. మీరు ఏమైనా చేయగలరు, అన్నింటినీ సాధించగలరు.

–స్వామి వివేకానంద



రైతుల ఆలోచనల్లో మార్పురావాలి

తలపుల (పీలేరుగ్రామీణ), న్యూస్‌టుడే : కాలానుగుణంగా పంటల సాగులో రైతుల ఆలోచనలో మార్పు రావాలని ఏడీఏ శ్రీలత సూచించారు. బుధవారం మండలంలోని తలపుల పంచాయతీ ఎరుకులపాళెంకు చెందిన మల్లికార్జునరెడ్డి అనే రైతు పొలంలో ప్రయోగాత్మకంగా యంత్రంతో వరినాట్లుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యాంత్రీకరణ ద్వారా వరినాట్లు వేస్తే రైతులకు సమయంతో పాటు కూలీల ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. నారు పోసిన 18 రోజులకు దుక్కి దున్నిన పొలంలో యంత్ర సహాయంతో నాట్లు వేయాలని రైతులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏవో జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే ఆశయాలు, బాలికలకు ఆదర్శనీయమని ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు తొలిమహిళా ఉపాధ్యాయునిగా సావిత్రిబాయిపూలే గుర్తింపు పొంది తన జీవితాన్ని మహిళల ఉన్నతికి ధారపోశారని కొనియాడారు. విద్యకు ప్రభుత్వం మరిన్ని నిధులను కేటాయించి బాలికలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రాధాకృష్ణ, శివారెడ్డి, చెంగల్రాయులు, వీఎస్ఎన్ పాఠశాల వ్యవహర్త మాధవి, ఉపాధ్యాయులు యువరాణి, ధనలక్ష్మి, సుజాత, సునందని, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నష్టాలను తగ్గిస్తూ మెరుగైన సేవలు

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ నష్టాలను తగ్గించడంతో పాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పీలేరు డీఎం వీరస్వామి అన్నారు. పీలేరు డిపో మేనేజరుగా వీరస్వామి బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు ఉన్న సర్వీసులు చాలా వరకు భారీ నష్టాల్లో నడుస్తున్నాయని, తిరుపతి, రాయచోటి, చిత్తూరు, మదనపల్లె మార్గాల్లో నడుస్తున్న తెలుగు వెలుగు సర్వీసులు కిలోమీటరు రూ.25 రాబడి వస్తుండగా మిగిలిన సర్వీసులకు కి.మీకి రూ.18-20 మధ్యలో రాబడి వస్తోందని తెలిపారు. కిలోమీటరు రూ.33 వస్తే నష్టాలు రాకుండా సర్వీసులు నడిపేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజల కోసం ఏమార్గంలోనైనా బస్సులను నడిపేందుకు సిద్ధమని ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలని కోరారు. బస్సు సర్వీసులు కావాలని అందరూ కోరుతారని, పోటీగా అక్రమవాహనాల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆర్టీసీకి రాబడి తగ్గి సర్వీసులు రద్దు చేయాల్సి వస్తోందన్నారు. డిపో పరిధిలోని ప్రతి మార్గాన్ని పరిశీలించిన తరవాత డిపో అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని డీఎం వివరించారు.



వీరస్వామి, డిపో మేనేజరు, పీలేరు



మహల్ గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఫయాజ్‌అహ్మద్



అగ్రహారంలో గ్రామసభలో అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న బాబురెడ్డి



బూడిదవేడు గ్రామసభలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దారు ప్రమీల



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన గురుకుల పాఠశాల విద్యార్థులతో ఎంఈవో సురేంద్రబాబు

తెదేపా హయాంలోనే గ్రామాభివృద్ధి

మహల్(కలికిరిగ్రామీణ), న్యూస్‌టుడే : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే పంచాయతీల అభివృద్ధి జరిగిందని, అందుకే మన రాష్ట్రంలోని అత్యధిక పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయని జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఫయాజ్‌అహ్మద్ తెలిపారు. బుధవారం మహల్లో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మహల్ పంచాయతీ విద్యా, వైద్యపరంగా, రహదారుల అభివృద్ధి, లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేసి లక్ష్యాలను అధిగమించిందన్నారు. అందుకే ఈ పంచాయతీ జాతీయస్థాయిలో నిర్వహించిన సర్వేలో ఉత్తమ పంచాయతీల్లో 6వ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన సర్పంచి, తెదేపా నాయకులు, అధికారులను ఆయన అభినందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, తహసీల్దారు నటరాజ్, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, సర్పంచి భాజాహుస్సేన్, తెదేపా మండల కన్వీనరు నిజాముద్దీన్, నాయకులు రియాజ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కలికిరి గ్రామీణ (వాల్మీకిపురం), న్యూస్‌టుడే : అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు ప్రమీల అన్నారు. బుధవారం మండలంలోని బూడిదవేడు, నగరిమడుగు పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిదవేడులో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పించన్లు, బియ్యం కార్డులు, ప్రభుత్వ గృహాలను మంజూరు చేస్తోందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని ఫలాలను అందుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కొత్తరేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రభావతి, సునంద, ఎంపీడీవో ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు వల్లిగట్ల వెంకటరమణ, విజయభాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ, రమణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మా దృష్టికి తీసుకురండి.. సమస్యలు పరిష్కరించుకోండి

శెట్టివారిపల్లె(గుర్రంకొండ), న్యూస్‌టుడే : మీ గ్రామంలో నెలకున్న సమస్యలను మా దృష్టికి తీసుకురండి, మీ సమస్యలను మేము పరిష్కరిస్తామని జడ్పీటీసీ సభ్యుడు రెడ్డిరాజ చెప్పారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఐదవ విడత జన్మభూమి గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శివప్రసాద్, తహసీల్దారు రవిచంద్రన్, ఎంపీడీవో దివాకర్‌రెడ్డి, వ్యవసాయాధికారి చంద్రశేఖర్, ఏపీఎం ప్రసాద్‌రెడ్డి, ఎంఈవో సురేంద్రబాబు, ఏపీవో మురళి, వైద్యులు రమేష్‌బాబు, ఖాదర్, సుధీర్‌రెడ్డి, ఏఈ సత్యం, వాటర్‌షెడ్ అధికారులు, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ వాసుదేవయ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే సంక్రాంతి కానుకలు

రేగళ్లు (పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే : పేదలైన ప్రతి రేషన్‌కార్డు దారుడు పండుగ పూట ఆనందంగా గడపాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మండల పార్టీ అధ్యక్షుడు కేశవర్ధన్ అన్నారు. బుధవారం రేగళ్లులో సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్రాంతి కానుకల పథకం సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రజల వద్దకే అధికార యంత్రాంగం

అగ్రహారం (పీలేరుగ్రామీణ), న్యూస్‌టుడే : సమస్యలను సత్వరం పరిష్కరించడానికి ప్రజల వద్దకే అధికార యంత్రాంగాన్ని పంపడం జరుగుతోందని తెదేపా జిల్లా కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేశవర్ధన్ అన్నారు. బుధవారం మండలంలోని అగ్రహారం పంచాయతీ కేంద్రంలో సర్పంచి నాగయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శనను నాయకులు, అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



రేగళ్లులో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు కేశవర్ధన్ తదితరులు



గుర్రంకొండ వ్యవసాయవిపణి వద్ద పశువులు మేతగా టమోటాలు

నిన్న రారాజు.. నేడు కుదేలు

నెల కిందటి వరకు టమోటా రారాజు. కింద కాయ పడితే కందిపోతుందేమో, ధర తగ్గుతుందేమోనని రైతులు టమోటాలను కంటికి రెప్పలా చూసుకునేవారు. ప్రియంగా మారిన టమోటాను వినియోగదారులు చూసి వాడేవారు. కాలం మారింది. ధర కుదేలయ్యింది. కిలో రూ.90 నుంచి ఒక్కసారిగా రూపాయికి పడిపోయింది. దీంతో వ్యవసాయ విపణిలో టమోటాలను కొనేవారే కరవైనారు. అరుగాలం సాగుచేసి, వేలాది ఖర్చు చేసి పండించిన టమోటాకు గిట్టుబాటు ధర దేవుడెరుగు.. కొనేవారే లేకపోవడంతో రైతులు రహదారి పక్కన పారబోసి దిగాలుగా ఇంటి ముఖం పడుతున్నారు. దీంతో అవి పశువుల మేతగా ఉపయోగపడుతున్నాయి. నేలపాలు చేసిన రైతులు మాత్రం కూలీల ఖర్చు రాలేదని లబోదిబోమంటున్నారు.

న్యూస్‌టుడే, గుర్రంకొండ

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కలకడ, న్యూస్‌టుడే : గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని గంగాపురం సర్పంచి కోట రామచంద్రనాయుడు తెలిపారు. మండలంలోని గంగాపురం, ఎర్రకోటపల్లె గ్రామాలలో బుధవారం గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు గ్రామాలకు వచ్చారని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ సభ్యుడు తిరుపతినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నియోజక వర్గ ప్రత్యేకాధికారి గోపీచంద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీడీవో ధనలక్ష్మి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు అర్జీలు ఇచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్ నంబరుతో జత చేయాలన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు, సంక్రాంతి చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మాజీ నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రమణనాయుడు, సింగల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, డీటీ నిర్మలాదేవి, ఏడీఏ చెన్నయ్య, డాక్టర్లు హబీబున్నీషా, నాగశిరీషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఇందుశేఖర్, ఏపీఎం ఖిజర్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జన్మభూమి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



కలకడ..గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి గోపీచంద్

మహిళల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలే

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: స్త్రీల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి ఆసువులు బాసిన సావిత్రి బాయి పూలే మహిళల ఆశాజ్యోతి అని బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు చిన్నరెడ్డెప్ప అన్నారు. బుధవారం పూలే 187వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న మహాత్మాజ్యోతీరావు పూలే సర్కిల్లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డెప్ప మాట్లాడుతూ పూలే మహిళా విద్యాభివృద్ధికి, సమాజంలో మహిళా సాధికారతకు అహర్నిశలు శ్రమించిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు. పూలేను ఆదర్శంగా తీసుకుని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘ జిల్లా మహిళా కార్యదర్శి దేవి, ఉద్యోగుల సంఘ నాయకులు నాగార్జున, వైవి రమణ, కృష్ణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు రెడ్డెప్ప, దేవి

పీలేరు

తరలి వచ్చిన వైకాపా నాయకులు

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు బుధవారం కలికిరిలో జరిగిన ఆపార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు వంద వాహనాల్లో నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. మండల వైకాపా కన్వీనర్ వెంకట్రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు జయ రామచంద్రయ్య, వైకాపా నాయకులు సీకేయర్రంరెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి ఉన్నారు.



గురుకుల పాఠశాల

మురుగుతున్న నిధులు.. నలుగుతున్న దస్త్రం

*** రూ.8కోట్లు బ్యాంకులోనే.. స్థలం ఉన్నా కేటాయించకపోవడంతో బాలారిష్టాలు**

ప్రభుత్వం గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి మంజూరు చేసిన నిధులు బ్యాంకు ఖాతాలో మురుగుతున్నాయి. స్థలం కోసం సమర్పించిన దస్త్రం గుర్రంకొండ, చిత్తూరు మధ్య చక్కర్లు కొడుతోంది. ఎంత మంది అధికారులు మారినా.. కాలం గడుస్తున్నా.. స్థలం కేటాయింపు జరగలేదు. దీంతో గురుకుల పాఠశాల బాలికలు రేకుల షెడ్లులో అవస్థలు పడుతున్నారు. ఐదేళ్లుగా అధికారుల్లో చలనం లేకపోవడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

- న్యూస్‌టుడే, గుర్రంకొండ

● 2013 ఆగష్టులో బాలికలకు గురుకుల పాఠశాలను అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేశారు. అప్పటి నుంచి తరగతులు నిర్వహిస్తున్నారు. గురుకుల పాఠశాలకు సంబంధించి పాలనపరమైన అంశాలతో పాటు రూ.8 కోట్లు నిధులును బడ్జెట్‌తో సంబంధం లేకుండా కేటాయించారు. ఆ నిధులు బ్యాంకు ఖాతాల్లో మురుగుతున్నాయి. స్థానిక ఎదురుమిట్ట సమీపంలో రేకుల షెడ్డులో గురుకుల పాఠశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఇరుకైన గదులు, అక్కడే వసతి, తరగతి గదులు కావడంతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. భోజనం, తరగతి, పడక గదులుగా షెడ్డును ఉపయోగిస్తున్నారు. రేకుల షెడ్డు కావడంతో చలికాలం చలి, ఎండకాలం ఉక్కపోతకు గురవుతున్నట్లు విద్యార్థునులు వాపోతున్నారు. బట్టలు మార్చుకునేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల బాలికల గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ గురుకులంలో 350 మంది వివిధ ప్రాంతాలకు చెందిన బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. సరైన మరుగుదొడ్లు, స్నానవాటికలు లేవు. దళితవాడ వైపు ప్రహరీ లేక పోవడంతో రాత్రి వేళల్లో కొందరు ఆకతాయిలు షెడ్డుపై రాళ్లు వేస్తున్నట్లు సమాచారం. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని బాలికలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు ముగ్గురు ఉపకలెక్టర్లు స్థలాలను పరిశీలించారు. ఎదురుమిట్ట ఇందిరమ్మకాలనీ సమీపంలోని స్థలం ఉపయోగకరంగా ఉంటుందని పంచాయతిరాజ్ సాంకేతికనిపుణులు బృందం ధ్రువపత్రం జారీ చేసింది. ప్రత్యామ్నాయంగా తరిగొండలో శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయానికి సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఆమేరకు రెండు స్థలాలు వివరాలు జిల్లా కలెక్టరుకు పంపినట్లు సమాచారం. ఏళ్లు గడిచిపోతున్న సమస్యను పట్టించుకునే వారే కరవైయారు. చొరవ తీసుకునే వారులేకపోవడంతో బాలికలు ఇబ్బందులు దేవుడికెరుక.


రేకుల షెడ్డులో నిర్వహిస్తు న్న గురుకుల పాఠశాల

సొంత స్థలం లేక ఇబ్బంది



నిధులున్నా స్థలం కేటాయింపు చేయకపోవడంతో గురుకుల పాఠశాల్లో విద్యార్థునిలు ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతులు లేక పోవడంతో బాలికల బాధలు వర్ణణాతీతం. ఇప్పటికే పలుసార్లు అధికార్లును స్థలం కేటాయించాలని కోరాం. జిల్లా పాలనాధికారి స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు.

- గోపాల్‌దాస్, ప్రధానాచార్యులు, గురుకుల పాఠశాల, గుర్రంకొండ.



చంద్రన్న బీమా ఆర్థిక సాయం పంపిణీ

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని గంగాపురం పంచాయతీ పరిధిలోని కత్తివారిపల్లెకు చెందిన సి.వేదవతి (42) బుధవారం ఉదయం మృతి చెందింది. ఆమె చంద్రన్న బీమా చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కాల్ సెంటర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు బీమా మిత్రకు ఆన్‌లైన్ ద్వారా తెలిపి ఆమె దహన సంస్కారాలకుగాను తక్షణ సాయంగా రూ.5వేలు మంజూరు చేశారు. ఆమె కుమారుడికి సర్పంచి రామచంద్రనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు తిరుపతినాయుడు, ఎంపీపీ శ్యామల, ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ఖిజర్, బీమా మిత్ర పాల్గొన్నారు.

శైలజకు ప్రశంసాపత్రం, పతకం

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా సహితవిద్య విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలచిన పీలేరు భవిత కేంద్ర ఉపాధ్యాయురాలు శైలజకు బుధవారం వైజాగ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు ప్రశంసాపత్రంతో పాటు పతకం, రూ.10వేల ప్రోత్సాహక నగదు అందచేశారు. ఈ సందర్భంగా శైలజ ఛరవాణిలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సహిత విద్యలో చేసిన శ్రమకు గుర్తింపుగా మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ అవార్డుతో సహితవిద్యలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు మాట్లాడడం, మర్ధనవైద్యం చేయించడంలో చూపిన శ్రద్ధతో పాటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతో తనకు జిల్లాస్థాయిలో గుర్తింపు వచ్చిందని వెల్లడించారు.

అనారోగ్యంతో బీటెక్ విద్యార్థి మృతి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : అనారోగ్యంతో ఓ బీటెక్ విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని యర్రావాండ్లపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. యర్రావాండ్లపల్లెకు చెందిన భాస్కర్ సుజాత దంపతుల కుమారుడు అనిల్‌కుమార్. నిరుపేద కుటుంబం. అనిల్‌కుమార్ గత కొంతకాలంగా బ్రెయిన్‌ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ.. బుధవారం తెల్లవారుజామున మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.


గుర్రంకొండ ఎమ్మార్సీ కేంద్రంలో కాలమానపట్టికను ఆవిష్కరిస్తున్న ఎంఈవో సురేంద్రబాబు

దైనందిని, కాలమానపట్టిక ఆవిష్కరణ

గుర్రంకొండ, న్యూస్‌టుడే : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ముద్రించిన దైనందినిని, కాలమానపట్టికను ఎంఈవో సురేంద్రబాబు ఆవిష్కరించారు. బుధవారం స్థానిక మానవ వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ఇవి రెండు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాఖ మండల అధ్యక్షుడు కె. రెడ్డెప్ప, సహాయ అధ్యక్షురాలు సుజాత, అక్బర్, కార్యదర్శి బళ్లారి శ్రీనివాసులు, మహిళా సమన్వయకర్త శిరీషా, కళావేదిక సమన్వయకర్త కె. హేమమాళిని, మైనారిటీ సమన్వయకర్త మహబూబ్‌అలీఖాన్, ఉపాధ్యాయవాణి సమన్వయకర్త పి. రాజేంద్రబాబు, సీపీఎస్ సమన్వయకర్త హరీష్, జిల్లా కౌన్సిల్స్ భాస్కర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీనివాసులు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పీలేరు

షుకూర్:	ఎంసీఏ
అజంతా:	ఒక్క క్షణం
ఎస్వీమహల్:	హలో
ఎస్వీడీలక్స్:	టూ కంట్రీస్

కలికిరి

విష్ణు:	టూ కంట్రీస్
ప్రసాద్:	ఎంసీఏ

మదనపల్లె

ఎస్ఆర్:	ఎంసీఏ
సిద్దార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్దార్థ:	టైగర్ జిందగి హై
ఎంఎస్ఆర్:	ప్రాజెక్ట్ 2
రవి:	ఎంసీఏ

గ్రామాభివృద్ధికి సహకరించిన కోటరమణకు సన్మానం

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని గంగాపురం గ్రామ పంచాయతీ అభివృద్ధికి, పథకాలు అమలుకు, ఓడీఎఫ్ పంచాయతీగా ఎంపిక చేయడానికి సహాయ సహకారాలు అందించిన తెదేపా నాయకులు కోటరమణను జన్మభూమి కార్యక్రమంలో బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువా, పూల మాలలతో సత్కరించిన ప్రజాప్రతినిధులు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ సభ్యుడు తిరుపతినాయుడు, సర్పంచి రామచంద్రనాయుడు, సింగల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, ఎంపీడీవో ధనలక్ష్మి, మండల తెదేపా అధ్యక్షుడు వెంకట్రమణనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



గంగాపురంలో తెదేపా నాయకులు కోటరమణను సన్మానిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

ఆరోగ్యం ఆనందమే ముఖ్యమంత్రి లక్ష్యం

జిల్లేళ్లమంద (కంభంవారిపల్లె), న్యూస్‌టుడే : ప్రజల ఆరోగ్యం.. ఆనందమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పీలేరు నియోజకవర్గ తెదేపా బాధ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని జిల్లేళ్లమంద, మారెళ్ల గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అర్హులందరికి పింఛన్లు, కాలనీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామసభలో వినతిపత్రం ఇవ్వాలని కోరారు. మారుమూల గ్రామాలకు సైతం వైద్యసేవలు అందుతున్నాయని, జిల్లేళ్లమండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు ద్వారా ప్రజలకు ఎంతో సౌకర్యం ఏర్పడిందన్నారు. ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 108, 102 వాహన సేవలు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాల, పసుపు కుంకుమ ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ప్రోటోకాల్ అధికారి ఎరిక్స్ బాబు, మాజీ ఎంపీపీ నాగేశ్వరరెడ్డి, సర్పంచులు సుమిత్ర, వెంకట్రమణ, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, ఎంఈవో రెడ్డిబాషా, వ్యవసాయాధికారిణి శ్రావణి, వైద్యాధికారి హరినాథ్, పశువైద్యాధికారి ప్రతాప్, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు గాలి సుధాకర్‌నాయుడు, రాజశేఖర్, హరి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



జిల్లేళ్లమంద గ్రామసభలో మాట్లాడుతున్న పీలేరు తెదేపా బాధ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి



గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

పుంగనూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని మదనపల్లె డివిజన్ అఖిల భారత బంజర సేవాసంఘ అధ్యక్షుడు అమరేంద్ర నాయక్ అన్నారు. బుధవారం తన జన్మదినోత్సవాన్ని జేడీ తాండాలోని వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు, మదర్‌థెరీసా సేవాసంస్థ అధ్యక్షుడు మునీంద్రనాయక్, కోఆర్డినేటర్ లోకేష్‌నాయక్ అతన్ని సత్కరించారు.

పుంగనూరు



నంజంపేట జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు





పుంగనూరు: వార్డు సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు.. చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న దాత, నాయకులు

ప్రజాసంక్షేమ కార్యక్రమాల్లో సీఎం ఆదర్శం





పెద్దగొట్టిగల్లు గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచి రాధ, డీపీవో ప్రభాకరరావు, తదితరులు.. సదుం: జోగివారిపల్లెలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తాటిమాకులపాళ్యం (పుంగనూరు), న్యూస్‌టుడే: ఒట్టి చేతులతో బయటకు వచ్చినా రాష్ట్రంలో ప్రజాసంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా చంద్రబాబు గుర్తింపబడ్డారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు చెప్పారు. బుధవారం పట్టణంలోని తాటిమాకులపాళ్యంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల హామీలను అంచెలంచెలుగా అమలుచేస్తూ ప్రజావిశ్వాశాన్ని సీఎం పొందారన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అయితే ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా, అధికార పక్షం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. తరచూ అనావృష్ఠిని ఎదుర్కొంటున్న రాయలసీమ జిల్లాల్లో కరువును పారతోలడానికి హంద్రీనీవా, పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులపై సీఎం దృష్టిసారించారని తెలిపారు. ప్రతి గ్రామంలో జన్మభూమికి ఆదరణ లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డుదారులకు చంద్రన్నకానుక సరుకులు అందజేశారు. ఈ సమావేశంలో పురపాలక కమిషనరు లోకేశ్వరవర్మ, సీఐ సాయినాథ్, కౌన్సిలర్ దేశాది ప్రకాష్, జన్మభూమి కమిటీ సభ్యులు, నేతలు రామకృష్ణంరాజు, కుమార్‌రాజు, కేశవమూర్తి, ఖలీల్‌అహ్మద్, సుబ్బరాయప్ప, ఖలీల్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 22, 23వార్డుల్లో సభలు నిర్వహించారు. గ్రామీణ మండలంలోని నేతిగుట్లపల్లె, సుగాలిమిట్ట పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో తహసీల్దారు మాధవరాజు, ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, ఏఈలు రెడ్డెప్పరెడ్డి, పురుషోత్తం, ఓబులురెడ్డి, ఏపీఎం హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరుకువారిపల్లె (సదుం), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జోగివారిపల్లె, చెరుకువారిపల్లె గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకువారిపల్లె గ్రామంలో పలు వీధుల్లో మురుగుకాల్వలు, బస్సు సౌకర్యం, పశువైద్యశాలకు డాక్టర్‌ను నియమించాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా చికిత్సలు అందిసున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. 308 పశువులకు చికిత్సలు అందించారు. హోమియోపతి వైద్యశిబిరం ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ హనుమాన్‌నాయక్, వివిధ శాఖల అధికారులు, జన్మభూమికమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెత్తసేకరణకు బుట్టలు వితరణ

చారాల (చౌడేపల్లె), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందించడం చంద్రబాబుకే సాధ్యమని పుంగనూరు తెదేపా భాద్యులు వెంకట్రమణరాజు చెప్పారు. మండలంలోని చారాల, శెట్టిపేట పంచాయతీల్లో బుధవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. చారాలలో తెలుగుతల్లికి ప్రార్థనతో గ్రామసభను ప్రారంభించి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే పింఛను పథకాన్ని ప్రవేశపెట్టి ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. చంద్రన్న కానుక, రేషన్‌కార్డులు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా సమన్వయకర్త శ్రీనాథరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, యువనేత ప్రదీప్‌రాజు, దాత దామోదర్‌రాజు, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దారు భాగ్యలత, సీడీపీవో సరస్వతీ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

నంజంపేట (సోమల), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి వేదిక జన్మభూమి -మాఊరు గ్రామసభని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించేందుకే వచ్చామని ప్రత్యేక అధికారి నరసింహాఆచారి చెప్పారు. మండలంలోని నంజంపేట, పొదల కుంటపల్లె పంచాయతీలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, జన్మభూమి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ విమల, జన్మభూమి మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులునాయుడు, రమేష్‌నాయుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు యశోదమ్మలు మాట్లాడుతూ తహసీల్దార్ లక్ష్మీప్రసూన, ఏవో షణ్ముగం, ఏఈ రాంప్రసాద్‌రెడ్డి, ఏపీఎం రమేష్, జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు యదుశేఖర్‌నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, స్థానిక జన్మభూమి కమిటీ సభ్యులు రమణయాదవ్, అష్రఫ్‌అలీ, మీరాం, చిన్ను, బాబురావ్ , వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు. అధికారులు తమశాఖల ద్వారా అందిస్తున్న పథకాలు, రాయతీగూర్చి వివరించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. స్థానిక వైకాపా సర్పంచులు రమాదేవి, సుజాత, ఎంపీటీసీ సభ్యుడు రంగనాయకులు గ్రామసభకు హాజరుకాలేదు.

దాతచే చెత్తబుట్టలు పంపిణీ

చారాల పంచాయతీలో స్వచ్ఛతకు అవసరమైన చెత్తబుట్టలను దాత దామోదర్‌రాజు వితరణతో గ్రామసభలో పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఒక్కో ఇంటికి రెండు బుట్టల చొప్పున అందించారు. దాతను ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : తెదేపా పాలనలోనే అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని పెద్దగొట్టిగల్లు సర్పంచి రాధ అన్నారు. బుధవారం గ్రామసభలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను ఆమె వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఉంటే సభలో అర్జీలు అందించి ఫలాలు పొందాలని ఆమె కోరారు. ఎంపీపీ ప్రేమలతమ్మ డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజలకు పభుత్వ పథకాలు అందించి వారికి అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో తాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్లను నిర్మించుకుని వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రవీంద్రబాబు, తహసీల్దారు వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మీ, వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీలత, వ్యవసాయాధికారి సూర్యప్రకాష్‌రెడ్డి, డా.రాజా, పశువైద్యాధికారి తబ్రీజ్‌బాషా, ఎస్సై నాగార్జునరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు వెంకట్రమణారెడ్డి, ఓబుళేశ్వర్‌రెడ్డి, ఏపీఎం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



వైకాపా, భాజపా నాయకులకు సర్ది చెబుతున్న ఎస్సై విశ్వనాథనాయుడు

అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు లేవా?

కల్లూరు, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ పథకం కింద మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోరా అంటూ వైకాపా, భాజపా నాయకులు మండల అధికారులను నిలదీశారు. బుధవారం పాళెం, కల్లూరు, పాతపేట పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. కల్లూరు పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన గ్రామసభలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతిపై జిల్లా వైకాపా యూత్ ప్రధాన కార్యదర్శి ఎస్.సౌకత్, మండల భాజపా అధ్యక్షుడు ఎం.బాలసుబ్రమణ్యంతో పాటు ఆ పార్టీల నాయకులు ప్లకార్డు చేత బట్టి నిరసన వ్యక్తం చేశారు. రూ.కోటి వరకు మరుగుదొడ్లల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు. విచారణ చేపట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇద్దరు అధికారులను నామమాత్రంగా సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ విషయంపై జోక్యం చేసుకున్న తెదేపా జిల్లా నాయకులు రామనాథంనాయుడు ఈ అక్రమాలపై జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశారని, బాధ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇరుపార్టీల నాయకులు శాంతించకపోవడంతో ఎస్సై విశ్వనాథనాయుడు సర్ది చెప్పి గ్రామసభ నుంచి వారిని బయటకు పంపారు. అనంతరం గుక్కెడు తాగునీటి కోసం పది రోజులుగా అలమటిస్తున్నామని పట్టించుకునే వారే లేరని మండిపడుతూ కల్లూరులోని దిగువవీధి, బజారువీధికి చెందిన మహిళలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ జాతీయ స్థాయిలో పదో స్థానంలో ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడంతో తెదేపా నాయకులు సర్పంచి షబానాను సన్మానించారు. గ్రామసభలో జిల్లా తెదేపా కార్యదర్శి ధనుంజయనాయుడు, నాయకులు కృష్ణమూర్తినాయుడు, వెంకటరమణ, లోకేష్, శ్రీనివాసులునాయుడు, ఆనందనాయుడు, శ్రీనివాసులురెడ్డి, ఎస్.కరీముల్లా, అష్రూఫ్, బారేషావలి, అన్వర్‌బాషా, అన్సర్‌బాషా, పురుషోత్తంనాయుడు, రామకృష్ణమనాయుడు, నూరుబాషా, ఖాధర్‌వలి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రిన్సిపల్‌గా సుబ్రమణ్యం

గూడూరుపల్లె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : మండలం గూడూరుపల్లెలోని మైనారిటీ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్‌గా సుబ్రమణ్యం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆయన కళాశాలలో మాట్లాడుతూ.. చిత్తూరులో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై ఐటీఐ కళాశాలకు వచ్చినట్లు తెలిపారు. ఐటీఐ కళాశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని, విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

ఆర్టీసీ డిపో ప్రారంభించాలని వినతి

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక కేంద్రమైన పుంగనూరులో ఆర్టీసీ డిపోను ప్రారంభించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డికి విన్నవించినట్లు భాజపా పట్టణాధ్యక్షుడు తుంగా కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఉదయం పలమనేరులోని మంత్రి గృహంలో కలసి వినతి పత్రం అందించామన్నారు. పురపాలక కేంద్రంలో డిపో లేనిది ఒక్క పుంగనూరు మాత్రమేనని పేర్కొన్నారు. మంత్రి తండ్రి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే స్వర్గీయ రామకృష్ణారెడ్డి డిపో కోసం కృషి చేసిన విషయాన్ని మంత్రికి గుర్తు చేశామన్నారు. ప్రస్తుతం డిపో ప్రారంభించేందుకు కృషిచేస్తానని మంత్రి తెలిపారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను నుంచి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో రాజాజెట్టి, కుమార్, చెంగమరాజు, గణేష్ ఉన్నట్లు తెలిపారు.

పుంగనూరు

22 వాహనాలు సీజ్

చౌడేపల్లె, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న 22వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన పుంగనూరు- చౌడేపల్లె మార్గంలో అధిక లోడుతో ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ కల్గి, పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడపాలని చోదకులకు సూచించారు.

పరిశుభ్రతను పాటిద్దాం

పుంగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా శ్రమించి పరిశుభ్రతను సాధిద్దామని పురపాలక వైస్‌ఛైర్మన్ అమరేంద్ర అన్నారు. బుధవారం తన వార్డులో పురపాలక సిబ్బంది, స్థానికులతో కలసి శ్రమదానం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా రూపుదిద్దుకోవడానికి ఇదో మంచి అవకాశమని తెలిపారు. చెత్తను సంపదగా మలచుకోవచ్చునే అవగాహన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ప్రతి ఇళ్లు, దుకాణం నుంచి చెత్తను తరలించి సంపదగా మార్చుతున్నట్లు గుర్తించాలని చెప్పారు. మహిళలు ప్రతిరోజు ఇళ్లు, దుకాణాల్లో వెలువడే వ్యర్థాలను తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికుడికి అందించాలన్నారు. దీంతో పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని వెల్లడించారు. శ్రమదానంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సంతలో కూరగాయలను కుప్పలు పెట్టి అమ్ముతున్న దృశ్యం

దశాబ్దాలుగా కూరగాయలు కుప్పల సంత

పెద్దఉప్పరపల్లె (సోమల), న్యూస్‌టుడే : మండలంలోని పెద్దఉప్పరపల్లెలో కొన్ని దశాబ్ధాలుగా ప్రతి శుక్రవారం సంత నిర్వహిస్తున్నారు. ఈ సంతలో రైతులు, వ్యాపారస్థులు తూనికలు లేకుండా కూరగాయాలను కుప్పలు పెట్టి అమ్మడం అనవాయితీ. సంతకు వచ్చే ప్రజలు కుప్పల పెట్టిన కూరగాయాలనే కొనుగోలుకు అసక్తి చూపుతున్నారు.

సభలను విజయవంతం చేయాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన మహాసంకల్ప పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలోని సదుం, కల్లూరులో నిర్వహించే బహిరంగ సభలను విజయవంతం చేయాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో బహిరంగ సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గురు, శుక్ర, శని వారాల్లో సదుం, పులిచెర్ల మండలాల్లో సాగే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అన్ని వర్గాల వారు పాల్గొనాలని కోరారు. జనవరి 4న నియోజకవర్గంలోని పాలమందకు పాదయాత్ర చేరుకుంటుందని తెలిపారు. 5న సదుంలో, 6న కల్లూరులో నిర్వహించే బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజల సమస్యను తెలుసుకోవడానికి జగన్ చేపట్టిన ఈ పాదయాత్రలో క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావాలన్నారు. వైకాపా అనుబంధ సంఘాలనేతలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి జగన్ పాదయాత్రకు సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎన్. రెడ్డెప్ప, నాగభూషణం, ఫక్రుద్దీన్‌షరీఫ్, అమ్ము, రాజేష్, కిజర్, కృపాకర్, రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు

గోకుల్:	హలో
ఎంఎస్ఆర్:	ఒక్క క్షణం
తాజ్‌మహల్:	ఎంసీఏ
వెంకటేశ్వర:	2 కంట్రీస్

మదనపల్లె

ఎఎస్ఆర్:	ఎంసీఏ
సిద్దార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్దార్థ :	టైగర్ జిందగి హై
ఎంఎస్ఆర్:	ప్రాజెక్ట్ 2
రవి:	ఎంసీఏ

సావిత్రీబాయి ఆదర్శనీయురాలు





ఫూలే గొప్పతనాన్ని వివరిస్తున్న ఎస్సై నాగార్జునరెడ్డి, తదితరులు.. విగ్రహానికి నివాళుర్పిస్తున్న నేతలు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : జ్యోతీరావు పూలే సతీమణి సాయిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని స్థానిక ఎస్సై నాగార్జునరెడ్డి చెప్పారు. ఆయన బుధవారం సాయంత్రం బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆమె జయంతి వేడకలకు హాజరయిన ఆయన సావిత్రిబాయి చేసిన కృషిని, సేవలను కొనియాడారు. బీసీ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణస్వామి మాట్లాడుతూ సావిత్రీబాయి భర్త జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడుస్తూ మహిళా జాతి అభివృద్ధికి ఎంతో సేవ చేశారని తెలిపారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ఆమెతోనే ప్రారంభమయినట్లు వెల్లడించారు. ప్రధానోపాధ్యాయురాలు మునికృష్ణకుమారి, నాయకులు లక్ష్మీపతి, సుభాష్, అమరానాయక్ పాల్గొన్నారు.

పుంగనూరు, న్యూస్‌టుడే: బాలికల ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో ఉద్యమించిన సావిత్రీ బాయి పూలే సేవలు శ్లాఘనీయమని ఐక్యవేదిక నేత అద్దాల నాగరాజ అన్నారు. బుధవారం స్థానిక ఇందిరా కూడలిలో జ్యోతీరావుపూలే విగ్రహానికి, సావిత్రీబాయి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల కోసం పాఠశాలను ప్రారంభించడంతో ఆమెపై కొందరు భౌతికదాడులకు, వేధింపులకు పాల్పడినా వెరవక తన లక్ష్యసాధనకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలు రామచంద్రయ్య, జేవీనాగరాజ, మునస్వామి, యశ్వంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలెంపల్లె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం పాలెంపల్లె పంచాయతీ కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా, సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా, కులమతాలకు అతీతంగా సమాజానికి సేవ చేసి మహిళల కోసం పాఠశాలను నడిపిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. సత్యశోదక్ సమాజ్‌ను స్థాపించిన పూలే మహిళలకు, మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని చెప్పారు. ఉపాధ్యాయినీలకు పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయినులు భారతి, పద్మజ, సరిత, సుమిత్ర, షాహీనా, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

చౌడేపల్లె, న్యూస్‌టుడే : కుటుంబ సభ్యులే దొంగతనం చేశాడని నిందలు వేసి అవమానించారని మనస్తాపానికి గురైన వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం మేరకు. . చౌడేపల్లె పంచాయతీ చిన్నకొండా మర్రికి చెందిన గోవిందు కుమారుడు భాస్కర్(37) దొంగతనం చేశాడని స్వంత అన్న రమణ గత గురువారం ఆరోపించారు. ఆ రోజు నుంచి తరచు గ్రామస్థులు పంచాయతీ నిర్వహించారు. రాజనాల బండపై సత్యప్రమాణం చేయడానికి గ్రామస్థులతో కలసి వెళ్లి, తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే నిందితుడు నగలు, నగదు స్వాధీపం చేయకుండా కాలయాపన చేశాడు. దీంతో రమణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వారు ప్రాథమికంగా విచారించి రేపు రమ్మని చెప్పి మంగళవారం ఇంటికి పంపారు. బుధవారం ఉదయం భార్య కృష్ణవేణి దగ్గర రూ.100లు తీసుకుని ఇంటి నుంచి వెళ్లిన భాస్కర్ చౌడేపల్లె నుంచి చెడుగుట్లపల్లెకు వెళ్లే మార్గంలోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు చెడు అలవాట్లుకు లోనై భార్యపిల్లలను పట్టించుకోవడం మానేశాడు. అతని భార్య కృష్ణవేణి చౌడేపల్లెలోని ఓ హోటల్‌లో పనిచేస్తూ పిల్లలను పోషిస్తోంది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ఆసుపత్రికి తరలించినట్లు ఎఎస్ఐ సహదేవరెడ్డి తెలిపారు.

గ్యార్మీ పర్వదిన ప్రార్థనలు

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక పరిధి కుమ్మరవీధిలోని అహలే సున్నితుల్లా జమాతె మదీన మసీదు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్యార్మీ పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. దర్గాను అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

సదుం, న్యూస్‌టుడే: మండలంలో వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. 79-ఏచింతమాకులపల్లె గ్రామ సరిహద్దులో వైకాపా జెండాను ఆవిష్కరించిన అనంతరం ఊటుపల్లె క్రాస్, మిట్టపల్లె, పెద్దూరు, చెరువుముందరపల్లె, కంభంవారిపల్లె, రెడ్డివారిపల్లె తదితర ప్రాంతాల్లో పతాకాన్ని ఎగురవేస్తారని చెప్పారు. శుక్రవారం మద్యాహ్నం రెండు గంటలకు సదుంకు చేరుకుని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులతో నిర్మించిన బస్టాండును ప్రారంభించి బహిరంగ సభలో ప్రసంగిస్తారని వెల్లడించారు. వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు తోరణాలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు.



సదుంలో వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న బస్టాండు సముదాయం

ఆటోల దెబ్బకు ఆర్టీసీ విలవిల

సోమల, న్యూస్‌టుడే : మండలంలోని సోమల- నంజంపేట పెద్ద ఉప్పరపల్లె, చౌడేపల్లె, నంజంపేట- గట్టువారిపల్లె, నంజంపేట-పొదలకుంటపల్లె, సోమల-సదుం, సోమల- కందూరు, సోమల-చౌడేపల్లె మార్గాల్లో అధికసంఖ్యలో ఆటోలు ప్రయాణికులు తరలిస్తున్నాయి. దీంతో ఆర్టీసీకి ఆదాయంతగ్గిపోవడంతో అధికారులు పలు సర్వీసులు రద్దుచేశారు. సోమల- పెద్దఉప్పరపల్లె మార్గంలో విద్యార్థులు బస్సుల్లో ప్రయాణిస్తుండగా ప్రజలు మాత్రం ఆటోలు అశ్రయిస్తున్నారు. బస్సులు తప్పితే విద్యార్థులు ఆటోలో ప్రమాదమంచున బడికెళ్లాల్సి వస్తోంది. పుంగనూరు నుంచి రాత్రి 8.30గంటలకు బయలుదేరి పెద్ద ఉప్పరపల్లెలో నైట్‌హాల్ట్ ఉండే ఏళ్లనాటి సర్వీసును కూడా ఆర్టీసీ అధికారులు రద్దుచేశారు. రాత్రివేళలో గమ్యంచేరాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. పలు సర్వీసులను ఎక్స్‌ప్రెస్‌లు మార్చడంతో విద్యార్థులకు సకాలంలో పాఠశాలకు చేరుకోలేక పోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆటోలు నియంత్రించి బస్సు సర్వీసులు కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మెరుగైన బోధనతో సత్ఫలితాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : మెరుగైన విద్యాబోధనతో సత్ఫలితాలు సాధించవచ్చని జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల అధికారి ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లల మానసిక స్థితిని బట్టి పాఠ్యాంశాలు బోధించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. తక్కువ స్థాయి గ్రేడులో ఉన్న పిల్లలను పైస్థాయికి ఎలా తీసుకువెళ్లాలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆంగ్లం, గణితం సబ్జెక్టులకు సంబంధించి ఆరు మండలాలకు చెందిన 155 మంది ఉపాధ్యాయులు హాజరయినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ పీవీ.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, డీఎల్‌ఎంటీ రఘునాథ్, విషయ నిపుణులు నరసింహులు, మునిరాజ, మనోహర్, దామోదరం, సీఆర్పీలు అబ్దుల్ లతీఫ్, మీనాక్షీ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కమిషనరు లోకేశ్వరవర్మకు వినతిపత్రం అందిస్తున్న దస్తావేజు లేఖరులు

నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో దస్తావేజులు తయారు చేసే విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని స్థానిక దస్తావేజు లేఖరులు కోరారు. ముఖ్యమంత్రి చేసుకున్న వినతిని బుధవారం పురపాలక కమిషనరు లోకేశ్వరవర్మకు అందించారు. ఆన్‌లైన్ విధానంతో తాము జీవనోపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, తమ లైసెన్సులను పునరుద్ధరించాలని కోరారు. దస్తావేజు లేఖరులు త్యాగరాజు, జగదీశ్వరరావు, చంద్రమోహన్, రామ్మూర్తి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డెంగీతో అప్రమత్తంగా ఉండాలి

చదళ్ల (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : చలికాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రన్న సంచార వైద్యాధికారి ప్రవీణ్ ఆనంద్ తెలిపారు. బుధవారం చదళ్ల, గూడూరుపల్లె గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేసుకోవాలన్నారు. డెంగీ ప్రాణాంతకమైయ్యిందని, చికిత్సతో నయమవుతుందన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, మధుమేహం, రక్తపోటు, చిరువ్యాధులతో బాధపడే మొత్తం 120మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



అదుపుతప్పి గోడలోకి దూసుకెళ్లిన కంటైనర్

పూతలపట్టు

నేడు వైకాపా కార్యకర్తల సమావేశం

పూతలపట్టు, న్యూస్‌టుడే: పూతలపట్టు మండల వైకాపా కార్యకర్తల సమావేశం గురువారం సంజీవనాయునిపల్లెలో జరగనుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నట్లు ఆయన వివరించారు.

తప్పిన ముప్పు!

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బెంగళూరు, చెన్నై 69వ జాతీయ రహదారిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న గోడలోకి కంటైనరు అదుపు తప్పి దూసుకెళ్లిన సంఘటన బుధవారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బెంగళూరు నుంచి చిత్తూరు వైపునకు వెళుతున్న కంటైనరు రహదారి పక్కన ఉన్న ప్రహరీ గోడలోకి దూసుకెళ్లి ఆగింది. మరో రెండు అడుగులు ముందుకు వెళ్లి ఉంటే విద్యుత్తు స్తంభాన్ని ఢీకొనేది. ఈ సంఘటనతో కళాశాల ముందుఉన్న దుకాణదారులు ఉలిక్కిపడ్డారు. వాహనాన్ని క్రేన్ సాయంతో వెలికి తీశారు. ఈ విషయమై తమకు ఎటువంటి సమాచారమూ అందలేదని పోలీసులు తెలిపారు.



అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు

క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కాశిరాళ్ల (యాదమరి), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడలపై చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకోవాలని కె.గొల్లపల్లె ప్రధానోపాధ్యాయుడు రమేష్ చెప్పారు. ఇటీవల పూతలపట్టు జోనల్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను... బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలవడంపై హర్షం వ్యక్తం చేశారు. జట్టు సభ్యులు దివ్య, ప్రీతి, వాణి, భూమిక, బేబి, లక్ష్మీ, చంద్రిక, నందిని, వైష్ణవి, ఇకిత, గాయత్రిని అభినందించారు. హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించిన హరదీప్, డిస్క్‌త్రోలో తాండవకుమార్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లక్ష్మీ, వంశీ, నితిన్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో ఈనాడు

తవణంపల్లి;**ఉదయం:** 5.00-5.30 - సుప్రభాతసేవ, అలంకారం;5.30-7.00 - దర్శనం;7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం;9.00-10.00 - అభిషేకం;10.00-11.30 - దర్శనం;11.30-12.00 - ఆకుపూజ;**మధ్యాహ్నం:**12.00-12.30 - వడమాలసేవ, నైవేద్యం;12.30-1.15 - దర్శనం;1.15-1.45 - విరామం;1.45-3.30 - దర్శనం;3.30-4.00 - సహస్ర నామార్చన;**సాయంత్రం:**4.00-5.00 - దర్శనం;5.00-5.30 - ఆకుపూజ;5.30-7.00 - దర్శనం; **రాత్రి:**7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం.

-న్యూస్‌టుడే, తవణంపల్లె

ఆటో, ద్విచక్రవాహనం ఢీ

ఇద్దరికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బంగారుపాళ్యం, అరగొండ రహదారిలోని వజ్రాలపురం బోయకొండ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు... కర్ణాటక రాష్ట్రం ముళబాగల్‌కు చెందిన హరి(32), గోపి(40) అరగొండలోని స్నేహితుడి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈ సమయంలో అరగొండ వైపు నుంచి బంగారుపాళ్యానికి వస్తున్న ఆటో, వీరి ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హరి, గోపి తీవ్రగాయాలపాలయ్యారు. వీరికి బంగారుపాళ్యం వైద్యవిధాన పరిషత్తు ఆస్పత్రిలో ప్రథమచికిత్స నిర్వహించారు. ఆ తర్వాత ముళబాగల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ విషయమై తమకు సమాచారం అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హరి

గుప్పెడు గుండె.. సమస్యలే నిండా..

- వెతల వలయంలో సామాన్యుడు
- పట్టించుకోని అధికారులు

గోడ గోడు.. తీర్చాలి చూడు...

తగ్గువారిపల్లె: మండలంలోని తగ్గువారిపల్లె పంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన కల్వర్టుకు గోడను నిర్మించలేదు. వాహనదారుల ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. పంచాయతీరాజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

-రాజు, సాయినగర్

హామీ: కల్వర్టుపై గోడ నిర్మాణానికి అంచనాలు వేసి జిల్లా అధికారులకు నివేదికలు పంపుతాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మించి సమస్య పరిష్కరిస్తాం. **-దయానంద్, ఎంపీడీవో**



మీరూ స్పందించండి

గ్రామీణ ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వాటిని పరిష్కరించడంలో అధికారులు అలసత్వం చూపడంతో 'ఈనాడు-వాట్సాప్' ద్వారా సమస్యలను ఆహ్వానించగా పలువురు స్పందించారు. సమస్యలను ఫొటోలతో సహా అందించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలివీ.

-న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

వాట్సప్ నంబరు: 8008574603



పరుగు మరిచిన మురుగు!

కొదలమడుగు: మండలంలోని కొదలమడుగులో నీటి వసతి కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టె చుట్టూ మురుగు పేరుకొని పోయింది. అపరిశుభ్రత నెలకొని దుర్గంధభరితంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నీటి తొట్టె వద్ద మురుగును తొలగించి సమస్య పరిష్కరించాలి.

-గోపాల్, కొదలమడుగు

హామీ: నీటి తొట్టె వద్ద మురుగునీరు పేరుకున్న విషయం ఇంతకు ముందు మా దృష్టికి రాలేదు. పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

-శ్రీధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఒడిసి పట్టకుండా.. విడిచిపెడుతున్నారు

కీరమంద: మండలంలోని కీరమందలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలు పాడైపోయాయి. ఈ క్రమంలో తాగునీరు సరఫరా సమయాల్లో నీటి కుళాయిల నుంచి నీరు వృథా అవుతోంది. అధికారులు స్పందించాలి.

-రాఘువేంద్ర, కీరమంద

హామీ: గ్రామంలో తాగునీటి కుళాయిలు పాడైన సమాచారం మా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి కుళాయిలను సరిచేస్తాం. నీటి వృథా అరికట్టాలని సంబంధిత గ్రామకార్యదర్శికి తెలియచేస్తాం.

-శ్రీధర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ





పొద.. ఆపద!

బోడబండ్ల: మండలంలోని 170 గొల్లపల్లె, బోడబండ్ల మార్గం మధ్యలోని బంగినిమిట్ట సమీపంలో రహదారి అంచున ఉన్న లోయ చెట్ల పొదలతో నిండి ఉంది. వాహనదారులు అదుపుతప్పినా, ఆదమరిచి పక్కకు వెళ్లినా లోయలో పడాల్సిందే. ఈ మార్గంలో నిత్యం పొన్నేడుపల్లె, డేగలబండ, జంబునేరుడుపల్లె, బంగినిమిట్ట, చంద్రశేఖరపురం తదితర గ్రామస్థులు కార్లలో, ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగిస్తున్నారు.

-రాజేష్, డేగలబండ

హామీ: 170 గొల్లపల్లి, బోడబండ్ల మార్గంలోని బంగినిమిట్ట సమీపంలో రహదారి అంచున ఉన్న లోయను పరిశీలిస్తాం. రక్షణ గోడ నిర్మాణానికి అంచనాలు వేసి జిల్లా అధికారులకు నివేదిక పంపుతాం. నిధులు మంజూరైన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

-దయానంద్, ఎంపీడీవో



ఐరాల బాలికల వసతిగృహంలో కేక్ కోస్తున్న ఎస్సై శివశంకర్

వసతిగృహంలో వేడుకలు

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని ఐరాల బాలికల వసతిగృహంలో మంగళవారం రాత్రి విద్యార్థులతో కలసి స్థానిక పోలీసులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐరాల ఎస్సై శివశంకర్, సిబ్బందితో కలసి వసతిగృహంలోని విద్యార్థినుల మధ్య కేక్ కోశారు. అనంతరం విద్యార్థినులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు వసతిగృహాల్లోని విద్యార్థులతో కలసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.



ఒక ద్విచక్రవాహనంపై ఆరుగురు ప్రయాణిస్తున్న దృశ్యం

ద్విచక్రవాహనమా.. పుష్పక విమానమా..!



శిరస్త్రాణం లేదు. పైగా ఒకే ద్విచక్రవాహనంపై ఆరుగురు. అందులోనూ అయిదుగురు పిల్లలు. ఇందులో ఇద్దరు చిన్నారులు. మరో విషయం అది జాతీయరహదారి. అనుకోని ఘటన జరిగితే?... ఇవేమీ పట్టించుకోకుండా వీరు ఇదిగో ఇలా... చిత్తూరు...బంగారుపాళ్యం 69 రహదారిలో ప్రయాణిస్తుండగా 'న్యూస్‌టుడే' కంటికి చిక్కిన చిత్రమిది.

-న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో విద్యాబోధన

యాదమరి, న్యూస్‌టుడే: ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో విద్యాబోధన చేయాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఋషేంద్రబాబు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం యాదమరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1984 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పద్మారెడ్డి, రెడ్డప్పపిళ్లై, కనకాచారి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శివప్రసాద్, మదన్‌మోహన్‌రెడ్డి, అమరనాథరెడ్డి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. బుడితిరెడ్డిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి శారద, ప్రధానోపాధ్యాయురాలు జమునారాణి పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలేను ప్రతి ఉపాధ్యాయురాలు ఆదర్శంగా తీసుకోవాలని ఎం.పైపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మీ సూచించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎం.పైపల్లె సీఆర్‌సీ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.



మహిళా ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న పూర్వవిద్యార్థులు పద్మారెడ్డి తదితరులు

మంచిమాట



'నేను సముద్రాన్నే ఆపోసన పడతాను', 'నేను సంకల్పిస్తే కొండలే పిండి అవుతాయి' అని కార్యశూరులు అంటారు. అలాంటి విశ్వాసం, శ్రమతో మీరు గమ్యాన్ని తప్పక చేరుతారు.

-స్వామి వివేకానంద

పూతలపట్టు

పేదల సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం



దాసరాపల్లెలో పిడుదుల నివారణ మందు పిచికారి చేస్తున్న ప్రజాప్రతినిధులు

దాసరాపల్లె (యాదమరి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దాసరాపల్లె గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్య పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం పశువైద్య శిబిరం ప్రారంభించారు. మూగజీవాలకు కాసేపు పిడుదుల నివారణ మందును పిచికారి చేశారు. గ్రామసభలో పలువురు పింఛన్ల కోసం అధికారులు, నేతలను నిలదీశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జడ్పీ సీఈవో తుకారాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి, సర్పంచి ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. మాధవరంలో జరిగిన గ్రామసభలో 94 వినతులు అందాయి.

బంగారుపాళ్యంలో..

నల్లగాంపల్లె(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. నల్లగాంపల్లెలో బుధవారం సాయంత్రం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుచిత్ర పిలుపునిచ్చారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం చంద్రన్న కానుకలు అందిస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు కళావతి వివరించారు. కల్లూరుపల్లె, కాటప్పగారిపల్లె, బోడబండ్ల, తిమ్మోజపల్లెలోనూ గ్రామసభలు జరిగాయి. మండల జన్మభూమి ప్రత్యేక అధికారి నవీన్‌కుమార్, తహసీల్దారు మురళి, ఎంపీడీవో దయానంద్, సర్పంచులు హేమలత, భువనేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత పాల్గొన్నారు.



నల్లగాంపల్లెలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎంపీపీ సుచిత్ర, జడ్పీటీసీ సభ్యురాలు కళావతి

తవణంపల్లెలో...

కట్టకిందపల్లె (తవణంపల్లె), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. గోవిందరెడ్డిపల్లె, కట్టకిందపల్లె, మాధవరం, మల్లకుంట పంచాయతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఎంపీపీ సరళకుమారి వివరించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభిస్తోందని జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి అన్నారు. కట్టకిందపల్లె పంచాయతీలో అర్హులకు రేషన్‌కార్డులు ఎందుకు ఇవ్వడం లేదని స్థానికులు కొందరు అధికారులను ప్రశ్నించారు. అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్ తహసీల్దార్‌ను కోరారు. మండల ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, తెదేపా మండలాధ్యక్షుడు వేణుగోపాలనాయుడు, అర్ధగిరి ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

ఐరాలలో...

ఐరాల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పండుగ వాతావరణంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహించాలని నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ సోమశేఖర్ వెల్లడించారు. బుధవారం మండలంలోని చిగరపల్లె, బొమ్మసముద్రం, 45-కొత్తపల్లె గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మసముద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు, రుణమాఫీ పత్రాలు అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మురళీధరమూర్తి, జడ్పీటీసీ సభ్యురాలు ముల్లగూరి లత, ఎంపీపీ శాంతమ్మ, జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి హరిబాబునాయుడు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంపీడీవో సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

పూతలపట్టులో...

పాటూరు(పూతలపట్టు), న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ సభ్యురాలు వనజ అన్నారు. బుధవారం తలపులనేనివారిపల్లె, తలపులపల్లె, గాండ్లపల్లెలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా... ప్రజలు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. సంక్రాంతికి ముందే గ్రామాల్లో పండుగలు జరుగుతున్నాయి. అవి జన్మభూమి-మా ఊరు సంబరాలు అని ఎంపీపీ వీణ అన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి యుగంధర్, ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్నబీమా బాండ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు

పాదయాత్రకు తరలిరావాలి

వైఎస్‌గేటు (ఐరాల), న్యూస్‌టుడే: పూతలపట్టు నియోజకవర్గంలో ఈ నెల 7, 8వ తేదీల్లో జరిగే వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. వైఎస్‌గేటులో బుధవారం మండల వైకాపా నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల వైకాపా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో...

పాలేరు(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: పాలేరులో బుధవారం సాయంత్రం జరిగిన వైకాపా కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడారు. పాదయాత్ర ఈనెల 7వ తేదీ సాయంత్రం ఐరాల మండలంలోని గుండ్లపల్లెకు చేరుకుంటుందని వివరించారు. అక్కడి నుంచి పాటూరు చేరుకొని ఆ రాత్రి అక్కడే జగన్ బస చేస్తారని తెలిపారు. 8న పాటూరు నుంచి తలపల్లె, రంగంపేట క్రాస్, పూతలపట్టు చేరుకుంటారని వివరించారు. పూతలపట్టులో సాయంత్రం మూడుగంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కుమార్‌రాజా, వైకాపా మండల కన్వీనరు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు



ఐరాల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

పంచాయతీ ఆధ్వర్యంలో వసూలు

ఐరాల, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనార్థం వచ్చే వాహనాదారుల నుంచి పార్కింగ్ రుసుం.. పంచాయతీ, ఆలయం వారు సంయుక్తంగా రెండు రోజులుగా వసూలు చేస్తున్నట్లు కాణిపాకం పంచాయతీ ఈవో కుసుమకుమారి తెలిపారు. ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... పార్కింగ్ రుసుం వసూలుకు సంబంధించి కేసులు హైకోర్టులో నడుస్తున్న నేపథ్యంలో... కోర్టు తీర్పు వచ్చేంత వరకు పార్కింగ్ రుసుం వసూలు పంచాయతీ, ఆలయం వారు సంయుక్తంగా చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నట్లు ఆమె వివరించారు.



కాణిపాకం; ఉదయం: 4.00-4.15 - సుప్రభాత సేవ;4.15-4.30 - గోపూజ;4.30-5.00 - బిందుతీర్థ అభిషేకం;5.00-5.30 - నిజరూప దర్శనం;5.30-6.00 - పంచామృతాభిషేకం;6.00-7.00 - సర్వదర్శనం;7.00-7.30 - నిజరూప దర్శనం;7.30-8.00 - క్షీరాభిషేకం;8.00-8.30 - సర్వదర్శనం;8.30-9.00 - నిజరూప దర్శనం;9.00-10.00 - పంచామృతాభిషేకం;10.00-10.30 - సర్వదర్శనం;10.30-11.00 - నిజరూప దర్శనం;11.00-12.00 - అభిషేకం; **మధ్యాహ్నం:** 12.00-4.30 - సర్వదర్శనం; **సాయంత్రం:** 4.30-5.00 - నిజరూప దర్శనం;5.00-5.15 - ప్రమాణాలు;5.15-5.45 - ఆలయ శుద్ధి;5.45-6.15 - క్షీరాభిషేకం;6.15-6.30 - మహాహారతి; **రాత్రి:** 6.30-9.30 - సర్వదర్శనం; 9.30-10.00 - ఏకాంతసేవ; అన్వేటి మండపంలో ఉదయం 7.00- సాయంత్రం 6.00 వరకు అష్టోత్తర శతనామార్చన; 9.30-10.30 - గణపతి హోమం; 11.00-12.00 - గణపతి హోమం; 11.30-12.30 - కల్యాణోత్సవం; రాత్రి 7.00-7.30 - ఊంజల్‌సేవ.

-న్యూస్‌టుడే, కాణిపాకం



ధ్రువపత్రాలు, జ్ఞాపిక చూపుతున్న విద్యార్థులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మంగళపల్లె(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని మంగళపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత చెప్పారు. ఈనెల 2వ తేదీన అరగొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూతలపట్టు జోనల్ స్థాయిలో జరిగిన సీనియర్ బాలికల విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. షాట్‌పుట్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి పతకాన్ని సొంతం చేసుకున్నారని చెప్పారు. విజేతలైన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిళ్లారప్ప, సుబ్రహ్మణ్యం, మోహన్‌రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు

రాఘవా: 2 కంట్రీస్

విజయలక్ష్మీ: జుమాంజీ-2 (ఇ)

గురునాథ: హలో

ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ

చాణక్య: ప్రాజెక్టు 2 (ఇ)

దేవి: ఒక్క క్షణం

ఆనందా: వెలైకారన్ (త)

వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

కాణిపాకం

వినాయక: హలో

బంగారుపాళ్యం

వినాయక మహల్: 2కంట్రీస్

సత్యవేదు



ఇరుగుళం: ఎమ్మెల్యేకి వినతులు ఇస్తున్న గ్రామస్థులు

అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం

ఎమ్మెల్యే తలారి ఆదిత్య



గుంటిపేడు: మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు

సత్యవేదు, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తలారి ఆదిత్య పేర్కొన్నారు. ఇరుగుళం, మల్లవారిపాళెం, కొల్లడం గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి మాఊరు సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాల లింక్‌రోడ్ల నిర్మాణానికి రూ.39 కోట్లు మంజూరు చేయించామన్నారు. గత ఏడాదిలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు వెచ్చించామన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సహకారంతో మరో రూ.16 కోట్లు అనుసంధారోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తెదేపా ప్రభుత్వంలో పార్టీల కతీతంగా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మంజూరైన గృహాల నిర్మాణం త్వరితగతిన చేపడితేనే నూతన గృహాలు మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వినతులు స్వీకరించారు.

● తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఇరుగుళం మహిళలు కోరారు. ఈ గ్రామానికి రెండు బస్సులు తిప్పాలని డీఎం సురేష్‌బాబును ఎమ్మెల్యే ఆదేశించారు. జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు సుందరరామిరెడ్డి, ఎంపీపీ మస్తాన్, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ, నియోజకర్గ ప్రత్యేక అధికారి బాలకిశోర్, గ్రామీణ నీటిసరఫరా తిరుపతి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సత్యవేడు పార్ట్1 ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్, ఏపీవో మాధవి, సీడీపీవో శోభారాణి, ఎస్సై మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కారూరు: లబ్ధిదారులకు బీమా పత్రాలను పంపిణీ చేస్తున్న ఉపాధి పథకం పీడీ కూర్మనాథ్

ప్రభుత్వ పథకాల అమలులో తెదేపా ఆదర్శం

గుంటిపేడు (కేవీబీపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమలులో దేశంలోని అన్ని పార్టీలకే తెదేపా ఆదర్శంగా నిలుస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్ పేర్కొన్నారు. 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో భాగంగా బుధవారం కేవీబీపురం మండలంలోని అంజూరు, గుంటిపేడు, సూరమాల పంచాయతీలలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామసభలను నిర్వహించి ప్రభుత్వం సాధించిన ప్రగతి, అమలు చేస్తున్న పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు సభల్లో ప్రజలకు వివరించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, వైస్ఎంపీపీ కిరణ్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యురాలు వాణి, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ సతీష్ పాల్గొన్నారు.

రెండేళ్లగా ఆన్‌లైన్లోనే పింఛన్లా..!

పులికుంద్రం(పిచ్చాటూరు), న్యూస్‌టుడే: పింఛన్లు అందక ఇబ్బందులు పడుతున్నామని.. రెండేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులేమో ఆన్‌లైన్లో పేరు ఉంది.. అంటూ పంపుతున్నారని.. ఆన్‌లైన్లోనే పింఛన్లు ఉంటే మాకెప్పుడు అందుతాయని పులికుంద్రంలోని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. బుధవారం మండలంలోని పులికుంద్రం, అప్పలరాజుకండ్రిగ, కారూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులికుంద్రంలోని పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని.. ప్రధాన రోడ్డు నుంచి ఉన్నత పాఠశాల వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరారు. పలు సమస్యలపై అర్జీలు అందించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కూర్మనాథ్, మండల ప్రత్యేకాధికారి ధనంజయులు, తహసీల్దారు కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఉషాసుందరి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్నకానుకలను పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి

'జన్మభూమి'తో ప్రజల వద్దకే పాలన

కడూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: మండలంలోని కడూరు, నెలటూరు, అరుదూరు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మా ఊరును నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జన్మభూమి-మా ఊరు నోడల్‌ధికారి, పరిశ్రమలశాఖ జీఎం బాలకిషోర్, మండలప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడారు. పక్కాఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటిపట్టాల కోసం అత్యధికంగా ప్రజలు అధికారులకు అర్జీలను సమర్పించారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, తహసీల్దారు నాగయ్య, వెలుగు ఏపీఎం జ్యోతి, తెదేపా నాయకులు యుగంధర్‌రెడ్డి, రమేష్, కోఆప్షన్‌సభ్యులు అజీజ్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిష్కార దిశగా సమాధానం ఇవ్వండి

తుంబూరు(నారాయణవనం), న్యూస్‌టుడే: గ్రామసభలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు పరిష్కార దిశగా అధికారులు సమాధానం ఇవ్వాలని ఎంపీపీ భక్తవత్సలం అన్నారు. మండలంలోని తుంబూరు, నైనారుకండ్రిగలలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు గిరిబాబు మాట్లాడారు. భూసమస్యలపరిష్కారం, బియ్యం కార్డులు, పింఛన్లు, పక్కాగృహాల కోసం ప్రజలు వినతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచి పరందామయ్య, ఎంపీడీవో గంగాభవాని, తహసీల్దారు ఇంద్రసేనా, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భక్తవత్సలం

'బిల్లులు రాకుంటే నేనే ఇస్తా'

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని బీరకుప్పం, కడివేడు పంచాయతీల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలు బుధవారం నిర్వహించారు. బీరకుప్పంలో ప్రజల హాజరు అత్యల్పంగా ఉండటంతో సమావేశ ప్రాంగణం ఖాళీగా మారింది. గడిచిన జన్మభూమి కార్యక్రమ అర్జీలకు పరిష్కారం చూపాలని వైకాపా మండల కన్వీనర్ అపరంజి రాజు అధికారులకు కోరారు. అనంతరం కడివేడులో కార్యక్రమం గందరగోళంగా జరిగింది. ఎమ్మెల్యే ఆదిత్య సాయంత్రం 4.20 గంటలకు వచ్చారు. ఆపై జరిగిన కార్యక్రమంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని తప్పనిసరిగా కట్టుకోవాలని ఎమ్మెల్యే ఆదిత్య సూచించగా.. మహిళలు నిరసన వ్యక్తం చేశారు. తాము మరుగుదొడ్లను నిర్మించుకుని నెల రోజులు పూర్తయినా బిల్లులు రాలేదని ఆగ్రహించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నెలరోజుల్లో తప్పనిసరిగా బిల్లులు అందిస్తామని.. అధికారులు ఇవ్వకుంటే తానే డబ్బును ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కడివేడు దళితవాడలో తాగునీరు కలుషితమై వస్తోందని గ్రామస్థులు ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. ఆగ్రహించిన ఎమ్మెల్యే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అంజేరయ్యను ప్రశ్నించిన రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టును భర్తీచేయాలని గ్రామస్థులు కోరారు. అంతకుమునుపు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారుల ఎంపికకు సర్పంచి రూ.5 వేలు డిమాండ్ చేస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దళితవాడలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలను ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో డ్వామా పీడీ కూర్మానాథ్, జడ్పీటీసీ సభ్యురాలు సుజాత, ఎంపీపీ కల్పన, ఎంపీడీవో ఖలీల్‌సాహెబ్, తహసీల్దారు శ్రీనివాసులు, సర్పంచిలు లక్ష్మి, పళణి పాల్గొన్నారు.



కడివేడులో ఎమ్మెల్యే ఆదిత్యను ప్రశ్నిస్తున్న మహిళలు

పల్లమాలలో జన్మభూమికి అంతరాయం

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని పార్లపల్లి, కొత్తపాళెం, పల్లమాల గ్రామాల్లో బుధవారం జన్మభూమిని ఎంపీడీవో నరసింహమూర్తి నిర్వహించారు. పల్లమాలలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు సభను అడ్డుకున్నారు. గత జన్మభూమిలో సమస్యలను పరిష్కరించలేదని నిలదీశారు. తెదేపా, వైకాపా నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు కలుగజేసుకుని సభను సజావుగా జరిపించారు. అనంతరం ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు సమస్యలపై వినతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, రాష్ట్ర మేదర సంఘం ఛైర్మన్ సుందరయ్య, తెదేపా మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, తెదేపా నాయకులు సముద్రాల సుధాకర్‌నాయుడు, వీరరాఘవులు, మధునాయుడు, ఇన్‌ఛార్జి తహసీల్దారు విజయసింహారెడ్డి, వైద్యాధికారిణి పల్లవి, వ్యవసాయాధికారి సుబ్బారావు, సర్పంచులు గిరిధర్, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.



పార్లపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పశువైద్య శిబిరం

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని బీరకుప్పం, కడివేడు గ్రామాల్లో పశువైద్య సిబ్బంది బుధవారం వైద్యశిబిరాలను నిర్వహించారు. 244 పశువులకు మందులను అందించడంతో పాటు 220 గొర్రెలు, 109 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో ఏడీ వెంకటయ్య, పశువైద్యాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం మార్కెటింగ్ కమిటీ వైస్‌ఛైర్మన్‌గా పవన్

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నాగలాపురం మార్కెటింగ్ కమిటీ వైస్‌ఛైర్మన్‌గా వరదయ్యపాళెంనకు చెందిన శ్రీరామనేని పవన్‌కుమార్ ఎంపికయ్యారు. ఈయన ప్రస్తుతం జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



పవన్‌కుమార్

బ్యాడ్మింటన్ విజేత అయ్యప్ప జట్టు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌పోటీల్లో అయ్యప్ప జట్టు, నవాబు జట్లు విజయం సాధించాయి. వరదయ్యపాళెంలోని పోలీస్‌క్వార్టర్స్ ఆవరణంలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అయ్యప్ప, పండు జట్టు, నవాబు జట్టు తొలిస్థానంలో నిలిచి విజయం సాధించారు. విజేత జట్లకు నగదు బహుమతిని అందించారు. ఈ పోటీల్లో నిర్వాహకులు కులశేఖర్, గోపాల్, రాజు,ఉదయ్, దిలీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన జట్టునకు బహుమతిని అందిస్తున్న నిర్వాహకులు



సత్యవేడు

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం

సత్యవేడు,న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాలమానం, దైనందినిలను మండల విద్యాశాఖ అధికారి రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, రాజేష్‌కుమార్, చంద్రశేఖర్, మునిమోహన్, సుబ్రమణ్యం, వెంటేశులు, గోకులచెంగయ్య, గోకులక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారిని సన్మానించారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: పురుషులతో సమానంగా మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జీవిత పోరాటపటిమ నేటితరానికి ఆదర్శప్రాయమని ఎంపీపీ పన్నెం జీవమ్మ తెలిపారు. సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని వరదయ్యపాళెంలోని అమ్మాభగవాన్‌సేవా ట్రస్టు కోచింగ్ కేంద్రంలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రస్టు ప్రతినిధి సునీల్‌దాసాజీ మాట్లాడుతూ సాంఘికదురాచారాలు రాజ్యమేలుతున్న నాటి కాలంలో లింగవివక్షను రూపుమాపేందుకు ఆమె చేసిన పోరాటానికి నాటి ఆధిపత్యవర్గాలు తలవంచకతప్పలేదని, అలాంటి స్ఫూర్తిని మహిళలు ఆదర్శంగా తీసుకొని, మహిళాభివృద్ధికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు బొప్పన వెంకటక్రిష్ణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు హరిగోపాల్‌రెడ్డి, జేఏసీ నాయకులు పూడిశ్రీనువాసులు, చిన్నయ్య, ఆనంద్,


మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ జేఏసీ నాయకులు


మహాబలిపురం సముద్రపు ఒడ్డున ఇసుకతో రూపొందించిన సావిత్రిబాయి పూలే అక్షరాల చెంత ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లవుని కోటలో..

నాగలాపురం, న్యూస్‌టుడే: పల్లవ రాజులచే నిర్మితమైన మహాబలిపురంలో మండలంలోని ఎస్ఎస్‌పురం విద్యార్థులు బుధవారం విజ్ఞానయాత్రలో పాల్గొన్నారు. వెళ్లామా.. వచ్చామా అన్న రీతిలో కాకుండా సముద్రపు ఒడ్డున ఇసుకతో అక్షరాలను రూపొందిస్తూ సావిత్రిబాయి పూలే పేరును ముస్తాబుచేసి పువ్వులతో అలంకరించారు. అనంతరం అక్కడే సమావేశం ఏర్పాటుచేసుకుని విద్యార్థులతో పాటు వీక్షకులకు తొలి మహిళా ఉపాధ్యాయిని ఔన్నత్యాన్ని ఉపాధ్యాయులు విశదీకరించారు. 60 మంది విద్యార్థులతో కూడిన ఈ బృందం మహాబలిపురంతో పాటు చెన్నైలోని వండలూర్ జంతుప్రదర్శనశాల, విజ్ఞాన కేంద్రాలు, పురావస్తుశాల, మెరీనా ఒడ్డును తిలకించి రాత్రి ఇంటికి తిరుగుపయనమయ్యారు. వీరితో ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్, సుధాకరరాజు, నిర్మల, మోక్షదాయని, ఉదయచంద్రికలు విజ్ఞానయాత్రలో ఉన్నారు.

కోవనూరు (కేవీబీపురం), న్యూస్‌టుడే: మండలంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కోవనూరు ఉన్నత పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయినులను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌బాబు సన్మానించారు. అంతకముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు చంగల్రాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శనీయురాలని ప్రధానోపాధ్యాయిని విజయకుమారి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం పూలే చేసిన సేవలగురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు గౌరి, పద్మావతి, ఉమాదేవి, శిరోమణి, చెంగాళమ్మ, సౌదామిని, జయమ్మ, మంజుల, సృజన తదితరులు పాల్గొన్నారు.


కోవనూరు: మహిళా ఉపాధ్యాయులు, సావిత్రిబాయి పూలే వేషధారణలోని బాలికను సన్మానించిన దృశ్యం

ఉపాధ్యాయుల్లో చైతన్యం తీసుకురావాలి

నారాయణవనం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడుతున్న సంఘాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అంకితభావంతో పనిచేసేలా ఉపాధ్యాయుల్లో చైతన్యం తీసుకురావాలని ఎంపీపీ భక్తవత్సలం అన్నారు. నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఎస్టీయూ కాలమానపట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండలశాఖ నాయకులు పార్థసారధినాయుడు, వెంకట్రాయశెట్టి, దొరైమురుగన్, కటారిమోహన్, దేవరాజులు, నాగేంద్రప్రసాద్, జయప్రకాష్, శ్రీనివాసులు, కుమారి, ఉషారాణి, పుష్ప, తులసి, భారతి, వరలక్ష్మి, భానుమతి, కలైవాణి, శ్యామల, గీత, కస్తూరి, సోమశేఖర్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు రాజమ్మ, వైకాపా మండల కన్వీనర్ సొరకాయలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయమై పార్లమెంట్‌లో చర్చించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి మాతయ్య ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోపి మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి.. 1500 రోజులు అవుతున్నా చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. మందకృష్ణమాదిగను అరెస్టు చేయడం దారుణమని.. ఉపవాస దీక్షలు ప్రారంభించిన గంటలోనే తెలంగాణా ప్రభుత్వం అరెస్టు చేయడం మాదిగల ఉద్యమాన్ని అణగదొక్కడానికేనని వాపోయారు. వర్గీకరణ చేపడితే సుమారు 52 కులాల వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాలమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకుని అభ్యున్నతి సాధించండి

నాగలాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచుకుని విద్యార్థులు అభ్యున్నతి సాధించాలని ఈవోఆర్డీ లక్ష్మీపతి సూచించారు. నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆయన బుధవారం 'ఆరోగ్యం-ఆనందం' కార్యక్రమంపై సదస్సును నిర్వహించారు. ఈ అంశంపై విద్యార్థులతో చర్చాగోష్టి, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి వీడియో ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్‌లు ఉదయకుమార్, శ్రీధర్, అధ్యాపకులు దేవేంద్ర, జాకీర్, మరళి, హిమబిందు, రాజేష్, రెడ్డెప్ప, కుమార్, పద్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాశాల విద్యార్థుల ర్యాలీ

సత్యవేడు,న్యూస్‌టుడే:ప్రతి ఒక్కరు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గాంధీపురం గిరిజన కాలనీలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ అందరం ఆరోగ్యంగా జీవించాలంటే మన చుట్టూ స్వచ్ఛమైన వాతావరణం ఉండాలన్నారు. బహిరంగ మూత్రవిసర్జన, మలవిసర్జన చేయడం వల్ల ఎన్నో అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అధ్యాపకులు తాసీల్, జయప్రకాశ్, గవాస్కర్‌రెడ్డి, సురేష్‌కుమార్, సాధికార మిత్రలు శోభన, వెంకటమ్మ, తమిల్‌సెల్వి, పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి
- **సాయిరామ్:** 2 కంట్రీస్
- **బలరాం:** ఒక్క క్షణం
- **విజయలక్ష్మి:** గరుడ వేగ
- **శ్రీనివాస:** జ్యూమాంజి
- **రామచంద్ర:** హలో
- **ఆర్ఆర్:** ఎం. సి. ఎ.

వరదయ్యపాలెం
- **గౌరీశంకర్-** 2 కంట్రీస్


ప్రత్యేక ప్రతిభావంతులతో ముచ్చటిస్తున్న జిల్లా సమన్వయకర్త శ్రీనివాసులు

ప్రత్యేక ప్రతిభావంతులకు చేయూత

కేవీబీపురం, న్యూస్‌టుడే: చిన్నవయసులోనే ప్రత్యేక ప్రతిభావంతులైన వారికి ప్రభుత్వం అన్నిరకాలుగా చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకుంటోదని ప్రత్యేక ప్రతిభావంతుల జిల్లా సమన్వయకర్త శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రత్యేక ప్రతిభావంతుల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన పిల్లలకు అందుతున్న ఫిజియోథెరపీ విధానంపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వారికి కేంద్రంలో లభ్యమయ్యే ఆట పరికరాలు, పిల్లల మానిసికోల్లాసం అందించేందుకు ఐఈఆర్‌టీలు తీసుకుంటున్న చొరవపై విచారించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు సతీష్, గుణ, సీఆర్‌పీ సూపర్, సిబ్బంది పాల్గొన్నారు.

కైలాసనాధీశ్వరస్వామి సేవలో టాస్క్‌పోర్స్ ఐజీ కాంతారావు

గోవిందప్ప నాయుడుకండ్రిగ(నారాయణవనం), న్యూస్‌టుడే: అరణ్యంకండ్రిగ పంచాయతీ కైలాసకోనలోని శ్రీ కామాక్షాంబిక సమేత కైలాసనాధీశ్వరస్వామివారిని టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు బుధవారం దర్శించుకున్నారు. సర్పంచి ఉమ, ఉపసర్పంచి విజయ్‌కుమార్ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. దర్శనాంతరం ప్రధానఅర్చకుడు మహేంద్రశర్మ వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఐజీ కైలాసకోన అటవీప్రాంతంలో ఎర్రచందనం సంపద ఎంత ఉందని ఆరా తీశారు.


కైలాసకోనలో టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు



జన్మభూమి సాక్షిగా.. నీరు వృథా

మండలంలోని పార్లపల్లిలో బుధవారం అధికారులు జన్మభూమిని నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి ప్రతిజ్ఞ చేస్తున్నారు. ప్రతినీటిబొట్టును ఒడిసిపట్టి జలవనరులను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నీటి ఆదాపై ఓవైపు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేస్తుండగానే మరో పక్క పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నీటి తొట్టెకు నీరందించే కొళాయికి బిరడా లేకపోవడంతో నిండి వీధుల గుండా నీరు ప్రవహించింది.

-న్యూస్‌టుడే, బుచ్చినాయుడుకండ్రిగ

విద్యార్థుల ప్రతిజ్ఞ

సత్యవేడు,న్యూస్‌టుడే: సత్యవేడు క్లస్టర్ పరిధిలోని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులతో బుధవారం జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. దళవాయిఅగ్రహారం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తను పుట్టిన నేలకు ఎంతో కొంత ఉపయోగపడే పనులు చేయాలనే ముఖ్యమంత్రి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కలిసి శ్రమించాలని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయ జన్మభూమి కమిటీ సభ్యులు బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుమిత్రాదేవి, ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకుడు డిల్లీప్రసాద్, జూనియర్ కళాశాల అధ్యాపకుడు నాగేశ్వర్‌రావు, ఎయిడెడ్ స్కూల్ నిర్వాహకుడు శివప్రసాద్, స్థానిక పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు మణి, సిఆర్పి చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

ఇవేం పనులపై విచారణకు డిమాండ్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలో ఇటీవల నామినేషన్ల పద్ధతిలో రూ.1.76 కోట్లుతో చేపడుతున్న పనుల విషయంలో తలెత్తిన విమర్శలపై విచారణ జరపాలంటూ శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆరో వార్డులో నిర్వహించిన జన్మభూమి సందర్భంగా ఈ అంశాన్ని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై విచారణ జరిపించాలని, నామినేషన్ పనులైనా ఒకే గుత్తేదారునికి కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమంటూ నిలదీశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ జన్మభూమి అధికారులను నిలదీశారు.

☛ పురపాలక సంఘ పరిధిలో నామినేషన్ పద్ధతిలో ప్రస్తుతం చేపడుతున్న పనుల విషయంలో అధికారపార్టీ సభ్యులు, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వైకాపా ఫ్లోర్ నేత మిద్దెలహరి అన్నారు. ఇదే విషయమై తాము ఆక్షేపణ పత్రం ఇచ్చినా ఇప్పటివరకు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పనులైతే చేపట్టకుంటూ వెళ్లడం ఎంత వరకు సమంజసమని ప్రకటనలో కోరారు.



చిన్నారులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రత్యేక ప్రతిభావంతులపై ప్రత్యేక దృష్టి

పానగల్ (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్ఎస్ఏ సహితవిద్య సమన్వయకర్త శ్రీనివాసరావు అన్నారు. మండల వనరుల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందుతున్న వసతులను పరిశీలించారు. అనంతరం పిల్లలకు అందుతున్న ఫిజియోథెరపీ, ఇతర వ్యాయామ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల హాజరుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ప్రతి పిల్లవానిపై ప్రత్యేక దృష్టి సారిస్తే త్వరితగతిన ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఐఈఆర్టీలకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో భువనేశ్వరి, ఐఈఆర్టీలు జనార్ధన్, మజ్ను, సీఆర్పీలు పాల్గొన్నారు.



ఎంఈవో భువనేశ్వరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

శ్రీకాళహస్తి గ్రామీణం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో బుధవారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి భువనేశ్వరితోపాటు మహిళా ఉపాధ్యాయులు సునందాదేవి (సూరావారిపల్లి), పద్మ శ్రీదేవి (ఎగువవీధి), శ్రీలత (అక్కుర్తి) ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు సుజాతని ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యంరెడ్డి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని నెహ్రూరోడ్డులో ఉన్న మేథ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు.

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని సుందరయ్యభవనంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్త్రీ విద్యకు శ్రీకారం చుట్టి మహిళాభివృద్ధికి కృషి చేసిన ఆమె సేవలను ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పమాలికలు అలంకరించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నేత సురేష్, గురవయ్య, మణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల డిజిటలైజేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సూచిక బోర్డు



దరఖాస్తులను అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న పురపాలక సంఘ సిబ్బంది

'డిజిటల్.. శ్రీకాళహస్తి' వైపుగా అడుగులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాల్లో అర్జీలు ఇవ్వడమే కానీ.. పరిష్కారం కావడం లేదన్న మాటను ఇకపై అనేందుకు లేదు. ఎందుకంటే.. తీసుకున్న ప్రతి దరఖాస్తును ఆయా వార్డులో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ ప్రభుత్వం కొత్త విధానాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చింది. పట్టణంలోని 1, 2, 3, 4 వార్డుల్లో పురపాలక సంఘ అధికారులు 'డిజిటల్ శ్రీకాళహస్తి' అంటూ పలు చోట్ల సూచికలు ఏర్పాటు చేశారు. సమావేశానికి వచ్చిన అర్జీలన్నీ అప్పటికప్పుడు ఆ వివరాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. నిర్దేశిత సమయంలోపు సమస్యను పరిష్కరించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని, వార్డు సభ సందర్భంగా ఎవరైనా రాలేకపోయినా.. ఈ పది రోజుల్లోపు జన్మభూమి నిర్వహించిన కేంద్రంలో తమ సిబ్బంది ఉంటారని, అర్జీలను వాళ్లకు అందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రతి దరఖాస్తుదారునికి అతను ఇచ్చిన ఫిర్యాదుపై స్పష్టమైన పరిష్కారం ఆయనకు తెలిసే అవకాశముంది. పారదర్శకంగా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలని కమిషనర్ రమేష్‌బాబు కోరారు.





ఉత్సవమూర్తుల వద్ద సంకల్పపూజలు చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు, నేతికుండలతో నృత్యం చేస్తున్న పరిచారకులు

ఆకట్టుకున్న.. అరికట్ల ఉత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సర్వేశ్వరుని జన్మనక్షత్రమైన ఆరుద్ర రోజున.. స్వామి, అమ్మవార్లకు శాంతి చేకూర్చే విధంగా.. అరికట్ల ఉత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన ఈ విశేషోత్సవం భక్తులను మరింతగా ఆకట్టుకుంది. ఆరుద్రను పురస్కరించుకుని శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఉత్సవమూర్తులను మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సాక్షిగణపతి కొలువుదీరిన మండపం వద్దకు తీసుకువచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో సంకల్ప పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పరిచారకులు మహద్వార గోపురం నుంచి నేతికుండలతో నృత్యాలు చేస్తూ.. ఆ కుండలను సంకల్పపూజలు నిర్వహించిన స్థలానికి సమీపంలోని అగ్నిగుండవాటికను ప్రదక్షిణంగా తీసుకువచ్చి ఆ గుండవాటిలో పడవేశారు. ఇలా మూడు దఫాలుగా కుండలను పడేశారు. అనంతరం ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ప్రత్యేక ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భ్రమరాంబ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహిళల పురోభివృద్ధితో పాటు సాంఘిక దురాచారాల రూపుమాపేందుకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి అనిర్వచనీయమంటూ పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు గురవయ్యానాయుడు, శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్, వెంకటేశ్వర్లు, ప్రసాద్‌నాయుడు, నాగరాజు, పి.ఎం.చంద్ర, రేణుకమ్మ, సుప్రజ, శాంతి, ఢిల్లీబాబు, ఉష, మల్లికార్జున్, రామచంద్ర, శ్రీనివాసులరెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

☛ సావిత్రిబాయిపూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకుని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయ రంగంలో కృషి చేస్తున్న పలువురు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా సౌభాగ్యలక్ష్మి, ఉషారాణి, అమరావతి, మహబూబ్‌జాన్, గోవర్ధనమ్మ, భారతిలను పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు.



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న తెదేపా నేతలు



పురపాలక సంఘ ఉపాధ్యాయులను సత్కారిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

పాలనాధికారికి ఘన సత్కారం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్నను బుధవారం ఏపీ యానాది సంఘం ప్రతినిధులు ఆయన కార్యాలయంలో కలసి సత్కరించారు. ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. గిరిజనుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటయ్య, నాయకులు మోహన్, మునికుమారి, లోకయ్య, ఆనందయ్య, వాణి పాల్గొన్నారు.



జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్నన సత్కరిస్తున్న యానాది సంఘం నేతలు



రామ్‌రాజ్ వస్త్రదుకాణాన్ని ప్రారంభిస్తున్న ఏపీడీ పుల్లా

విమానాశ్రయంలో వస్త్రదుకాణం ప్రారంభం

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం రామ్‌రాజ్ వస్త్రదుకాణాన్ని విమానాశ్రయ సంచాలకుడు పుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మనిష్‌కుమార్ మొదటి కొనుగోలును చేశారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికులకు సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఈ దుకాణం ఉపయోగపడుతుందని రామ్‌రాజ్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

పదికి పది పాయింట్ల సాధనకు కృషి చేయండి

పానగల్(శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: పదోతరగతి ఫలితాల్లో పదికి పదిపాయింట్లు అత్యధికంగా సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పుత్తూరు డీవైఈవో పంకజాక్షి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బీఎన్‌కండ్రిగ, కేవీబీపురం మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదోతరగతి డీ గ్రేడ్ విద్యార్థుల్లో సైతం ఉత్తీర్ణత మార్కులే లక్ష్యంగా కాకుండా మరింత మెరుగైన మార్కులు సాధించేలా తగిన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఏ గ్రేడ్, డీ గ్రేడ్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని మహా సంకల్పం పరీక్షల కోసం రెండు రకాల ప్రశ్నపత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోర్సు డైరక్టర్ సుబ్రమణ్యంరెడ్డి, పరిశీలకులు చెంగల్‌రాజు, ఆర్పీలు బత్తినసాయుడు, సుబ్రమణ్యం, రమేష్, మోహన్‌బాబు, సీఆర్పీలు మోహన్, శాంతి పాల్గొన్నారు.



సీఆర్పీ సమావేశంలో మాట్లాడుతున్న పుత్తూరు డీవైఈవో పంకజాక్షి

శ్రీకాళహస్తి

సేవాభావాన్ని అలవర్చుకోండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే స్నేహాభావాన్ని అలవర్చుకోవాలని విక్రం విద్యాసంస్థల ప్రిన్సిపల్ పట్టాభి అన్నారు. విద్యా సంస్థల ఆవరణలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపి, ఎన్ఎస్ఎస్ పీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి.. కంకణబద్ధులవుదాం

జన్మభూమిలో అధికారుల ప్రతిన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. ఆయా ప్రాంత అభివృద్ధికి తమవంతుగా కంకణబద్ధులు అవుతామంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతినబూనారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణంలోని 5, 6, 7, 8 వార్డుల్లో బుధవారం వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, కమిషనర్ రమేష్‌బాబు సంయుక్తంగా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల ఉద్దేశాన్ని, ఆయా వార్డుల్లో ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చిన రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ పక్కా గృహాలు, పింఛన్లు తదితర అంశాలపై వివరించారు. ఆయా వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, రానున్న రోజుల్లో చేపట్టదల్చిన పనుల గురించి ప్రజలకు వివరించారు. ఏదైనా సంక్షేమ పథకాలు పొందేందుకు ఎవ్వరూ దళారులను ఆశ్రయించవద్దని, అలా ఎవరైనా డబ్బులు అడిగితే 1100 నంబర్‌కు డయల్ చేసి నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చునని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. పురపాలక సంఘ దివంగత ఛైర్మన్ పేటా రాధారెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా ఆయన అడుగు జాడల్లో నడుస్తూ అభివృద్ధి పనులకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు గురవయ్యనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంపై అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. పాతికేళ్లుగా పార్టీ కోసం శ్రమించిన దివంగత ఛైర్మన్ పేటా రాధారెడ్డి లేకుండా ఆ వార్డులో నిర్వహించే తొలి జన్మభూమి కార్యక్రమమని, అతను లేకున్నా.. అతను ఆశయ సాధన దిశగా పార్టీ శ్రమిస్తుందన్నారు. శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్. మోహన్ మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఆయా వార్డు సభ్యులు గీత, శాంతి, రవితో పాటు సహచర కౌన్సిలర్లు సుప్రజ, విజయలక్ష్మి, విజయకుమార్, బషీర్, ఉదయ్‌కుమార్, రవి, నాగరాజు, ప్రసాద్‌నాయుడు, షాకీరాలీ, లత, జయ, తెదేపా నేత పేటా బాలాజీరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, అధికారేతరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పెన్నలపాడు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పోలమ్మ

తెదేపా పాలనలోనే పేదల అభివృద్ధి

పెన్నలపాడు(తొట్టంబేడు), న్యూస్‌టుడే: తెదేపా పాలనలోనే పేదల అభివృద్ధి సాధ్యమని మండల ఎంపీపీ కోవిపోలమ్మ అన్నారు. తొట్టంబేడు మండలంలో బుధవారం పెన్నలపాడు, గుండేళిగుంట, చోడవరం పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని ఎంపీడీవో భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాలలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మురళినాయుడు, వ్యవసాయమార్కెట్ అధ్యక్షుడు రామాంజులనాయుడు, తహసీల్దార్ యుగంధర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE OF PUTTUR
I.A.No.832/2017
O.S.No.132/2017

Between: B.Sujatha ..Petitioner/ Plaintiff
And: 1. P.Chengalrayulu Chetty and others ..Respondents/ Defendants

NOTICE TO THE RESPONDENT No:3

To: K.Suneetha, W/o. Kannaiah Residing at Vikruthamala Village, Yerpedu Mandalam, Chittoor Dist.

Please take Notice in the above case that the above petition has been filed against you before the aforesaid court for temporary injunction and the same is posted on 05-01-2018, for your appearance. If you have got any objections you may appear before the above said Court **at 10.30 A.M. on 05-01-2018**, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.

G.PAYAN, B.A., B.L., Advocate, Puttur.

నిజమైన లబ్ధిదారులకు సాయమేది?

పంగూరు (ఏర్పేడు), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి నోచుకోని సమావేశాలు ఎవరికోసమని మండలంలోని వైకాపా నేతలు అధికారులను నిలదీశారు. పంగూరు, పాగాలి, జంగాలపల్లి, చిందేపల్లి పంచాయతీల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు సభలను నిర్వహించారు. నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతవులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైకాపా నేతలు మండిపడ్డారు. తెదేపా కార్యకర్తలకే పక్కాగృహాలు, రాయితీ పరికరాలు మంజూరు చేయడంతో మిగిలిన ప్రజలకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షాల మారుతున్నాయని వాపోయారు. దీనిపై ఎంపీడీవో చిన్నరెడ్డప్ప స్పందిస్తూ పార్టీలకు అతీతంగా పింఛన్లు పంపిణీ చేశామని, మరలా నూతన జాబితో అర్హులందరికీ పింఛన్లు అందుతాయని వివరించారు. ప్రభుత్వ పథకాలన్ని సామాన్య ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఏవో సుహర్‌లత, డాక్టర్ రాఘవరెడ్డి, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు చెంచయ్య, ఎంపీపీ నాగరాణి, తెదేపా మండల అధ్యక్షుడు పొన్నారావు, గురవారెడ్డి పాల్గొన్నారు.



సంక్రాతి కానుకలను అందజేస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో చిన్నరెడ్డప్ప

అభివృద్ధికి బాటలు వేద్దాం

బొక్కసంపాళెం (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు గ్రామసభల ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకుందామని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు అన్నారు. జన్మభూమి మాఊరు గ్రామసభలను బొక్కసంపాళెం, సుబ్బానాయుడుకండ్రిగ, ఎగువవీధి, తొండమనాడులలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొక్కసంపాళెంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజల ముంగిటకే వచ్చి సమస్యలను అడిగి తెలుసుకోవడం జన్మభూమితో సాధ్యమైందన్నారు. ఇలా గ్రామసభల కారణంగా ప్రజలకు అధికారులకు మధ్య స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పడం ద్వారా అధికారులు సమస్యలను స్థానికంగా గుర్తించి పరిష్కరించేందుకు చక్కని అవకాశంగా పేర్కొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు చెంగయ్య, మండల తెదేపా అధ్యక్షులు కామేష్‌యాదవ్, ఎంఈవో భువనేశ్వరి, ఏవో రమేష్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE OF PUTTUR
O.S.No. 132/2017

Between: B.Sujatha ..Plaintiff
And: 1. P.Chengalrayulu Chetty and others ..Defendants

SUMMONS TO THE DEFENDANT No:3

To: K.Suneetha, W/o. Kannaiah Residing at Vikruthamala Village, Yerpedu Mandalam, Chittoor Dist.

Please take Summons in the above case that the above suit has been filed against you before the aforesaid court for partition and the same is posted on 05-01-2018, for your appearance. If you have got any objections you may appear before the above said Court at **10.30 A.M. on 05-01-2018**, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.

G.PAYAN, B.A., B.L., Advocate, Puttur.

జన్మభూమి ప్రజల కోసం

ఆర్.మల్లవరం, గుత్తివారిపల్లె (రేణిగుంట), న్యూస్‌టుడే: జన్మభూమితో ప్రతి ఒక్కరు తమ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవచ్చని తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని ఆర్.మల్లవరం, గుత్తివారిపల్లె పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. గుత్తివారిపల్లెలో ఇళ్లస్థలాలు కల్పించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఈ సమస్యపై తహసీల్దార్ నరసింహులునాయుడు మాట్లాడుతూ మండలంలోని ఇళ్లస్థలాల సమస్యను జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. సాధ్యమైంత త్వరలో ఇక్కడ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మునిశేఖర్‌రెడ్డి, వసంతమ్మ, ఎంపీడీవో సుధాకర్, ఎంపీపీ స్వాతి, ఉప ఎంపీపీ సుజాతచౌదరి, జడ్పీటీసీ సభ్యురాలు లీలావతి, మునస్వామినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటమునియాదవ్, బీసీ సంఘం నాయకుడు విశ్వనాథ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మహిమలకు నిలయం

శ్రీ పరశురామేశ్వరుని ఆలయం

గుడిమల్లం (ఏర్పేడు), న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీ పరశురామేశ్వరుని ఆలయం ఎంతో మహిమగలదని ప్రత్యేక దళం ఐజీ కాంతారావు అన్నారు. బుధవారం ఆయన ఈ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.



శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుని వస్తున్న ప్రత్యేక దళం ఐజీ కాంతారావు



తిరుపతి

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్- ఆక్సిజన్
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస-ఒక్కక్షణర్
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్
సంధ్య - సప్తగిరి ఎల్ఎల్బీ
సీవీఎస్- సప్తగిరి ఎల్ఎల్బీ
మినీప్రతాప్- టైగర్ జిందాహై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రామునికోసం
ఐ.ఎస్.మహల్- నెక్ట్స్ నువ్వే
పళణి- వేళక్కారన్, సక్కాపోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్-జ్యూమాంజి

శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఏ

రేణిగుంట

పద్మ 2 కంట్రీస్

తంబళ్ళపల్లె

నేడు జన్మభూమి గ్రామసభ

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రాపూరివాండ్లపల్లె, రంగసముద్రం పంచాయతీల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధికారులు గ్రామసభ నిర్వహించనున్నారు. గ్రామసభల్లో ఎమ్మెల్యే శంకర్ పాల్గొంటారని , ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి కోరారు. అన్ని పంచాయతీల్లోనూ గ్రామస్థాయి అధికారులు పలు కార్యక్రమాలు చేపడుతారని తహసీల్దారు హనుమంతు పేర్కొన్నారు.

పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మార్చిలో జరుగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం కోర్సు డైరెక్టర్లు భీమేశ్వరాచారి, కె.భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో గణితం, ఆంగ్లం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బి.కొత్తకోట, తంబళ్లపల్లె, పీటీఎం, ములకలచెరువు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు పదో తరగతిలో విద్యార్థులు 10 పాయింట్లను సాధించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్లు నూర్ అహ్మద్, పి.కృష్ణారెడ్డి,నాగేంద్రప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

యూఐఎఫ్‌కు విద్యార్థిని ఎంపిక


సింధూభోంస్లే

కురబలకోట, న్యూస్‌టుడే: గుజరాత్ రాజ్‌కోట్‌లో ఈనెల 11 నుంచి జరిగే 'గూగుల్ డెవలపర్ ఫెస్ట్'లో 'యూనివర్సిటీ ఇన్నో వేషన్ ఫెలో' (యూఐఎఫ్)గా మిట్స్ విద్యార్థిని ఎంపికైంది. సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్న సింధూభోంస్లేకు ఈ అవకాశం లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల యూఎస్ఏలోని స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోలో పాల్గొన్న వారిలో నుంచి సింధూభోంస్లే యూఐఎఫ్ ఎంపికైనట్లు వెల్లడించారు.

రక్షణసభ గోడపత్రిక ఆవిష్కరణ

అంగళ్లు (కురబలకోట), న్యూస్‌టుడే: భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ రక్షణ సభ గోడపత్రిక ఆవిష్కరణ చేపట్టారు. ఈ నెల 26న మదనపల్లెలో రాజ్యాంగ రక్షణసభ జరగనున్నట్లు బాస్ నాయకులు ఎరికలప్ప, రెడ్డెప్ప తెలిపారు.

మట్లివారిపల్లెలో నేడు జన్మభూమి

మట్లివారిపల్లె (కురబలకోట), న్యూస్‌టుడే: మట్లివారిపల్లెలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరగనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ సురేంద్రయాదవ్, సర్పంచి ఆర్.సరస్వతి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

సంక్రాంతి సంబరంగా జరుపుకోవాలి

ఎద్దమండ్యం, న్యూస్‌టుడే: పేదలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న కానుకలు అందజేస్తున్నారని తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం పెద్దమండ్యం, సిద్ధవరం రేషన్ దుకాణాల్లో రేషన్‌దారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. పంపిణీలో నాయకులు మధుకర్, శ్రీరాములు, గంగాధర్, నాగరాజ, డీలర్లు శ్రీరాములు, ఆదెప్ప, వల్లి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

పారదర్శకంగా చంద్రన్న కానుకల పంపిణీ

సర్కారుతోపు (కురబలకోట), న్యూస్‌టుడే: చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని తెదేపా మండల కన్వీనర్ సురేంద్రయాదవ్ స్పష్టం చేశారు. మండలంలో రేషన్‌కార్డు కలిగిన అన్ని కుటుంబాలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందుతాయన్నారు. ఈ మేరకు బుధవారం అంగళ్లు పంచాయతీ నందిరెడ్డిగారిపల్లెలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీటీసీ సభ్యులు బావాజీ, సీతమ్మ, మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు, తెదేపా నాయకులు రెడ్డికుమారి, వెంకటరెడ్డి, సదాశివ, బాలకృష్ణారెడ్డి, ముస్కిన్ తదితరులు పాల్గొన్నారు.

12న మండల సమావేశం

తంబళ్ళపల్లె, న్యూస్‌టుడే: మండల సమావేశం ఈ నెల 12న మండలపరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందరు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.


పీటీఎం: సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలాటం వేస్తున్న స్థానిక కళాకారులు


జోనల్స్‌లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్



ములకలచెరువు: చౌడసముద్రం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ ఆశాబీ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బూర్లపల్లె (పెద్దతిప్పసముద్రం), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. బుధవారం బూర్లపల్లె, తుమ్మరకుంట గ్రామాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఇప్పటి వరకు రూ. 1500 కోట్లు తెప్పించానని, దీని వెనుక ఎంత శ్రమ ఉంటుందో ప్రజలు గుర్తించాలన్నారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు, వంటగ్యాస్ కనెక్షన్ల మంజూరు చేశామన్నారు. సిమెంటు రోడ్లు, తారురోడ్లు వేయించామన్నారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. బి.కొత్తకోట ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కిడ్నీ సమస్యలు ఉన్న వారికి మదనపల్లెలోని ఏరియా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయాభివృద్ధికి తెదేపా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

● ఇటీవల పాఠశాల విద్యార్థులకు జరిగిన జోనల్స్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. క్రీడల్లో రాణించాలని, గ్రామానికి మంచి పేరు తేవాలని బాలికలకు ఉపదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఈశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరప్ప, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు, నోడల్ అధికారుల బృందం పాల్గొన్నారు.

ప్రధాన సమస్యలు పరిష్కారం కాలేదు

తంబళ్ళపల్లె: గత జన్మభూమి కార్యక్రమాల్లో ప్రధాన సమస్యలపై అందజేసిన వినతిపత్రాలు..ఇప్పటికీ పరిష్కారం కాలేదని అన్నగారిపల్లె ప్రజలు అధికారులను 'జన్మభూమి' గ్రామసభలో ప్రశ్నించారు. తంబళ్ళపల్లె-ములకలచెరువు ప్రధాన మార్గంలోని చుంచువారిపల్లె నుంచి అన్నగారిపల్లెకు తారురోడ్డు వేయాలని, ఏటిగడ్డపల్లెకు రహదారి నిర్మించాలని, నాలుగేళ్లకిందట తెగిపోయిన గండిచెరువు మొరవను బాగుచేయాలని విన్నివించామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, స్థానికులు వెంకటశివారెడ్డి తదితరులు పేర్కొన్నారు. ఒక్కటీ పరిష్కరించలేదన్నారు. పెద్దేరుపై కనికల ఒడ్డు వద్ద జలాశయం నిర్మాణం హామీల లోనే మిగిలిపోయిందని పేర్కొన్నారు. గంగిరెడ్డిపల్లె గ్రామసభలో రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛన్‌లకు ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. రేకలకుంటతండాలో తాగు నీటిశుద్ధి ప్లాంటు నిరుపయోగంగా ఉందని, గంగిరెడ్డిపల్లెలోకి సిమెంటురోడ్డు నిర్మించాలని విన్నవించారు.

అధికారుల నిలదీత

చౌడసముద్రం(ములకలచెరువు): మరుగుదొడ్ల బిల్లుల విషయంలో అధికారులను తెదేపా ఎంపీటీసీ సభ్యురాలు మహీరా, ఉపసర్పంచి చాంద్‌బాషా నిలదీశారు. బుధవారం చౌడసముద్రంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు శంకర్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఎంపీపీ ఆశాబీ మాట్లాడుతూ..పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. వైకాపా నాయకులకు పంటనష్ట పరిహారం, ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లు, రేషన్‌బియ్యం, ఇతర ప్రభుత్వ పథకాలు అందలేదా అని ప్రశ్నించారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి కూడా చంద్రబాబునాయుడి ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. మంజూరైన ప్రభుత్వ సంక్షేమ పథకాల పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అబ్దుల్‌సలాం, తహసిల్దారు అమరేంద్రబాబు, ఎంపీడీవో రాజగోపాల్, తెదేపా నాయకులు కాలేషా, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న క్లస్టర్ హెచ్‌ఎం దిల్లీప్రసాద్

సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ముందుకు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో విద్యారంగానికి సేవలను అందిస్తూ ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. బి.కొత్తకోట మండలం బుచ్చిరెడ్డిగారిపల్లె మండల పరిషత్తు పాఠశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో క్లస్టర్ హెచ్‌ఎం దిల్లీప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో తొలి సామాజిక ఉద్యమ కారిణిగా గుర్తింపు పొందిన సావిత్రీబాయి ఉపాధ్యాయురాలిగానే కాగా ప్లేగు వ్యాధి నిర్మూలన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెడ్డెప్పరెడ్డి, సీఆర్‌పీ రమణ, ఉపాధ్యాయురాళ్లు సరస్వతమ్మ, నాగమణి, విజయలక్ష్మీ, లక్ష్మీ, నీలిమ ,రెడ్డిరాధికతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి వయోవృద్ధుల కష్టం

ములకలచెరువు, న్యూస్‌టుడే : రేషన్ కోసం వయోవృద్ధులు, దివ్యాంగులు పడుతున్న కష్టాలపై బుధవారం 'ఈనాడు' మినీలో కథనం ప్రచురితమైంది. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి చిత్రాలతో వెలువడిన ఈ కథనాన్ని చూసి స్పందించారు. 'వయో వృద్ధుల కష్టం.. రేషన్‌కు దూరం' కథనాన్ని వాట్సాప్ ద్వారా జిల్లా పాలనాధికారి, సంయుక్త పాలనాధికారి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులకు పంపారు. జిల్లా అధికారులు వీరి కష్టాలు గుర్తించి రేషన్ పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని గోపాల్‌రెడ్డి అభ్యర్థించారు.

రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: మండలంలోని బండ్రేవు, ముసలికుంట గ్రామాల్లో బుధవారం స్థానిక సర్పంచులు వేమయ్య, బారతిరెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. బండ్రేవు గ్రామంలో రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ముసలికుంటలో తాగు నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉందని ఫ్లోరైడ్ రహిత నీటిని అందించాలని కోరారు. అనంతర మహిళలకు పావలావడ్డీ చెక్కులు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీడీవో శ్రీధర్, తహసీల్దారు మహేశ్వరీబాయి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ హరి,హౌసింగ్ ఏఈ రమణయ్య, స్థానిక ఎస్సై శంకరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


బండ్రేవులో మహిళా సంఘాలకు పావలా వడ్డీ చెక్కులు అందజేస్తున్న సర్పంచి వేమయ్య

రైతుకు తీవ్ర గాయాలు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : చెట్టుపై నుంచి పడి రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన బి.కొత్తకోట మండలంలో బుధవారం ఉదయం జరిగింది. బడికాయలపల్లెకు చెందిన వెంకటరమణ (40) వరి మడిలోకి ఆకు వేసేందుకు చెట్టు ఎక్కి ఆకు కొడుతుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబసభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఎస్టీయూ దైనందిని ఆవిష్కరణ

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: బూర్లపల్లె జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరప్ప ఎస్టీయూ 2018 సంవత్సరానికి సంబంధించి నూతన కాలమానిని, దైనందినిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ జిల్లా అసోసియేట్ ప్రసిడెంట్ అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్షుడు రమణ, కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు కె.ఆర్.రెడ్డి, శ్రీనివాసులు, రెడ్డిబాష, శివ, సోము, వెంకటేశ్వర్లు, మారపరెడ్డి, నాగరాజరెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్ళపల్లె

నేడు ఎమ్మెల్యే పర్యటన

ములకలచెరువు, న్యూస్‌టుడే : సోంపల్లె పంచాయతీలో గురువారం తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పర్యటిస్తారని సర్పంచి సురేష్ తెలిపారు. సోంపల్లెలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను లబ్ధిదారులకు అందజేస్తారని సర్పంచి తెలిపారు.

5న సంఘం సమావేశం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : స్థానిక పుంగనూరు రోడ్డులోని నర్సరీలో ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యుత్తు విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు చిన్నప్ప, కార్యదర్శి మునుస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మదనపల్లె మండలంలోని విశ్రాంత ఉద్యోగులంతా సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

అక్రమ అరెస్టులను అరికట్టాలి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ దీక్షలు చేపట్టామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసు, కో-కన్వీనర్ మనోహర్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీ నుంచి వెళ్లిన నరేంద్రబాబును అరెస్టు చేసి ఇప్పటి వరకు బెయిలు ఇవ్వకపోవడం రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని తెలిపారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

నిరుపేదలు సంతోషంగా ఉండాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : నిరుపేదలు సంతోషంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షులు దొరస్వామినాయుడు అన్నారు. గ్రామీణ మండలం కొత్తపల్లె పంచాయతీలో సర్పంచి శ్రీనివాస్, వేంపల్లె గ్రామంలో మండలఅధ్యక్షుల ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు.



కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న సీఐ రుషికేశవ

ఆడపిల్ల..అవనికి వెలుగు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: ఆడపిల్లలే.. అవనికి వెలుగని ములకలచెరువు సీఐ రుషికేశవ అన్నారు. పీటీఎంలోని కస్తూరిబా బాలికల పాఠశాలకు స్థానిక యువకుడు సాధిక్ వలీ మైక్‌సెట్‌ను సీఐ చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మాట్లాడుతూ.. పేద విద్యార్థినులు చదువుతున్న కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులకు భద్రతతో పాటు సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రవికుమార్, రక్షకభటులు, పాఠశాల పర్యవేక్షకురాలు శ్రీమతి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



మదనపల్లె

ఎంఎస్ఆర్: ఎంసీఏ
సిద్ధార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్ధార్థ : టైగర్ జిందగీ హై
ఎంఎస్ఆర్: ప్రాజెక్ట్ 2
రవి: ఎంసీఏ

తంబళ్ళపల్లె

విజయ: 2 కంట్రీస్

బి.కొత్తకోట

వెంకటేశ్వర: 2 కంట్రీస్
ద్వారకనాథ: హలో..

ములకలచెరువు

మాలిక్: 2 కంట్రీస్

చేమంతి.. రైతు కళ్లలో కాంతి..!

చెంబకూరు(రామసముద్రం),న్యూస్‌టుడే: వ్యవసాయంలో లాభాలు పొందేందుకు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు ఆ రైతు. హైబ్రిడ్ రకం రబ్బరు బంతిని అల్లనేరేడులో అంతరపంటగా సాగు చేశాడు. వర్మీకంపోస్టు ఎరువును వాడి తెగుళ్ల రహితంగా పంటసాగు చేశాడు. క్రిమిసంహారక మందును పిచికారి చేయకుండానే మంచి దిగుబడిని సాధించాడు. సాగు వ్యయాన్ని తగ్గించుకున్నాడు. మన్నికగల రబ్బరు చేమంతి దిగుబడి తీసి మార్కెట్‌కు తరలించి లాభాలు పొందుతున్నాడు రైతు మల్లికార్జున. రామసముద్రం మండలం చెంబకూరు గ్రామానికి చెందిన మల్లికార్జున రెండు ఎకరాల్లో ప్రధానపంటగా అల్లనేరేడు సాగు చేశాడు. ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలు, పూలు, ఇతర పంట దిగుబడులను ధరలను పరిశీలించాడు. ఎక్కువ కాలం నిల్వ, బయట రాష్ట్రాలకు ఎగుమతికి పనికి వచ్చే హైబ్రిడ్ రకం రబ్బరు చేమంతిని సాగుకు ఎంపిక చేసుకున్నాడు. రెండు ఎకరాల్లో 20 వేల మొక్కలను నాటాడు. నార్లకు రూ.8 వేలు, వర్మీకంపోస్టు ఎరువును భూమికి బలంగా వినియోగించాడు. సాగుకు పూర్తిగా కేవలం రూ.20వేల మాత్రం వ్యయం చేశాడు. ప్రస్తుతం రబ్బరు చేమంతికి మార్కెట్‌లో కిలో 40నుంచి రూ.45 ధర ఉంది. దిగుబడిని మదనపల్లె, బెంగళూరు వంటి మార్కెట్లకు తరలిస్తున్నాడు. ఎకరానికి రూ.1.10 లక్షలు ఆదాయం వస్తే సాగు వ్యయం పోనూ రైతుకు మూడునెలల కాలవ్యవధిలో రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతోంది.



మల్లికార్జున, రైతు, చెంబకూరు గ్రామం



అల్లనేరేడుసాగులో అంతరపంటగా సాగు చేసిన రబ్బరు చేమంతి

ప్రతిపక్ష పాత్ర పోషణలో జగన్ విఫలం

చెంబకూరు (రామసముద్రం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషణలో వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి విఫలమయ్యారని రాష్ట్ర తెదేపా మీడియా కార్యదర్శి బొమ్మనచెరువు శ్రీరాములు, మదనపల్లె నియోజకవర్గ తెదేపా సమన్వయ సభ్యులు బోడేపాటి శ్రీనివాస్, రామ్‌దాస్‌చౌదరి అన్నారు. చెంబకూరులో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో లొసుగులను ప్రతిపక్ష నేత తెలియజేసి అవి సక్రమంగా అమలు జరిగేలా విమర్శలు చేయాలన్నారు. అలా కాకుండా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు దిగడం సరికాదన్నారు. ఆచరణాత్మకమైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి ప్రతిపక్ష నేత అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపే శక్తి, యుక్తి చంద్రబాబునాయుడికి మాత్రమే ఉందని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గౌతమ్‌రెడ్డి, సర్పంచి తిప్పన్న, చలపతినాయుడు, కృష్ణమరాజుయాదవ్, రామకృష్ణారెడ్డి, తలారి శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ వైద్యశాలకు జిల్లాస్థాయి హోదా

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు జిల్లాస్థాయి హోదా దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని భాజపా జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన విజయవాడలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ.. త్వరలో కేంద్రం నుంచి వచ్చే వైద్య కళాశాలల్లో ఒక్క కళాశాలను మదనపల్లెలో ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మదనపల్లెలో ఐఎంఏ భవనానికి స్థలం కేటాయించాలని, ప్రైవేటు ఆసుపత్రులకు అగ్నిప్రమాద ధ్రువపత్రాల్లో సడలింపు ఇవ్వాలని, కోరారు. పొల్యూషన్ బోర్డు అక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో భాజపా జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ బాబు, డాక్టర్ అజ్మతుల్లాఖాన్, పరీద్‌ఖాన్ ఉన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోటకు చెందిన ఓ యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడిన డ్రైవర్ అంజాద్‌ఖాన్‌పై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేబీ మల్లికార్జున తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. బి.కొత్తకోట పట్టణంలోని వాయిలవంకకు చెందిన డ్రైవర్ అంజాద్‌ఖాన్, యువకుడు జమీర్ గత ఏడాది 31వ తేది అర్ధ రాత్రి స్థానిక బెంగళూరు రోడ్డులో గొడవ పడ్డారు. ఈలోగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నచ్చజెప్పి పంపేశారు. ఈ నేపథ్యంలో ఈనెల ఒకటో తేదీన స్థానిక సంతబజారు వీధిలో ఉన్న జమీర్‌పై అంజాద్‌ఖాన్ దాడి చేసి కొట్టడంతో జమీర్ గాయపడ్డాడు. తనపై హత్యాయత్నం జరిగినట్లు బాధితుడు జమీర్ చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

స్త్రీ విద్యకు ప్రోత్సాహం

ములకలచెరువు, న్యూస్‌టుడే : సావిత్రిబాయ్ పూలే స్త్రీ విద్య ప్రాధాన్యతను అప్పుడే గుర్తించి ప్రోత్సహించారని కదిరినాథునికోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజంతుల్లా అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో బుధవారం సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి విశ్వలత తదితరులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహ్మద్‌రఫీ, భాగ్యలక్ష్మి, లలిత, సావిత్రి, సుజాత, రేష్మా, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయ్ పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మండలంలో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై శంకరమల్లయ్య హెచ్చరించారు. ఎక్కడైనా ఆడుతుంటే తమకు సమాచారం అందజేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహులు

సావిత్రీబాయిపూలేని ఆదర్శంగా తీసుకోవాలి

తంబళ్ళపల్లె, న్యూస్‌టుడే: సంఘ సంస్కర్త, మొదటి ఉపాధ్యాయిని సావిత్రీబాయిపూలేను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసంలో ముందడుగు వేయాలని పోర్డ్ స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ నరసింహులు పేర్కొన్నారు. ఆమె జయంతిని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. ఆమె ఆశయాల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. 19 మంది విద్యార్థులతో మొదటిసారి పాఠశాల నిర్వహించిన సావిత్రీబాయి బాలికల్లో అక్షరాస్యత పెంపునకు ఎంతో కృషిచేశారని వివరించారు. చైతన్యగీతాలు ఆలపించారు. పోర్డ్ సిబ్బంది, ఉపాధ్యాయినులు, బాలికలు పాల్గొన్నారు.

4న మంత్రి అమరనాథరెడ్డి రాక

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి ఈనెల 4న రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల(మోడల్‌స్కూల్) ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు సుజాత తెలిపారు. అనంతరం రెడ్డివారిపల్లెలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొంటారన్నారు.



బి.కొత్తకోటలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

బి.కొత్తకోట,న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని బి.కొత్తకోట ఎంఈఓ ఆర్.రెడ్డిశేఖర్ పిలుపునిచ్చారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఆటపాటలతో విద్యార్థులకు మానసికోల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గుర్తు చేశారు. మండలంలోని గట్టులో ఆటల పోటీలను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యార్థులతో పాటు వివిధ ప్రైవేటు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.

తిరుపతి

నేడు అభిషేకం టిక్కెట్ల జారీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి విశేషమైన ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే గురువారం జారీ చేయనుంది. శుక్రవారం నిర్వహించనున్న అభిషేకం సేవకు 10, నిజపాద దర్శనం 50, కల్యాణోత్సవం 80 టిక్కెట్లు వంతున అందుబాటులో ఉన్నాయి. యాత్రికులు తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్‌వో) ఆవరణలోని ఆర్జితం కౌంటరులో ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదింటి లోపు పేర్లు నమోదు చేసుకోవాలి. ఎలక్ట్రానిక్ లాటరీ విధానంలో తితిదే సాయంత్రం 5 గంటలకు భక్తులను ఎంపిక చేస్తుంది. ఎంపికైన వారు రాత్రి ఎనిమిదింటి లోపు టిక్కెట్లు కొనుగోలు చేయాలి. కల్యాణోత్సవం రూ.1000, అభిషేకం రూ.750, నిజపాద దర్శనం రూ.200 వంతున ధర నిర్ణయించింది. ఈ వారం ఎక్కువ సంఖ్యలో అభిషేకం టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి.

త్రుటిలో తప్పిన ప్రమాదం



క్రేన్ సాయంతో జీపును తరలిస్తున్న దృశ్యం


తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల మొదటి కనుమ రహదారిలో బుధవారం భక్తులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. తిరుమల నుంచి తిరుపతికి అద్దె జీపులో భక్తులు ప్రయాణిస్తున్నారు. వినాయక స్వామివారి ఆలయానికి సమీపంలో వాహనం అదుపు తప్పి లోయ వైపునకు దూసుకుపోయింది. చెట్టును ఢీకొని వాహనం ఆగిపోవడంతో యాత్రికులు సురక్షితంగా బయటపడ్డారు. క్రేన్ సాయంతో వాహనాన్ని రహదారి నుంచి తరలించారు. తితిదే రవాణా విభాగం డీఐ భాస్కరనాయుడు చర్యలు చేపట్టారు.



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ

విజయ సాధనలో ఏకాగ్రత ముఖ్యం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: జీవితంలో ఏ రంగంలో విజయం సాధించాలన్నా ఏకాగ్రత ముఖ్యమని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మహతి కళాక్షేత్రంలో 'అర్జున గ్రూప్ ట్రస్ట్' నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల 'కాన్సన్‌ట్రేషన్ ఎన్హాన్స్‌మెంట్ కాంటెస్ట్' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతే దేశానికి భవిష్యత్తు అని, దేశానికి చక్కని భవిష్యత్తు ఉండాలంటే నేటి యువతకు సాంకేతిక పరిజ్ఞానమే కాకుండా, నైతిక, ఆధ్యాత్మిక విలువలను కూడా అందివ్వాలని పిలుపునిచ్చారు. ఇదే లక్ష్యంతో పలువురు ఐఐటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు అర్జున గ్రూప్ ట్రస్ట్ పేరుతో సామాజిక సేవా సంస్థను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. తితిదే ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ 'ఆర్ట్ ఆఫ్ కాన్సన్‌ట్రేషన్ ఇన్ ది ఏజ్ ఆఫ్ డిస్ట్రాక్షన్' అనే పుస్తకంపై ఆధారపడిన అంశంపై పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కొండలరావు, శ్రీనివాసరావు, వైవీ జయంత్, నారాయణ, భాష్యం, ఎన్ఆర్ఐ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు

మహిమలకు నిలయం

శ్రీ పరశురామేశ్వరుని ఆలయం

గుడిమల్లం (ఏర్పేడు), న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీ పరశురామేశ్వరుని ఆలయం ఎంతో మహిమగలదని ప్రత్యేక దళం ఐజీ కాంతారావు అన్నారు. బుధవారం ఆయన ఈ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

సమస్య మీది.. పరిష్కారం మాది!

తిరుపతి నగర ప్రజలు నగరపాలిక పారిశుద్ధ్య నిర్వహణపై అసంతృప్తితో ఉన్నారు. నగరంలోని ప్రధాన వీధులు మినహా మిగిలిన ప్రాంతాల్లో చెత్త, మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం, ఇంటింటి చెత్త సేకరణపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ప్రజలకు అండగా నిలిచింది. నగర ప్రజల సమస్యలను వాట్సాప్ ద్వారా సేకరించి వాటిని నగరపాలిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తోంది. అందిన ఫిర్యాదులు.. పరిష్కారం ఇలా.. న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)

భవానీనగర్‌లో రోడ్డుపై గుంత



సమస్య: భవానీనగర్‌లోని ఇంటి నెంబరు 18-1-350 ఏ వద్ద సిమెంట్ రోడ్డు దెబ్బతింది. రోడ్డు పైన గుంత ఏర్పడడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. తితిదే ఉద్యోగులు, రైల్వే కాలనీ, సుందరయ్యనగర్‌తో పాటు దేవేంద్ర థియేటర్ మార్గం నుంచి దగ్గరి దారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో తిరుగుతుంటాయి. ఈ గుంతలను ముందుగా గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదే మార్గంలో చాలా ప్రాంతాల్లో ఉన్న గుంతలను పూడ్చి రాకపోకలు ఇబ్బంది లేకుండా చూడాలి. - మురళి, భవానీనగర్

సమాధానం: భవానీనగర్‌లో సిమెంట్ రోడ్డుపైన ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు వెంటనే తగు చర్యలు తీసుకుంటాం. - సుధాకరరావు, ఎస్.ఈ, నగరపాలిక

లక్ష్మీపురంలో శునకాలు



సమస్య: లక్ష్మీపురం ప్రాంతంలో వీధికుక్కలు ఎక్కువగా ఉన్నాయి. యాలమూరి బార్ కుడివైపున ఉన్న లోతట్టు ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్డుపైన నడిచే వారిని, ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళ విధులు ముగించుకుని ఇంటికి వచ్చేవారిని ఇబ్బంది పెడుతున్నాయి. నగరపాలిక అధికారులు స్పందన కోసం స్థానికులు ఎదురు చూస్తున్నారు.

- రాఘవాచారి, లక్ష్మీపురం

సమాధానం: కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టి లక్ష్మీపురంలో సమస్యను పరిష్కరిస్తాం.

- సీహెచ్ సుబ్బారావు, నగరపాలిక పశువైద్యాధికారి

కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్టు

సమస్య: ఆర్.ఎస్ గార్డెన్స్‌లోని రాఘవేంద్ర స్వామి ఆలయం వద్ద ఉన్న వీధుల్లో తెలుగుగంగ పైప్‌లైన్ నిర్మాణం కోసం రోడ్డును తవ్వేశారు. నెల రోజుల పాటు పనులు కొనసాగించి ఇటీవల పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. రోడ్డు తవ్వే సమయంలో రోడ్డును ఆనుకుని ఉన్న ఒక పెద్ద చెట్టు కూలడానికి సిద్ధంగా ఉంది. చెట్టు అడుగున బలం లేకపోవడంతో వాలిపోయింది. చిన్న గాలి వచ్చినా ఇది నేలకూలే ప్రమాదం ఉంది. కూలితే పరిసరాల్లోని రెండు, మూడు ఇళ్ల పైన పడనుంది.



- స్థానికులు, ఆర్.ఎస్ గార్డెన్స్

సమాధానం: చెట్టు పరిస్థితిని చూసి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - సుధాకరరావు, ఎస్.ఈ, నగరపాలిక

అక్కారంపల్లె పాఠశాలలో పైపుల నిల్వ

సమస్య: అక్కారంపల్లె పాఠశాల ఆవరణలో పైప్‌లను నిల్వ చేశారు. చాలా కాలంగా ఇవి పాఠశాల ఆవరణలో ఉన్నాయి. పాఠశాలలో వృథాగా పడిఉన్న పైప్‌ల కారణంగా విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు వాటిని దాటి లోనికి వెళ్లాల్సి వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో పాములు, విషపురుగులు ప్రవేశించే అవకాశం ఉంది.



- విద్యార్థుల తల్లిదండ్రులు, అక్కారం పల్లె

సమాధానం: పైపులు ఎవరివో గుర్తించి వాటిని వెంటనే తరలిస్తాం.

- సుధాకరరావు, ఎస్.ఈ, నగరపాలిక

మీరూ స్పందించండి

మీ డివిజన్‌లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా డివిజన్‌లో సమస్యపై ఫొటో తీసి, పేరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం..

వాట్సాప్ నంబరు: 8008020003

అనాథలను ఆదుకుంటాం


తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని అనాథలను ఆదుకుంటామని తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ హామీ ఇచ్చారు. బుధవారం ఆకుల సుబ్రమణ్యం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బీరువా వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల వసతి గృహంలోని బాలికలను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఆకుల సుబ్రమణ్యం కుమారుడు సతీష్‌కుమార్ వసతి గృహానికి ఏటా రూ.10 లక్షలు కేటాయించడం ఆదర్శనీయం అన్నారు. ఆయన సహకారంతో ఇద్దరు బాలికలు ఇంజినీరింగ్, ఆరుగురు ఇంటర్ విద్యను చదువుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలో ఐదు నుంచి 10 వరకు 16 మంది చదువుతున్నట్లు పేర్కొన్నారు. ఇంత మందిని చదివించేందుకు ఆయన అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. దాత ఆకుల సతీష్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాథ పిల్లల్లో దైవత్వాన్ని చూస్తూ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆకుల సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులు మారతీదేవి, వసుంధరాదేవి, విష్ణుప్రియ కలిసి రూ.1.10 లక్షలు విలువైన 14 బీరువాలు, ఆరు కంప్యూటర్లు, మానిటర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా వసతి గృహానికి అందించారు. కార్యక్రమంలో వసతి గృహం సూపరింటెండెంట్ నందగోపాల్, సహాయ సూపరింటెండెంట్ నయోమి, కృష్ణవేణి, ఎంగ్ ఎలైట్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి టీవీ మనోహర్, తెదేపా నాయకులు దంపూరి భాస్కర్‌యాదవ్, రమణరాజు తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

ప్రత్యేక కమిషన్ నియమించాలి

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: భారతదేశంలో ఉన్నత విద్యను పునర్నిర్మాణం చేస్తూ ప్రతి పరిశోధక విద్యార్థికి 'కామన్ రీసెర్చ్ ఫెలోషిప్'ను రూ.20వేలు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని స్టూడెంట్స్ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఫెడరేషన్(ఎస్ఆర్ఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర సమన్వయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎస్.మస్తాన్ వలి డిమాండ్ చేశారు. బుధవారం ఎస్వీయూలో ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడీఎఫ్ స్లాట్లను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. పీజీ విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్పులను పెంచి సరైన సమయంలో విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, కళాశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ నాయకులు రామచంద్రయ్య, ప్రసాద్, వెంకటేష్ నాయక్, పవన్‌కుమార్, బుజ్జిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ చేస్తున్న ఎస్ఆర్ఎఫ్ ప్రతినిధులు



హుండీ ఆదాయం రూ.2.73 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం బుధవారం ఎక్కువ మొత్తంలో వచ్చింది. భక్తులు మంగళవారం సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.2.73 కోట్లు మేర ఆదాయం లభించింది. యాత్రికుల రద్దీ సాధారణంగా ఉన్నప్పటికీ స్వామివారి హుండీ ఆదాయం మొత్తం ఎక్కువగా వచ్చింది.

తితిదే టోల్ ఫ్రీ నెంబరు: ఫిర్యాదులు, సూచనలు చేయడానికి, ఇతర సమాచారం కోసం సుంకంలేని దూరవాణి సంఖ్య **1800-425-4141** ద్వారా తెలియచేయవచ్చు.

శ్రీవారి సేవలో నేడు




తెల్లవారుజామున: 3.00-3.30: తిరుప్పావై పఠనం, 4.00- 4.30: తోమాల(ఏకాంతం), 4.30- 5.00: అర్చన(ఏకాంతం), ఉదయం: 5.30: తిరుప్పావడ సేవ, 7.00: మొదటి గంట, 7.45: వీఐపీ దర్శనం, 9.00- రాత్రి 7.30: సర్వదర్శనం, 10.00- సాయంత్రం 7.00: ప్రత్యేక ప్రవేశ దర్శనం, మధ్యాహ్నం 12.00-1.00: కల్యాణోత్సవం, 1.00-1.30: డోలోత్సవం, 1.30-2.00: వైభవోత్సవ మండపంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, 2.00-2.30: వైభవోత్సవ మండపంలో వసంతోత్సవం, సాయంత్రం 5.00-6.00: సహస్రదీపాలంకరణ సేవ, 6.00: ఉత్సవ మూర్తుల ఊరేగింపు, రాత్రి 7.00- 7.30: శుద్ధి, రాత్రి కైంకర్యాలు(ఏకాంతం), 7.30-7.45: నైవేద్యం గంట, 7.45-1.00: సర్వ దర్శనం, 1.00: ఏకాంత సేవ ఏర్పాట్లు, 1.30: ఏకాంతసేవ.

తిరుమల సమాచారం




తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ బుధవారం సాధారణంగా ఉంది. గురువారం భక్తుల రద్దీ సాధారణంగా ఉండనుంది. మందిరంలోని స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయంలోకి అనుమతించనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులను ఉదయం 10, మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేకంగా అనుమతించనున్నారు. ఏడాది వయస్సున్న చంటిబిడ్డతో పాటు తల్లిదండ్రులను సుపథం నుంచి ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచితంగా అనుమతిస్తారు.

తిరుమలలో నేడు



తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారు జామున మూడు గంటలకు తిరుప్పావై పఠన నివేదన జరుగుతుంది. ఉదయం ఐదున్నర గంటలకు తిరుప్పావడ సేవ ప్రారంభమవుతుంది. వీఐపీ దర్శనం ఉదయం ఏడు గంటల నుంచి మొదలవుతుంది. కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్వో) ప్రాంగణంలోని ఆర్జితం కౌంటరు ద్వారా ఉదయం 11 గంటల నుంచి ఆర్జిత సేవల టిక్కెట్ల నమోదు ప్రారంభమవుతుంది. అభిషేకం, నిజపాద దర్శనం, కల్యాణోత్సవం సేవా టిక్కెట్లు లాటరీ విధానం (లక్కీడిప్) ద్వారా భక్తులకు కేటాయించనున్నారు. శుక్రవారం పొర్లుదండాలకు అవకాశం లేనందున టోకెన్ల జారీ ఉండ దు. నాదనీరాజనం వేదికపై సాయంత్రం ఆరు గంటల నుంచి గాత్రకచేరి కార్యక్రమాన్ని న్యూఢిల్లీకి చెందిన పద్మశ్రీ అరుణ సాయిరాం బృందం నిర్వహించనుంది.

ఆలయ దర్శిని



ముక్కంటి సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఉదయం 5.00 గంటల మంగళవాయిద్యాలు, గోమాతపూజ పూర్వ్యాక 6.00 గంటలకు సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ద్వితీయ కాల అభిషేకానంతరం నిత్యోత్సవం, నిత్యకల్యాణం, చండీ, రుద్ర హోమాలు చేస్తారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6.00, 7.00, 9.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆర్జిత అభిషేకసేవలు జరగనున్నాయి. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధో దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేక సేవలు ఘనంగా నిర్వహించనున్నారు. ధూప, దీప, నివేదనాది కైంకర్యాలు ఘనంగా సమర్పించనున్నారు. ఆలయ బసవసతి, ఆర్జిత సేవా టిక్కెట్ల విషయమై 08578-222240, 08578-221336 నంబర్లకు డయల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ముక్కంటి ఆలయంలోని ఆర్జిత సేవలు.. వాటి ధరలు

సుప్రభాతసేవ రూ.50, గోమాత పూజ రూ.50, అర్చన రూ.25, సహస్రనామార్చన రూ.200, త్రిశతి అర్చన రూ.125, శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి నిర్వహించే రోజువారి ఆర్జిత అభిషేకసేవల్లో భాగంగా సాయంత్రం 4.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రూ.1500, సాధారణ రుద్రాభిషేకం రూ.1000 (క్షీరాభిషేకం, పచ్చకర్పూరం, పంచామృత అభిషేకాలు), నిత్యదిట్ట అభిషేకం రూ.100, శనీశ్వర అభిషేకం రూ.150, అఖండ దీపారాధన రూ.200, ప్రత్యేక ప్రవేశం రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ.200, నిత్యోత్సవం రూ.58, నిత్య కల్యాణోత్సవం రూ.501, రుద్రహోమం రూ.1116, చండీ హోమం రూ.1116, అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే)రూ.1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ.500, సాధారణ సర్పదోష పూజలురూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ.1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ.2500 (చెంగల్వరాయ స్వామి ఆలయం ఎదురుగా), రూ.5 వేలు వీవీఐపీ పూజ (ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి వద్ద), ఏకాంతసేవ రూ.200 వాహన పూజలు (పెద్దవి) రూ.25, (చిన్నవి) రూ.20.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కాణిపాకం ఆలయదర్శిని



కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో గురువారం వేకువజామున 4.00 గంటలకు సుప్రభాత సేవ, గోపూజ; 4.30 బిందుతీర్థ అభిషేకం; 5.30 గంటలకు ప్రథమకాల పంచామృతాభిషేకం; అనంతరం సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఉదయం 7.30; సాయంత్రం 5.45 గంటలకు క్షీరాభిషేకం; 9.00, 11.00 గంటలకు ద్వితీయ, తృతీయకాల పంచామృతాభిషేకం; ప్రత్యేక మండపంలో 11.30 నిత్య కల్యాణం; 10.00, 12.00 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నారు. ఉదయం 7.00, 8.30, 10.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సర్వదర్శనం. ఆలయం వద్ద బస వసతి కోసం 08573-281560, 08573-281222 ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర పూజల విషయమై 08573-281540, కార్యాలయ సమాచారం కోసం 08573-281747 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

-న్యూస్‌టుడే, కాణిపాకం

సాధారణ స్థాయికి యాత్రికుల రద్దీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో యాత్రికుల రద్దీ బుధవారం సాధారణ స్థాయికి చేరింది. సెలవులు, పర్వదినాలు ముగియడంతో తాకిడి తగ్గినట్లయింది. కాలినడకన అటు అలిపిరి నుంచి ఇటు శ్రీవారిమెట్టు మార్గంలో తరలివచ్చిన యాత్రికుల సంఖ్య కూడా తగ్గింది. సంవత్సరాంతం, వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం, సంవత్సరారంభం నేపథ్యంలో గత 20 రోజులుగా భక్తుల సంఖ్య అధికంగా ఉంది. మంగళవారంతో పోల్చుకుంటే యాత్రికుల రాక బుధవారం తగ్గినట్లు కనిపించింది. ఉదయం నుంచి శ్రీవారి ధర్మదర్శనానికి 11 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. ధర్మదర్శనానికి 5, దివ్యదర్శనానికి 3, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి రెంగు గంటల సమయం తీసుకున్నట్లు తితిదే ప్రకటించింది. పరిస్థితి చూస్తే గురువారం రద్దీ సాధారణంగా ఉండే అవకాశం ఉంది. ధర్మదర్శనానికి 4, దివ్యదర్శనానికి 2 గంటల సమయం తీసుకోవచ్చని అంచనా. బుధవారం సాయంత్రం 6 గంటల్లోపు శ్రీవారిని 47 వేల మంది దర్శించుకున్నారు. అర్ధరాత్రికి 70 వేల మంది వరకు దర్శించుకునే అవకాశం ఉంది. ముందస్తుగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు పొందిన భక్తులను ఉదయం తొమ్మిది గంటల నుంచి ఆలయానికి అనుమతించారు. శ్రీవారి దర్శన వేళలను తితిదే సమాచార కేంద్రం ద్వారా ప్రకటన చేయించింది. అద్దె గదుల వివరాలను ప్రకటించింది. రాత్రి 9 గంటల సమయానికి వివిధ అద్దె విలువ గల గదులు 120 వరకు ఖాళీగా ఉన్నాయి. వీఐపీ దర్శనం టిక్కెట్లను గురువారం ఉదయానికి పరిమితి సంఖ్యలో జారీ చేశారు. తితిదే నుంచి సౌకర్యాలు పొందడానికి భక్తులు వేచి ఉండాల్సి వస్తోంది. తిరుమలలోని అన్ని విచారణ కార్యాలయాల ఎదుట యాత్రికుల సందడి ఎక్కువగా ఉంది. శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే కరెంటు బుకింగ్ కింద జారీ చేసింది. తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయ ప్రాంగణంలోని ఆర్జితం కౌంటరు ద్వారా టిక్కెట్లను భక్తులకు కేటాయించింది.



నాదనీరాజనం వేదికముందు భక్తులు

❖ తిరుమలకు కాలినడకన సాధారణ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యాత్రికుల సంచులను తితిదే తిరుపతి నుంచి తిరుమలకు ఉచితంగా తరలించి అందచేసింది.

❖ బుధవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శనానికి తక్కువ సంఖ్యలో టిక్కెట్లను కేటాయించి గంట వ్యవధిలో దర్శనాన్ని పూర్తి చేసి ధర్మదర్శనాన్ని ప్రారంభించారు. వీఐపీ దర్శన సమయంలో కులశేఖరపడి వరకు అనుమతించగా ధర్మదర్శన సమయంలో మహాలఘు దర్శనం ప్రవేశపెట్టారు. వైకుంఠం-1, 2, ఆలయం వెలుపల అదనపు లడ్డూ ప్రసాద టోకెన్లను 3 లక్షల లడ్డూల వరకు జారీ చేశారు.

❖ గురువారం ఉదయం ప్రత్యేక ప్రవేశ దర్శనానికి తొమ్మిది గంటల నుంచి అనుమతించనున్నారు. ఉదయం పూట మాత్రమే వీఐపీ దర్శనం అమలు చేయనున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశాన్ని తితిదే రద్దు చేసింది. మధ్యాహ్నం 3 గంటలకు మాత్రం యథావిధిగా దర్శనం ఉంటుంది.

ట్రస్టులకు రూ.6 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి బుధవారం నగదు రూపంలో విరాళాలు వచ్చాయి. నిత్య అన్నప్రసాదం ట్రస్టుకు రూ.2.01 లక్షలు, స్విమ్స్‌కు రూ.లక్ష, విద్యాదానం ట్రస్టుకు రూ.3 లక్షలు, గోసంరక్షణకు రూ.10 వేలు వంతున దాతలు విరాళాలు అందచేశారు. తిరుమలలోని తితిదే దాతల విభాగంలో అధికారులను కలిసి విరాళానికి సంబంధించిన డీడీలను యాత్రికులు సమర్పించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో చిత్తూరు ఎస్పీ రాజశేఖరబాబు దంపతులు, ఎమ్మెల్యే నారాయణస్వామి పాల్గొన్నారు. ప్రముఖులకు తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందచేసి సత్కరించారు.



ఎస్పీ రాజశేఖరబాబు



ఎమ్మెల్యే నారాయణస్వామి

శ్రీవారికి నాట్యాభిషేకం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల నాదనీరాజనం వేదికపై నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కేరళకు చెందిన నీలమణి సిస్టర్స్ పేరిట పిలిచే ద్రౌపది ప్రవీణ్, పద్మిణి కృష్ణన్ బృందం బుధవారం సాయంత్రం అద్భుత నర్తనతో భక్తులను అలరించారు. అన్నమయ్య, పురందరదాసు, త్యాగరాజు, రామదాసు సంకీర్తనలను గాయకులు ఆలపిస్తుండగా కళాకారులు నాట్యంతో మెప్పించారు. కార్యక్రమంలో వయోలిన్, వేణువు, తబలాపై కళాకారులు వాయిద్య సహకారం అందించారు. వీరిని తితిదే సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ నిర్వహించింది.



నాదనీరాజనం వేదికపై భరత నాట్యం చేస్తున్న కళాకారిణి